*Madras University Telugu Series No. 7.*

# NAVANĀDHACHARITRA

## A DVIPADA KAVYA

BY

## GAURANA

EDITED BY

K. RAMAKRISHNAIYA, M.A.,
*Head of the Telugu Department,*
*University of Madras.*

UNIVERSITY OF MADRAS
1937.

**Price Rs. 3—0—0**

*Madras University Telugu Series No. 7.*

GENERAL EDITOR:

K. RAMAKRISHNAIYA, M.A.

# NAVANĀDHACHARITRA

BY

## GAURANA

ద్రాసు విశ్వవిద్యాలయాంధ్రగ్రంథమాల-సం-7.

# నవనాథచరిత్ర

ద్విపదకావ్యము

గౌరనామాత్యవిరచితము

---

సంపాదకుఁడు:

కోరాడ రామకృష్ణయ్య, ఎం. ఏ.

ఆంధ్రోపన్యాసకుఁడు

ప్రాచ్య పరిశోధన సంస్థ

మద్రాసు విశ్వవిద్యాలయము

మద్రాసు

ఆనంద ముద్రణాలయ

ముద్రితము

1937

వెల: రు. 3-0-0 ]

University of Hyderabad
LIBRARY
Acc. No. 29067
Dated 4.9.87
Hyderabad - 500 134.

T
81
G23N

# INTRODUCTION.

*Navanadhacharitra* is a classical poem in Dvipada metre composed by Gauranamatya who belonged to the middle of the fifteenth century. Poet Gaurana is already known to the Telugu world by his Harischandra Dvipada which is considered a work of high literary merit in the Telugu Literature of the middle period. Sankara Kavi of a latter age has followed this Dvipada Harischandra of Gaurana in his rendering of the story of Harischandra into Champu form. This *Navanadhacharitra*, the only other Telugu work of the poet Gaurana, yet unpublished, is a Saivite work describing the adventures of Navanadhas, *i.e.*, the nine Nadhas or Yogic Siddhas, the most important personage among them being the Meenanadha who is said to be the son of Siva and Parvati, sent to this world for the propagation of the Saivite religion and faith. It is significant that Gaurana, has like his great predecessor and Saivite poet Palkuriki Somanadha, adopted Dvipada metre for his poetic composition, while adding classical dignity to the poem according to the manner of his age. Though most of the important works of the period have taken the Champu form, works generally intended for popular appeal were still being written in the simple indigenous form of Dvipada. Palkuriki Somanadha has declared in the Introduction to his works that he undertook to write in what is called Janu-Telugu and Dvipada metre, because the Sanskritic style adopted by the Champu writers could not easily be understood by the general masses. That is why perhaps though Bharata and Ramayana were translated into Telugu in the Champu form by eminent hands, these were rendered again into the Dvipada form by later poets. Since the upper classes of the society were most influenced by Brahmanism, the appeal of the Saivites was generally made to the masses and so they have chosen the simple Dvipada form for their literary compositions. Even this story of Navanadhas has already been written in Champu form, (*i. e.*, as a padya prabandha) by one Srigiri Kavi, and the

poet Gaurana rendered it into a dvipada form as required by his patron, to popularise it among the masses.

Poet Gaurana has been encouraged to write this work *Navanadhacharitra* by Bhikshukavritti Santa Raya, the head of an important Matha in Sreesaila, and at his request it has been dedicated to God Siva Mallikarjuna of Sreesaila. It was this Santa Bhikshukavritti Yatiswara who encouraged the Poet Sreenadha to dedicate his work *Sivaratrimahatmya* to his own attendant Mummidi Santayya. Hence it is clear that Gaurana was a contemporary of Sreenadha, perhaps a younger contemporary of his.

The first two Chapters of the work while describing the adventurous wanderings of the Saivite Guru Meenanadha, particularly deal with the story of Sarangadhara which is of special interest to the Telugu world, in so far as it clears the doubt regarding the country and the persons in which and about whom the incidents related in this story have taken place. There is a general tradition among the Telugus that this story centres round Raja Narendra, the Eastern Chalukyan King who ruled the Telugu country in the early part of the 11th century A.D. with Rajamahendravaram, otherwise called Rajahmundry, as his capital and who, being a great patron of letters, got Mahabharata as narrated by Krishnadvypayana translated into Telugu by Nannaya Bhatta, his court poet. It is generally believed that it was this Chalukyan King Raja Raja Narendra that being influenced by his jealous second wife, brutally sacrificed his beloved son Sarangadhara by having his hands and feet lopped off in a forest. It is also said that this Sarangadhara afterwards became a Siddha with the help of a Saivite Guru (Meenanadha). Appa Kavi, a grammarian of the 17th century, attributed the preservation of Andhra Sabda Chintamani, a Grammar of the Telugu Language in Sanskrit, said to have been written by Nannaya Bhatta, the court poet of Raja Raja and the author of the Telugu Bharata, to Sarangadhara. He said that Sarangadhara became a Siddha and happened to repeat to a Brahmin the whole grammar he learnt

even in his childhood from Nannaya Bhatta, for preservation in this world. Since no poet or grammarian before the time of Appa Kavi, seems to have made mention of this grammar of Nannaya Bhatta, some recent scholars considered Sarangadhara's rescue of the grammar as a mere concoction of Appa Kavi for his own purposes. Now the story of Sarangadhara as narrated by Gaurana in this work not only absolves the Chalukyan King, Raja Raja Narendra of Rajahmundry from the cruel act of immolation, but sets at nought all stories connecting Sarangadhara with the preservation of the grammar Andhra Sabda Chintamani, since the scene of action of the whole story is said to belong to the Malva country and not to the Telugu country or Rajahmundry in it. Only the name of the king coincides and it is perhaps this coincidence that made Telugu people attribute the whole story to the Chalukyan King of Rajahmundry. The story and the incidents have become very popular in the Telugu country, but we can be sure from this that this tradition did not gain currency in the Telugu country even in the 15th century. If the present tradition had prevailed during the days of Gaurana he would not have failed to connect the story with his own country or to say a word about the famous grammar and the way in which it was preserved in the country.

The remaining three Chapters deal with the further wanderings of Meenanadha and his pupils during which they have been described to have tried their hands at Alchemy, Parakayapravesa and attainment of Vajradeha etc., and exhibited various powers of Siddhas.

The whole work is written in a simple, flowing style, keeping at the same time with the dignity of the theme. Gaurana has taken liberties with the language like Palkuriki Somana and other Saivite poets and owing to the lapses and faulty writing of the available manuscripts some lines here and there seem to have been lost and other discrepancies appear. The present edition is prepared by collating three manuscripts available in the Government

Oriental Manuscripts Library, Madras, two of them seem to be only copies of one old palm leaf manuscript. Since no information regarding the existence of any other manuscript is forthcoming, it is considered proper that an important work of an old poet of the age of Sreenadha, should be preserved at least in the form available at present. It is hoped that this new work of Gaurana one of the celebrated poets of the 15th century will prove a welcome addition to the existing literature in Telugu. I have to acknowledge with thanks the assistance rendered by Mr. Sreepada Lakshmipathi Sastri, the Junior Lecturer of the Department in connection with this work.

ORIENTAL RESEARCH INSTITUTE,
UNIVERSITY OF MADRAS.
*1st May 1937.*

K. R.

# నవనాథచరిత్ర.

## పీఠిక.

ఆంధ్రవాఙ్మయమున ద్విపద కవిత్వమును జెప్పి ప్రసిద్ధినందిన వారిలో గౌరన మంత్రి యొకఁడు. ఈతని 'హరిశ్చంద్ర' ద్విపద కొంతకాలము క్రిందటనే ముద్రితమై ప్రకటింపఁబడి యుండుటచే నాంధ్రలోకమునఁ బ్రచారముఁ గాంచినది. కాని యీ నవనాథచరిత్రను కేవలశైవగాథాప్రతిపాదక మగుటచేతనో, దేశమున ద్విపదకవిత్వమం దాదరము తగ్గుటచేతనో, గ్రంథము యొక్క నిర్దుష్టములగు వ్రాఁత ప్రతులు లభింపక పోవుటచేతనో, దీని కట్టి భాగ్య మబ్బలేదు. ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున తాళపత్ర గ్రంథ మొక్కటియే కలదు. ఇది వెక్కు లేఖక ప్రమాదములతోఁ గూడియున్నది. మఱికొన్ని కాగితపు వ్రాఁతప్రతులు నా తాళపత్ర గ్రంథమునకుఁ బుత్రికలే యనఁదగియున్నవి. పూర్వాంధ్ర కవులలోనివాఁడగు గౌరనామాత్యుని యీ గ్రంథమింకను ఖిలము గాకుండ నిలువఁబెట్టవలయు నను తలంపుతో నిప్పటికి లభించిన సామగ్రినిబట్టి యీ గ్రంథము ముద్రింపఁ బడినది.

**కవివంశాదికము.**

కృతికర్త యగు గౌరనమంత్రి గౌతమగోత్రజుఁడు. అయ్యల మంత్రికిని పోచాంబకును బుత్రుఁడు. భ్రమరాంబికా వరప్రాప్త విచిత్ర విమల సాహిత్య ప్రవీణాధికుండు. ఈతని తండ్రిపేరు ఎల్లమంత్రి యగునని హరిశ్చంద్రద్విపదను బట్టి కవుల చరిత్రకారులు నిర్ణయించిరి. అందు—

" సింగన మాధవక్షితిపాల మణికి
మంగళమూర్తికి మంత్రియై జగతిఁ
బొగ డొందు పెద్దన పోతరాజుకును
దగిన తమ్ముఁడు యశోధనుఁ డెల్లమంత్రి
చెట్టపట్టంగ నోచిన భాగ్యవతికి "

అని కృత్యాదిని కలదు. కాని గ్రంథాంతమున—

" మతిమంతుఁ డయ్యల మంత్రిపుంగవుని
సుతుఁడు గౌరనమంత్రి సుకవిశేఖరుఁడు " అని యున్నది.

ఇట్లు మొదటనున్న 'యశోధనుఁ డెల్లమంత్రి' యనుదానిని దిద్దుట కవకాశము లేదనియు, తుదినున్న 'మతిమంతు డయ్యల మంత్రిపుంగవుని'

అనుచోట 'మతిమంతుఁ డెల్లనమంత్రిపుంగవుని' యని దిద్దుట కవకాశము కలదనియుఁ గావున నెల్లన యనియే యాతని తండ్రిపేరగుననియు వీరేశలింగం పంతులుగారు నిర్ధారణచేసిరి. నవనాథచరిత్రము తాళపత్రగ్రంథమున 'అనుజాతుం డగు నయ్యల మాంబ కూర్మి, తనయుఁడు' అను పాఠ మొకటి కలదు. ఇదియు సందర్భశూన్యమగుటచే సంస్కరణీయమే. ఇందెల్లయ యని గాక అయ్యల (మాంబ) అనురూపమే కనఁబడుచుండుటనుబట్టి గౌరన తండ్రి పేరు 'ఎల్లయ' అనుటకంటె 'అయ్యలార్యుఁ' డనుటయే సత్యమునకుఁ జేరువమై యుండునని యాతాళపత్రగ్రంథపాఠము "అనుజాతుఁ డగు నయ్యలామాత్యు కూర్మి, తనయుఁడు" అని సంస్కరింపఁ బడినది. హరిశ్చంద్రద్విపదలోని "తగిన తమ్ముఁడు యశోధనుఁ డెల్లమంత్రి" అనునది సంస్కరింప వీలులేని పాఠముగాఁ దలంప నక్కఱలేదు. "తగిన తమ్ముఁడు యశోధనుఁ డయ్యలార్యు' అనిగాని, తగిన తమ్ముని యశోధను నయ్యలార్యుఁ జెట్టపట్టంగ నోచిన భాగ్యవతికి" అని గాని సంస్కరించుట దుస్సాధము కాదు. ఈతఁడు రచించిన 'లక్షణదీపిక' యను గ్రంథములో—

" మంత్రిచూడామణే స్తస్య సోదర స్యాయమ ప్రభోః
గౌరనాఖ్య ఇతిఖ్యాతః తనయో నయకోవిదః "

అని యున్న పాఠమును బట్టి చూచినను 'అయమప్రభోః' అనునది 'అయల ప్రభోః' అనుదానికి వ్రాయసగాని పొరపాటయి యుండు ననియు, 'ఎల్లయ' అనుదానిని సూచించునది గాలేదనియుఁ దలంపనగును. ఈ గ్రంథముననే ప్రథమపరిచ్ఛేదాంతమునఁ గల యీ క్రింది గద్య యీ విషయమును మఱింత స్పష్టపఱచుచున్నది:—

"ఇతి కవినుత వితరణ విజితపారిజాత పోతనామాత్య సహజాత చాతుర్యగుణాభిరామ శ్రీమదయ్యలుమంత్రిశేఖర గర్భరత్నాకర శ్రీ గౌరనార్య విరచితాయాం లక్షణదీపికాయాం ప్రథమః పరిచ్ఛేదః॥" ఇట్లిచ్చట అయ్యలు మంత్రి యనియే వ్రాఁతలోఁగూడ స్పష్టముగఁ గనఁబడుచున్నది. కావున గౌరన మంత్రి తండ్రిపేరు అయ్యలామాత్యుఁ డనియే నిశ్చయింపవచ్చును.

**కవికాలము:**

ఈ అయ్యలామాత్యుఁడు సింగయమాధవ క్షితిపాలునకు మంత్రియైన పోతరాజునకుఁ దమ్ముఁడు. సింగయమాధవక్షితిపాలుఁడు 15-వ శతాబ్దిని రాచకొండ నేలిన రేచర్లవంశాంబుధి పూర్ణచంద్రుఁడగు సర్వజ్ఞ సింగమనాయని కొడుకనియు, నాతనియొద్ద మంత్రిగా నున్న పోతరాజీగౌరన పెదతండ్రియె యనియు, నీతనిచే రచింపఁబడిన లక్షణదీపిక యందలి యీ క్రింది శ్లోకములనుబట్టి తెలియుచున్నది:—

" అస్తి ప్రశస్తా వనిపాలమాళీ రత్నావళీ రంజిత పాదపీఠః
రేచర్లవంశార్ణవ పూర్ణచంద్రో మహాబలస్సింగయమాధవేంద్రః॥ "
ఆసీత్తస్య మహామాత్యః స్వామికార్య ధురంధరః ।
మన్త్రి మి? (పో) తరాజ ఇతిఖ్యాతః రాజనీతియుగన్ధరః॥

ఈతనికి పోతరాజే మంత్రిగా నుండెనని వెలుగోటివారి వంశచరిత్రములో నుదాహరింపఁబడిన " శ్రీమతో మాధవేంద్రస్య రాజ్యాంగైకధురంధరః । మంత్రీ(శ్రీ)పోతనామాసీత్ సర్వశాస్త్ర విశారదః॥" అను శ్లోకమువలనఁ గూడఁ దెలియవచ్చుచున్నది. సర్వజ్ఞసింగభూపాలుఁడని పేరువడసిన రావుసింగ మహీపాలు నాస్థానమునకు శ్రీనాథుఁడు పోయినట్లును, నాతఁడు మహావిద్వాంసుఁ డగుటచే నాతని మెప్పించువిషయమున నీతఁడు కొంత జంకుగలవాఁడై 'దీనారటంకాల' పద్యమును జెప్పి, రాజసభాదేవతయగు శారదాంబను స్తుతించె ననియుఁ బ్రసిద్ధి కలదు గదా! అట్టి సర్వజ్ఞుని కొడుకగు నీ సింగయ మాధవనృపాలుఁడు గూడ గొప్ప పండితుఁడైయె శాలి. శక. 1349 సంవత్సరము (క్రీ. శ. 1427) న రామాయణమునకు 'రాఘవీయ' మను నొక టీకను వ్రాసెనని యాతని భార్య రచింపించిన యొక శాసనమునందలి యీ క్రింది పద్యము వలన స్పష్ట మగుచున్నది:—

" శాకాబ్దే నిధివార్ధి రామ శశిగేష్వబ్దే ప్లవంగే శుభే
మాసేష్వాశ్వయుజే రఘూద్వహపదే యో రాఘవీయాహ్వయామ్
టీకామర్థపటు ప్రబోధఘటనామాణిక్య పుష్పాంజలిం
కృత్వా రాజతి రావుమాధవనృపో రామాయణస్య శ్రియే. "

ఇట్లు క్రీ. శ. 15-వ శతాబ్ది తొలిభాగమున నున్న సింగయమాధవ నృపాలునియొద్ద మంత్రిగా నున్న పోతరాజు ననుజుఁ డగు నయ్యలామాత్యుని కొడుకగు గౌరన 15-వ శతాబ్ది పూర్వార్ధమున నుండె ననుటకు సందేహము లేదు. మఱియు శ్రీనాథునిచే శివరాత్రిమాహాత్మ్యమును దన భృత్యుఁడగు ముమ్మిడి శాంతయ్యకుఁ గృతి యిప్పించిన శ్రీశైల జంగమ మఠాధీశ్వరుఁ డగు శాంతభిక్షావృత్తిరాయఁడే గౌరనచే నవనాథచరిత్రమును మల్లికార్జునుపేరఁ గృతిగాఁ జెప్పించుటచేత నీ గౌరనయు శ్రీనాథుని కాలమువాఁడే యని విస్పష్టం బగుచున్నది. శివరాత్రిమాహాత్మ్యమునందు నైషధ కాశీఖండాది పూర్వ గ్రంథముల పోలికలు విశేషముగాఁ గనఁబడుచుండినను, అవతారిక దోష భూయిష్ఠమౌటను, ప్రౌఢబంధముకలదిగాఁ గనఁబడకుండుటను, శ్రీ నాథుఁడు గతించిన పిదప నవతారిక యెవ్వరిచేతనో వ్రాయించి, ముమ్మిడి శాంతయ్య యాగ్రంథమును గృతినందె నను వాదము యథార్థమగుట తటస్థించినను దీనికిఁ బ్రేరకుఁ

ఆంధ్రకవుల చరిత్ర—పుట 595.

డగు శాంతభిక్షావృత్తి యతీశ్వరుఁడే నవనాథచరిత్ర రచనము ప్రోత్సహించినవాఁ డగుటచే గౌరన శ్రీనాథుని చరమకాలమునను నాతని తరువాతను జీవించి యుండ ననుటకు సందియము లేదు.

**కృతిరచనకుఁ బ్రోత్సాహము:**

నవనాథచరిత్రమున గౌరన ముక్తిశాంత భిక్షావృత్తిరాయని, నాతని వైభవమును విశేషముగా వర్ణించినాఁడు. ఆతఁడు మల్లికార్జున శ్రీమహాలింగ సర్వలోకోత్తమ సామ్రాజ్యభారనిర్వాహకప్రౌఢినీతికోవిదుఁడు. విపులవిశ్వంభరావిశ్రుతాశేష నృపవర స్వీకృతనిజశాసనుండు. అనుపమ నిజతపోబల విశేషానుసంధానరక్షిత సకలకర్ణాట మండలాధీశ రమావిలాసుఁడు. ఆతని మహావైభవం బాతని లోకోత్తమ సామ్రాజ్యనిర్వాహకత్వమునకుఁ దగియే యున్నది. కర్పూరహిమజల కాశ్మీరమిళిత దర్పసారాంబుసిక్తప్రదేశమును దపనీయ జాలకాంతరగత ధూప విపులసౌరభసమన్విత గంధవాహవాసిత దశదిశావలయంబు నగు నిజసభాభవనంబునందు రత్నసింహాసనమునఁ గూర్చుండి, బిరుదండెబాగొందు వానిచరణాబ్జమునకు మండలేశ్వరులు మ్రొక్క, పచ్చలపదకంబు చీనాంబరంబు కరభూషణంబుల వజ్రరుచులు నవతంసమాణిక్య లలితకాంతులు ప్రకాశింప రజతాద్రిమీఁదఁ బ్రమదమారఁగనున్న పరమేశుఁడనఁగఁ గొలువుదీరియుండఁ, దపోమహిమరూఢికెక్కినమునీంద్రులు పదవాక్య ప్రమాణజ్ఞు లగు విద్వాంసులు బహువిధ నాటకాలంకార నైపుణిఁ జాటువకెక్కిన సత్కవీశ్వరులు, జంత్రగాత్రముల నేర్పుగలిగి వాసికెక్కిన గాయకోత్తములు, నటీనటజనులుఁ బాఠకులు, దొరలు, భృత్యులు, నమాత్యులుఁ బురోహితులు, రాయబారులు, వైద్యవరులు, దైవజ్ఞులు వరుసతో నాతనిఁ గొలిచియుండిరి. ఈతఁడు యతీశ్వరుఁడే యైనను మహారాజభోగమున నుభవించుచుండువాఁడు.

అట్లుకొలువుండి యవిరళయోగ విద్యాధికులైన నవనాథుల పుణ్యచరితము శ్రీగిరికవి పదప్రబంధములఁ జెప్పినదానిని ద్విపదకావ్యముగఁ జెప్పింపవలయునని తలంచి సరససాహిత్యలక్షణ వివేకమహితుఁడును భ్రమరాంబికావరప్రాప్త విచిత్ర విమల సాహిత్య ప్రవీణాధికుండునగు గౌరనాహ్వయునిఁ బిలిపించి 'మధురమై వెలయు నవనాథచరితంబు ద్విపదకావ్యంబుగాఁ జేసి కమలజ విష్ణుసేవ్యమానుఁడగు శ్రీశైలపతికి నంకితం బొనరింపుమని చెప్పి కర్పూర తాంబూలంబు లొసఁగి గారవించెను. దీనినిబట్టి నవనాథుల పుణ్యచరిత్రము శ్రీగిరికవిపద్యప్రబంధముల నింతకుఁ బూర్వమే ప్రసిద్ధమై యున్న ట్లగపడుచున్నది. దానినిబట్టియే గౌరన దీనిని ద్విపదలలో రచించెను. కాని యా శ్రీగిరికవిని గూర్చిన విశేషములుగాని, యాతని పద్యప్రబంధముగాని, యిప్పుడు గానవచ్చుట లేదు. ఈకవి శ్రీగిరీశ శతకమును, శ్రీరంగమాహాత్మ్యమును గూడ

రచించినట్లు కొందఱు చెప్పుదురు. మడికిసింగన తన 'సకలనీతి సమ్మతము'న శ్రీగిరీశశతకమునందలి వని రెండు సీసపద్యముల నుదాహరించి యున్నాఁడు. కాని, యవి యీ శ్రీగిరికవి రచించినవే యని నిశ్చయముగాఁ జెప్పుట కాధారము లేదు. "చిరతర ప్రకాశ శ్రీగిరీశ" యని శ్రీగిరీశ సంబోధనతోఁ గూడిన మకుటమును బట్టియే దాని కా పేరు వచ్చినను వచ్చియుండవచ్చును. వేమనశతకకర్త వేమన యైనట్లే, శ్రీగిరీశ శతకకర్త శ్రీగిరియే యని యూహింపఁ బడియుండును.

శ్రీగిరన్న (చెన్నమల్లు) రచించిన శ్రీరంగ మాహాత్మ్యము లోనివని రెండు పద్యములు శ్రీ ప్రభాకరశాస్త్రులుగారి ప్రబంధరత్నావళియం దుదాహృతములు. ఆతఁడు నవనాథచరిత్ర మను శైవగ్రంథమును బద్యకావ్యముగా రచించిన శ్రీగిరికవియే యని నిశ్చయించుట కాధార మేమియుఁ గనఁబడదు. ఇంతేగాక శైవకవియగు నీతఁడు 'శ్రీరంగ మాహాత్మ్యము' వంటి వైష్ణవ గ్రంథమును రచించునా యను సందేహము కూడఁ గలుగక మానదు. శ్రీగిరికవి శ్రీరంగమాహాత్మ్యములోని దని గ్రహింపఁబడినట్టియు, శంకరుఁ డాదిమూర్తి యుచితరీతిని బేరోలగం బుండుటనుగూర్చి వర్ణించునట్టియు నీ క్రింది పద్యమునకు శ్రీరంగమాహాత్మ్యకథనుబట్టి చూడఁగా నా గ్రంథమున నేమియుఁ బ్రసక్తికలుగునట్లు గానవచ్చుట లేదు.

"సీ. దీపించు నే వేల్పు దివ్యాంగకంబులఁ
గాళీకుచాంగరాగంబు భూతి
కొమరొందు నే వేల్పు గురుజటాభరసీమ
నమృతాంశుఖండంబు నభ్రగంగ
కడుమించు నే వేల్పు గాత్రవల్లికచుట్టు
వ్యాఘ్రచర్మము వారణాజినంబు
కరమొప్పు నే వేల్పు కంఠపీఠంబున
భుజగేంద్రహారంబు పునుకపేరు
తే. అట్టి వేలుపు శంకరుం డాదిమూర్తి
వేద వేదాంత వేద్యుండు విశ్వభర్త
వికసితోజ్జ్వల వదనారవిందుఁ డగుచు
నుచిత రీతిఁ బేరోలగం బున్నయంత."

"శా. సంతోషంబునఁ బొందియేలె విమలస్వాంతుణ్ మహాదానవ
ధ్వాంతవ్యూహ విదారణోజ్జ్వల వివస్వంతుణ్ యశఃపూరితా
శాంతుణ్ సాహసవంతు నిర్భరజయాయత్తైకవిశ్రాంతు ధీ
మంతుణ్ భర్మనగేంద్రకాంతుని హనూమంతుణ్ జవాత్యంతునిణ్"

ఈ పద్యము రామాయణ కథకు సంబంధించినదిగా నున్నది. మొత్తమువిూఁద నితరాధారములేమైన దొరకనినాఁడు, ఈతఁడే నవనాథ చరితమును బద్యకావ్యముగా రచించిన శ్రీగిరికవియని నిశ్చయించుట కవకాశము లేదు. శ్రీగిరికవి పద్యకావ్యముగా రచించిన యీ నవనాథుల చరిత్రమును శాంతరాయఁడు ద్విపదకావ్యముగా రచింపఁ బ్రోత్సహించుట యీ శైవకథలు జనసామాన్యమున వ్యాప్తినొందవలయు ననియే యై యుండుననుటకు సందేహములేదు. సామాన్యముగా నార్యమత మగ్రవర్ణములవారి యాదరమును బడసినదగుటచే, సామాన్యజనము నాకర్షించుటకు మతబోధ ప్రచారము ప్రధానముగా నెంచిన శైవగురువులు సర్వజన సుబోధకంబగు సులభశైలిలో రచింపఁబడిన ద్విపదకావ్యరచనమును బ్రోత్సహింపఁ జొచ్చిరి. పాల్కురికి సోమనాథుఁ డారూఢగద్యపద్యాదిప్రబంధపూరిత సంస్కృతభూయిష్ఠ రచన సర్వసామాన్యంబు గాదు గావునఁదాను ద్విపదలను రచింప దొరకొనినట్లు చెప్పియే యున్నాఁడుగదా. ఈ శైవు లవలంబించిన మార్గము ననుసరించియే కావలయు, వైష్ణవ మతాభిమానులచే రామాయణాదులు గూడ నాయా కాలముల ద్విపదరూపమును బొందింపఁ బడియున్నవి.

శైవసిద్ధులగు నీ నవనాథులవలెనే, వైష్ణవసిద్ధులగు నవనాథులు గూడఁ బ్రసిద్ధులై యున్నట్లు తోఁచుచున్నది. ఈ వైష్ణవసిద్ధు లగు నవనాథులచరిత్రము మహారాష్ట్రభాషలో మాలూపండితునిచే రచింపఁబడియుండెను. దాని యాంధ్రానువాద మొకటి 'నవనాథచరిత్ర' మను పేరఁ బ్రకటితంబై యున్నది. కాని యిది మిగుల నర్వాచీనంబుగాఁ గనఁబడుచుండుటచేతను, మత్స్యేంద్రనాథుఁడు, గోరక్షుఁడు, చౌరంగి మొదలగు సిద్ధులనామములయందు జర్యలయందును గూడ నీవైష్ణవ నవనాథులకును శైవ నవనాథులకును బోలిక లగపడుటచేతను, శైవనాథుల చరిత్రము దేశమున వ్యాప్తిఁ జెందిన పిదప, దానికిఁ బ్రత్యర్థిగా వైష్ణవమత ప్రతిపాదకంబగు వేఱొక నవనాథచరిత్రము రచింపఁబడినదని తోఁచుచున్నది. గౌరనకావ్యమైనను, కేవల మంత వీరశైవ ప్రతిపాదకంబైనదిగాఁ దోఁపదు. ఏలయనఁగా, నిందొకచో విష్ణుప్రశంస గూడఁ గొంత కల్పింపఁబడినది. లోకరక్షణార్థమై విష్ణువు శైవనాథుల చర్యలను గూడఁ బ్రతిఘటించి శైవనాథుఁడగు నాగార్జునశిష్యుఁడు శ్రీశైలము నంతను హాటకాచలముగా నొనరింపఁజేసిన యత్నమునకు భంగమొనర్చి, యా నాగార్జున శిష్యునిఁ దనచక్రముచేఁ జంపినట్లు చెప్పఁబడినది.

“గాసిగా శిక్షింపఁ గలవా రుపేక్ష
చేసిన దోషంబు సిద్ధించుఁగాన

నేనే జగంబు లన్నియును రక్షింపఁ
బూనిన లక్ష్మీవిభుఁడ ననిచెప్పి
యంతర్హితుండయ్యెఁ" ననియుఁ గలదు.

ఇట్లు శైవనాథులులోకప్రసిద్ధంబుగాఁ జేయఁదలఁచిన రసవాదాది కృత్యములకు భంగము గలిగించుటేగాక, తానె జగంబు లన్నియు రక్షింపఁ బూనిన లక్ష్మీవిభుఁడ నని ప్రకటించుకొనువిష్ణువు మాహాత్మ్యమును గూడ వర్ణించిన దగుటచే నిది కేవలము వీరశైవపరము కాదనియు, నేతద్గ్రంథరచనా కాలమునకే వీరశైవ మతముయొక్క పట్టు కొంచెము తగ్గినదనియు, గౌరన యట్టి కేవల వీరశైవ సంప్రదాయములోనివాఁడు కాఁడనియుఁ దలంపవలసియున్నది.

**కథారంగము, ఆంధ్రదేశ సంబంధము:**

ఈ నవనాథుల చర్యలకుఁ బ్రధానరంగము మహారాష్ట్రదేశభాగముగాఁ గనఁబడుచున్నది. శివపుత్రుఁడగు మీననాథుఁడు తండ్రివలన నధ్యాత్మవిద్యోపదేశమును బొంది, ధరణిపైఁ జరియింపఁబొమ్మన్న నాతని యాజ్ఞవడసి, భూలోకమునఁ గలికాలంబున సులలిత యోగాబ్ధిచంద్రుండై —

కాళింగ బంగాళ కరహాట లాట
గౌళ కేరళ చోళ కర్ణాట ఘోట
కుకురు కొంకణ పౌండ్ర కురు కోసలాది

సకలదేశంబులును దిరిగి, మాళవదేశంబున రాజమహేంద్రనరేంద్ర పరిపాలితం బగు మాంధాతపురమునఁ దొలుతవిడిసినవాఁడయ్యెను. ఈ సందర్భమున నీతఁడు తిరిగిన దేశములలో నాంధ్రదేశ మున్నట్లు చెప్పఁబడి యుండలేదు. ఈతఁడు తొలుత వాసమేర్పఱచు కొన్నట్లుగాఁ జెప్పఁబడినది మాళవదేశమునందలి మాంధాతపురముగాని యది యాంధ్రదేశమునం దేపట్టణమునుగాదు. ఈ మాంధాతపురాధీశుఁడగు రాజమహేంద్రుని కుమారుఁడు సారంగధరుఁడు. ఈతని కథ యంతయు నీ మాలవదేశగతమగు మాంధాతపురముననే జరిగెననియు, తత్ పురసమీపమునందలి కొండలలో వాస మేర్పఱచుకొనియున్న మీననాథుని యనుగ్రహమువలననే యీతనికిఁ గాలుసేతులు మరలఁ గలుగఁగాఁ, జౌరంగి యనునామమున సిద్ధుఁడై యాతని శిష్యులలో నొకఁడయ్యె ననియు, నీ రాజమహేంద్రుని యాలమందలను గాచు గోరక్షుఁడు గూడ నాతని ముఖ్యశిష్యులలో నొకఁడై, యోగ సామ్రాజ్య పట్టభద్రుఁడయ్యె ననియుఁ జెప్పఁబడినది. ఆ రాజమహేంద్రుఁడును "సుతు నాజ్ఞ వెట్టించి, సురసుర వెచ్చి, మతిఁదప్పి తేజంబుమాలి యావెన్క నంతకగోచరుండై "న పిదపఁ దజ్జనపదంబెల్ల జనశూన్యమై, మాంధాతపురంబును మటుమాయ మయ్యెనఁట. పిమ్మట శిష్యులఁగూడి మీననాథుఁడు మాల్యవంతంబునకేగి,

యచ్చట సంజీవకరణి, సంధానకరణి, పరుసవేది, చింతామణి మొదలగుదివ్యౌషధములను మఱికొందఱ శిష్యులను బడసి, వారిని సిద్ధులుగాఁ జేసి, పశ్చిమాంబుధితీరమున మంగళాపురమను (Mangalore?) పుటభేదనము డాసి, యా పురిని రాజు మృతుఁడౌటఁ దెలిసి, యాతని కాయమునఁ బ్రవేశించి, కొంత కాల మాపురము నేలుచు రాజ్య వైభవములను నైహికసుఖముల ననుభవించి యొక సుతునిఁబడసి గోరక్షకుని ప్రబోధమున మరలఁ దన కళేబరమునఁ బ్రవేశించి, శిష్యులతోఁ గూడి, ఉజ్జయని, ద్వారక, అయోధ్య, కురుక్షేత్రము, కాశి, ప్రయాగ మొదలగు పుణ్యక్షేత్రములను దర్శించుచు, హిమవత్పర్వతమును జేరి, శిష్యులతో—

"మీరు మీ నేర్చిన మీ కథలెల్ల
ధారుణిపైఁ బ్రసిద్ధముగాఁగఁ జేసి
సన్నుతి యోగశాస్త్రములు మీ పేరు
విన్నఁ గౌతుకమార విరచించి మఱియు
గురుభక్తి నిరతుల గుణరత్ననిధులఁ
దెలిపి యోగం బుపదేశించి దెసల
గలయఁ ద్రిమ్మరుచుండఁగా నియమించి
మగుడ చలికొండ కేతెందు చనుఁడింక"

నని చెప్పిపంపెను.

అట్లు పంపినశిష్యులలో—

"మళయాళ బర్బర మగధాంధ్ర పాండ్య
చోళభూములు చనఁజొచ్చె విజ్ఞాన
శీలనాగార్జున సిద్ధుఁడింపార"

ఈతని శిష్యుఁడగు సిద్ధనాగార్జునుఁడు శ్రీశైలప్రాంతమునఁ దిరిగి, రసవాద మహిమనుజూపి, శ్రీశైలము నంతను హాటకమయముగాఁ జేయ యత్నించి, తుదకువిష్ణుని చక్రమున కాహుతియై విఫలుఁడయ్యెను. కాని మీననాథుఁడుగాని యాతని వెంట నంటియున్న సారంగధరుఁడుగాని యాంధ్రదేశమునకు వచ్చినట్లుననుగనఁబడదు. ఇట్లే నవనాథుల కథలన్నియు హిందూదేశమునఁ బశ్చిమతీరభాగమునకు సంబంధించిన ట్లగపడుచుండఁగా, నిందుఁ బ్రధాన పురుషులలో నొక్కఁడును, మీననాథుని తొలి శిష్యుఁడును నగు సారంగధరుని గూర్చిన కథ యాంధ్రదేశమునకును, నందు నాయకరత్నంబునుంబోని రాజమహేంద్రవరమునకును సంబంధించినదిగాఁ జిరకాలమునుండి యీ దేశమునఁ దలంపఁబడుచుండుట యాశ్చర్యకరము కాకమానదు. ఈ భావ మెట్లెప్పుడు బయలుదేరినదో చెప్పుటకు సాధ్యము కాదు గాని, అప్పకవి నాఁటినుండియు నది

యీ దేశమునఁ బ్రబలియుండు ననిమాత్రము చెప్పవచ్చును. అప్పకవియే సారంగధరుని కథకును నన్నయాంధ్రఫక్కికిని సంబంధమును గలిగించినవాఁడై యుండిన నుండవచ్చును. ఈ కథ రాజమహేంద్రవర పట్టణమునకును, దాని నొక కాలమునఁ బరిపాలించి రాజమహేంద్రుఁడని ప్రసిద్ధివడసిన చాళుక్య రాజగు రాజరాజునకును సంబంధించినదను విశ్వాసము జనులలో వ్యాపించిన పిదప, నచ్చటివారా కథావిశేషములకు స్థలనిర్దేశమును గూడఁ జేసియుందురు. కావుననే యిప్పటికి నాయూర నిది సారంగధరుని మెట్టయనియు, నిది యాతని కాలుసేతులు నఱకించిన చోటనియు, నిది చిత్రాంగి మేడ యనియు స్థలనిర్దేశములతో నా కథావిశేషములను జెప్పుకొనుచుండుట తటస్థించి యుండును. చారిత్రక విషయములకును, జనవాదమునకు నొకప్పు డెట్టి సంబంధము లేకపోవచ్చు ననుట కిదియొక మంచి నిదర్శనముగాఁ గనఁబడు చున్నది. ఇంక నప్పకవీయ రచనా సందర్భము నందలి సారంగధర కథా ప్రశంసను గూర్చి యించుక పరిశీలింతము.

అప్పకవీయ మనునది నన్నయఫక్కి, ప్రక్రియాకౌముది, యనఁబరగు నాంధ్రశబ్దచింతామణి కాంధ్రీకరణము. ఈతఁడు తెనుఁగున ఘనకావ్యం బొక్కటి చేయఁ దలఁచి యున్నతఱి నీతని కులదైవమగు కామెపలి గోపాల కృష్ణుఁ డొకనాఁడు కలలోఁ బ్రత్యక్షంబై

"స్వ, శ్రేయస మబ్బు నీకు నిఁక సిద్ధము నన్నయఫక్కి యాంధ్రముం
జేయుము మా యనుగ్రహముచేఁ గవు లచ్చెరువంది మెచ్చఁగన్."

అని యానతిచ్చినాఁడు. కాని యప్పకవి కప్పటికా నన్నయఫక్కి యన నేమో తెలియదు. ఆతఁ డెప్పుడును దానిని వినికని యెఱుఁగఁడు. ఆ విషయము కూడ సర్వసాక్షి యగు నా విష్ణువే చెప్పుచు నా గ్రంథప్రభావమును, దాని పూర్వచరిత్ర మంతను గూడ నా కలలో నాతని కిట్లెఱింగింపఁ దొడఁగెను.

"కం. వినియును గనియును నెఱుఁగని,
ఘనఫక్కిం దెనుఁగుఁ జేయఁగా నెట్లగు నా
కనవలదు దాని లక్షణ
మును నీకది గలుగుచందమును వినుమింకన్"

ఆంధ్రశబ్దచింతామణి వ్యాకరణము ముందు రచించి, తత్సూత్రములఁ దెనుఁగుబాసచే నన్నయభట్టు శ్రీ మహాభారతమున మూఁడు పర్వములు చెప్పెను. ఆ సమయంబున భారతముఁ దెనిఁగించుచుఁ - లేదా తెనుఁగించుట మూలముగా—దాను రచించిన రాఘవపాండవీయమును నన్నయ యణఁచి వేసి నాఁడు. ఇప్పుడు తాను రచించు ఛందమునఁ (ఈతనిది ఛందోగ్రంథమా? వ్యాకరణమా?) దనఛందోగ్రంథము నణఁచివేయుటకై యీ ఫక్కి రచింప మొదలు

వెట్టినాఁడు అని భీమన్న తలఁచి, యీ యాంధ్రశబ్దచింతామణి నణఁచివేసి నాఁడఁట. ఇక్కడ సర్వసాక్షి యగు నీవిష్ణువు పలుకులలో సందర్భశుద్ధి గాన రాకుండుట గమనింపఁ దగియున్నది. మొదట ఆంధ్రశబ్దచింతామణి రచించి యాసూత్రముల కుదాహరణముగా భారతము మూఁడు పర్వములు చెప్పె నన్న ట్లున్నది. కాని రెండవ వాక్యములో నన్నయ్య భారతము ముందు రచించి, భీమన్న రాఘవపాండవీయము నణఁచివేసినట్లును, అటు తరువాత, భీమన ఛంద స్సునడంచుటకుగా నీ(వ్యాకరణ)ఫక్కి సంగ్రహించినట్లును, అపుడు భీమన దాని నడంచినట్లును జెప్పఁబడినది. కావున నన్నయ రచనలు రెండింటిలో నేది పూర్వమో యనునదినిశ్చిత మగుటయే లేదు. ఇంతవఱకీ రెండువాక్యములు పరస్పరము విరుద్ధములుగా నున్నవి. అంతేగాక రెండవ వాక్యమును బట్టి ఆంధ్ర శబ్ద చింతామణికంటె ముందే భారతము రచియింపఁబడిన ట్లూహింపవలసి వచ్చుచున్నది. ఇఁకనిట్లు నన్నయఫక్కి భీమనచే గోదావరిలోఁ గలుపఁబడుటచే నాంధ్రమున సూత్రసంపాదన లేకపోయినదఁట. ఆకారణముచే నాదిని శబ్ద శాసనమహాకవి చెప్పిన భారతములో నేదివచింపఁగాఁ బడియెనో దానినె కాని దెనుఁగుపల్కు మఱొక్కటిఁగూర్చి చెప్పఁగారాదని దాక్షవాటి కవిరాక్షసుఁ డొక నియమము చేసెనఁట. ఈ కవిరాక్షసుఁడు భీమనకవి యనియే ప్రసిద్ధి గదా. 'సూత్రసంపాదన' లేమిచే ననుటవలనఁ బ్రబధ్వంసాభావమేనా మనము గ్రహింపవలసియున్నది? భీమన దాని నణఁచివేసె నని చెప్పఁబడినది గదా. నన్నయ వ్యాకరణము నడంచిన భీమకవియే మరల నీ నియమమును జేసి యుండెనఁట! ఈతఁ డీ నియమము చేసియుండుటను బట్టియే యాతని మాటను జవదాఁటనోల్లక మహాకవులగు తిక్కనసుధీమణి మొదలైన తొంటి తెలుఁగు కవీంద్రు లెల్లరు నా మూఁడు పర్వములలో నా మాన్యుఁడు నుడివిన తెలుఁగు లరసికొనియే తమ కృతులు రచించినారఁట. తిక్కన కేతనాదులు రచించిన తెలుఁగు పలుకుబళ్లకు నన్నయ మూఁడు పర్వములలోని తెలుఁగులే యాధా రము కాఁబోలును! నూత్నదండియగు కేతనయుఁ దెనుఁగునకు లక్షణము వాని ననుసరించియే చెప్పియున్నవాఁడా? ఇఁక భీమన యడంచిన యీ నన్నయ యాంధ్రఫక్కి నెఱింగిన వాఁ డొక్కరుఁడు మాత్ర మున్నాఁడఁట. ఆతఁడు రాజ రాజ నరేంద్రతనూజుఁ డగు సారంగధరుఁడు. ఈతఁడు తన శైశవమునందే నన్నయ యాంధ్రఫక్కిని రచించుచుండఁగానే యాతనియొద్ద పఠించి నాఁడఁట. •ఈతనికిఁ దక్క మఱియన్యుల కెవ్వరికి నిది తెలియ దన్నాఁడు విష్ణువు. భీమన దీనిని రచింపఁబడిన వెంటనే యడంచినట్లు తెలియవచ్చుచున్నది గదా! వీ రిద్ద ఱకు దక్క నన్య్యు లెవ్వరికిఁ దెలియుదని దానికర్థమగునా? ఆ సారంగధరుఁడు, జనకుండు మతిచెడి తన కాళ్లుచేతులు నఱికింపఁగాఁ మత్స్యేంద్రుని సాంగత్య

ముచే వానిం గ్రమ్మఱఁ బడసి సిద్ధులలోఁ గలసి యొక సిద్ధుఁడై యుండి "మొన్నటి కీలక సంవత్సరమున" మతంగగిరికడ నావ్యాకరణమును బాల సరస్వతుల కొసఁగఁగా నాతఁ డద్దాని కొక టీకఁ గూడ వ్రాసెనఁట. అట్లు భీమ కవి గోదావరిలోఁ గలిపిన గ్రంథమును మరల రాజనరేంద్రదయోన్మదయితునిపట్టి మహిని వెలయించినవాఁడయ్యెను. ఎనుబది రెండార్యలు గలిగి, పరిచ్ఛేద పంచకమునఁ దగు నా ఫక్కి మతంగాచల విప్రునివలన నప్పకవి సదనము చేరుననియు, సంస్కృతమున వాగనుశాసనుఁడు రచించి నప్పుడు మును నారాయణధీరుఁ డాతనికి సహాయుఁ డయినట్లే, దానిని దెనిఁగించుటలోఁ దా నాతనికిఁ దోడగుదుననియుఁగూడ విష్ణువు చెప్పెను. నన్నయకవి ప్రక్రియా కౌముదిని నారికేళపాకముగాఁ జెప్పినాఁడు. కావునఁ గేవ లాంధ్రులా త్రోవఁ గానలేరు. మఱియు సంస్కృతగ్రంథములోఁ దెనుఁగు కలియఁగూడదు గనుక లక్షణంబు మాత్రమె చెప్పెనుగాని లక్ష్యమొక్కటియు నాతఁడు చెప్ప లేదు. తాతన నూత్నదండియు నింతకుఁ బూర్వము తెలుఁగుల లక్షణం బొకించుక యైనను జేయక పోలేదు. కాని యవి యాంధ్రభాషామహాకాననాంతరమున శబ్దాపశబ్ద సరణు లెఱింగించుటలో దీనివంటివి గావు గావున నిది కవులకు విశేషోపకారక మగు నని చెప్పి విష్ణువు చనెను.

అప్పకవికిఁ గలలోఁ బ్రత్యక్షంబై నన్నయఫక్కినిగూర్చిన యీ యసంబద్ధపుగాథ నంతను జెప్పిన యీ విష్ణువీతని యిష్టదైవ మగుటచే నీ దెనుఁగు సేతలో నీతనికి సాయముచేసినఁ జేసియుండవచ్చును గాని, వాగనుశాసనుఁ డా సంస్కృతగ్రంథమును "మును నారాయణధీరుఁడు దనకు సహాయుఁడుగ" రచించెనో లేదో నిర్ణయించుట కీ విష్ణుమూర్తి పలుకులు తప్ప వేఱాధారమేమియుఁ గనఁబడదు. ఆ నన్నయఫక్కిలో నీ నారాయణునిఁగూర్చిన ప్రశంస యేమియు లేదు గదా! ఇఁక భారతరచనమును వలెనే దీనిఁగూడ "సహాధ్యాయుఁడు నైనవాఁ డభిమతంబుగఁ దోడయి నిర్వహించి యుండు" నని యెంచి యప్పకవి యట్లు కల్పించి యుండవచ్చును. కాని, భారతములోని "పాయక పాకశాసని"కను పద్యమే ప్రక్షిప్తంబుగాఁ గనఁబడుచున్నది. అప్పకవి 'జానపదు లోడక దిద్ది' రని తెలిపిన రీతిగా నాతనికిఁ బూర్వమే యెవ్వరో యా పద్యమును రచించి యాగ్రంథమునఁ జేర్చియుందురేమో యని తలంపవలసి వచ్చుచున్నది. ఏల యనఁగా, నాంధ్రభారతము ప్రాఁతవ్రాఁతప్రతులను బరిశీలింపఁగాఁ బెక్కింటిలో నీ "పాయక పాకశాసని" కన్న పద్యమే కనఁబడుట లేదు. కొన్ని ప్రతులలో నుండుటం బట్టి, యా గ్రంథము నిటీవలివా రందఱు నద్దానిని సంగ్రహించి యుందురు. ప్రాచీనమాతృకనుబట్టి వ్రాసినవారీ పద్యమును మాత్రము వదలివేసి రనుట సంభావ్యము కాదు గదా. సుమారిరువది ప్రాచీన

తాళపత్ర గ్రంథములఁ బరిశీలింపఁగాఁ దొమ్మిదింట నాపద్యమే లేదు. నన్నయ యాంధ్రభక్కి నాతనికై దాఁఱువందల యేండ్ల తరువాత నాంధ్రలోక మున వ్యాపింపఁ జేయుటకుఁ జాళుక్యకులావతంసుఁ డగు రాజనరేంద్రుని కుమారుఁడని చెప్పఁబడిన సారంగధరుఁడు తోడ్పడుట యెట్టిదో భారతరచనా విషయమున నన్నయకు నారాయణభట్టు తోడ్పడుటగూడ నట్టిదిగానె యుం డునని తలంపవలసి వచ్చుచున్నది.

ఇట్లిందలి విషయము లన్నియు సందేహగ్రస్తములుగానె యున్నవి. మొట్ట మొదట నన్నయ యాంధ్రభక్కిని రచించుట; నన్నయ సమకా లికుఁడని చెప్పుటకు వీలులేని భీమన దానిని గోదావరిలోఁ గలుపుట; కవిరా క్షసుఁడీభీమనయే యైనచో, నాతఁడే మరల నన్నయభారతములో నేదిచెప్పెనో దానినేగాని, సూత్రసంపాదన లేమిచే మఱియొక తెనుఁగుపల్కుఁ గూర్చి చెప్ప రాదని నియమముచేయుట, తరువాత నాంధ్రలక్షణ కర్తయగు కేతన మొదలగువారాతని కృతు లరసికొని, ఆ భక్కి ననుసరించియే తాము రచించి యుండి రనుట; చింతామణి రచనమున నన్నయభట్టుకు నారాయణభట్టు సాయ పడినట్లే విష్ణువు అప్పకవికి సాయపడుదు నని చెప్పుట; అన్నిటికంటె గొప్పది, సారంగధరుఁడు శైశవమునందు నన్నయ రచించు నెడ నేర్చిన యాంధ్రపక్కిని-ఇంత కాలమునుండియు నిచ్చుట కెవ్వరు తగినవారు లేక గాఁబోలుబయలు వెట్టక "మొన్నటి కీలకసమ నా మతంగగిరికడ బాలసరస్వతుల కిచ్చి" దానిని మహిని వెలయించుట !

ఆంధ్రశబ్దచింతామణి యేకారణముచేనైన నేమి నన్నయరచించిన యైదువందల సంవత్సరములవఱకు నామరూపములె లేక బయలువడక యుండి, 17-వ శతాబ్దమున బాలసరస్వతిచేతఁ బడుటకు అప్పకవి చెప్పిన కల లోని కథయే మూలాధార మైనచో నది యంతయు కల్లయే యని నవనాథచరి త్రమునఁ దెలుపఁబడిన సారంగధరుని కథ వెల్లడించుచున్న దనవచ్చును. ఏల యనఁగా నీ నవనాథచరిత్రమునుబట్టి సారంగధరుని కాంధ్రదేశముతోఁ గాని, యందు 11-వశతాబ్దినేలిన రాజరాజవిష్ణువర్ధనుఁడను రాజనరేంద్రునితోఁగాని, యెట్టి సంబంధము నున్నట్లగపడదు. సారంగధరుఁడు మాళవదేశమున మాం ధాతపురం బేలు రాజమహేంద్రుఁడను రాజు కుమారుఁడు. ఆంధ్రదేశమున రాజమహేంద్రవరము రాజధానిగా నేలిన చాళుక్యరాజగు రాజరాజవిష్ణువర్ధ నునకు సారంగధరుఁడను కుమారుఁ డున్నట్లునిదర్శనములేదు. ఈతని పుత్రుని పేరు రాజేంద్రచోడుఁడు. ఈతఁడు రాజ్యమునకు వచ్చినపిదపఁ జోడదేశముపై దండెత్తి దానిని జయించుటచేనీతనికి కులోత్తుంగ చోడదేవుఁడను పేరు వచ్చి నది. ఈతనితల్లిపేరుఅమ్మంగదేవి. రాజరాజునకు రేవద్దేవియను మఱియొకభార్య

యున్నట్లు శాసననిదర్శనము లున్నను, రత్నాంగి, చిత్రాంగి యను పేళ్లుగల భార్యలుగాని, సారంగధరుఁడను కొడుకుగాని యున్నట్లు నిదర్శన మేమియు లేదు. వేఁగిదేశము నేలిన చాళుక్యరాజగు రాజరాజనరేంద్రుఁడు, రాజమహేంద్రుఁడనియుఁ జెప్పఁబడుటంజేసి కాఁబోలు నా మాళవదేశాధీశుఁడగు రాజమహేంద్రుని కథ యీతనియం దారోపిత మగుట తటస్థించినది. భారతమున నన్నయయే "జగజ్జేగీయమానానూన గుణరత్నరత్నాకరుండునై పరగుచున్న రాజరాజనరేంద్రుఁడు,

ఉ. రాజకులైకభూషణుఁడు రాజమనోహరుఁ డన్యరాజ తే
జోజయశాలి శౌర్యుఁడు విశుద్ధ యశశ్శరదిందుచంద్రికా
రాజిత సర్వలోకుఁ డపరాజిత భూరిభుజాకృపాణ ధా
రాజలశాంత శాత్రవపరాగుఁడు రాజమహేంద్రుఁ డున్నతిన్"

అని యాతనిని రాజమహేంద్రుఁడని పేర్కొనియున్నాఁడు. ఈ నామసాదృశ్యమునుబట్టి మాళవాధీశుఁడగు రాజమహేంద్రుని కొడుకగు సారంగధరుఁడు సిద్ధుఁడయ్యెనను కథా విషయమును బురస్కరించికొని యింతకాలము నుండి లోకమే మాత్రము నెఱుఁగని నన్నయ గ్రంథ మిప్పు డెట్లు హఠాత్తుగా బయలుపడెనను ప్రశ్నకు సమాధానము కుదుర్చుకొనుటకై, సారంగధరుఁడు బాల్యమున నన్నయభట్టు రచించిన లక్షణమును జదువుట, దానిని లోకమున నిలుపుటకు బాలసరస్వతి కిచ్చుట మొదలగు కథనంతను నప్పకవియే కల్పించి యాంధ్రదేశము నేలిన చాళుక్యరాజగు రాజమహేంద్రునిపైఁ బెట్టియుండవచ్చును. అప్పకవి కథ, లేదా విష్ణువప్పకవికిఁ జెప్పినకథ, వాస్తవమే యైనచో బాలసరస్వతి తనకా గ్రంథము లభించిన రీతిని దెలుపు సందర్భమున సారంగధరుని పేరైన నెత్తకుండునా! అయితే అప్పకవి దీనినా సారంగధరుని కథతో ముడిపెట్టుట కనువగునట్లుగా నాతని కొక సిద్ధుఁడు తెచ్చియిచ్చెనని యొక చిన్న సూచన యొకప్రతిలో మాత్రము పీఠికలోఁ గానవచ్చుచున్నది. ఆ పీఠికలోని పద్యములివి—

ఏమి మహాద్భుతం బిది హారీ ! హారి! యెక్కడి యాంధ్రశబ్దచిం
తామణిఫక్కి ! యెక్కడి మతంగనగంబు! యుగాదిసంభవుం
డై మని చన్న నన్నయ మహాకవి యెవ్వఁడు సిద్ధుఁడెవ్వఁడా
హా మదగణ్య పుణ్య సముదగ్రతఁ జేకుఱుఁగాదె యారయన్"

మ. ఇలఁబ్రజ్ఞానిధులౌకవు ల్మనుపులేరే ! వారు వ్యాఖ్యానక
ర్తలుగానోపరె ? పెక్కువత్సరము లంతర్యాతమైయున్న యీ
తెలుఁగు వ్యాకరణంబు నాకొసఁగెఁ బ్రీతిం డీక గావింపుమం
చల సిద్ధుండు మదిష్టదేవత విరూపాక్షుండు నిక్కంబుగన్.

ఇట్లు చెప్పుటచే నది తనకు లభ్యమైన రీతిగాఁదానే యత్యాశ్చర్యమును బొందినట్లగపడుచున్నది. మఱియు నాతెచ్చియిచ్చిన సిద్ధుఁడు తనయిష్టదైవం బగు విరూపాక్షుఁడేయనికూడఁ జెప్పినాఁడు. కావున,నప్పకవికిఁగొంతపూర్వుఁడై మొట్టమొదట నన్నయ్యఫక్కికి వ్యాఖ్యానము రచించినాఁడన్న బాలసరస్వతి యైనను ఆ నన్నయఫక్కికి సారంగధరుని కథకు సంబంధమున్నట్లు చెప్పలేదు. "నన్నయ యెక్కడ, సిద్ధుఁడెక్కడ" అనివీరికి సంబంధమేలేనట్లు చెప్పుచున్నాఁడు. ఈ కథయు నాంధ్రదేశమునకు సంబంధించిన దని యాఁతఁడెంచె ననుటకును నిదర్శనము లేదు. మఱియు నంతకు సుమారు రెండు శతాబ్దుల పూర్వమున నాంధ్రదేశీయుఁడగు గౌరన యీ నవనాథచరిత్రమున నా రాజమహేంద్ర సారంగధరుల కథను వర్ణించునప్పటికీకథ యాంధ్రదేశమునకు సంబంధించిన దను భావమే ప్రబలియున్నచో, రాజనరేంద్రుని రాజమహేంద్రవరము రాజధానిగా నాంధ్రదేశము నేలిన రాజుగను, ఆకథ యీదేశమున జరిగినదిగను వర్ణింపకుండునా? ఇది యంతయు మాళవదేశమునందలి మాంధాతపురమునకు సంబంధించినదిగాను, సారంగధరునికి గాలుచేతులు వచ్చినపిదప, నచ్చటినుండి మీననాథుఁడు మాల్యవంతమునకును, పిదప నా పశ్చిమదేశభాగముమీఁదుగనే హిమవత్పర్వమునకుఁ బోయినట్లును, నాగార్జునసిద్ధుఁడుమాత్రమె యాంధ్రదేశమున సంచారము చేసినట్లును, నిందు వర్ణింపఁబడియున్నది. కావున, గౌరనకాలమునాటికి సారంగధరుని గూర్చినకథ యాంధ్రదేశమున జరిగిన దనిగాని సారంగధరుఁ డాంధ్రదేశీయుఁడై యాంధ్రభాష నెఱింగి తల్లిఋణము నేర్చినవాఁ డనిగాని, వాడుక యేమాత్రము నున్నట్లగపడలేదు. ఇఁక పదునేడవ శతాబ్ది మొదట, ననఁగా క్రీ. శ. 1630 సంవత్సరప్రాంతమున తంజావూరిలో రఘునాథరాయల యాస్థానము నలంకరించి, నవనాథకథలలో నొకటి యగు సారంగధరచరిత్రమును ప్రబంధముగా రచించిన చేమకూర వెంకటకవిగూడ సారంగధరున కాంధ్రదేశముతోఁడను నన్నయవ్యాకరణముతోఁడను సంబంధ మున్నట్లు తెలిపియుండలేదు. ఈతఁడును గౌరనవలె రాజనరేంద్రుని మాళవపతిగానే వర్ణించియున్నాఁడు.

"మహిని రాజనరేంద్రుఁడు <u>మాళవపతి</u>
రాజరాజనరేంద్రుండు రాజరాజు
ననఁగఁ బేరెన్నికకు నెక్కి యతిశయిల్లు
నింద్రవిభవుండు రాజమహేంద్ర విభుఁడు."

(సారంగధర చరిత్ర. 1 ఆ. 5)

కథావిషయమునను గొంతవఱకు భాషలోను గూడ నీతఁడు గౌరన ననుసరించినవాఁడే యైనను, దనకాలమున సారంగధరుని కథ కాంధ్రదేశ

సంబంధము కలదనువాడుక ప్రబలియున్నచో నాతఁ డద్దానిని సూచించియైన నుండకపోఁడుగదా. ఈతనికి సమకాలికుఁడో సుమారు పాతిక సంవత్సరముల తరువాతివాఁడో యగు నప్పకవి యీతని సారంగధరచరిత్రమునుండి లక్ష్యముల గ్రహించి యుండుటచే సారంగధరుని గూర్చిన కథయంతయు మాళవదేశమునకు సంబంధిచినదే యని యాతనికిఁ దెలియక యుండదుగదా. కావున నన్నయభక్కి నాంధ్రీకరించు సందర్భమునఁ దన కిష్టదైవ మగు విష్ణుమూర్తి మూలముగా వెల్లడించిన సారంగధరుని గాథయాతయు నప్పకవి సందర్భానుకూలముగాఁ గల్పించినదే యని తోఁచుచున్నది. *

---

* అప్పకవికి సుమారొకశతాబ్ది పూర్వము, అనఁగా క్రీ. శ. 1560 ప్రాంతమున బాలభాగవతమును ద్విపదకావ్యముగ రచించిన దోనేరు కోనేరునాథకవిని, కృతిపతియు, చాళుక్యకంఠీరవుఁడును, బుక్కభూప ప్రపౌత్రుఁడు నగు చినతిమ్మభూపాలుఁడు, పరీక్షిత్తునుండి తన తండ్రివఱకు 45 తరము లని వినఁబడుఁ గావున, నా వంశక్రమముఁ దెలుపవలయు నని ప్రార్థించుటయు, నాతఁ డట్లే చేయుచుఁ జంద్రవంశమునఁ జాళుక్యభూపాలునకు జగదేకమల్లుఁడు నాతనికి విష్ణువర్ధనుఁడు గలిగి రనియు, నాతనికి రత్నాజియందు విమలాదిత్యుఁడు, నాతనికి భానుమతియందు రాజరాజ నరేంద్రుఁడు గలిగెననియు, నీతఁడు రాజమహేంద్రవరం బను పేరి రాజధానిం గట్టించి వేఁగిదేశం బేలె ననియు,

"ఆ రాజమణికార్యుఁ డగు పెద్దకొడుకు, సారంగధరుఁ డతికాంతుఁడై యుండి,
ఆసక్తిఁ బినతల్లియైన చిత్రాంగి, చేసిన యాపదఁ జెచ్చెరఁ గడచి
అనఘుఁడై చౌరంగి యను సిద్ధుఁ డయ్యె, జననాథ నేఁడును జగతిపై నిలిచె
అతఁడె యా భారతాఖ్యానంబునందు, ప్రతిలేని మొదలి పర్వంబుల మూఁటి
నంధ్రఁ దెనుంగున నా నన్నపార్యుఁ, డందఱు వెఱఁగందు నట్లుగా నుడువ,
అతఁడు శ్రీకాంతయం దాత్మజుఁ గనియె, చతురతోపేంద్ర భుజాళుక్యభీము"

అని గ్రంథాంతమునఁ జెప్పియున్నాఁడు.

ఇందు వర్ణింపఁబడిన వంశక్రమము రాజమహేంద్రవరము నేలిన చాళుక్యవంశీయుఁడగు రాజరాజున కేమాత్రము సంబంధించినదిగాఁ గనఁబడదు. నడుమ నాతని పేరు మాత్రము జొనుపఁబడినట్లున్నది. అందలి జగదేకమల్ల, విశ్వేశ్వర, కృష్ణకందారరాయ, కళ్యాణ బిజ్జల మొదలగుపేళ్లు పశ్చిమదేశభాగము నేలిన రాజవంశములకు సంబంధించినవిగా నుండుటచేత, నా వంశములోనివాఁడే యైన మాంధాతపురాధీశుఁడగు రాజరాజును, నామసామ్యముచే రాజమహేంద్రవర పట్టణమున కధిపతిగా వర్ణించి యాతని కొమారుఁ డగు సారంగధరునిగూఁడ చేర్కొని, వీరిని విజయనగరాధిపుఁడైన చినతిమ్మ నృపాలుని పూర్వపురుషులనుగాఁ గవి వర్ణించి యున్నాఁడు. ఇట్టి సందర్భము గలిగినపుడైనను, సారంగధరునకు నన్నయభక్కితోఁ గల సంబంధమును గూర్చి యితఁ డేమియుఁ జెప్పలేదు. ఈ విషయము దేశమం దంతగా వ్యాప్తిగాంచి నట్లునులేదు. కావుననే యీతనికిఁ దరువాతివాఁ డగు చేమకూర వెంకటకవియు నీ కథ కాంధ్రదేశసంబంధమును గల్పింపక, మాళవదేశమున జరిగినదానిగనె వర్ణించియున్నాఁడు.

సారంగధరుని గూర్చిన కథలు.

మత్స్యేంద్రనాథుని యనుగ్రహమున సిద్ధుఁడై చౌరంగి యను పేరు వహించిన యీ సారంగధరునికథ భిన్నరీతులఁ గానవచ్చుచున్నది. మహారాష్ట్ర భాషలోని నవనాథచరిత్రనుబట్టి రచింపఁబడిన తెలుఁగుగ్రంథములోని 'చౌరంగి' పేరు కృష్ణాగరుఁడని కలదు. ఈతఁడు కౌండిన్యనగరాధిపుఁ డగు శశాంగ నృపాలుని పుత్త్రుఁడు. ఈతని పట్టమహిషి మందాకిని. వీరికిఁ జిరకాలము సంతానము లేకుండుటచే వీ రుమాధవుని ధ్యానించి సంగమేశ్వరమున నాతనిఁ బూజింప నా ప్రదేశమున నొకనాఁడు రా జర్ఘ్యం బిడుసమయమున శివవీర్య బలముచే నాతని యంజలీభాగంబున నర్భకుం డుద్భవించెను. ఆతనిం దెచ్చిరాజు భార్య కొసఁగి కృష్ణాగరుఁడని నామకరణం బొనర్చెను. పిదప నీతనికి వివాహముఁ జేయరాజు ప్రయత్నము చేయుసమయమున మందాకినీదేవి మరణించుటయు, రాజు కొమరునికై యుద్దేశించిన చిత్రకూట నగరాధిపుని కుమార్తెయగు భుజావంతిని దానెవివాహమయ్యెను. ఈమెయొకప్పుడు నవయౌవనుఁడగుకృష్ణాగరునిఁ జూచి మోహించి, రాజు మృగయావినోదంబున నరణ్యంబునకేగినతఱి యొక చెలికత్తియను బంపి యాతనిం బిలిపించి తన చిత్తంబునఁ గల చిత్తజుని తాపమును వెలిఁబెట్ట నాతఁ డతిక్రుద్ధుండై యామె ప్రార్థనమును దిరస్కరించి తన యింటికిఁ బోయెను. పిదప నీ విషయము కృష్ణాగరుఁడు తండ్రి కెఱింగించునేమో యనుభయముచేఁ బరితపించుచుండు సమయమునఁ దన చెలికత్తె చేసిన దుర్బోధనలచే నేరంబు కుమారునిపై వైచి, రాజునకుఁ గోపముపుట్టించి, కరపాద ఖండనముఁ జేయించెను. అప్పుడాయూరఁ దిమ్మరుచున్న గోరక్షనాథుఁ డీ విషయము మత్స్యనాథునికిఁ దెలిపి కృష్ణాగరుఁడు శివవీర్యోద్భవుండగుట యెఱింగి, చతురంగ పీఠంబుపై కరచరణంబులు ఖండింపఁబడిన కతంబున నాతనికిఁ జౌరంగనాథనామం బిడి తండ్రి కెఱింగించి వానిందోడ్కొని బదరికాశ్రమంబునకుం జని, యచ్చట ఘోరతపోనియమంబునఁ గరచరణములతోఁ గూడ మహాసిద్ధుల నాతఁడు బడయునట్లుచేసి యనుగ్రహించెను.

చేమకూర వెంకటకవి సారంగధరచరిత్రకుఁ బీఠిక వ్రాయుచు నందా కథకు మూల మనందగిన చౌరంగికథ నవనాథ చరిత్రములం దిట్లు గలదని యీ క్రిందికథను వేదము వెంకటరాయశాస్త్రులుగా రిచ్చియున్నారు. రుద్రపురమున భులేశ్వరుఁ డను రాజు గలఁడు. అతనికి చంద్రావతి, శోభావతియను నిద్దఱుభార్యలు. శోభావతి సవతిని వేలార్చుటకై యామెపై అంకులుమోపి గర్భిణియగు నామె నరణ్యమునకు వెడలఁగొట్టించెను. ఒక శివాలయముకడ నొకగంధర్వకన్య యీమెకు మత్స్యేంద్రవ్రతమునుపదేశించెను. చంద్రావతియు మునుల యాశ్రమమున నొకసుతునిఁగని, చంద్రశేఖరుఁడని మునులచే నామకరణము చేయఁబడిన యాతనికి మత్స్యేంద్రోపాస్తి నుపదేశించెను. ఒకప్పుడు

భువనేశ్వరుఁడు యజ్ఞము చేయుచుండఁగా మునీశ్వరులతోఁ గూడి యీ కుమారుఁడచ్చటకుఁ బోవుటయు యజ్ఞభూమికడ మునిశిష్యులతో బంతులాడుచున్న యీ కుమారుని శోభావతి చూచి మోహించి, యాతనిబంతి తన చేటికచేఁ దెప్పించికొనెను. బంతి యడుగఁబోయిన చంద్రశేఖరునికిని శోభావతికిని పావురమడుగంబోయిన సారంగధరునికి చిత్రాంగికి జరిగిన వృత్తమె జరిగినది. శోభావతీ ప్రేరణంబున రాజు చంద్రశేఖరుని కాలుసేతులు తలారులచేఁ దఱుఁగించెను. మత్స్యేంద్రనాథస్మరణముచే నాతఁడు కాలుసేతుల మరలఁ బడసి తల్లియొద్దకుఁబోయెను. రాజు తథ్యమును దెలిసికొని శోకింప మత్స్యేంద్రనాథుఁడాతనిచేఁ బ్రాయశ్చిత్తముగా నొక శివాలయము నిర్మింపఁ జేసెను. అదియే బదరికాశ్రమమున భులేశ్వర మను పేర నున్న శివాలయ మఁట.

వీనినిఁ బోలినకథ యొకటి కొంతభేదముతోఁ గన్నడభాషలోఁ గూడ 'కుమారరాముని కథ' యను పేరుతోఁ బాడసూపుచున్నది. పదునాల్గవశతాబ్దిని కంపిలిరాయఁ డను రాజొకఁడు హంపీసమీపమునఁ గల కంపిలినగరము పాలించుచుండెను. ఈతనికిఁ గుమారరాముఁడను కుమారుఁడొకఁడు కలఁడు. ఈతఁడు మహాశూరుఁడు. బాహుబలపరాక్రమశాలి. దిగ్విజయార్థము బయలుదేరి యనేకులగు రాజుల నోడించి, తండ్రికిఁ గప్పముగట్టునట్లు చేసెను. మిక్కిలి బలవంతుఁడగు బల్లాలరాజు నెదుర సమకట్టి ఓరుగల్లు ప్రతాపరుద్రుని సహాయమును వేఁడ, నాతఁడందుల కొల్లనందున నాతనితోఁబోరి ప్రతాపరుద్రకుమారుని బంధించి పిదపవానిని విడిచిపుచ్చి, ఢిల్లీసుల్తాను సాయమును గోరెను. ఒకనాఁడు కంపిలిరాయఁడు వేటకై యరణ్యమునకుఁ బోయిన సమయమున కుమారరాముఁడు స్నేహితులతోఁ జెండ్లాట నాడుచుండ నా బంతి విధివశమున రాజు రెండవభార్యయగు రత్నాజిమేడపైఁ బడెనఁట. దానిని తెచ్చుకొనుటకీతఁడచటికిఁబోయి యామె నడుగఁగా నామె నీతనిని మోహించి, క్రీడాగృహమునకు రమ్మనుటయు, నాతఁడా పాపకార్యమున కంగీకరింపక విదిలించుకొని పాఱిపోయెను. రా జరణ్యమునుండి యింటికి రాగానే రత్నాజి కుమారరాముఁడు తండ్రియింట లేని సమయముఁజూచి తన మేడకు వచ్చి తన్ను బలాత్కరించెనని కొండెములు చెప్పఁగా, రా జామె మాటలను నమ్మి కుమారునికి మరణదండనము విధించెను. మంత్రియగు బయిచప్ప రత్నాజి చేసిన మోసమును దెలిసికొని కుమారు నొక పాతాళగృహమున దాఁచి, యాతని వధింపించితి నని రాజుతోఁజెప్పి యాతనిని సమ్మతింపఁజేసెను. రా జన్యాయముగఁ గుమారుని జంపించె నన్న వార్త లోకమున వ్యాపించెను. ఈ సందర్భమును ఢిల్లీ సుల్తాను దెలిసికొని, కంపలి రాజ్యమును స్వాధీనము చేసికొనుటకై కొంత సైన్యముతో బహదూర్ ఖానును బంపి, యాతఁడద్దానిని సాధింపలేక పోఁగాఁ దానె స్వయముగా వచ్చి కోటను ముట్టడించెను. అప్పుడు కుమారరాముఁడు జీవించియున్నచో శత్రువును సులభముగా

పాఱంద్రోలి కోటను రక్షించియుండెడివాఁ డని జనులందఱు రాజును నిందింప సాగిరి. ఆ సమయమున బైచప్ప మంత్రి భూగృహమునుండి కుమారరామునిఁ దీసికొనివచ్చి, యాతని ముందిడికొని కోటవాకిలి దెఱచుటయు, నా కుమార రాముఁడు శత్రుసేనలనుఁ జెండాడి, యావలికిఁ బాఱంద్రోలెను. కాని ఢిల్లీ సుల్తానుసేన లపారముగా నుండుటచే, వారితోఁ బోరాడుచు కుమారరాముఁడు రణరంగమునఁ బ్రాణముల విడువవలసిన వాఁడయ్యెనఁట.

ఇట్టి కుమారరామ చరితమును కన్నడమున రచించినవాఁడు గంగా ధరుఁ డను శైవ కవి. ఈతని కాలము నిశ్చయముగాఁ దెలియకున్నను, పదు నాల్గవ శతాబ్ది పూర్వభాగమున ఢిల్లీ సుల్తానుగానున్న మహమ్మద్ బిన్ తుగ్లకు అనునాతఁడు కంపిలిరాయనిపై దండెత్తి యా నగరమును స్వాధీన పఱచుకొనినట్లు, చారిత్రక నిదర్శనములుఁ గలవు. రాజమహేంద్రవరమందు వలెనే అచ్చటను గొన్ని స్థలములను 'చిత్రాంగి మేడ రత్నాంగిమేడ యున్న స్థలము' లని చెప్పిచూపుచుండు వాడుకయుఁ గలదఁట. కాలుసేతులు నఱుక బడిన పిదప, సిద్ధుఁడగుటను గూర్చిన గాథ లేకపోయినను, మొత్తముకథలోఁ గొంత సామ్యము లేకపోలేదు. మన సారంగధరుని కథ మహారాష్ట్రదేశము నకు సంబంధించినదిగా గౌరన చెప్పుచున్నాఁడు. ఈతఁడు శ్రీగిరికవి వ్రాసిన పద్య ప్రబంధమును బట్టిగదా వ్రాసినాఁడు. ఆతఁ డీతనికి పూర్వుఁడై యుండును. మఱియు బౌద్ధ జాతకములలో గూడ, వీనిని బోలిన కథయే గల దఁట. దీనినిబట్టి విచారింపగా, కొన్ని యితిహాస పురాణములలోని గాథల నా యా దేశములవా రొక్కొక కాలమున తమ తమ దేశములందుఁ బ్రబలిన ప్రసిద్ధపురుషుల కథలతో ముడిపెట్టికొని, యా యా స్థలమహాత్మ్యములను బ్రకటించు రీతిగా నీ సారంగధరుని కథ మిగులు ప్రాచీనమే యై, దేశ కాల ములను బట్టి, పెక్కు మార్పులనుఁ బొంది, యనేకరూపములఁ బొడగట్టుచున్న దని చెప్పఁ దగియున్నది. మొత్తముమీఁద, గౌరనకాలమునాఁటికి సారంగ ధరునికథతో నాంధ్రదేశము నేలిన చాళుక్య వంశీయుఁడగు రాజరాజునకుఁ గాని, నన్నయభట్టీయమునకుఁగాని సంబంధములే దని నిశ్చయింపవలసి యున్నది.

**రచనలు, కవితావిశేషములు.**

గౌరనకవి యాంధ్రరచనములలో హరిశ్చంద్రద్విపద ఇదివఱకే ప్రక టింపఁబడి ప్రసిద్ధమై యున్నది. సంస్కృతమున లక్షణదీపిక యను నొక గ్రంథమును గూడ నీతఁడు రచించెను. అందుఁగూడ రేచర్లవంశాంబుధిపూర్ణ చంద్రుఁడగు సింగయ మాధవేన్ద్రునికి మహామాత్యుఁడగు పోతరాజునకు సోదరుఁడైన అయ్యల ప్రభుని తనయుఁ డగు గౌరనార్యుఁ డని చెప్పు కొనియున్న ట్లింతకుఁబూర్వ ముదాహరింపఁ బడిన శ్లోకములను బట్టి తెలి

యుచునే యున్నది. అనేక లక్షణ గ్రంథములనుండి యేర్చికూర్చిన యుదాహరణములతోఁ గూడిన గ్రంథమీ 'లక్షణ దీపిక'.

"ఉదాహరణ రత్నాని లక్షణ గ్రన్థసన్నిధు,
సమాకృష్య సతాం భూత్యై వక్ష్యే లక్షణదీపికాం".

అని చెప్పియున్నాఁడు. ఈ గ్రంథమునందలి విషయ సూచిక యిది:—

"వర్ణానాముద్భవఃపశ్చా ద్వ్యక్తిసంఖ్యా తతఃపరం
భూత బీజవిచారశ్చ తతోవర్ణగ్రహాఽపి
ప్రయోగనిర్ణయ స్తేషాం శుభాశుభ ఫలానిచ
గణానాంచాభిధానాని స్వరూపాణ్యధిదేవతాః
వర్ణ భేదగ్రహా స్తత్ర శుభాశుభ ఫలానిచ
మిత్రామిత్ర విచారశ్చ నక్షత్రాణిచ రాశయః
మృతవేళాగ్రహావస్థా మాతృకా పూజనక్రమః
కర్తుః కారయితుశ్చైవ ప్రబన్ధానాం చ లక్షణం.
వక్ష్యతే తత్ర సకలం మయా లక్షణవేదినా."

ఇందు చమత్కారచంద్రిక, సాహిత్యచూడామణి, శారదాతిలకము, రూపావతారము, బృహజ్జాతకము, సాహిత్య చంద్రోదయము మొదలగు ననేకలక్షణగ్రంథములనుండి యా యా విషయములను గూర్చిన ప్రమాణ శ్లోకములు సంగ్రహింపఁ బడియున్నవి. గ్రంథాంతమున నీ శ్లోకము గలదు.

"ఏషా లక్షణ దీపికా విజయతే విద్వజ్జనానన్దినీ
ఛందో వ్యాకరణాద్యనేక వివిధ గ్రంథప్రయోగాన్వితా
గర్వాత్సర్వ కుతర్కకర్కశ కవిశ్రీవాసదాసాశ్రిత
వ్యాళీ సత్కవిరాజకల్పలతికా కల్పాంతరస్థాయినీ"

ఇట్లు గౌరన విరచితములు మూఁడుగ్రంథములుగలవని తెలియవచ్చుచున్నది. వీనిలో నెద్దానిలోను దక్కినవానిఁగూర్చి ప్రశంసింపకుండుటచే, వీని పౌర్వాపర్యమునుగూర్చి తెలిసికొనుట కవకాశమే కలుగుట లేదు. తెలుఁగు రచనలు రెండింటిలో నీ నవనాథచరితము శాంతభిక్షావృత్తిరాయని ప్రేరణమున శ్రీశైల మల్లికార్జునున కంకిత మొనర్పఁబడిన ట్లిందు కలదు. కాని హరిశ్చంద్ర ద్విపదలో నిట్టి విశేషము లేమియుఁ జెప్పఁబడియుండలేదు. మల్లికార్జున దేవుని భ్రమరాంబికా మహాశక్తినిఁ గొలిచి, హేరంబునిఁ బొగడి, వారిజాసను రాణిఁ బ్రార్థించి, కాళిదాసాది కవులను దలఁచి:—

"చెలఁగి ఋగ్వేద ప్రసిద్ధుఁడై జగతి
వెలయు హరిశ్చంద్రవిభు పుణ్యచరితఁ
గవితాచమత్కృతిఁ గాంచి హర్షించి
కవులందఱును శిరఃకంపంబు సేయఁ
బచరించి వీనుల పండువుగాఁగ, రచియింతు"

నని తన కులక్రమమును జెప్పికొని, "శ్రీ కరంబుగ విరచింప నేగోరు నా కథావృత్తాంత మదియెట్టులనిన," అని వెంటనే కథాప్రారంభమును జేసినాఁడు. పూర్వభాగాంతమున భాగాంత విశేషములను నియమములను నేమియుఁ బాటించలేదు. ఉత్తర భాగాంతమున మాత్రము—

"భ్రమరాంబప్రసాద సంప్రాప్త కవిత్వ
నునుహితసామ్రాజ్య సుఖపరాయణుఁడు
చతుర సాహిత్య లక్షణ చక్రవర్తి
ప్రతివాది మదగజ పంచాననుండు
మతిమంతుఁ డయ్యల మంత్రిపుంగవుని
సుతుఁడు గౌరనమంత్రి సుకవిశేఖరుఁడు
కవు లెన్న నుత్తర కథ రచియించె"

అని మాత్రము చెప్పి ఫలశ్రుతితో గ్రంథమును ముగించెను. అనఁగా నీ గ్రంథరచనా సందర్భమున దేవమానవులయొక్క ప్రేరణము గాని, వారి కంకిత మిచ్చుటగాని సంభవింపలేదు. కావుననే యిది యాతని తొలి రచన యేమో యని సందేహించుట కవకాశముకలదు. కాని యిదియే యాతని బుద్ధి పరిపక్వముఁ జెందిన పిదప నొనరించిన ప్రౌఢరచన యనిపించుటకుఁ దగిన నిదర్శనములును లేకపోలేదు. నవనాథ చరిత్ర రచనాసందర్భమున, మల్లికార్జున భ్రమరాంబికలను హేరంబునేగాక యిచ్చటి కథాసందర్భమున కనుకూలముగా వీరభద్రుని నందికేశ్వరుని ప్రమథగణములను సిద్ధముఖ్యులనుఁ గొల్చి, బాణాది సత్కవులకు మ్రొక్కినాఁడు. సప్తసంతతులందును గవిత్వమాకల్పమైన కీర్తిని గలిగించునదిగావున నేదైన నొక కథావృత్తాంతమును కావ్యముగ రచింపఁదలఁచి నట్లు చెప్పియున్నాఁడు. అంత, శ్రీశైలమఠాధిపతియగు ముక్తిశాంత భిక్షావృత్తిరాయఁడు రాజతీవిని గొలువుండి, అవిరళ యోగ విద్యాధికులైన నవనాథవరుల పుణ్యప్రవర్తనల పరగ శ్రీగిరికవి పద్యబంధముల విరచించినాఁడది ద్విపదకావ్యముగఁ జెప్పింపవలయుఁ బ్రసిద్ధి వెంపలర,

"ఇప్పుడు గల సుకవీంద్రులలోన
సరససాహిత్య లక్షణ వివేకముల

సురుచిర మధుర వచోవిలాసముల
గుణశీలములను సద్గుణకలాపముల''

నలవడ్డవాఁడెవ్వఁడని విచారించి నాఁడఁట. పిదప, గౌరనాహ్వయుఁ బిలిపించి నవనాథచరితంబు ద్విపదకావ్యముగాఁజెప్పి శంకరున కంకితం బొనరింపు మన్నాఁడు. దీనినిబట్టి సప్తసంతానములలో నొకటి గావున నొక కృతి రచింపఁ దలఁచితినని చెప్పుకొనుట, సరససాహిత్యలక్షణ వివేకము లలవడ్డ వాఁడెవ్వరని విచారించి శాంతరాయఁడు తెలిసికొనవలసి వచ్చుట, మొదలగునవి యిది యీతని తొలిరచనయే గావచ్చునని పించుచున్నవి. హరిశ్చంద్ర రచనాకాలమునాఁటికీతఁ డీ బాహ్యాడంబరముల నన్నిటినివదిలిపెట్టినను, సరస సాహిత్యలక్షణ విచక్షణుఁడను బిరుదవిఖ్యాతిచేఁ బెంపొందిన వాఁడ'నని చెప్పికొన్నాఁడు. ఇప్పటి కితనికి స్వీయరచనాపటిమయందు నమ్మకము గూడఁ జిక్కినట్లున్నది. కావుననే యీ కావ్యమును దన కవితా చమత్కృతిఁగాంచిహర్షించి కవులందఱును శిరఃకంపంబుసేయఁ బచరించి వీనులపండువుగాఁగ నీకావ్యమును విరచింతు' నన్నాఁడు. దీనిని వెనుకటిదానివలె చరిత్ర కథనము మాత్రముగాఁ గాక, కవితాచమత్కృతినిజూపుచు రసవంతమైన ప్రౌఢప్రబంధముగాఁ జేయవలయుననియే యీతఁడు తలపెట్టిన ట్లగపడుచున్నది. దానికిఁ దగినట్లుగనె తొలికావ్యమందు బాణాదికవులను దలఁచినవాఁడీ హరిశ్చంద్ర ద్విపదలో కాళిదాసాదులగు మహాకవుల'' నభిమతసిద్ధికిఁ దలంచినాఁడు. నవనాథ కథాకథనసందర్భమున బాణుని, కవులకు శిరఃకంపంబు గలిగింపఁగల రసవత్కావ్యరచనా సందర్భమునఁ గాళిదాసును స్మరించుట యుక్తంబె గదా! శివకవులు వాస్తవముగా భవికవులను స్మరింపనే స్మరింపరు. గౌరన యితరశైవకవులవలె నాంధ్రకవులను స్మరింపలేదుగాని, బాణ కాళిదాసులను మాత్రమెట్లో స్మరించినాఁడు. ఈతనికి శైవమునందంత పట్టుదల లేనట్లున్నది. ఋగ్వేదకాలము నుండియుఁ బ్రసిద్ధంబై యుండిన హరిశ్చంద్రకథను జెప్పుదుననుచు, దానిని విశేషముగా స్మరించినాఁడు. హరిశ్చంద్రలోఁ గృతిపతియే లేకపోవుటచేఁ గాఁబోలు, షష్ఠ్యంత రచన మొదలగువానిని బాటింపకున్నను నవనాథచరిత్రమున షష్ఠ్యంతములతో ''సర్వజ్ఞునకు ముక్తిశాంతరాయనికి'' అనవరతాభ్యుదయాభివృద్ధిని గోరి, ''శ్రీ మల్లికార్జున శ్రీమహాదేవుపేరఁ'' దన గ్రంథమును రచించెను. సోమనాథాదుల కృతులలో షష్ఠ్యంతములు లేవు. కృత్యాదిని ఆశ్వాసాంతమునను గూడఁ గృతిపతినిగూర్చిన సంబోధనలు మాత్రముకలవు. పూర్వకవుల ప్రబంధఫక్కి నెఱింగినవాఁ డగుటచేఁ గాఁబోలు, గౌరన షష్ఠ్యంతములను గ్రంథరచనను బ్రోత్సహించిన శాంతరాయనియెడలఁ బ్రయోగించి, యాతని కభ్యుదయాభివృద్ధులనొసఁగు శ్రీగిరిభర్త పేరగ్రంథమురచింతునని వాక్యాన్వయమును గుదుర్చుకొనినాఁడు. ఇట్లు కృతిపతి 'పేర' రచించుఫక్కి ద్విపదలలో

రంగనాథ రామాయణమునఁ గనఁబడుచున్నది. అక్కడ కృతిపతి కోన విఠ్ఠల రాజు రామాయణమును 'దన పేర' రచింపుమని బుద్ధారెడ్డితోఁ జెప్పినట్లు కలదు. కావున నాతఁ డట్లుచేసెను. ఆ ఫక్కియే గౌరన మల్లికార్జునుని విషయమునఁ గూడ నవలంబించియుండును. హరిశ్చంద్రద్విపదలోఁ బూర్వప్రబంధ రచనాసంప్రదాయములు పాటింపఁబడకున్నను, అందలి రచనాఫక్కి సంభాషణ శైలి, స్వభావోన్మీలనశక్తి జాతీయప్రయోగనైపుణి, రసావిష్కరణ దృష్టి భావౌచిత్యపోషణము మొదలగునవి దీనినొక ప్రౌఢప్రబంధముగఁ జేయుటయే గాక గౌరనామాత్యునికిఁగల "సరససాహిత్య లక్షణవిచక్షణుఁడను" బిరుదును సార్థకము చేయుచున్నవి. నవనాథచరిత్ర యాతని తొలిరచన యగుటచేతనో, అది మఱియొక కావ్యమున కనుసరణమగుటచేతనో యొక విధమగు మత గ్రంథముగాఁ బరిగణింపఁ బడుటచేతనో, గౌరన పరిణత కవితారచనాశక్తి దీనియందంతగాఁ గనఁబడుటలేదు; కాని భావములయందు పోకడలయందు నీ రెంటికిని విశేషసామ్యము కల దనుట కనేకనిదర్శనములు కలవు. కొన్నిచోటుల నొకదానిలోని వాక్యములును ద్విపదభాగములును మఱియొకదానిలోఁ గనఁబడుచుండును. శాంతరాయల కొలువును వర్ణించు సందర్భమున నాతఁడు,

"కర్పూర హిమజల కాశ్మీరమిళిత
దర్పసారాంబుసిక్త ప్రదేశమును
దపనీయ జాలకాంతరగత ధూప
విపుల సౌరభసమన్విత గంధవాహ ...
భాసిల్లునిజ సభాభవనంబునందు
శ్రీసముజ్జ్వల రత్నసింహాసనమున
నాసీనుఁడై యుండె."

హరిశ్చంద్ర ద్విపదలో దేవేంద్రుఁడును—

" గలిగి నానాధూప గంధబంధురముఁ
గర్పూరచందన కాశ్మీరమిళిత
దర్పసారాంబు సిక్తప్రదేశంబు
నిరుపమ నిజసభానిలయంబునందుఁ
బరఁగు చింతామణి భద్రపీఠమునఁ
దనరనాసీనుఁడై " యుండె నని వర్ణింపఁబడెను.

**గంగావర్ణనము.**

**నవనాథ చరిత్ర**—"అలినీల కుంతలి నావర్తనాభిఁ
గమనీయచక్రవాకస్తని జారు
కుముదగంధిని బిసకోమలహస్త
నతులశైవాల రోమావళీ కలిత

నతిసమున్నత సైకతాంచితజఘన
లలితశీకరహార లతికాసమేత"

హరిశ్చంద్ర—" సరససైకతసీమ జఘనంబు గాఁగ
సురుచిరంబగు మేటినుడి నాభి గాఁగ
సునుఁదీఁగనాచులే నూఁగారు గాఁగ
నెనయు జక్కవలు పాలిండులు గాఁగ
సరవిఁ బై ల్లెసఁగెడు జలకణపంక్తు
లరుదారు మాక్తికహారముల్ గాఁగ"

మీననాథుఁడు హిమవంతమునకుఁ బోవునపుడు మార్గమధ్యమునఁ గాశినిదర్శించుట, హరిశ్చంద్రుఁడు కాశికిఁ బోవుట యను సందర్భముల జేయఁబడిన కాశీవర్ణనమందలి సామ్యము:—

నవనాథ—" వినుఁడు విప్రునిఁ దెగవేసినవాఁడు
అనిశంబు నసృతంబులాడెడివాఁడు
కామించి గురుపత్నిఁ గవసినవాఁడు
సొలవక వచ్చియిచ్చట మృతినొంది
కన్నువినుకలి కంకణమునుదమ్మి
గన్నపాపని పుత్రె కంచంబు నలఁతి... "

హరిశ్చంద్ర—" కామార్తి విప్రుని వధియించునతఁడు,
కామాంధుఁడై తల్లిఁ గవిసినయతఁడు...
జంతు సముదాయమైన నిచ్చటమృతిఁబొంది,
మిన్నేటి జడలును మిక్కిలి కన్ను
పులితోలు గాసెయు పునుక కంచంబు,
గల యితఁడాతఁడై ... ... ... ... "

హరిశ్చంద్రలో—" ధవళగోపుర చతుర్ద్వారబంధురము,
ప్రవిమల ముక్తాతపత్రసుందరము
నగణిత కనక కుంభాభిరామంబు,
నగు విశ్వనాథ మహాదేవు నగరు "

నా దేవదేవుని యానందమూర్తి మొదలగు వాని వర్ణనము సహజ రామణీయకంబు గలదై యొప్పుచున్నది. కాని నవనాథచరితమునం దచ్చట జపతపో వ్రతాదులను సల్పు యతులు, వ్రతులు, పాశుపతులు మొదలగువారి వర్ణనము శైవసంప్రదాయ ప్రాధాన్యముగల యీ గ్రంథమునకుఁ దగి సందర్భానుసారమై యున్న దనవచ్చును.

నవనాథ—" మహనీయు మగు ముక్తి మంటపంబులను
బహుపుణ్య కథలు చెప్పఁగ విన్నవారి
వరుసఁ జాంద్రాయణ వ్రతములు నెలలు
జరుపుచు మృతికి వాచఱచెడి వారు
శరభ చర్మములపై శంఖమయూర
గోముఖా ఘోర కుక్కుట మత్స్య సింహ ...
నామ విచిత్రాసనస్థులై బడలు ... ... ...
పెదవు, లొక్కింత గదలంగ నుజ్వలస్ఫటిక
జపమాలికలు వ్రేళ్ల జరుపుచు మంత్ర
జపములు నిష్ఠమై జరిపెడువారు,
ధర్మరతులను యతులను, వ్రతులనుం శాంతు
పతులను జూచుచు " నేగి—

ఇట్టి వర్ణనారీతియందలి భేద మాయా గ్రంథసందర్భములను బట్టి కవికిఁ గలిగిన దృష్టి భేదమును సూచించుచున్న దనవచ్చును. పై కాశీ విశ్వేశ్వరునినగరు వర్ణించినరీతియే నవనాథచరిత్రమున మల్లికార్జునుని ప్రాసాదవర్ణనమునఁ గనబడుచున్నది.

" ధవళగోపుర చతుర్ద్వార బంధురము,
ప్రవిమల ముక్తాతపత్రరాజితము,
నరుణవితాన రమ్యమును సమర———
పటు ఘంటికాముఖ్య బహువాద్య రవము
నైన శ్రీ మహా మల్లికార్జున నగరు—

నవనాథచరిత్రములోని వంచక పురోహితుని యాకారచర్యా విశేషములు చాలవఱకు హరిశ్చంద్రలోని కాలకౌశికునియందు మూర్తీభవించినవి. ఈ పురోహిత పంచాంగబ్రాహ్మణుల చర్యల నాధారముగాఁ జేసికొని గౌరనామాత్యుఁడీ రచనలలో హాస్యరసమును జక్కగాఁ బోషించినాఁడు. ఆంధ్రకావ్యములలో హాస్యరసపోషణము చాలఁ దక్కువయనియే చెప్పవలసియున్నది. గౌరన యీ గ్రంథములఁ దనకుఁ గలిగిన యవకాశమును జక్కఁగా విని యోగించికొని యున్నాఁడు.

వీరి యాకారమునఁ గల సామ్యము—

నవనాథ—" బలువుగప్పిన గొగ్గి పండ్లును బిట్టు
పడికి కంపెసఁగెడి బడబాకి నోరు

బొడనుచెవులు గుబురు పీఁచుగడ్డమును
పిల్లికన్నులు బల్ల పెరిగిన కడుపు,
గలుకును మెడమీఁది కంతియు నీచ
బోయిన పిఱుదును బుస్తుదోవతియు—
చిల్లులొరసిన కరతిత్తియును నలవడగ—"

హరిశ్చంద్ర—"పేలు రాలెడు సిగ పెడతల గణితి
పిల్లికన్నులు గుబురు పీఁచు మీసములు ... ...
నఱుపుదోవతియుఁ బంచాంగంబు ముష్టి
బరగిన కరతిత్తి పత్రాల సంచి ... ..."

నవనాథ—"బడుగులు పెళ్లింతు బ్రహ్మరాక్షసికిఁ
గుడుతుఁ బీనుగుమోచి కొంపోదు కాల ... ...
ధరియింపరాని దుర్దానముల్ గొందు
ఖరకర హిమకర గ్రహణకాలమున
గడికి నొక్కొక్క నిష్కము చేత నిడఁగఁ
గుడుతును బులగము కుత్తుక మోవ ..."

ఇది మందసములో నప్పుడున్న యెలుగును రాజపుత్రియే యని తలంచి యామెకుఁ దనపైఁ బ్రేమగలుగుటకై యాతఁడు చెప్పికొనిన విశేషగుణముల వర్ణనము. హరిశ్చంద్రలోఁ గాలకౌశికునియందు నిట్టి గుణములే వర్ణింపఁబడినవి.

"ప్రేతవాహకునిగాఁ బిలువ రెవ్వరును
బ్రాతిగా వెడలింప బడుగులు లేవు
బామ్మరాకాసుల భోజనమ్ములకు
రమ్మని ప్రార్థింపరాఁ డొక్కరుండు ...
పిండివంటలు నెయ్యి బెల్లంబుఁ బప్పు
గండశాంతులఁ దృప్తిగాఁ దినలేదు
కడికడి కొకమాడ గ్రహణకాలమున
వడివీడ దోవతి వదలించుకొనుచు
బెరుగు వంటకము పేర్పేఁడు దినలేదు ..."

సంతోషము కలిగినపుడు వీరిచేష్టలు—

నవనాథ— "సాముచేయుచు మల్ల సరచుచుఁ గోల
వేమాఱు విసరుచు విస్తూప మెసఁగఁ
బనసలు చెప్పుచు బ్రామసి పాటుచేను
గునియుచుఁ జప్పట్లుగొట్టి యాడుచేను,

కనుగొని హాస్యంబుగా వికారంబు,
లొనరించి వగ్గు కోఁతికి సివము వచ్చినరీతి''

హరిశ్చంద్ర—''వెక్కిరించుచుఁ గోలవిసరుచు ...
గంతులువైచుచుఁ గరతాళగతుల
నంతంత నాడుచు నంతటఁబోక
పలువిస్వరంబులఁ బనసలు కొన్ని
చెలఁగి త్రస్సలు మీఁదఁ జిలుకచెప్పుచును
జెనటికోఁతికి వీరసివమెత్తినట్లు—''

నవనాథచరిత్రలో సందర్భానుకూలముగ నీ విషయమును కవి చాలఁ బెంచి యీతనికిఁ గలిగిన సంతోషమునకుసూచకముగ గోవింద గంతులు గూడఁ గొన్ని వేయించినాఁడు.

''మా వేఁడు కింతట మానదు మీకు
గోవింద గంతులు కొన్ని వేసెదము
పప్పుకూచికి నాల్గు భాస్కరుకైదు
అప్పలకాఉ జంధ్యాల కేశవుకుఁ
బదుమూఁడు గోవిందభట్టు పిన్ననికి
ధేరవిఠ్ఠలుకుఁ బంద్రెండు డోరాల,
వీరయ కెనిమిది వీథిమాధవుకు''

సామాన్యవిప్రజనసంఘమున నిట్టిపేళ్లాకాలమున వాడుకలో నుండి యుండు ననుటకు నిదర్శనముగ నిట్టిపేళ్లపట్టిక యే యొకటి పాల్కురికి సోమనాథుని ''పండి తారాధ్య చరిత్ర''లోఁ గనఁబడుచున్నది.

''దామోద రప్పన్న వామనకూచి
చప్పట్లపెద్ది యంశమునూరబోతి
పప్పుకేశవుఁడు సంభవుల మాధవుఁడు
దోనయభట్టును ధూర్తవిఠ్ఠలుఁడు''

సరోవరవర్ణనమునందలి యుత్ప్రేక్ష యీ రెండు గ్రంథములలో నొక్క రీతిన కలదు—

నవనాథ— ''వీచికాందోళన వికచారవింద, కుముద నీలోత్పల కుసుమపరాగ
సముదయవాసిత సలిలమై విపిన, దేవతాకరతల స్థితదర్పణంబు
కైవడిఁ గడునొప్పు కమలాకరంబు''

హరిశ్చంద్ర—''కమలనీయవిలసిత కమలకల్హార, కుముదనీలోత్పల కుసుమసుగంధ
మధుకర మిథున సమ్మదకరమృదుల ... సౌరభవాసిత సలిలమై చైత్ర

దర్పిత వనదేవతాకరస్ఫటిక, దర్పణంబునుబోలెఁ దనరారుచున్న
కొలను గనుంగొని కువలయేశ్వరుఁడు. ''

**ఆశ్రమవర్ణనము**

నవనాథచరితమున శ్రీనగమందలి కోఁతులు వృద్ధమునులకు ఫల పుష్పమూలముల నిచ్చుట, పరభృతములు పంచాక్షరీమంత్ర పఠనముచేయుట, పాములు రంధ్రద్వారములఁ దలలెత్తి మునికుమారుల సామగానములను విని సొక్కియాడుచుండుట, శివపరాయణముచేయు సద్భక్తనివహంబునకుఁ బెబ్బులులు తమకాయంబు నొరగుగద్దియలుగాఁ జేయుట, మొదలగువాని వర్ణనము హరిశ్చంద్రలోని విశ్వామిత్రాశ్రమమందుఁ బులులు, లేళ్లు, ముంగిసలు, పాములు, పిల్లులు, మూషికములు, నెమిళ్లు, పన్నగములునుదమసహజవైరమును విడిచియుండుటయుఁ గోయిలలు సామగానంబులు సల్పుట, చిల్కలు మినుకుల గఱపుట, హోమధూమము లాజ్యగంధములను వెదజల్లుటయు మొదలుగాఁ గల వర్ణనముతోఁ గొంతసామ్యము గలిగినదై యున్నది. ఇట్లు సందర్భాను కూలముగా నొకటి శైవమహాక్షేత్రమును, రెండవది వైదికాచారసంపత్తిగల ఋష్యాశ్రమమును వర్ణించుచు సందర్భరమణీయములై యున్నవి.

అట్లె నవనాథచరితమునందలి చిత్రాంగి సౌందర్యవర్ణనము, మాలెతల సౌందర్యవర్ణనముతోఁ గొంతవఱకుఁ బోలియున్నను, హరిశ్చంద్రోపాఖ్యానమందలి దింతకంటె ప్రౌఢరచనలతోడను సంభావణలతోడను గూడి యున్న దనవలసియున్నది.

నవనాథ— ''గమకించియందెలు ఘల్లుఘల్లనఁగ
మొలనూలు రంతుగా మ్రోయ మాణిక్య
కలితకంకణ ఝణత్కారంబు లెసఁగ
నొసపరిబాగుగా నొదవిన నడల
... ... ... ... ... ... ... ...
తరళహారంబుల తళుకులుచెదర
నెరయు వెన్నెలగాయు నెఱినవ్వుదోప
... ... ... ... ... ... ... ''

హరిశ్చంద్ర— ''రతినాయకుని యాజ్ఞ రంతుగాఁ జాటు
గతినందియలు ఘల్లుఘల్లున మ్రోయ
మొలనూళ్లగజ్జల మ్రోఁతకు రత్న
కలితకంకణములు గమకంబుసూప
మదహంస గతులను మఱపించునడల
గదలు మట్టెలు తాళగతులకుఁ దాక

దంతకుండలముల తళుకులు మెఱసి
వింతగాఁజెక్కుల వెన్నెలల్ గాయ
... ... ... ... ... ... ..."

హరిశ్చంద్రలో "విద్యలవార"మని చెప్పికొనిన మాతంగకన్యల వర్ణనము వారుచూపిన సంగీత విద్యాకౌశలమునకుఁ దగిన రచనాప్రౌఢిమ గలదై యున్నది. వీరి నవ్యగీతామృత లహరికి వీణాదండము చిగురొత్తినది, హార మాణిక్యములు కరఁగినవి, వన్నెచిత్రములుచైతన్యమును బొంది తలలు గదల్చినవి. ఇఁక వీరికిని హరిశ్చంద్రునకును జరిగినసంభాషణరీతి గూడఁ బ్రౌఢప్రబంధ రచనలను దలఁపించుచున్నది.

"ఈ రత్న భూషాదు లేటికిమాకు,
నీరువ ట్టాఉునే నెయిద్రావికొనిన.
... .. ... ... ... ... ... ..."

ఇంకను నిట్టి జాతీయపద ప్రయోగము లిందు నవనాథచరితమునకంటె విశేషముగాఁ గనఁబడుచుండుటచే నిది కవియొక్క భావరచనాపరిణతిని సూచించుచున్నదని తలంపవచ్చును.

"అంతుగా నాఁబోతు అంకెవేసినను
గంతులుతక్కనే కంఠీరవంబు,
వారికి మనతోడ వైరంబుఁ బూని,
పోరాడ నేధనంబులు పొత్తువ్రావు?'
"భూపకీటమ వేరు పురుగవై తీవు
కొఱవి నా దల గోకికొంటివి క్రొవ్వి"
తమకించి లోహశోధనము లాఁకటికి
నమలవచ్చునెటు మైనపుదంతములకు"
"నిప్పును జెదలంట నేర్చునే మాకు."
"పల్లెత్తి ఎలుకలఁ బట్టనోపినను
పిల్లిశాస్త్రమె మంటిపిల్లియే చాలు"
"నేఁ గినిసితినేని, చక్కబెట్టఁగలేరు సాదు రేఁగినను
బొక్కి నిల్వదు తల పొలమునఁగాని"

ఈ తుదివాక్యము తిక్కనార్యుని భారతమునందలి యీ క్రింది పద్యమును దలఁపించుచున్నది.

ఉద్యో—2-13) "అనుజులకు నడ్డపడి యే
మినిజేయఁగ నేమిఁ జూచి మెచ్చితిగా కీ
వును సాదు రేఁగనేని
న్వను తలపొలముననకాని నిలువదు సుమ్మీ"

రాజమహేంద్రునియొద్ద గోపాలకుఁడై యుండిన "గోరక్షకుఁడు" తొలుత మీననాథునిఁ జూచినప్పుడు తాను గోవులను గాచు రీతులను గూర్చి చెప్పికొనినమాటలు విరాటపర్వమునఁ దిక్కనార్యుఁడు సహదేవునిచేఁ బలికించిన పలుకులను దలఁపించుచున్నవి.

మొత్తముమీఁద శైవసిద్ధులగు నవనాథుల చరిత్ర నుద్ఘాటించుటె ప్రధానముగాఁ గల యీ గ్రంథమున సందర్భానుకూలములు రసానుగుణములు నగు వర్ణనములు భావములును గనఁబడుచున్నను, హరిశ్చంద్ర ద్విపద యీకవి రచనాప్రౌఢిని వెల్లడించుచు సరససాహిత్య లక్షణ విచక్షణత్వమును సార్థకము చేయుచున్నదనక తప్పదు.

**భాషావిశేషములు—**

ఆంధ్రమునఁ బద్యప్రబంధ రచన కాదరము పెరుగుచున్న కాలమున దేశీయచ్ఛందమగు ద్విపదలోఁ బ్రౌఢకవిత్వమును వెలయించినవాఁడు గౌరన. అందు నంతకుఁ బూర్వము పద్యకావ్యముగ నున్నదానినె యందలి కథలను సర్వజనసామాన్యములుగఁ జేయుటకై ద్విపదగా రచించెను.

"ఒప్పదు ద్విపద కావ్యోక్తి నావలదు,
అట్టునుగాక కావ్యముప్రౌఢిపేర్మి
నెట్టన రచియింప నేర్చినఁ జాలు
నుపమింప గద్యపద్యోదాత్తకృతులు
ద్విపదలు సమమ భావింప."

అని సోమనాథుఁడు చెప్పినట్లీతఁడును వీనిని బ్రౌఢిపేర్మిని రచియించి గద్య పద్యోదాత్త కృతులతో సమముగానే చేసినాఁ డనవచ్చును. ఈ ద్విపద రచనలో సోమనాథునివలె గౌరన ప్రాసయతిని బ్రయోగించుటకుగాని, ద్విపద తో ద్విపదసంధిల నేకశబ్దమును బ్రయోగించుటకుగాని యంగీకరింప లేదు, కాని సామాన్యముగా శివకవుల రచనలయం దగపడు ప్రయోగవిశేషములు కొన్ని యీతని రచనలలోఁ గానవచ్చుచునే యున్నవి. వ్రాఁతప్రతులనుబట్టి చూడఁగా శైవకవులు ప్రయోగించుచుండు వర్గప్రాసము నతఁడు ప్రయోగించెనేమో యను సందేహమునకుఁ దావిచ్చు ప్రదేశము లొండు రెండు కలవు.

సబిందు నిర్బిందు ప్రాసము నీకవి తఱచుగాఁ బ్రయోగించియే యున్నాఁడు. బాగు, తీఁగెలకుఁ బ్రాసగూర్చినాఁడు. రేఫద్వయప్రాసము విషయమునఁ గూడ నీతనికిఁ బట్టింపు లేదు.

"అనువుగా నాగార్జునఁడు చెప్పినట్లు" అని యిట్లు కొన్ని చోటుల దుజ్జుకు వెనుక నుత్వము లేకుండఁ బ్రయోగించినాఁడు. చోడఁడు, భీమఁడు మొదలగు నిట్టిరూపములు ప్రాచీనశాసనములందును దఱచుగాఁ గనఁబడుచునే యుండును.

"తొడరి దొప్పగఁదోఁగి-ధృతిఁ దుప్పఁ దూలి" ఇట్టి సందర్భములలో వట్రువనుడితోఁ గూడిన యక్షరము బలుకుబడినిబట్టి క్రావడికొమ్ముగల యక్షరముగా గ్రహింపఁబడుటచేఁ గాఁబోలు ఒకారముతో యతిగూర్పఁబడుట తటస్థించినది. "నృపునితో నొండు రెండునుగాను జెప్పి" అనుచోఁగూడ నృ అను దానికి గల 'ను' అను నుచ్చారణమునుబట్టి 'ణ్డు' అనుదానితో యతి గూర్పఁబడిన ట్లున్నది. కాని, "నీకు నే క్రియఁదగు-నృపుడిదె మొదలు" అని యుఁ గలదు. 'నృపతనూభవుల పావురములనెల్ల' అను వ్రాఁతప్రతిలోని పాఠమున యతి కుదరదు. "పాయిరము" అను రూపమునే కవి వాడిన ట్లగపడు చున్నది.

ఒకచోట "కళగలయట్టి ముఖకమలంబు వాని" అని వ్రాఁతప్రతిలోఁ గలదు. ఇచ్చట 'అట్టి' శబ్దంబున్నచో ఛందోభంగము కలుగును. గాన 'అటి' అను రూపమును గవిప్రయోగించి యుండును. ఈ శబ్దమున కొక్కటే ప్రయోగము స్వారోచిషమనుచరిత్రములోఁ గలదని శబ్దరత్నాకరకారుఁడు చెప్పియున్నాఁడు. ఇట్టి శైవకవుల సంప్రదాయమును బట్టియే పెద్దనాదులు వాడియుందురు. 'కళ గలిగిన ముఖకమలంబు వాని' యని దిద్దినచో సరిపోవునుగాని, కవి ప్రయోగమును మాటుపఱచినవార మగుదుమేమో. ఇట్లె

అచటఁ జిత్రాంగియు నంగజుకేళి
కచలించు తన కోర్కె కాదని సుతుఁడు"

అనుచో "అచలించు" అనుదానిని అచ్చలించు = ఉత్సహించు (శ. రత్నా.) అనుదానికి రూపాంతరముగాఁ గవి బ్రయోగించి నట్లున్నాఁడు. దీనివలె 'ఎచ్చరించు'కురూపాంతరముగా ఎచరించు' అనియు నీకవిప్రయోగించినాఁడు.

" పచరించి మాయలు పన్ని భూపాలు
నెచరించి కోయింప నెట్లాడె మనసు "

శ. రత్నా. కారుఁడు దీని కిదియొక్కటే ప్రయోగమని చెప్పి గ్రహించినాఁడు.

ఊలమాలగుడుచు, బాతళించు, మొదలగు కొన్ని యపూర్వశబ్దములకు శ. రత్నా. మున దీని నుండియే ప్రయోగములు గ్రహింపఁబడినవి. మఱియు పరిణామము (=సంతోషము), పరిణమించు (=సంతోషించు), పచరణ (=నటన) నెపము (= కారణము) మొదలగు కొన్ని శబ్దములు సామాన్యముగా నితర కవుల గ్రంథములలోఁ గనఁబడని విశేషార్థములఁ బ్రయోగింపఁబడియున్నవి.

"వజ్రాల కమ్మగెంటీలు." గెంటీలు అనఁగా స్త్రీల కర్ణాభరణ మని శబ్దరత్నాకర మునఁ గలదు. ఇచ్చట పురుషులుగూడ ధరించునదిగాఁ జెప్పఁబడినది.

'పలికటు మునిగి' అనుదానిం బోలుక్త్వార్థకేకార సంధు లేగాక, "చూడామణున్న, శంకణుమాత్రంబు, ఎల్లందు, నిత్యతెసఁగునే, మొదలగు విశేష సంధులతోఁ గూడిన రూపములను బ్రయోగించుట కీకవి వెనుదీయలేదు. చౌసీతిబంధములు, పుడమీశుఁడు, ప్రవిమలపోఁగులు, అపసడి, మాల్యవంత మహీంధరము, మహా దేవుడు, మహారాష్ట్రము, మహా దేశము మొదలగు సమాసములను శైవకవిసంప్రదాయానుగుణముగ నీతఁడును బ్రయోగించెను. ఇంతే కాదు. చాయనేర్చిన రీతి-సరసమై తనర, ఒనరిస్తి నీకు, పరువడినటమీఁద పండ్రెండోయేట, బ్రాహ్మలు, తప్పించుకపోవు, రుగ్మత మొదలగు వ్యవహార సిద్ధ రూపములు కవిబుద్ధి పూర్వకముగఁ బ్రయోగించినట్లే కనఁబడుచున్నది. 'నట్టకనడురేయి' అనుదానికి శ. రత్నా. కారుఁడు వెం. పంచతంత్రమునుండి యొక యుదాహరణ మిచ్చి యిది యితర గ్రంథములందు మృగ్యమన్నాఁడు. దీనికిందు మఱియొక ప్రయోగము కనఁబడుచున్నది. వతారము, సాకసాకలు, అంతస్తము మొదలగు శబ్దములు శబ్దరత్నాకరమునఁబడనివి యీ గ్రంథమునఁ గొన్ని కలవు.

సామాన్యముగా శైవకవుల రచనలలోఁ గానవచ్చు విశేషప్రయోగములు కొన్ని గనఁబడుచున్నను, నీ గ్రంథమంతయుఁ బ్రౌఢరచన గల దగుటచే నాంధ్రవాఙ్మయమునందలి ద్విపదకవితాశాఖ కొక నూతనాలంకారము కాఁగలదని చెప్పవచ్చును.

ఈ గ్రంథప్రకటన సందర్భమున నాకుఁ దోడ్పడిన సహాయోపన్యాసకులు శ్రీ లక్ష్మీపతిశాస్త్రులుగారికి నే నెంతయు కృతజ్ఞుఁడను.

కో. రా.

# నవనాథచరిత్ర

## విషయసూచిక

పుట

### ప్రథమాశ్వాసము


| | | | |
|---|---|---|---|
| కృతి ప్రశంస | ... | ... | 2 |
| ముక్తికాంత భిక్షావృత్తిరాయ ప్రశంస | ... | ... | 2 |
| కృతికర్త వంశావళి | ... | ... | 5 |
| అంకితము | ... | ... | 6 |
| కథాప్రారంభము, కైలాసవర్ణనము | ... | ... | 7 |
| శివుని కొలువు | ... | ... | 8 |
| వసంతవర్ణనము | ... | ... | 8 |
| శివుని యధ్యాత్మ విద్యోపదేశము | ... | ... | 17 |
| మీననాథుని జన్మప్రకారము | ... | ... | 18 |
| శివుఁడు మీననాథునికి వరము లొసంగుట | ... | ... | 21 |
| శివుఁడు కైలాసమున కేగుట | ... | ... | 23 |
| మీననాథుని దేశాటనము | ... | ... | 24 |
| మాంధాతపురమున గొల్లఁడు మీననాథుని దర్శించుట | | ... | 27 |
| సారంగధరుని కథ | ... | ... | 32 |


### ద్వితీయాశ్వాసము


| | | | |
|---|---|---|---|
| చౌరంగి వృత్తాంతము | ... | ... | 96 |
| గోరక్షసిద్ధుని కథ | ... | ... | 110 |
| సర్పరూపము నొందిన గంధర్వుని కథ | ... | ... | 116 |


### తృతీయాశ్వాసము


| | | | |
|---|---|---|---|
| మేఘనాథసిద్ధుని కథ | ... | .. | 127 |
| విరూపాక్షనాథుని కథ | ... | ... | 135 |
| వంచక పురోహితుని కథ | ... | ... | 140 |
| కపోత వృత్తాంతము | ... | ... | 159 |

## చతుర్థాశ్వాసము


| | | | |
|---|---|---|---|
| నాగార్జునసిద్ధుని కథ | ... | ... | 168 |
| ఖణికాఖ్యసిద్ధుని కథ | ... | ... | 174 |
| మీననాథుని పరకాయప్రవేశము | ... | ... | 178 |
| మీననాథుని హిమవత్ప్రయాణము | ... | ... | 197 |


## పంచమాశ్వాసము


| | | | |
|---|---|---|---|
| మీననాథుఁడు శిష్యుల మతవ్యాప్తిఁ జేయఁ బంపుట | | ... | 209 |
| గోరక్షుఁడు శ్రీశైలంబునకుఁ బోవుట | ... | ... | 214 |
| అల్లమప్రభుని రాక | ... | ... | 219 |
| గోరక్ష—ప్రభువుల సంవాదము | ... | ... | 223 |
| నాగార్జునశిష్యుఁడు—రసవాదము | ... | ... | 232 |
| విష్ణువు నాగార్జునశిష్యునిఁ జంపుట | ... | ... | 240 |
| వ్యాళిసిద్ధుఁడు—కాయసిద్ధి | ... | ... | 247 |
| గోరక్షుని వృత్తాంతము | ... | ... | 254 |
| కృష్ణకందారభూపుని కథ | ... | ... | 262 |

ఓమ్

# నవనాథ చరిత్ర

## ప్రథమాశ్వాసము

శ్రీ సర్వమంగళాం ♦ చితవామభాగు
భాసుర భక్తాను ♦ పాల నోద్యోగుఁ
బరమ యోగీంద్ర హృ ♦ త్పద్మ షట్చరణు
నురుజటా [1] (జూటాగ్ర ♦ యుతశీతకి)రణు
నిగమాంత సంస్తుత్యు ♦ నిత్య స్వరూపు
[2] ధగధగిత ప్రభా ♦ తతి మేరుచాపు
వనజాతమిత్ర తా ♦ పక చంద్ర నేత్రు
ఘనతర దురిత సా ♦ గర యానపాత్రు
లీలాతిసముపలా ♦ లిత మహాసేను [3]
శైలారి ముఖ దేవ ♦ సంసేవ్యమాను
గజచర్మ [4] వాసు నం ♦ గజ మద గ్రసను
నజగీవి సంస్తుత్యు ♦ నజగవ హస్తు
నగరాజ సిల బ ♦ స్నగరాజ వలయు
మృగ [5] శా మహా ♦ మృగకుల ముఖరు
పార సామ్యాతి ఘన ♦ పార నీహార
హార కైరవ సుధా ♦ హార కాసార
సార [6] సాహిత గంధ ♦ సారాబ్జ తార
తారకా కల్పకాం ♦ తార గోక్షీర
రుచిరాంగు మల్లికా ♦ ప్రజ్ఞస మహాదేవు
సచలితభక్తిమ ♦ దాత్మలో నిలిపి
దరహాసకాంతి కం ♦ దళితాస్యబింబ
... ... ... ... ... ... ... ... నిర్జితబింబ
సురుచిర చూళికా ♦ స్ఫురిత కదంబ
... ... ... ... ... ... ... ... ... ...
సురుకుచ వ్యక్త వీ ♦ ణోత్తర [7] తుంబ

---

1. లుప్తభాగము పూర్తి చేసిన చోటఁ గుండలాకారము గుర్తుంచుదును. 2. తగశిత. 3. దురవాసేను 4. వాసునగజ. 5. శాలిభిదరు. 6. సాహిత. 7. తంబ.

నధిగత శ్రీపర్వ ♦ తైక నితంబ
బుధజనావన పరి ♦ స్ఫుట కృపాలంబ
భ్రమ [1] రాంబ నభిమత ♦ ఫల సిద్ధి నెరయ
విమలచిత్తమున భా ♦ వించి సేవించి
సారంబుగా [2] వేడ్క ♦ సమకొల్పు బీజ
పూరంబు వలకేలఁ ♦ బొల్పు రత్నాల
హారంబు డాకేల ♦ నాదిత్య మకుట
హీరంబు దలఁగిల్లు ♦ హేరంబుఁ బొగడి
భద్రకాళీ ముఖ ♦ పంకజ భ్రమరు
భద్రదాయకు వీర ♦ భద్రేశుఁ గొల్చి
నందికేశ్వరు సభి ♦ నందించి ప్రమథ
బృందంబు నర్చించి ♦ పృథ్విపై నెల్ల
సిద్ధులు గలిగి ప్ర ♦ సిద్ధులైనట్టి
సిద్ధముఖ్యుల నుతి ♦ సేసి మున్నెన్నఁ
దగిన బాణాది స ♦ త్కవులకు మ్రొక్కి

### కృతి ప్రశంస

జగతిపైఁ గల సప్త ♦ సంతతులందు
నెఱియ నాకల్పమై ♦ నిర్మలకీర్తి
వఱలుట సత్కవి ♦ వఱలుటగాన
సురుచిర మద్వచః ♦ స్ఫురణ శోభిల్ల
విరచింతు నొకకథా ♦ వృత్తాంత మనుచు
నకలంకముగఁ గోర్కె ♦ లడరుచున్నంత
నొకనాఁడు మద్భాగ్య ♦ యోగంబుకతన

### ముక్తిశాంత భిక్షావృత్తి రాయ ప్రశంస

శ్రీమహనీయ ప్ర ♦ సిద్ధి పెంపెసఁగు
శ్రీ మల్లికార్జున ♦ శ్రీ మహాలింగ
సర్వలోకోత్తమ ♦ సామ్రాజ్యభార
నిర్వాహకప్రౌఢి ♦ నీతికోవిదుఁడు
కుహనాంబరధ (?) జైన ♦ కోలాహలుండు

---

1. రాంబికాభిమఫల. 2. వేల్పు......బుపడిగల......గల సకలామరమకుట భారంబు గల మహా...అని వ్రాఁతప్రతి. ఈ కవియే రచించిన హరిశ్చంద్ర ద్విపదలోఁ బైరీతి నుండుటచే నట్లు సవరణ చేయఁబడినది. హరిశ్చంద్ర తాళపత్ర పుస్తకమునఁగూడఁ గొంత పాఠభేదము గలదు.

మహిత బిజ్జలరాయ ♦ మాన మర్దనుఁడు
సన్నుత శైవదీ ♦ క్షా గురుం డనమ
సన్నాహ గజపతి ♦ సప్తాంగ శూరు
శ్వేతాంబర ప్రాణ ♦ వితత జీమూత
జాత మహోదగ్ర ♦ ఝంఝూనిలుండు
పరసమయాంభోధి ♦ బడబానలుండు
వరశరణాగత ♦ వజ్రపంజరుఁడు
విపుల విశ్వంభరా ♦ విశ్రుతాశేష
నృప [1] వరస్వీకృత ♦ నిజశాసనుండు
బంధుర నిజతపో ♦ బల విశేషాను
సంధాన రక్షిత ♦ సకలకర్ణాట
మండలాధీ [2] శ్వర ♦ మా విలాసుండు
చండ విరోధి తు ♦ షార భాస్కరుఁడు
నరనుత వితరణ ♦ నందిత సుకవి
వరతిరస్కృత ... ... ... . ... ...
... ... ... ... ... ... ... ... ... ...
... ... ... ... .. ... ... ... ... ...
సంతాన [3] కృతకథా ♦ స్తవ పరిశ్రముఁడు
కలిత యశఃపూర ♦ కర్పూర తిలక
లలిత ది [4] క్కాంతాల ♦ లాటమండలుఁడు
ప్రణుత నిరంకుశ ♦ ప్రతిభా వధూత
ఫణిసార్వభౌముఁ డ ♦ ప్రతిమ ప్రభావుఁ
డవిరళ యోగవి ♦ ద్యా నిధి యపర
శివమూర్తి సంతతా ♦ శ్రిత కల్పతరువు
ఘన [5] ముక్తికాంత భి ♦ క్షావృత్తి రాయఁ
డనుపమం బైన మ ♦ హా వైభవంబు
దనర విచిత్ర వి ♦ తాన రమ్యమును
కన దుదంచిత హేమ ♦ కలశ భాసురము
కర్పూర హిమజల ♦ కాశ్మీర మిళిత
దర్పసా రాంబుసి ♦ క్త ప్రదేశమును
దపనీయ జాల [6] కాం ♦ తరగత ధూప

1. సరసీకృత. 2. శ్వరమా విలాసనుఁడు 3. గతకదా. 4. క్కాంతా తాలలాటమండ లుండు. 5. ముక్తికాంతభిషా. 6. కాంతాంతరధూప.

విపుల సౌరభ సమ ◆ న్విత గంధవాహ
వాసిత దశదిశా ◆ వలయంబు నగుచు
భాసిల్లు నిజసభా ◆ భవనంబునందు
శ్రీసముజ్జ్వల రత్న ◆ సింహాసనమున
నాసీనుఁడై బిరు ◆ దండె [1] బాగొందఁ
దాఁచినసీలాల ◆ తళుకు లొక్కింత
చాఁచిన నిజ వామ ◆ చరణాబ్జమునకు
మసలక మ్రొక్కెడు ◆ మండలేశ్వరుల
పసగల కోటీర ◆ పద్మరాగములఁ
బరగు క్రొమ్మించుల ◆ పైని రాణింప
నరుదైనపసిఁడి హాం ◆ సావళి వన్నె
జిగి ధగధగ యను ◆ చీనాంబరంబు
మిగులఁ దీర్చిన కాసె ◆ మీఁదఁ జెన్నొందఁ
గట్టిన రత్నాల ◆ కటిసూత్ర రుచులు
దట్టమై [2] నిగిడి మ ◆ ధ్యము చుట్టిపాఱఁ
గలికి రాచిలుక తె ◆ క్కల చాయ దేవ
గలుగు పచ్చలపద ◆ కంబు సొంపెసఁగఁ
గళఁ దులకించు చు ◆ క్కలతోడ మాఱు
మలయు మౌక్తిక కంఠ ◆ మాలిక మెఱయఁ
గరభూషణంబులఁ ◆ గలవజ్రరుచులు
పరగి నభోమణి ◆ ప్రభలపై నెఱఁగ
ధళధళ మను నప ◆ తంస మాణిక్య
లలిత కాంతులు నిపో ◆ లములపైఁ బొలయ
సవరగాఁ జుట్టిన ◆ జడల నెట్టమునఁ
జివురుఁగెంజాయ మిం ◆ చిన సాగ మెఱయఁ
బొలుపుగాఁ గర్పూర ◆ మున మేళవించి
పలుచగా నలఁదిన ◆ భసితాంగరాగ
సన్నుతోజ్జ్వలకాంతి ◆ చంద్రికల్ జనుల
కన్నుఁగవలకు వి ◆ కాసంబు నెరపఁ
బ్రమథ వర్గము గొల్వ ◆ రజతాద్రిమీఁదఁ
బ్రమద మారఁగ నున్న ◆ పరమేశుఁ డనఁగ
మహిఁ బేరు (గన్నట్టి ◆ మహితాత్ముఁ గొల్చి)

---

1. బాగడొంద. 2. నిగుడి.

వహిం కెక్కు నిజ నిర ♦ వద్య చిహ్నముల
తోడ మహామహా ♦ త్ములఁ దపోమహిమ
రూఢి కెక్కిన మునీం ♦ ద్రులుఁ దత్త్వవిదులు
మరి పద వాక్య ప్ర ♦ మాణజ్ఞు లగుచుఁ
బరగు విద్వాంసులు ♦ బహువిధకావ్య
నాటకాలంకార ♦ నైపుణిఁ జాలఁ
జాటువ కెక్కిన ♦ సత్కవీశ్వరులు
నల రాగదోషంబు ♦ లాఱు నెనిమిదియుఁ
దొలఁగించు గుణము లై ♦ దును రెండు నెలమిఁ
దలకొని గాత్రజం ♦ త్రంబుల నేర్పు
గలిగి వాసికి నెక్కు ♦ గాయకోత్తములు
ననుపమం [1] బగు సర ♦ సాతంక కలిత
వినుతాభినయ చతు ♦ ర్విధ నాట్యములును
సరిలేని నటనటీ ♦ జనులుఁ బాఠకులు
దొరలు భృత్యులు నమా ♦ త్యులుఁ బురోహితులుఁ
బరిచారకులు రాయ ♦ [2] బారులు వైద్య
వరులు దైవజ్ఞులు ♦ వరుసతోఁ గొలువఁ
గొలువుండి బహుకథా ♦ గోష్ఠీ విశేష
ములు ... ...
నవిరళ యోగ వి ♦ ద్యాధికులైన
నవనాథవరుల [3] పు ♦ ణ్య ప్రవర్తనలు
పరగ, శ్రీగిరికవి ♦ పద్యబంధముల
విరచించినాఁ డది ♦ ద్విపద కావ్యమునఁ
జెప్పింపవలయుఁ బ్ర ♦ సిద్ధిగా నెంపలర

కృతికర్త

నిప్పుడుగల సుక ♦ వీంద్రులలోన
సరస సాహిత్య ల ♦ క్షణ వివేకముల
సురుచిర మధుర వ ♦ చో విలాసములఁ
గులశీలములను స ♦ ద్గుణ కలాపముల
నలవడ్డవాఁ డెవ్వఁ ♦ డని విచారించి
సింగయ మాధవ ♦ క్షితిపాలమంత్రి
పుంగవుఁ డై యొప్పు ♦ పోతరాజునకు

---

1. బలర రసాటంక. 2. భారు 3. పుణ్యవర్తనములు.

[1] ననుజాతుఁ డగునయ్య ♦ లామాత్యుకూర్మి
తనయుఁ డుత్తముఁడు గా ♦ తమగోత్ర [2] జుండు
భ్రమరాంబికా వర ♦ ప్రాప్త విచిత్ర
విమల సాహిత్య ప్ర ♦ వీణాధికుండు
ననఘచిత్తుఁడు గౌర ♦ నాహ్వయఖ్యాతుఁ
దన సముఖమునకుఁ ♦ దగఁ బిలిపించి
కరుణామృతము నిండఁ ♦ గడలొత్తుచూపుఁ
బరగించి యుచిత సం ♦ భావన నెరయ

అంకితము

మన్నించి మా కోర్కె ♦ మధురమ్మై వెలయు
సన్నుత నవనాథ ♦ చరితంబు ద్విపద
కావ్యంబుగాఁ జెప్పి ♦ కమలజ విష్ణు
సేవ్యమానునకును ♦ శ్రీశైలపతికి
శంకరునకు బాల ♦ శశిశేఖరునకు
నంకితం బొనరింపు ♦ మనుచుఁ గర్పూర
పూరితం బైన తాం ♦ బూలంబు లొసఁగి
గారవించుటయు ది ♦ గ్గనఁ బ్రమోదంబు
దలకొని మత్కవి ♦ తావిలాసంబు
వెలయ మీపంపు గా ♦ వింప భాగ్యంబు
గలిగి ధన్యుఁడనైతిఁ ♦ గామితార్థములు
ఫలియించె ననుచు స ♦ ద్భక్తిఁ దదాజ్ఞఁ
దలమీఁద నిలిపి డెం ♦ దపుఁదమ్మిలోన
నెలకొ [3] న భ్రమరాంబ ♦ నిలిపి పూజించి
పరశివ సమయ [4] ని ♦ ర్వాణ ధుర్యునకుఁ
[5] బరసమయధ్వాంత ♦ బాలభానునకుఁ
బరమ యోగాంబుధి ♦ పాదరేణునకు
నిరుపమ శివతంత్ర ♦ నిర్మలమతికిఁ
బావనునకు సర్వ ♦ భాషావిశేష
కోవిదునకు రాయ ♦ గుణశిఖామణికి
దుర్వార జైన సిం ♦ ధుర మృగేంద్రునకు
సర్వజ్ఞునకు ముక్తి ♦ శాంతరాయనికి

1. 'అనుజాతుండగు నయ్యలమాంబకూర్మి' అని వ్రాఁతప్రతులు. 2. జాతు. 3. ని. 4. నిర్వర్ణ. 5. పరమయ యాద్యంత.

ననవరతాభ్యుద ♦ యాభి వృద్ధియును
ఘన తపోరాజ్య సౌ ♦ ఖ్య ప్రసిద్ధియును
గృప మీఱ నొసఁగు శ్రీ ♦ గిరిభర్త పేరఁ
త్రిపురదానవ మద ♦ ద్విప సింహుపేర
సురనదీధరుపేర ♦ శుక సనకాది
వరయోగి నుత దివ్య ♦ వైభవుపేర
ధరకన్యకా పయో ♦ ధర పరిలిప్త
సరస చందన సము ♦ జ్జ్వల వపుపేరఁ
కరుణాంబునిధిపేరఁ ♦ కనకాద్రిచాప
ధరుపేర భక్తమం ♦ దారునిపేర
వామదేవునిపేర ♦ పండునిపేర
శ్రీ మల్లికార్జున ♦ శ్రీ మహాదేవు
పేర [1] నేనొసరించు ♦ ప్రియకథా సూత్ర

## కథా ప్రారంభము

### కైలాస వర్ణనము

మేరీతి ననిన ము ♦ న్నెల్లకాలమును
శ్రీకరంబై సుప్ర ♦ సిద్ధమై సర్వ
లోక సంస్తుత్యమై ♦ లోచనానంద
జనకమై బహుసుఖా ♦ స్పదమై విచిత్ర
వినుత నానామణి ♦ విస్ఫురత్కోటి
విమల కుందాది సు ♦ వికచ ప్రసూన
సముదయ వర పారి ♦ జాత సుజాత
చూత చందన కుంద ♦ సురదారు చారు
కేతకీ కింశుక ♦ కేసర ప్రముఖ
సరస మహీరుహ ♦ చ్ఛాయ నిషణ్ణ
సురవధూ మధుర భా ♦ సురగీయమాన
హారబిరుదాంకమై ♦ యవిరళోత్ఫుల్ల
నిరుపమ కనకాబ్జ ♦ నికర కాసార
కలితమై నీహార ♦ కర్పూర పూర
[2] బల బలాంతక నాగ ♦ ఫణిరాజ రాజ
శారదామృతరస ♦ శారదాంభోద

---

1. నే నొనర్చెడి. 2. బలబలారి తరనాగ.

పారద విశదప్ర • భా రమ్యమైన
కలధౌత నగముపైఁ • గమలజ విష్ణు

### శివుని కొలువు

బలవైరి శిఖి కాల • పలలాద వరుణ
పవన యక్షేశ్వర • [1] ప్రముఖ నిలింప
నివహంబులును రజ • నీచర గరుడ
పన్నగ తాపస • ప్రవర గంధర్వ
కిన్నర చారణ • కిం [2] పురుషులునుఁ
బరమయోగీంద్రులుఁ • బ్రమథులుఁ గొలువఁ
బరగఁ జింతామణి • భద్రపీఠమునఁ
జలికొండకూఁతుఁ బొ • చ్చెము లేని ప్రేమ
తలుకొత్త వామాంక • తలముపై నునిచి
భరతకళాప్రౌఢిఁ • బరగ వృషేంద్రు
కరమునఁ బరిపరి • గతులకు మొరయు
మురజనాదంబుఁ దుం • బురు గీతరవము
నారద రచిత వీ • ణా నినాదమునుఁ
బలుమాఱు వీనుల • పండువు [3] సేయ
విలసిల్లు నప్సరో • విభ్రమ గతులఁ
దలకొని లోచనో • త్సవ మొనరింపఁ
గొలువున్న యా జగ • ద్గురు నుమారమణు
బాలేందుశేఖరు • భక్తమందారు
నీలకంధరుఁ గొల్వ • నెఱి వచ్చినట్లు

### వసంత వర్ణనము

తరులప్రాయపుమందు • తావులపొందు
విరహుల మంట కో • విల [4] గమిపంట
రతిసుఖంబుల చొక్కు • రసికుల మొక్కు
రతిరాజు జోక వి • రక్తులధాక
పువ్వుబోణుల యుబ్బు • పుష్పాస్త్రు గబ్బు
పువ్వుఁదేనెల పెచ్చు • భోగుల మెచ్చు
వెలయ వసంత మ • వ్వేళ నెల్లెడలఁ
గలయంగఁ బద నింకి • కడపల్లు వాడి

---

1. ముఖనిఖిలంపు. 2. పురుషవరులు. 3. సెలగ. 4. గమిపెంట.

జిగి దప్పి చెఱుఁగులు ♦ చిరుబీట లెత్తి
పగులుచు బిరుసనై ♦ పలఁకిన నాటఁ
దొడిమెలు వడి వాడఁ ♦ దుదగాలిఁ దూలి
కడువడి నందంద ♦ కారాకు రాలె
గుమురులు నయ మెక్కి ♦ క్రొమ్మోసు లొదవి
కొమరార నిగుకొత్తి ♦ కెంపు సొం పెసఁగి
మట్టంపుఁ జిగురురె ♦ మ్మలు తొంగలించి
దట్టంపు నన లొత్తి ♦ తళతళ మించు
మొగ్గల నేచి బల్ ♦ మొగడలఁ ద్రోచి
దిగ్గన వికసించి ♦ తెలుపొందు విరుల
వలుఁదగుత్తుల నెత్తు ♦ వలపుల మించి
నలికంపుఁ బూపలై ♦ నలి నొగ లెక్కి
కాయలై పులుసున ♦ గరిగట్టఁ గలిగి
పాయక ఫలములై ♦ పదియాఱు వన్నె
బంగారు చాయ రాఁ ♦ బండిన పండ్లు
పొంగారు కొమ్మల ♦ [1]పొలుపున వీఁగు
వనమహీరుహములు ♦ వరుసఁ బెంపెసఁగె
మనమున [2] నెచరించి ♦ మగకోకిలములు
ముక్కులు ఱెక్కలు ♦ మురువుగాఁ దీర్చి
చొక్కంపు లేమావి ♦ సుదకొమ్మ లెక్కి
సెలసి లేఁగొన లెత్తి ♦ సెలవులఁ ద్రుంచి
కలగొన [3] లుకలుక ♦ గానప్పళించి
రసముఁ పిచ్చిలఁ గూర్చి ♦ రమణుల కిచ్చి
మసలక తొలి చవుల్ ♦ మరపి మోహించి
నిక్కించి తమకముల్ ♦ నెరయఁ గూటములఁ
జొక్కించి పంచమ ♦ శ్రుతిఁ బిసాళించి
ముదమునఁ జెలఁగించె ♦ ముద్దుఁ గీరములు
మదగజకుంభసం ♦ భవ మౌక్తికముల
జిగి దువాళించు మిం ♦ చిన ద్రాక్షపండ్ల
పొగడొందు గుత్తుల ♦ [4]ప్రోవులు వెదకి
జాతిగా గళములు ♦ చాఁచి చెలంగి

---

1. 'పెంపునవిరిగి' 2. ఎచరించు ఈకవియే యిందు మూఁడవ యాశ్వాసమునఁ బ్రయోగించెను. 3. నలుకలుకగా కలునప్ప 4. పువ్వులు.

మోతుకు మొగ్గల ♦ మురువు నటించు
నెలవంక ముక్కుల ♦ నేర్పునఁ జించి
తొలితొలి ఫలములఁ ♦ దొరఁగు రసంబు
లరగన్ను వెట్టుచు ♦ నందంద క్రోలి
బిరుదెక్కి కడు జిగి ♦ బిగిఁ బొనరించి
భావజు సురదాణి ♦ పచ్చపక్కెరల
మావులు రవళించు ♦ మాడ్కినిఁ జెలఁగెఁ
ద్రిజగంబులును గెల్వఁ ♦ దివురు మన్మథుని
విజయశంఖము లొత్తు ♦ విధమున మిగులఁ
బొగ డొంది వికసించు ♦ బొండుమల్లియల
మొగడలపై నుండి ♦ మొరసెఁ దుమ్మెదలు
పొలుచు సుధారసం ♦ బునఁ జాల నాని
మొలచినముత్యంపు ♦ మొలకలో యనఁగఁ
జలిమించు లుమియుబి ♦ స ప్రరోహములు
వెలయ [1] లప్పలు మేసి ♦ వేడుకం బ్రియల
రమణమై గవిసె మ ♦ రాళసంతతులు
[2] సమరతికాంక్షలు ♦ సలుపు వల్లభుల
ముందటఁ గ్రీడించి ♦ మురియుచు వలపు
లొందంగ [3]మరుఁబను ♦ లొనరించు వేడ్క
దగిలించి రతులకుఁ ♦ దరితీపు సేసి
దగిలెఁ జక్కవలుఁ గెం ♦ దమ్మి దీర్ఘికలఁ
బరగు[4] నేలాలతా ♦ భవనాంతరమున
నరుణ ప్రవాళశ ♦ య్యాలమీఁదఁ బ్రియులఁ
గొసరుచు నుపరతిఁ ♦ గూడి క్రీడించి
యసురసురై యున్న ♦ యప్సరః స్త్రీల
చెక్కుల నెసఁగు లేఁ ♦ జెమట లార్పుచును
జొక్కమై వీతెంచె ♦ సోమరిగాలి
దొలకరి మెఱుఁగులఁ ♦ దొలఁచు ముత్యాల
తళుకులు వెలిచిన ♦ తళతళ మించు
వలరాజుసతిచేతి ♦ వజ్ర దర్పణము
పొలుపున మెఱుఁ గెక్కెఁ ♦ బూర్ణచంద్రుండు
ఆవేళ బరమేశుఁ ♦ డారజతాద్రి

---

1. తంపులు. 2. సంమతి. 3. గురుబసలొనరించు వెనుక. 4. నేలోలతభ.

పై వనకేళి స ♦ ల్పఁగ మదిఁ గోరి
వెలయంగఁ దనదిక్కు ♦ వీక్షించె నపుడు
తలఁపు లెఱింగి భూ ♦ ధరరాజపుత్రి
మురువెంబు నిండార ♦ ముఖమండలమున
దరహాస చంద్రికల్ ♦ దళతళ నెసఁగఁ
గనుసన్న సేయు నా ♦ కాల కంధరుని
పనుపునఁ బ్రమథులఁ ♦ బరిపాటి నిలిపి
[1]మరి వృషభేంద్రుఁ డ ♦ మర్త్యల మునుల
నరుగుఁడు చనుఁడు మీ ♦ రని యున్నవారిఁ
దలఁగి పొమ్మనియె నం ♦ తటఁ గొల్వు మాని
వలసినలీల నీ ♦ శ్వరుఁడుఁ బార్వతియుఁ
జని మాతులుంగకా ♦ సార జంబీర
పనస పాటల పారి ♦ భద్ర హింతాళ
తాళ తమాల చం ♦ దన సిందువార
సాల కాలేయ కే ♦ సర సురదారు
నాగకేసర వట ♦ నారంగ లికుచ
పూగ పున్నాగ క ♦ ర్పూర ఖర్జూర
మందార కేతకా ♦ మలక కదంబ
తిందుక కదళికా ♦ తింత్రిణీ ప్రముఖ
వినుత పాదపముల ♦ విలసిల్లు నొక్క
వనము ప్రవేశించి ♦ వలపుల నొసఁగు
పొలుపొందఁ జదలఁ బు ♦ ష్పొడి వెదచల్ల
నలరులు గోయంగ ♦ నలయుచు నున్న
కొండరాచూలిఁ గ ♦ [2]న్గొని భవదాస్య
పుండరీకంబుపో ♦ ల్పులు దండడించు
నిందిందిరములకు ♦ నిదియె మం దనుచుఁ
బొందైన సంపెంగ ♦ పువ్వులబంతి
నెఱరంగు దలకించు ♦ నెఱివేణిమీఁద
నొఱపుగాఁ దుఱిమి కే ♦ లూఁతగా నిచ్చి
క్రొన్నన లొత్తి తూ ♦ కొననూఁది చనుచుఁ
బున్నాగ మల్లదె ♦ పున్నాగగమన

---

1. మరియుమచం 2. గనుంగొని భద్రాస్య, పుండరీకంబుల పులకలు సందడించి, నిందివర ములకు నిదియె మందనుచు.

మాకంద మిదె మందు ♦ మాకంద మబల
మాకందమగుఁ గాన ♦ మాకంద వెరవు
విరహుల చిత్తంబు ♦ విరవిరఁ బుచ్చు
విరవాది విరులు వా ♦ విరిఁ గోయఁ[1]బోవఁ
బరు వంద నీకేల ♦ బరు వందుచున్న
కురువిందపువ్వుల ♦ కురు వింద రమ్మ
నారజం బదె నయ ♦ నంబులలోన
నారజం బలికిన ♦ నారజం బగును
గేసరంబులు మించెఁ ♦ గేసరిమధ్య
కేసరంబులు మన ♦ కే సరియగును
వాలుఁగొమ్మలను గై ♦ వ్రాలు మంజరుల
వ్రేలఁ జూపెదఁ బూను ♦ వేళ గా దతివ
కేలఁ గైకొనుము నీ ♦ కే [2]లలితాంగి
కేలికి మేలు కం ♦ కేలి క్రొవ్విరులు
జాతిగాఁ బద్మినీ ♦ జాతికిఁ దుఱుము
జాతి మంచిదిపువ్వు ♦ జాతులలోనఁ
గొమ్మ యీసంపెంగ ♦ కొమ్మ తుమ్మెదల
కొమ్మ దా[3]పూరెమ్మ ♦ కొదల చేరెమ్మ
పొలఁతి మన్మథుజంత్ర ♦ బొమ్మ యీ నిమ్మ
అలిపీడు పట్టుతో ♦ య్యాలి మొల్ల చెట్టు
మరుఁ డేలునట్టుకో ♦ మలి కలిగొట్టు
సరసఁ జెన్నారునీ ♦ సరసీరుహములు
కమ్మని తావులు ♦ గ్రమ్మ నింపెసఁగు
తమ్ములు చాలనె ♦ త్తమ్మునై మెఱసెఁ
బసుడాలు నాకులు ♦ పచ్చని ఱెక్క
లెసఁగు కెంపుల డాలు ♦ నేలు తోరంపు
ముకుళంపు నెలవంక ♦ ముక్కులుం గాఁగ
[4] శుక భాతి దాల్చెఁ గిం ♦ శుక మిందువదన
యనుచుఁ గాత్యాయని ♦ కనురాగ మాత్మఁ
[5] గనుచుఁ గో మలమా శు ♦ కపిక స్వరములు
వినుచు మయూరముల్ ♦ వేడ్క నటింపఁ

---

1. బోయ 2. కేలల 3. పూలెమ్మకొదల చెరిమ్మ; బొరిమ్మ 4. 'సుకుంభాంతిదాల్చె'
5. చనుచు కోకిల శుకపిక.

గనుచు దీర్ఘికలజ ♦ క్కువల వీక్షించి
చనుచు మవ్వంపుమం ♦ జరు లేఁజికోసి
కొనుచు శాఖల దిగు ♦ గొలలఁ గ్రిక్కిరిసి
రస ముట్టివడఁ బట్టి ♦ రంజిల్లుమంచి
పసిఁడిబంతులఁ బోలు ♦ పండ్లకు మూఁగి
తీగెలం దూఁగి పూఁ ♦ దేనెలఁ దోఁగి
బాగైన గురువింద ♦ పందిరు లీఁగి
పొదరిండ్ల డాఁగి పు ♦ ప్పొక్కిళ్ల మేఁగి
నొదవు జొంపములపై ♦ నొయ్యన మూఁగి
కొలఁకులఁ గెలఁకులఁ ♦ గొమరార నాను
తలములఁ జలువలు ♦ తలకొల్పుపడెలఁ
గడలఁ జప్పరముల ♦ గతి నున్న మడల
యెడలను మెఱుఁగారు ♦ నిండు కాంతంపు
టరఁగుల చరఁగుల ♦ నలరారు గుహల
తెరువుల నొరపుగాఁ ♦ దిరిగి క్రీడించి
నిగనిగ మని మించు ♦ నిటలభాగమున
నిగుడు లేఁజెమటల ♦ నిరుపమలీల
విపుల పల్లవ తాళ ♦ వృంతానిలముల ... ...
ననుభవింపుచుఁ బుర ♦ హరుఁడుఁ బార్వతియు
రంగదుత్తుంగత ♦ రంగ భాసుర మ
భంగ కాంచన పద్మ ♦ పరిమళ లోల
[1]భృంగావళీస్ఫూర్తి ♦పృథు లాంగహార
సంగ నిజాంగనా ♦ సన్నరథాంగ
మంగళ సలిల ని ♦ ర్మలిన మాతంగ
గంగను బ్రియ మెసఁ ♦ గంగను జేరఁ
జను దెంచి పాండుర ♦ సైకత స్థలుల
మన మారఁ గళములు ♦ మడఁచి పక్షముల
సందుల మోములు ♦ సంధించి నేల
నొందొందఁ [2]బాదము ♦ లొక్కట మోపి
యరగన్ను వెట్టుచు ♦ నంకిలి నిద్ర

1. భృంగాంగు లిగురొత్తు పృథివగ్రహార
సంగవిహంగనాసన్న రథాంగ
మంగళసలిల నిర్మలాంగ మాతాంగ
గంగప్రవాహం బెసగంగన వటి చేరి.

2. బంధము.

మరిగిన మదకల ♦ మల్లికాక్షములు
నంచ లంచలు వడి ♦ యంచితలీల
నంచల నున్నరా ♦ యంచల గములు
సార సముత్ఫుల్ల ♦ సారస తతుల
సారసంబుల నున్న ♦ సారసశ్రేణి
కావలిదెసహల్ల ♦ కావలికన్నఁ
దావులు కడుపారఁ ♦ ద్రావు తుమ్మెదలుఁ
బుటపుటనై క్రొవ్వి ♦ పుటముగా నెగసి
[1]చటులతటిద్భ్రాంతి ♦ సమకొనువాలు
వాలుగులునుగల్గి ♦ [2]వరలుచునున్న
మేలిమి మనముల ♦ మెచ్చులు నిగుడ
జలకేలి సలుపంగఁ ♦ జయ్యన నాత్మఁ
దలకొను వేడ్కభూ ♦ ధర రాజపుత్రి
దరి నీరు సొచ్చిన ♦ తత్తటిఁ దన్ముఖమును
[3] నరవిందమును దేంట్లు ♦ నలకపంక్తియును
గలికి కన్నులు నల్ల ♦ కలువలు నలరు
తెలినవ్వు నురువును ♦ దియ్యమోవియును
బొలుపారు బంధూక ♦ మును, [4]గంధరంబుఁ
జెలువారు శంఖంబుఁ ♦ జేతులుం బొసఁగు
బిసములుఁ జక్కవల్ ♦ బిగువుఁ జన్నులును
నసలారు నాభియు ♦ [5]నావర్తనంబు
నవ రోమరాజియు ♦ నాఁచుఁ దీగెయును
సరవి పిఱుందులు ♦ సైకతస్థలులు
నడుగులు [6]దరుణారు ♦ ణారవిందములు
దడఁబడుచుండె న ♦ త్తటి సదాశివుఁడు
శీతాద్రినందనఁ ♦ జేరి కైదండ
జాతిగా నిచ్చుచుఁ ♦ జనుఁగట్టు [7]బంటి
లోతున నిలిపి యో ♦ లోలాక్షి క్రుంకు
మీతోయముల మున్గు ♦ మీతోయ మనినఁ

1. చటిత తటిద్భ్రాం. 2. వరలుచునయున. మేలిమిమడుగుట 3. నరపిండము మదేంట్లు నలతపంక్తి. 4. డండరంబు. 5. ఆవర్తపర్యాయముగాఁ(బ్రి)యుక్తము. 6. నరుణారవిందంబుల మర 7. కట్టి.

పొంకమ్మై విరియు [1] నం ♦ బుజములక్రేవఁ
గ్రుంకి జలంబులఁ ♦ గొంతసేపుండి
లేచి యదిర్పడి ♦ లేచి లలాట
లోచనుఁ గాఁగిట ♦ లోలతఁ జేర్చి
ముదమున జడ వట్టి ♦ ముంచిన పంచ
వదనుండు లేచి భ ♦ వాని వీక్షించి
క్రుంకెద నీ వింక ♦ గుఱుతుగాఁ జూడు
పంకజానన యని ♦ పలి కటు మునిఁగి
చువ్వన వేఱొక్క ♦ చోఁ బొడసూపి
నవ్వు భూతేశుని ♦ నగరాజపుత్రి
వడినీఁది చని పట్టి ♦ వంచినఁబట్టు
వదలఁగ దాఁటియు ♦ వడిదాఁగు జలము
తళ్లునఁ బెకలు మ ♦ స్తకమున జడలు
చల్లెడిపట్టుల సలి ♦ లంబు లాడు
దివిజకాంతల జిగిఁ ♦ దేరెడు చన్ను
గవలఁ బూసిన సిరి ♦ గందంపుఁ దావి
పొలయునీ కలపొంపు ♦ పొలయ ఝాళించు
కలహంస తతులతొ ♦ క్కల గాలిఁ గదలు
తోరంపుఁ దమ్ములఁ ♦ దొరఁగుపుప్పొళ్ల
సౌరభంబులు మెచ్చు ♦ సమకొల్పు నెడలఁ
[2]బొందొందఁ దటములఁ ♦ బుష్పించు తరుల
నిందిందిరముల రా ♦ యిడిఁ బడి రాలు
కుసుమవాసన లూఁదు ♦ కొని క్రమ్మునెడల
వెసఁదోయములఁ గ్రుంకి ♦ వెడలు దిక్కరుల
మదగంధములు మాఱు ♦ మలయు తావులను
మదనారి హిమవంతు ♦ మక్కువకూఁతుఁ
గదియ నీఁదుచు వేగఁ ♦ గదియలేకున్నఁ
గదియ వచ్చుచుఁ బట్టఁ ♦ గడఁగినఁ జేతి
కగపడ కీరీతి ♦ నలయించి వెంటఁ
దగులింప మఱియొక్క ♦ తఱి నేమఱించి
మునిఁగి తోయములందు ♦ మును వ్రాయి భవుని

---

1. **వంబుధి మలక్రేవ.**
2. **పొందొందవటముల బూజించుతరుల.**

వెనుక దిక్కున లేచి ♦ వెస జడ వట్టి
పలుమాఱు ముంచిన ♦ బంతంబు వచ్చెఁ
దల మని మఱియు న ♦ త్తఱిని యొండొరుల
పైఁ దళ్లు తడియంగఁ ♦ బాణియంత్రముల
నాఁదటఁ జిమ్మియు ♦ నందంద చెలఁగి
చల్లు లాడియు నవ ♦ జల జాతములను
హల్లకంబులను వేఁ ♦ ట్లాడియు నిట్లు
జలకేళి సలిపి తు ♦ షారాద్రి సుతయు
మలహరుఁడును దమ ♦ మనమునఁ దనిసి
యలసి యున్నప్పు డ ♦ య్యంబుమధ్యమునఁ
గలిసి మన్మథకేళిఁ ♦ గ్రాలుచు నున్న
మీనదంపతులును ♦ మిక్కిలి వేడ్క
పూని కనుంగొన్న ♦ భూతేశ్వరుండు
మనసిజుఁ గృపఁ జూడ ♦ మదిఁ దలంపుచును
మునుకొన్న ప్రేమల ♦ కుదురు తత్తరము
వలపు దైవారఁ బ ♦ ర్వతరాజపుత్రి
వలను జూచినఁ బ్రాణ ♦ వల్లభు తలఁపు
తెలిసి నెయ్యము మీఱ ♦ దిగ్గనఁ గదిసి
వెలయఁ గేళికి డాయ ♦ వేగిరపాటు
సరగున నప్పుడు ♦ జలములలోనఁ
దొరఁగి తేలుచున్న ♦ తుహినాంశుధరుని
రేత మామిషబుద్ధి ♦ మ్రింగె నాలోనఁ
బ్రీతిఁ జరించెడి ♦ పెంటిమీ నొకటి
యా మత్స్యగర్భంబు ♦ నందొక్క పురుషుఁ
డా మహాదేవు వీ ♦ ర్యంబునఁ గలిగి
ప్రవిమల జ్ఞానసం ♦ పన్నుఁడై యున్న
యవసరంబున శివుఁ ♦ డా వినోదములు
సాలించి యయ్యేటి ♦ సైకత స్థలిని
బాల పల్లవ తరు ♦ పఙ్క్తి నీడలను
సేమంబు మీఱ నా ♦ సీనుఁడై యున్న
యామహాదేవుని ♦ నంబిక చేరి
పద్మాసనంబునఁ ♦ బరగఁ గూర్చుండి
పద్మాసతీ ప్రియు ♦ భావంబులోనఁ

బదిలంబుగా నిల్పి ♦ పాణి పద్మములు
కదియఁగ నిల్పి ని♦క్కపు భక్తి నెఱయ
నిరుపమ దంత మా ♦ ణిక్యపురుచులు
అరుణాధరంబుపై ♦ నల్లన నిగుడఁ
బలికె విశ్వేశ నా ♦ పైఁ గృపామృతము
గులుకు నీచూపు ని ♦ గుడ్చి యధ్యాత్మ
విద్య నా కెఱిఁగింప ♦ వే భవరోగ
వైద్య నీ వని వేఁడ ♦ వసుధాధరేంద్ర
తనయువాక్యములకుఁ ♦ దరుణేందుధరుఁడు
తనమది నప్పుడెం ♦ తయు సంతసిల్లి
తెఱవ నీ వడిగిన ♦ తెఱఁగెల్లఁ దెలియ
నెఱిఁగింతు నీ వింక ♦ నేకచిత్తమున
వినయంబు సమకొన ♦ వెలుపల మఱచి
విను మని పలికె నా ♦ విశ్వేశ్వరుండు

అధ్యాత్మవిద్యోపదేశము.

అలరు జీవుల బ్రహ్మ ♦ కాదిని మొదటఁ
గలిగిన నాలుగు ♦ కడపట రెండు
నేకమై యితరంబు ♦ నేమియుఁ జెప్ప
రాక వెలుంగొందు ♦ క్రమమును జెప్పి
యోలిఁ జతుర్ముఖ ♦ యోగములందు
నాలోన మతములు ♦ నభ్యాస విధులు
తనరు నవస్థలు ♦ తాత్పర్య వశ్య
జనిత సౌఖ్యంబులును ♦ సరి యటమీఁద
జరిగెడి సిద్ధిసా ♦ చకముల వలను
నరయ నింతను మూల ♦ మై స్థూలసూక్ష్మ
1 కారణైక్యము పర ♦ కాయ సంస్థితులు
నేరుపు మీఱ న♦న్నియు నెఱింగించి
రాజిల్లు నటుమీఁద ♦ రాజయోగంబు
రాజశేఖరుఁ డద్రి ♦ రాజనందనకు
వీనుల విందుగా ♦ వినిపించె నంత
నానంద రసమగ్న ♦ యై వెలి మఱచి
కైకొని ముందటి ♦ గతిఁ బ్రతిమాట

---

1. కారణమైక్య.

నూఁకొననేరక ♦ యున్న నావేళ
నా సమీపమున న♦ల్లప్పటి మీను
భాసురంబగు గర్భ ♦ భవనంబులోనఁ
బరమ విజ్ఞాన ♦ సంపన్నుఁడై యున్న
పురుషుఁడూఁకొనుచున్నఁ ♦ బురహరుఁ డాత్మ
నరు దంది మనుజవా♦క్యము లివి గావు
పరికింప నీటిలో ♦ పలి[1]నుండి యెవఁడో
యూఁకొనుచున్న వాఁ ♦ డొకఁడు విచిత్ర
మీకేలు దెలియుద ♦ మింకని శివుఁడు
పలుక కూరకయున్నఁ ♦ బరమేశ యింకఁ
గలయంత వట్టును ♦ గడమ గాకుండ
నానతి యిచ్చి కృ♦తార్థుఁ గావింపు
వూనిన దయ నంచు ♦ నుల్లమలరఁగఁ
బలికినపలుకు నె♦ప్పటియట్ల చెవులఁ
జిలికిన వెఱఁగంది ♦ చిత్తజాంతకుఁడు
తన మనోవీథి నెం♦తయుఁ దలపోసి
కనియుఁ జెప్పఁగ విసఁ♦గా మదిఁ గోరి
పలికెఁ దోయములలో♦పలఁ దను వడఁగి
పలికి తెవ్వఁడ వేము ♦ పగిది నీయెడకు
నరుదెంచి నీ విధ ♦ మంతయుఁ దెలియు
పరిపాటి చెప్పు మే♦ర్పడ నన్న నలరి
యండజ గర్భంబు ♦ నందు తేజంబు
నిండార నున్న యా ♦ నిర్మలాత్మకుఁడు
కరములు సద్భక్తి ♦ గదియంగ మొగిచి

### మీననాథుని జన్మప్రకారము.

పరమేశ ! నా విన్న ♦ పము దయతోడ
నవధరింపుము నీవు ♦ నచల పుత్త్రియును
నవిరళతోయ మ♦ధ్యమున సంప్రీతిఁ
దగిలి క్రీడించు న♦త్తఱి నీదువీర్య
మగు బిందు వుదకంబు ♦ లం దొలుకుటయు
మ్రింగెఁజయ్యాన నది ♦ మీ నొక్క టపుడు
మ్రింగ నమోఘమై ♦ మిశ్రవీర్యమునఁ

1. ‘ నుండి యొక్కఁడూఁకొనుచున్నాఁడు యెవఁడో విచిత్ర ’

బరిపూర్ణతనువును ♦ బహు సద్గుణములు
నురుతర జ్ఞానంబు ♦ నొక్కటం గలిగి
మీనసనందనుఁడనై ♦ మీనంబు కడుపు
లోనుండి వెడలితి ♦ లోలత మీఱ
వినిపించు నాయోగ ♦ విద్యావిధంబు
వినుచుండి యంతయు ♦ వినివిని గిరిజ
యూకొన మఱచిన ♦ నూకొనుచుంటి
1 నోకాలకంఠ ధ♦న్యునిఁగా నొనర్చి
మన్నించు మనుచు స♦మ్మధురవాక్యముల
సన్నుతిచేయఁ బ్ర♦సన్నుఁడై శివుఁడు
తన వధూమణికి నిం♦తయుఁ జెప్పవలయు
నని తలపోయంగ ♦ నంత లోపలను
దెలిసి శంకరుని న♦ద్దేవి వీక్షించి
పలికె నప్పుడు మీరు ♦ పరిపాటిఁ జెప్ప
లలిత యోగామృత ♦ లహరిలోఁ జిక్కి
తెలిసితి నిటమీఁదఁ ♦ దేట తెల్లముగ
నెఱుఁగ నే నంతయు ♦ నెఱిఁగింపు మనుడుఁ
గఱకంఠుఁ డంబికఁ ♦ గనుఁగొని పలికె
నదియు నట్లుండె నా ♦ యాశ్చర్య మొకటి
విదితంబుగా నది ♦ విన వీవు మొదల
నతివేడ్కఁ దోయ మ♦ధ్యంబున మనము
రతికి దగ్గఱఁ దత్త♦రమున రేతంబు
తోయంబు లోపలఁ ♦ దొరఁగిన దాని
నాయెడ మ్రింగె నా ♦ యందు మీ నొకటి
దాననే గర్భ మ ♦ త్తఱిఁ దాల్చి నందు
లో నొక్క పురుషుండు ♦ లోలతనుండి
నీకు విన్పింప నే ♦ నిర్మలసూక్తు
లూకొనుచుండె నీ♦వూకొనకున్న
2 నని చెప్పి మఱియు ని♦ట్లనియెఁ బార్వతికి
మనసిజాంతకుఁ డిక్కు ♦ మారకుఁ డిపుడు
3 మనము రమ్మనక యే ♦ మత్స్యోదరంబు

1. వోకాలకంధరధన్యగానొనర్చి. 2. చెనిచెప్ప...బార్వతియు మనసిజాంతక యుక్కు. 3. 'మనము యే తెమ్మ నక మత్స్యయుద'

తనయుంత వెడలి రాఁ ♦ దలఁకి యున్నాఁడు
నావుడు నగజ పి♦నాకి వీక్షించి
దేవ నామది నుప్ప ♦ తిల్లెఁ బ్రమోద
మానందనుని నయ ♦ నానంద మొందఁ
గానఁ దలంచెదఁ ♦ గాన నందనుని
రమ్మను మిటకుఁ బు♦త్ర స్నేహ మాత్మ
ముమ్మడి గొన దదే ♦ మోకాని నీకు
ననిన మహాదేవుఁ ♦ డాదరం బెసఁగఁ
దనయు ర మ్మనిన న♦త్తఱి హస్తములను
మొగిచి ఫాలస్థల♦మ్మునఁ గదియించి
ధగధగ మించు కుం♦దనమున చెన్నుఁ
గొసరించు మేనును ♦ గుఱుచ కెంజడలు
బిసరుహాభాతి నొ♦ప్పెడు వదనంబు
నాజాను బాహులు ♦ సన్నువనడుము
రాజిల్లు వెడఁదయు ♦ రంబును జెవులఁ
గదిసిన వాలారు ♦ కన్నులుఁ గలిగి
పదిదిక్కులను నిజ ♦ ప్రభ లుల్లసిల్ల
నుదయించె నారీతి ♦ నురుతరమత్స్య
ముదరంబులో వెల్లి ♦ యుత్తమపురుషు.
వడితోయములు వెల్లి ♦ వచ్చుభూతే
కొడుకుపైఁ బూవాన ♦ గురిసిరి సురలు
తెల్లంబుగా మ్రోసె ♦ దేవ దుందుభులు
మెల్లనై చల్లనై ♦ మెలఁగె వాయువులు
పాడిరి గంధర్వ ♦ పతు లుత్సహించి
యాడిరి వేడుక ♦ నప్సరః స్త్రీలు
చతుర విద్యాధర ♦ సన్నుతు లెసఁగ
నతులితానందుఁడై ♦ యప్పు డే తెంచి
జడలలోఁ గడలొత్తు ♦ జాహ్నవి పెంపు
నొడికమై తెలిమించు ♦ నుడురాజుసొంపు
మరుని నెమ్మనమెల్ల ♦ మడఁచినకన్ను
నురురత్నకుండల ♦ యుగళంబు చెన్ను
మెడ నీలమణిలీల ♦ మించినకప్పు
కడునొప్పఁగట్టిన ♦ కరితోలువిప్పు

కురుఁబున్కపూసలు ♦ గ్రుచ్చినపేరు
మరలఁ జన్నమై కాసె ♦ మడుఁచినసౌరు
నగుదుగా భూతిమై ♦ నలఁదినబాగు
నురగేంద్రు సందెగా ♦ నుసిచినలాగు
గలమహాదేవుని ♦ కల్యాణమూర్తి
చెలఁగి చూచుచును సుస్థిరభక్తి వెలయ
నందంద మ్రొక్కుచు ♦ నల్లనఁగదిసి
పొందొందఁ బాదాబ్జ ♦ ములు శిరంబునను
గీలించి తనకు మ్రొక్కిన నంబికయును
లీల మోహంబు దొలిర్పఁ బల్కెను
నాపుత్త్ర రత్నంబు ♦ నక్కునఁ జేర్చి
తీపారఁ దనచూపు ♦ త్రిపురమర్దనుని
పై నిగుడ్చుటయుఁ దద్భావంబుఁ దెలిసి

**శివుఁడు** సూనసాయకునకు వరంబు లొసంగుట.

1 సూనాయుధారాతి ♦ సూనునిఁ జూచి
వరము లేమిట నీకు ♦ వలసిన వడుగు
మిర వొంద నీకిత్తు ♦ నిప్పుడె యనినఁ
గరములు మొగిచి యా ♦ కల్యాణశీలుఁ
డరుదుగా హరుని కిట్లని విన్నవించె
అయ్యయ్య తమ రమ్య ♦ కపుఁ జూపి తిచ్చు
నయోగమాహాత్మ్య ♦ మంతయు వింటిఁ
గడమఁ జెప్పఁగ నెంత ♦ గల దటమీఁద
నెడపక నా కాన ♦ తిచ్చి మన్నింపుఁ
డనుటయుఁ బరమేశుఁ ♦ డనియె నాతనికిఁ
దనయ యీయోగ విద్యారహస్యంబు
లోనర గర్భస్థున ♦ కొసఁగఁగా దింక
వినుము చెప్పెద నది ♦ వివరంబుగాఁగ
ననుచుఁ గుమారు సిద్ధాసనంబునను
మనమార నునిచి తన్మస్తకస్థలిని
గరతలం బల్లనఁ ♦ గదియంగఁ జేర్చి
యురుతరం బగుట నయోగాంగంబు లిరవ

---

1 'సూనాయుధ దురితారి సూనుని,

నలవడ, యోగంబు ♦ లాదిగాఁ గఱపి
కలుగు నభ్యాసయో♦గములెల్ల నేర్పి
యనుపమ రాజయో♦గామృతవార్ధి
నను వంద మత్స్యేంద్రుఁ ♦ డనువానిదృష్టి
వెరవుతో మరలించు ♦ విధ మెఱిఁగించి
తిరముగా వెలుపలఁ ♦ దెలుపులు దోఁప
వెలియును లోనును ♦ వీక్షించునట్టి
పొలుపుచూపియు ముఖాం♦బురుహంబు నొప్పు
నెపమున వినిపించి ♦ నిగమాదియైన
విపుల పదంబున ♦ వినుతికి నెక్కు
కోదండ గుణము ని♦క్కువముగాఁ దెలిపి
యాదరం బెసఁగఁ గృ♦తార్థుఁ గావింప
సకలవాదంబులు ♦ సకల సన్మణులు
సకల మంత్రంబులు ♦ సకలౌషధములు
సకల సంసిద్ధియు ♦ సమకొన నొసఁగి
యకలంక చరిత నీ♦ వతులిత మహిమ
దీపింప నఖిల సత్ ♦ సిద్ధులకెల్ల
నేపార గురుఁడవై ♦ యెసఁగుచునుండు
మని పల్కి శంకరుఁ ♦ డతనికి నామ
మొనరింపఁ దలఁచి మీ ♦ నోదరంబునను
మును వసించిన నెప ♦ మున మీననాథుఁ
డనఁగ నెల్లందుఁ బ్ర♦ఖ్యాతి వహించి
విమలగుణాధార ♦ వెలయు నీవింకఁ
గ్రమమున ధరణిపైఁ ♦ గల తీర్థములును
నదులును నద్రులు ♦ నారణ్యములును
జెదరక తపములఁ ♦ జేయు సన్మునుల
యాశ్రమంబులును దే♦వాలయంబులును
నశ్రమంబునఁ జూచి ♦ యటమీఁద మెలఁగు
భయమును బొరయక ♦ పరిణామ మెసఁగ
నయమునఁ బ్రజల సం♦తసమునఁ బ్రోచు
జనపాలతిలకు దే♦శముల నొక్కొక్క
ఘన మహీధరము పైఁ♦గ డురమ్యమైన
గుహా నివాసము చేసి ♦ కొని ధృతి మీఱి

మహితయోగాభ్యాస ♦ మార్గంబు వదల
కుండఁ బొమ్మనుచు న♦య్యుమయును జంద్ర
ఖండ ధరుండును ♦ గౌరవం బెసఁగ
నొడికంబుతో సప్పు ♦ డుమకును దెలుపఁ
గడమైన రాజయో♦గంబెల్లఁ దెలిపి
యెలమిఁ జెక్కిట ముద్దు ♦ నిడి వీడుకొలిపి

**శివుఁడు కైలాసమున కేఁగుట.**

కలధౌతగిరి కేగఁ ♦ గ్రమముతో శివుఁడు
తనమది వృషభేంద్రుఁ ♦ దలఁపఁ దత్క్షణమె
ఘనతరం బగుమేను ♦ గగనంబుదాఁక
నురుజవంబున లేవ ♦ నుంకించి వడిని
ధర గ్రుంగి ఫణిరాజు ♦ తలలంద నడువఁ
బటువజ్రనిష్ఠుర ♦ పాదఘట్టనలఁ
బటుచూర్ణమయి శిలా ♦ ప్రతతి రూపణఁగఁ
దోరంపు గొరిజలఁ ♦ దూలి కెంధూళి
భోరున బయలెల్లఁ ♦ బొరిబీళు లెసఁగ
గమన వేగంబున ♦ గమకమై గాలి
దుమురుగా వృక్ష పం♦క్తులు నేలఁద్రెళ్లఁ
జెలఁగి కొమ్ములఁ బొఱఁ ♦ జిమ్మిన గండ
శిలలు తారలతోడఁ ♦ జెదరిపో నడవ
రంతుగాఁ జిఱుకొట్టు ♦ రవమున దిశల
దంతి కర్ణములు జిం♦దరులు వైనర్ప
ఖురములఁ దాఁకు లాం♦గూల మల్లార్చి
యరుదుగా ఖణిఖణి♦ల్లన నంత నంత
రంకెలువేయుచు ♦ రత్న దీధితులఁ
బంకేరుహాప్త బిం♦బము నప్పళించు
వినుత భూషణములు ♦ విలసిల్లు విమల
తనుకాంతి వెన్నెల ♦ తళుకుల నీన
నందెలు ఘల్లుఘ♦ల్లని రవళింప
నందంద దాఁటుచు ♦ నభినవలీల
ఘనఘంటలుఁ జిఱుమూ♦గలు నెడనెడల
నొనరించి కూర్చిన ♦ నురుగజ్జె పేర్లు
ఘల్లని మ్రోయంగఁ ♦ గలధౌత శైల

మల్లన నెదురుగా ♦ నరుదెంచు కరణి
వచ్చిన వృషభేంద్రు ♦ వదనంబు గళము
నచ్చుగా దువ్వుచు ♦ నంగముల్ నివుర
నుమయును దానును ♦ నొప్పుగా నెక్కి
రమణీయమగు నల ♦ రజితాద్రి కరిగె
నమరులు గొలువంగ ♦ నమర నందుండి
రమిత సౌఖ్యముల ని ♦ త్యానంద లీల

**మీననాథుని దేశాటనము.**

నామీఁదఁ గలియుగ ♦ మయ్యెనా యుగము
1 నామర్థ్యమును దగ్గు ♦ జడతయు గల్గు
నలంతయు మేనుల ♦ నాశమ ధర్మ
ములు నల్ప మాచార ♦ ములు గర్మములును
గలిగి వర్తిల్లును ♦ గలికాలమందు
సలలితయోగార్థి ♦ చంద్రుండై మెఱయు
నాథ[illegible] ♦ నాథుఁ డావిశ్వ
నాథు[illegible] ♦ [illegible]బు[illegible]చు
కాశి[illegible] ♦ [illegible]
గౌళకేరళ[illegible] ♦ [illegible]ట ఘోట
కుకుటకో[illegible] ♦ [illegible]లాస
సకల దేశంబులు ♦ నా[illegible]బులును
దీవులుఁ బు[illegible] ♦ తీర్థ[illegible] గిరులు
దేవాలయంబులు ♦ [illegible]చు
నలవడ నొ[illegible]ట ♦ నమ్మహాయోగి
తిలకుండు మాళవ ♦ దేశంబు సొచ్చి
వఱపునఁ గఱవున ♦ నైతెలనలస
వెఱపును దెప్పలు నొ♦ప్పియును శోకంబు
నేడ నెన్నఁడులేక ♦ చూచి భూప్రజలు
పాడియుఁ బంటయు ♦ బహుళ సంపదలుఁ
గలిగి నెమ్మనముండ ♦ గనుచుఁ దా వారి
వలన నాదేశంబు ♦ వల నొప్ప నేలు
నేలిక రాజమ ♦ హేంద్ర నరేంద్రుఁ
బోలరు తక్కిన ♦ భూభుజలెల్ల

---

1 సామర్థ్యమునకు దగ జడత్వములును.

దేజంబునను గాంతి ♦ ఁదేఁకువ [1]నిధుల
రాజసంబున గ్రహ ♦ రాజును రాజు
రాజశేఖరు రాజ ♦ రాజు రారాజు
ననిన నవ్విభుఁడు మ ♦ హా వైభవమునఁ
దనర వసించు మాం ♦ ధాతనుపురము
సంగడి నంచల ♦ చాలు గ్రీడించు
చెంగల్వ కొలఁకులుఁ ♦ జిలుకలు పలుకు
శృంగార వనములుఁ ♦ జెఱకుఁ దోఁటలును
బొంగారు చెఱువులుఁ ♦ బొడ వగ్గలించు
కోటలు నట్టళ్లుఁ ♦ గొలువుకూటములు
నాటక శాలలు ♦ నలిన దీర్ఘికలు
ముత్తెంపు వాచూరు ♦ మొగడల మించు
గుత్తంపుఁ జవికలుఁ ♦ గ్రొత్త బాగొదవఁ
జిత్తరువు లమర ప్రా ♦ సిన గోపురములుఁ
జిత్తంబు లలరించు ♦ శివమందిరములు
వినుతికెక్కిన బహు ♦ వివిధ వస్తువులు
నొనరంగఁ బచరించి ♦ యున్న యంగళ్లుఁ
దెఱఁగొప్ప నద్దముల్ ♦ తెరవుచ్చినట్లు
మెఱుఁగంచు వీధుల ♦ మిన్నులఁ గ్రాలు
పలుదెఱంగులఁ బట్టుఁ ♦ బడగల ప్రభలఁ
దులకించు రత్నాల ♦ తోరణంబులును
రాజులు రవుతులు ♦ రసికులు భటులుఁ
దేజీలు మదమెత్తి ♦ తిరుగు నేనుఁగులు
వీరులు సూరెల ♦ విలసిల్లు పసిఁడి
తేరులు ధీరులుఁ ♦ దేఁకువమీఱు
భోగులుఁ ద్యాగులు ♦ పొలుపొంద మెఱుఁగుఁ
దీఁగెలలాగుల ♦ తెఱవలఁ గలిగి
పొందొందు నప్పురిఁ ♦ బొలఁతుల నడపు
లందు జాడ్యంబునీ ♦ లాలకపఙ్క్తు
లందు వక్రత మనో ♦ హర పయోధరము
లందు కాఠిన్యమ ♦ పాంగ వీక్షణము
లందు మదంబులు ♦ [2]న నఁ గల్గుఁదక్క

1. నిండి. 2. లవి.

లందు లేవనుచు నం ♦ దంద వీనులకు
విందుగా వర్ణింప ♦ విని చూచు వేడ్క
నందుఁ దా నటఁజని ♦ యా యోగివరుఁడు
నర్మద నమరప ♦ న్నగసిద్ధమిథున
నర్మదఁ గని కృత ♦ స్నానుఁడై యచటఁ
గుంద పాటల చూత ♦ కురువక స్తబక
బృంద సారంబుల ♦ భృంగ మనోజ్ఞ
ఝుంకారములు గల్గి ♦ సన్నుతి కెక్క
నోంకార మనుతీర్థ ♦ మొనరవీక్షించి
యొదవిన సద్భక్తి ♦ నోంకార దేవు
ముదమారఁ బూజించి ♦ మ్రొక్కి యాక్రేవ
నున్న నరేంద్రాద్రి ♦ నొక కొంత దవ్వ
చెన్నొంద గిరిమీఁదఁ ♦ జెప్పఁగా మున్ను
వినినంతకంటె వి ♦ విధ వైభవములఁ
దనరారుచున్నమాం ♦ ధాత పురంబు
గన్నులు విలసిల్లఁ ♦ గాఁజూచి యందుఁ
గొన్నిదినంబులు ♦ గొఱఁతగా మూఁడు
మాసంబులుండి యా ♦ మత్స్య నాథుండు
భాసిల్లు తత్పుర ♦ ప్రాంత కాంతార
భూమధ్యమున నున్న ♦ పొడువైన కొండ
పై మనోహరగుహా ♦ భవనంబు దనకు
[1]నెలవుగా వసియించి ♦ నిజ గురులొద్దఁ
దలకొన్నయోగ వి ♦ ద్యాపరిశ్రమము
జరుపుచు నొక్కొక ♦ సమయంబునందు
వెరవార వేఱొక్క ♦ వేషంబు పూని
యాలమందలలోని ♦ కరిగి దుగ్ధములు
గ్రోలివచ్చుచుఁ దన ♦ గుఱుతు లెవ్వరికిఁ
బొడ గానరాకుండఁ ♦ బొనుపడియున్న
యెడనొక్క నాఁడుప్రొ ♦ ద్దెక్కిన మీఁద
బసనుగా మిసిమిరాఁ ♦ బసుడాలు మించు
కసువు మేసెడి మేఁత ♦ క[2]యి గట్టు ప్రాకు
పసుల వెంబడిని గో ♦ పసులతోఁ గూడి

1. నిరవు. 2. కలిగట్టు.

వెసనీల వెట్టుచు ♦ వెడపాట లెలమిఁ
బాడుచు వచ్చి యా ♦ మత్స్య యోగీంద్ర
చూడామణున్న భా ♦ సుర గుహా గృహము
చక్కటి కొకగొల్ల ♦ సయ్యనవచ్చె
నెక్కువెట్టిన విల్లు ♦ నేర్చినయమ్ము
పీలిపాగయు మొలఁ ♦ బెట్టిన పిల్లఁ
గ్రోలు మూఁపున నిడు ♦ కొన్న గొడ్డలియు
నొసవు(?)గా మునుఁగిడ్డ ♦ యోగ గొంగడియుఁ
గీసిన గుదియయుఁ ♦ గెంపారు గురిజ
పూసల పేరును ♦ బొంగుఁ గోలయును
గాసెదట్టియు మీఁదఁ ♦ గదియ బిగించి
చుట్టినయురుద్రాడు ♦ సొంపారు చెంప
గుట్టిన యెద్దుల ♦ కురుచ కొయ్యలును
మెఱుఁగు పించపుదండ ♦ మేటి బెబ్బులులు
గఱవకయుండ వా ♦ కట్టు బదనికెలు
మరుపలు దిగకుండ ♦ మందుల వాడి
నెరయు చీరణములు ♦ నించిన తిత్తి
కుడిరొండి నొరపుగా ♦ గ్రుక్కిన చూడుఁ
గొడుపును నును జింక ♦ కొమ్మును జల్లి
చిక్కంబు దనకొప్ప ♦ సింగంబు లంటి
కుక్కలు దనవెంటఁ ♦ గూడి యేతేర
నాగతిం జనుదెంచి ♦ యా గుహాంతరము
తోఁగిచూచినఁగనెఁ ♦ దుహినాంశుకాంతి
దళుకొత్తు పలుచని ♦ తనువు నద్దెసకుఁ
బొలయకయున్న చూ♦ పులు మట్టు మడఁగి
నిలిచిన మనసును ♦ నిటలభాగమునఁ
బొలుచు త్రిపుండ్రంబు ♦ పూఁతవిభూతి
తళతళమించు దం♦ తంపు లాతాము
పొలుపాగుపటికెంపుఁ ♦ బూసలపేరు
చిఱుతకెంజెడలును ♦ సింగినాదంబు
నెఱిపట్టు గంతయు ♦ నిగనిగమించు
లడరెడుమణుల కా♦ మాక్షులు మెఱయఁ
దొడలపైఁ జేతు లొ♦ త్తుగ నూఁది నడుమ

నిక్కించి నిజముఖ ♦ నీరజం బెత్తి
తక్కకదృష్టిలోఁ ♦ దగుల మగుడించి
మహనీయ యోగ స♦ మాధిఁ గూర్చున్న
యహిమాంశుతేజుని ♦ నామీననాథుఁ
గనుఁగొని చోద్యంబు ♦ గడలుకొనంగఁ
దనలోన వెఱచుచు ♦ దగ్గఱఁబోయి
యోగనిద్రావస్థ ♦ నొంది యట్లున్న
లాగెఱుంగక నిశ్చ♦ లంబుగ భక్తిఁ
దన మస్తకంబు ద♦ త్పాద పద్మముల
నను వొందఁ జేర్చిన ♦ నంగసంస్పర్శఁ
జేసి యోగసమాధి ♦ చెదరినఁ దెలిసి
భాసురపాండుర ♦ పద్మపత్రముల
నల్లనె చనుదెంచు ♦ నళుల చందమునఁ
దెల్లనై మడఁచిన ♦ దృష్టులు గలుగు
కనుఁగవ నలుపులు ♦ గ్రమ్మరఁ దోఁప
నొనర నూర్వుల నూఁది ♦ యున్న హస్తములు
మొగిచి నేత్రంబులు ♦ మూసి సద్భక్తి
నిగుడ శ్రీ గురునాథు ♦ నికి మ్రొక్కి వేడ్క
నొదవిన నొడ్డాణ ♦ మొయ్యన బిగిచి
పదిలంబుగా యోగ ♦ పట్టెడ గీల్చి
యొదుఁగుచుఁ దన మ్రోల ♦ నున్న గోపాలుఁ
గొదలేనికరుణఁగ ♦ న్గొనియు నిట్లనియె
నెక్కడివాఁడ ♦ వి ట్లేటికి వచ్చి
తెక్కడ కేగితి ♦ వీగుహాంతరము
మ్రుక్కక చొచ్చితే ♦ చొప్పున నొదవె
మిక్కిలిభక్తినా ♦ మీఁదనీమదిని
నావుడు మఱియు వి♦ నమ్రుఁడై వినయ
మావహిల్లంగని♦ ట్లనియె గోపకుఁడు
భూజననుత! తాన ♦ భూమిపాలించు
రాజనరేంద్ర ధ ♦ రాతలేశ్వరుని
వేలసంఖ్యల వోట ♦ వినుతికి నెక్కు
నాలమందల కెల్ల ♦ నధికారినఖల
గోపాలకులపని ♦ గొందు నేనెపుడు

నాపాలి భాగ్యంబు ♦ నాఁ జనుదెంచి
పొలుచు మీవగుపాద ♦ ములు గని మ్రొక్కి
గొలువఁగా వచ్చితిఁ ♦ గృపఁ గలచూడ్కి
నామీఁద బొలయింపు ♦ నావుడు వాని
నామీననాథుఁడి ♦ ట్లని కృపం బలికెఁ
బనులఁ బోషించుట ♦ పరమపుణ్యంబు
వసుదేవసుతుఁడుగా ♦ వఁడె తొల్లి పసుల
గోవులఁ గాచు లా ♦ గులు గొన్ని చెపుమ
నీవు నావుడు మ్రొక్కి ♦ నిలిచి వాఁడనియెఁ
దొలికోడి కూయు ప్రొ ♦ ద్దున మేలుకాంచి
వల నొప్ప గోపాల ♦ వరులును నేను
బ్రిదులక వేర్వేఱఁ ♦ బిలిచి ధేనువులఁ
బద్దికి కుండలపాలు ♦ బిందెలఁ బోసి
కాఁపించి నగరికిఁ ♦ గావళ్లు పనిపి
దాఁపట నన్నంబు ♦ దాఁ గుడిచి యంతఁ
గదుపులు గదలించి ♦ కసవును నీరు
ముద మారఁ గలిగిన ♦ పొలముకుఁ దోలి
మునుముగా మేపుచు ♦ ముందట మొకము
చనినజా డెఱిఁగి క్ర ♦ చ్చర నడ్డపెట్టి
మరలఁ గొల్పుచు వాఁగు ♦ మడులఁ బల్లములఁ
గొరమల మడుగులఁ ♦ గొండలదరిని
బాణాసనంబులుఁ ♦ బటుతరబాణ
తూణీరములుఁ బూని ♦ దొంగముచ్చునకు
నగపడకుండ మా ♦ పగునంత దాఁకఁ
దగఁ గాచి తెచ్చి మం ♦ దల పొందుఁ జేర్చి
గొడ్డువంజను దొడ్డ ♦ గొప్పున నూడు
బొడ్డను ముక్కున ♦ బొద్దునుం జూడఁ
గాని మొండును మెత్త ♦ గాలును నడెడి
వీనిఁ బోనడుతు భూ ♦ విభునకుఁ జెప్పి
కొట్టక వెసబిట్టు ♦ గునిసి తా నెగయుఁ
బెట్టఁగఁ బట్టుదుఁ ♦ బెనపరినైన
నొత్తయై తనక్రేపు ♦ నొల్లక పోవు
కుత్తికి లేఁగపైఁ ♦ గూర్మిఁ బుట్టింతు

దూడ చచ్చిన నొండు ♦ దూడఁగ్రై గొలిపి
యీడుదుఁ గ్రొత్తగా ♦ నీనిన మొదవు
నీచుకొన్నప్పుడో ♦ యెటువంటిదైన
రాచ మెచ్చుగఁ ♦ జెప్పరాదయ్యెనంత
కడుపులోనన చచ్చి ♦ క్రచ్చర క్రేపు
వెడలకున్నను జూలు ♦ వెడఁబడకున్న
మసలక వెడలంగ ♦ మందులు వెట్టి
పసరంబు ప్రాణంబు ♦ పసనుగాఁ గాతు
నజ్జైన నను నొంటె ♦ నడపించి యొంటె
నజ్జ గట్టంగ నే ♦ నలవరింపుదును
మనసువచ్చినయట్టి ♦ మంచి కోడెలకు
నను వ్రెందఁ బెట్టుదు ♦ నచ్చులు మఱియు
[1]బోగరినై ప్రమానఁ ♦ బొడవకయుండ
బాగుగఁజెలఁగు గి ♦ బ్బలఁబాఱ నీను
తొరఁగువ్రోయినఁదెత్తుఁ ♦ దోడనే తెలిసి
తొరఁగు వచ్చినవాని ♦ త్రోవనే వెదకి
వచ్చు సభ్యులఁ గని ♦ వారికి మగుడ
నిచ్చి పంపుదుఁ బ్రియం ♦ బెంతయు నెసఁగ
నరుదుకన్నును నీరు ♦ నాలిక చేర్లు
గురుదెవులును గంటె ♦ కురుము కట్టూర్పు
కప్పనావురు గాలి ♦ గజ్జిపల్ తిక్క
పుప్పి పంపర యూడు ♦ బొడ్డు బొల్లూత
మొలవిడె సెల తెవులు ♦ సుకుబంతి కవటు
తలయేరు తొడ కువా ♦ తము కల్ల వాపు
నలదొబ్బ తెవులును ♦ నాదిగా నెన్న
గల పసరాల రో ♦ గములకు నెల్ల
మందులుబెట్టను ♦ మంత్రింపఁ దెవులు
కందువుగని చూడఁ ♦ గానేర్తు నొప్ప
... ... ... మరివుండు గంభైన
ఘాటించి ఘోర మె ♦ కంబులు పట్టి
కఱచినఁ బ్రాణంబు ♦ గలిగినఁ జాలు
నెఱవుగాఁ బ్రతికింప ♦ నేరుతుఁ బనులఁ

---

‘బోగరినైవ మాను’

బసులపాపల జ్వర ♦ భారపీడితుల
కెసరు రోగంబులు ♦ నిట్టింకులింక
వారికిఁ గానని ♦ వారికి నాఁడు
వారికి మఱియు నె ♦ వ్వారికైనఁ
జాలు మా కని తా రె ♦ చనునంత దాఁకఁ
బాలుఁ బోయింపుదుఁ ♦ బాయసంబిడుదు
నాకాచు పశువులు ♦ నన్నేలు రాజు
నీ కృపఁ జల్లనై ♦ నెగడు నిచ్చలును
తీపులుండెడిపాలు ♦ తెచ్చి సేవింతు
నీపాద పద్మముల్ ♦ నేఁడాదిగాఁగ
నడఁపుదు ననమీన ♦ నాథుఁ డుల్లమున
నడరిన భక్తికి ♦ ననురాగ మొంది
యనఘాత్మ నీమాట ♦ కనుమతించితిమి
విను మిట్టి భీకర ♦ విపినమధ్యమున
నిమ్మహాగిరిమీఁద ♦ నీ గుహాలోన
నెమ్మది వసియించి ♦ నిఖిలంబు మఱచి
నాగభూషణుని మ ♦ న్నన నబ్బినట్టి
యోగామృతముఁ గ్రోలు ♦ చున్న నాకడకు
నొంటి నీ వచ్చుట ♦ కొండఁబడి యూర
కుంటిమి గాన నిం ♦ కొరులు నీజాడ
కందుగా వచ్చి మా ♦ కందువల్ గన్నఁ
గందు మా[1]మన మట్టు ♦ గాన నీ విందు
వచ్చు టెఱింగింప ♦ వలవ దెవ్వరికి
నిచ్చలు నిటమీఁద ♦ నీవు మా కడకు
తెచ్చి దుగ్ధంబులు ♦ తెఱఁగొప్ప నిచ్చి
చెచ్చెరఁ జనుచుండు ♦ చెడుగు నెపంబు
పొచ్చెపు వ్రాకుండ నే ♦ ర్పునఁ జరియింపు
మచ్చుగా నీవింక ♦ నావుల వెంట
మసలక చనుమన్న ♦ మత్స్యనాథునకు
వసుధఁ జాఁగిలి మ్రొక్కి ♦ వాఁడటువాసి
మగుడి మందకుఁ బోయి ♦ మఱునాఁటనుండి
మిగులఁ బ్రొద్దున నిద్ర ♦ మేల్కని లేచి

1. మెరన.

కదుపులలో నెల్లఁ ♦ గల మంచిమంచి
మొదవులందులదుగ్ధ ♦ ములఁ దాన పిదికి
యొనర శోధించి నీ ♦ రొక బొట్టు నిడక
కనలు నిప్పులమీఁద ♦ కమ్మని పాక
మొదవి మీఁగడగట్ట ♦ నొయ్యనఁ గాంచి
పదిలంబుగా నవి ♦ పట్టి యాచేతఁ
కదియఁ దెల్లనిబట్టఁ ♦ గట్టి మార్తాండుఁ
డుదయించువేళను ♦ యోగిముఖ్యునకు
ముదమార నిడి దినం ♦ బును నిట్టి బుద్ధి
వదలక కొలుచునా ♦ వల్లభోత్తముని
కొనసాగు భక్తిఁ గై ♦ కొనుచుండెఁ గరుణ
మనమునఁ జిగురొత్త ♦ మత్స్యనాథుండు
ఇట నంత రాజమ ♦ హేంద్ర భూవిభుఁడు
పటుతర బాహుద ♦ ర్పంబులు చెలఁగఁ
బరనరేంద్రులు తన ♦ పాదపద్మముల
నరుదుగాఁ గొలువరా ♦ జ్యము సేయుచుండెఁ
గొడుకు నొక్కరుని స ♦ ద్గుణ విభూషణుని
బడయంగ మదిఁ ♦ గోరి భక్తవత్సలుని
బాలేందు శేఖరుఁ ♦ బార్వతీ రమణు
నీలకంధరుఁ గృపా ♦ నిధి నాశ్రయించి
మతి నన్య మెఱుఁగక ♦ మరగి సేవింప
నతనికి వరదుఁడై ♦ యా సదాశివుఁడు
కలలోనఁ బొడచూపి ♦ కరుణ దీపింపఁ
బలికె భూపాలుని ♦ పట్టంపుదేవి
కతిభాగ్యవతికి ర ♦ త్నాంగికిఁ బుట్టు
సుతుఁ డార్యనుతుఁడు వి ♦ శ్రుతగుణోన్నతుఁడు
అని యానతిచ్చిన ♦ నంత మేల్కాంచి
చనుదెంచి వదనాంబు ♦ జము వికసిల్ల
మనుజనాథుఁడు దన ♦ మంత్రిముఖ్యులకు
మనమారఁ జెప్పిన ♦ మ్మదమున నుండె
నంత రత్నాంగికి ♦ నానెల నుసలి
వింతగా నొదవె వే ♦ విళ్లును నోరుఁ
దనులత వాడి యెం ♦ తయుఁ దళుకొత్తె

నునుపారె నూరులు ♦ నూగారు మెఱసె
గొబ్బునఁ గలిమి గై ♦ కొనెఁ బేద నడుము
గుబ్బపాలిండ్లము ♦ క్కులు నల్పుమీఱెఁ
దెగగలకన్నుల ♦ తెలుపు రెట్టించె
జిగి ధగద్ధగయను ♦ చెక్కులు వలికె
వదనపద్మంబు మృ ♦ ద్వాసననెసఁగెఁ
బొదలెఁగోర్కులు చూలు ♦ బోణులుముట్టెఁ
బరువడినిండారు ♦ పదియవనెలను
సురగురుఁ డేడవ ♦ చో నుండునంత

నుడురాజురాశి నా ♦ యుష్మంతుఁడైన
కొడుకు దయించె నా ♦ కుసుమకోమలికి
మనుజేశుఁడపుడుస ♦ మ్మదమునఁదేలి
ఘనరత్నములుఁగన ♦ కములు మాడలును
భూసురోత్తములకు ♦ భూరిగా నొసఁగి
చేసెఁ బుత్రోత్సవ ♦ శ్రీబాగడొంద
నటుమీఁద సముచితం ♦ బగు దివసమునఁ
బటుబుద్ధి నెరయన ♦ పార్థివేశ్వరుఁడు
సారంగధరుఁడని ♦ చంద్రశేఖరుని
పేరిడి యాబాలుఁ ♦ బ్రియమునఁబిల్వఁ
బూటపూటకుఁబెద్ద ♦ బోషించి ప్రేమఁ
[1]నాటినాటికి విదియ ♦ నాటిచందురుని
చెన్నొందఁగళలఁ బ్ర ♦ సిద్ధమై పెరుగు
చున్నయా తేజంబు ♦ నొరపురూపంబు
నెలప్రాయమును ముదం ♦ బెసఁగవీక్షించి
కులశీలవిభవ స ♦ ద్గుణములఁ దనకు
సరియైనఘూర్జరే ♦ శ్వరు కూర్మి పుత్రి
నరవిందముఖి మంగ ♦ ళాంగియన్ కన్యఁ
బరిణయం బొనరించి ♦ పరమసంతోష
భరితుఁడై నిజసభా ♦ భవనంబులోన
హితులుమంత్రులుఁ బురో ♦ హితులు గాయకులుఁ
జతురులౌ కవులును ♦ సమ్మతిఁ గొలువ
కొలువున్న తఱిఁగోర ♦ కొప్పిడిచెంప

1. చంద్రుండు చెన్నొందు కళలఁబ్రసిద్ధుఁడై

చెలువారనునుఁ బీఁకెఁ ♦ జెరివిజేవురునఁ
దిలకంబుసోఁగగాఁ ♦ దీర్చి క్రొమ్మించుఁ
దలఁగించు పూల దం ♦ డలు తలఁజుట్టి
చిన్నిమోదుగు మొగ్గ ♦ చెవినించి చిగురు
వన్నెలనొప్పు పూ ♦ వనమాలఁదాల్చి
సత్తగుగురిజపూ ♦ సలు మెడఁగట్టి
మత్తగజంబుల ♦ మదముమై నలఁది
తోరంపుఁ బులితోలు ♦ తోనంటబిగిచి
పారుటాకులకాసె ♦ బలువుగావేసి
కోదిమె సింగంబుల ♦ కోన వెంట్రుకలును
గదియ నల్లని దండఁ ♦ గడియంబుబూని
బెడిదంపు గండుల ♦ పెడవంకవిల్లు
గడువడి నదరులు ♦ గ్రక్కువాలమ్ము
లలవడఁగైకొని ♦ యచటికేతెంచి
నెలమిఁగొందఱతోడ ♦ నెఱుకుఱేఁ డొకఁడు
వచ్చిచేఁగిలి మ్రొక్కి ♦ వరుసఁ గానుకలు
పచ్చికస్తూరియుఁ ♦ బసనిజల్లులును
ఏనుఁగు తలలోన ♦ నెసఁగుముత్యములు
కానికగా నిచ్చి ♦ కరములు మొగిచి
వినవయ్యరాజ నా ♦ విన్నపంబొకటి
మును రామ దేవర ♦ మ్రుచ్చురక్కసులఁ
జలమునఁబోరిఁగొని ♦ జయముచేకొన్న
పొలమునకును వేఁటఁ ♦ బోయివచ్చితిమి
పల్లముల్ వెనుబడిఁ ♦ బరగుతేజీల
పిల్లలోయనగఁ గు ♦ ప్పించు జింకలును
బిట్టుదాఁటుచు జిగి ♦ బిగినోసరించు
పుట్టచెండులరీతి ♦ పొదలుదుప్పులును
మిసిమిసి లంపు లు ♦ మేసితాఁ గ్రొవ్వి
దుసరులువారిగం ♦ తులుగొను లేళ్లు
కన్నులమసరులు ♦ గప్పియాంబోతు
లున్నచందంబున ♦ నున్నమన్నులును
గరగరనై చింద ♦ కనువడిబలసి
గురువులువాఱెడి ♦ గురుమెకంబులును

పెదపెదకండలు ♦ పెంచిపెందరులఁ
గదరిపోరాడెడి ♦ కారుపోతులును
తిరిగివెంట్రుకవడిఁ ♦ దెగిపాఱఁ బొడిచి
బిరుదెక్కిగమిఁబాయు ♦ పెద్దపందులును
బుద్ధివచ్చిన మృగం ♦బుల మాంసమెల్ల
గద్దగుత్తికవడఁ ♦ గసమసమెసగి
పుటపుటనై మదం ♦ బుననుమాళించు
పుటములుదాఁటు బె ♦ బ్బులుల మొత్తములు
గండస్థలంబులఁ ♦ గడఁగుతీఁటలకుఁ
గొండల చరులతోఁ ♦ గోరాడుకరులు
ఘుమఘుమ నురుము మొ ♦గుళ్లపై కెగుర
గమకించిగర్జించు ♦ కంఠీర వములు
నక్కడఁదమపరం ♦ బై యున్న విపుడు
పిక్కటిల్లగఁ దొడ్డిఁ ♦ బెట్టినయట్లు
వేటాడఁ జయ్యన ♦ విచ్చేయుమనిన
మాటకువిలసిల్లు ♦ మనుజవల్లభుఁడు
వానికి తన కట్టు ♦ వర్గంబునిచ్చి
పూనినవేడ్కన ♦ ప్పుడు గొల్వువిచ్చి
మేనికిజిగిగూడ ♦ మృగమదం బలఁది
పీనులకింపుగా ♦ విలసిల్లుచున్న
కలవన్నెగింటెంబు ♦ కందుపుట్టంబు
కొమరారవాసించు ♦ కుసుమపుఁబాఁగ
సిరసునఁజుట్టివ ♦ చ్చిన జడమీఁదఁ
గురువిందపూబంతి ♦ కొమరారఁ దుఱిమి
మించుసీలపుదండ ♦ మెడఁబూని మిగుల
మంచిపచ్చల వన ♦ మాలికపూని
పొసఁగఁగుంకుమ పూవు ♦ బొట్టునుదీర్చి
[1]పసిమిడివన్నె కు ♦ ప్పస మొప్పఁదొడిఁగి
నెరవాడిములుకుల ♦ నించినగరుల
తరకసంబును బెడి ♦ దంపుసింగిణియు
మొలనంటబిగిచి యా ♦ మురువునవేఁట
కలవడశృంగార ♦ మధిపతిచేసె

1. పసురు వెన్నెల కుబుస.

వాటముగను వీర ♦ వరులును దొరలు
గాటమై తనవెంటఁ ♦ గదలిరాఁ దగిన
వారికి వేర్వేఱ ♦ వారువంబులును
బారున నొసఁగి శు ♦ భంబైన వేళఁ
బసిఁడి గుబ్బల మెత్త ♦ పట్టు క్రొమ్మెఱుఁగు
లెసఁగు కళ్లెమును బెం ♦ పెక్కిన పట్ట
పట్టెడయును గచ్చు ♦ పల్లంబు డాలు
పెట్టిన వజ్రాల ♦ పిడిక రాచూరి
బిరుదుతలాటంబు ♦ పీలిజల్లెడలు
పరఁగబన్నిన యట్టి ♦ పాదరసంబు
కరణి భంజిళ్లు ♦ త్రొక్కనిచోట్లఁ ద్రొక్కు
తురగరత్నము నెక్కి ♦ తూర్యముల్ మొగయ
దీవిగాఁదనకుఁ బ ♦ ట్టిననీలి గొడుగు
భావింప రోహణ ♦ పర్వతాగ్రమునఁ
గనుపట్టు నీలమే ♦ ఘము లీల మెఱయ
జనవల్లభుఁడు వేఁట ♦ సనియె నయ్యెడను
మెచ్చులు నిగుడ న ♦ మ్మేదినీ నాథు
నచ్చుగాఁ బన్నింప ♦ నా వేఁటకాండ్రు
నెఱరంగుదులకించు ♦ నీలిదట్టీలు
కుఱుచకాసెలు వేసి ♦ క్రొత్తబాగొదవఁ
బట్టుఁజెందెల మీఁద ♦ బలువుగా బిగిచి
చుట్టును బంగారు ♦ నురియల పరుజు
లొడియు బడియములు ♦ నొప్పు గావింపఁ
బెడగొంద వీనులఁ ♦ బెట్టి గెంటీలు
బెడకి క్రొమ్మెఱుఁగుల ♦ బిత్తరింపఁగను
గడిఁది మృగంబులు ♦ గరువక యుండ
వలనొప్ప వాకట్లు ♦ బదనిక పేర్లు
దలముల్లు దిరముగాఁ ♦ దాల్చి మేనులను
బొలుచు జవ్వాది ల ♦ ప్పలు సోడుముట్ట
దలముగా నగురు గం ♦ ధము మేన నలఁది
తిరుమణి చాదుక ♦ దీర్చి చేమంతి
విరుల రేకులునుజుం ♦ జురు వెండ్రుకలును
తఱచుగా జల్లి దం ♦ తపుబిల్లలమర

చిఱుత కత్తులు ♦వల చెంపలఁ జెరివి
పసిఁడి కామలనొప్పు ♦ బలు పందిపోట్లు
వెసఁబూని చాటున ♦ వేఁట కుక్కలును
బట్టుపట్టెడ తాళ్లు ♦ బలువుగాఁ బట్టి
దట్టంపు మూఁకలు ♦ దండడి నడువ
నరుదుగా నరిగి మ♦హార్భటం బెసఁగ
ధరణీశ్వరుఁడు చొచ్చె ♦ దండకావనము
అప్పుడు మలల తో ♦ యములఁ బల్లములఁ
గప్పారు పొదల వృ♦ క్షముల నీడలను
మడల తీరంబుల ♦ మడుఁగుల మేటి
పడియలం బనుడాలు ♦ పచ్చిక పట్లఁ
దమలోనఁ దామర ♦ తంపరై కలిసి
నెమరులు వెట్టుచు ♦ నెమ్మది నున్న
మృగములు బిట్టుల్కి ♦ మెడలెత్తి చెవులు
దిగదిగ నిక్కించి ♦ దిశ లాలకించి
బెదరి మూఁకలు కకా ♦ వికలుగా విఱిగి
చెదరి చిల్లాపొల్లఁ ♦ జేరఁగణంగి
కలగుఁడు పడుచున్నఁ ♦ గని సంభ్రమమున
బలములెల్లను మృగ ♦ పంక్తినిజుట్టి
అదెయిదె పొద లందు ♦ నలజడి బిట్టు
కదలు మార్గంబులు ♦ గట్టి వేగమునఁ
బొడువుఁడ కదియుండ ♦ పోనీకుఁడనుచు
వెడలపాఱఁగ నీక ♦ వెరవారఁదోలుతఁ
బోఁగుకు లోనుగాఁ ♦ బొదవిచుట్టుచును
మేఁగి వలయముగా ♦ మృగముల నెల్ల
తెరలలోపలికొత్తి ♦ తెరలక తఱిమి
వరుస నొయ్యన దొడ్డి ♦ వలలకుఁజేర్చి
బలువుగా దిగ్గనఁ ♦ బడవలల్ దిగిచి
చెలఁగి యార్చిననృప ♦ శేఖరుం డలరి
గమకంబుగలతమ ♦ గంబుపై నుండి
తమకంబు మిగులఁ గో♦దండ మెక్కించి
వడినారిమ్రోయఁ గ్రొ ♦ వ్వాడి బాణముల
నెడపక తొడిగి ♦ పెల్లేసి చిత్రముగఁ

బదములు ఖండించి ♦ బరులు జక్కాడి
కుదురు కరము ద్రెంచి ♦ గొరిజలునొంచి
నఖములుద్రెంచి క ♦ ర్ణంబులు దునిమి
ముఖములుచెక్కి కొ ♦ మ్ములు నుగ్గుసేసి
నడుములునఱకి కం ♦ ఠంబులు ద్రెంచి
తొడలు చెండాడి కు ♦ త్తుక లుత్తరించి
చంపలు చించి భు ♦ జం బులుతఱిగి
కొప్పరంబులుద్రుంచి ♦ కొంకులుగ్రుచ్చి
గుండెలు భేదించి ♦ కోరలు నురిమి
బొండుగ లుచ్చి యా ♦ పొట్టలుచీఱి
వసుధ నెత్తుటఁదోఁగి ♦ వనరుచుఁబడ్డ
యసువులఁబొరిగొన్న ♦ యా యింద్రజిత్తు
బిరుసునమృగముల ♦ పీఁచంబు లణఁచి
ధరణీతలేశుఁడ ♦ త్త ఱి వేఁటమాని
యల్లనచను దెంచి ♦ యాసమీపమున
మొల్లమైవిరియుత ♦ మ్ములకమ్మదావిఁ
జదలవసంతంబు ♦ చల్లెడిసరసి
గదిసి వేడుకనుండి ♦ గగనభాగమున
[1]నేడు గుఱ్ఱములదే ♦ రెక్కి చరించు
వేఁడితేజము గల ♦ వేలుపుఁ గొలిచి
పలుఁదెఱంగులఁబట్టి ♦ బొరు మాంసములు
వలయువారును దాను ♦ వరుస భుజించి
చలువలచ్చట సహ ♦ జంబు గాఁబొదలి
విలసిల్లు సహకార ♦ వృక్షము నీడఁ
దలిరు పానుపు మీఁదఁ ♦ దగ విశ్రమించి
యలసతఁ గను మోడ్చి ♦ నంతటఁ బురిని
జనలోక నుతుఁడైన ♦ సారంగధరుఁడు
తనతోడనాడు రా ♦ తనయులఁగూడి
వేడుక పందెంబు ♦ వేసి తానపుడు
కూడిచరించు రా ♦ కొమరులతోడఁ
బ్రేమఁబెంచిన యట్టి ♦ బిరుదు పావురము
మోముదువ్వుచు లఘు ♦ ముష్టినమర్చి

1. నడరు గుర్రలందె లెక్కిచెరియించు

వడిమీఁద నెరిగిపో ♦ వైచిన నదియు
నుడు మండలము దాఁక ♦ నుప్పర మెగసి
న్నృపతనూభవులపా ♦ యి[1]రముల నెల్ల
నెపమాత్రమున గెల్చి ♦ నెమకిచూచినను
మినుకు మినుక్కను ♦ మిన్నులలోనఁ
గనుపట్టునంత ది ♦ గ్గనఁ బెంటెఁజూపి
పిలిచిన ఱెక్కలు ♦ బిగిసి యందుండి
తళుకు వెన్నెల గా యఁ ♦ దన మేనికాంతిఁ
జక్కనై దివిదిగ ♦ జాఱంగఁదోఁక
చుక్క చందంబునఁ ♦ జువ్వున నిగుడి
గతితప్పి వచ్చిభూ ♦ కాంతుని భోగ
సతి పుష్పనాయకు ♦ సామ్రాజ్యలక్ష్మి
చిత్ర విభ్రమకళా ♦ శృంగార సీమ
చిత్రాంగి ముద్దాడు ♦ చిలుకకు వ్రాలె
వ్రాలిన మోముకై ♦ వ్రాలి కౌతుకము
చాల జాలింబడి ♦ సారంగధరుఁడు
వెంటెఁ గన్గోకయా ♦ బిత్తరి పులుఁగు
గెంటి చిత్రాంగిలోఁ ♦ గిలికేలవ్రాలె
వచ్చునే వెసరాణి ♦ వాసంబులోన
విచ్చిలవిడిఁ జొచ్చి ♦ వెడల నన్యులకు
ధృతి దూల నేఁబోక ♦ తీఱ దిట్లుండ
మతముగాదని సంభ్ర ♦ మము దలకొనఁగ
నంతిపురంబున ♦ నరుగు నారూప
కంతుని చెయిపట్టి ♦ కార్యమూహించి
మతిమంతుఁడని యెడి ♦ మంత్రిపుంగవుని
సుతుఁడు సుబుద్ధి రా ♦ చూలికిట్లనియె
నెందుఁబో గమకించె ♦ దీసాహసంబు
డెందంబులోన బా ♦ టింపుట దగునె
భావింప మీఁద నాప ♦ దనెరియించు
నీవిచారంబు నీ ♦ కేటికి నొదవె
నెటువ్రాయెనొక్కొ నీ ♦ యెఱుక లోకమునఁ
గటగటా ! నీవెఱుం ♦ గని నీతిగలదె

---

1. పావురము.

[1]యలలకునున్ వెల ♦ యాండ్లకు మదిని
కలకాలములును నె ♦ క్కడివి నిల్కడలు
పతిలేని యెడ నొంటి ♦ పడి [2]ప్రావుఁబోణు
లతనుచిత్తంబున ♦ నలయు చున్నెడకుఁ
జక్కని వారికిఁ ♦ జనుటుచితంబె
మొక్కలింపకుము తెం ♦ పుకుఁ బనిలేదు
బాగెఱుంగక వేగ ♦ పడఁబనిలేదు
బాగెఱింగిన వానిఁ ♦ బాయు నాపదలు
ఊరక చొరఁబాఱ ♦ కూహించు కొనుము
పొరువ వలతో నీ ♦ ప్రాణంబువలతో
యేకాంతమున నున్న ♦ యెడ మగవారి
నాకాంతమదిఁ గోరు♦ ననయంబు వదలి
యెవ్వని [3]కడఁకైన ♦ నేగెడుబాణ
మెవ్వని ధృతిఁగాడు ♦ నెదురుతాఁకైన
నోరపుగావలరాయఁ ♦ డొడ్డినయురులు
ఎలమితో మించుల ♦ యింతి వాగురులు
పొలుచు మన్మథుని తీ ♦ పుల వింటిబొమలు
నెలఁతల జిగిమించు ♦ నెలవంకతూపు

ననవిల్తు వాఁడిబా ♦ ణంబుల మొనలు
వనరుహాక్షుల నిడు ♦ వాలుగన్గొనలు
కాయజుసతి చేతి ♦ గజ నిమ్మపండ్లు
తోయజాక్షులమించు ♦ తొలుకుపాలిండ్లు
పలుకులు బొంకులు ♦ పసలువేసాలు
వలపులు వెడవెడ ♦ వావులు నున్న
మదిరాక్షులకు మది ♦ మాటలట్లుండె
విదితంబుగానింక ♦ విను మొక్కమాట

కన్నులపండువు ♦ గానిందుముఖులు
చెన్నొంద నిన్నువీ ♦ క్షించిన పిదప
నల నలునైన జ ♦ యంతుని నైన
నలకూబరునినైన ♦ ననవిల్తునైన
చీరికిఁగొన రన్న ♦ చిత్రాంగి నొకతె

---

1. లలనలకును మగవాండ్లకు మదను. 2. రతింబోణు లతనుచితంబు నలయుచున్నడకు.
3. కడకున వెఱుంగుదు.

బేరుకోనేల యా ♦ బింబోష్ఠి నిన్ను
వలవంతఁ జేపట్టి ♦ వదలకరతికి
బలవంతమునఁదీసి ♦ పైఁబడఁదివురుఁ
బరలోకభీతి నా ♦ పద్మాక్షి సరవి
జరగక విడనాడి ♦ చనుదెంచి తేని
నృపునితో నొండు రెం ♦ [1]డును గాను జెప్పి
కపట మేర్పడఁబెట్టి ♦ కల్లతనంబు
నీమీఁద మోపుట ♦ నిక్కంబు వలదు
నామాట చేకొని ♦ నన్ను మన్నించి
తూలగించక [2]మోర ♦ త్రోపుఁదనంబు
చాలించు మనుడు నా ♦ సచివనందనుని
గనుఁగొని నిడువాలు ♦ కన్నులు కెంపు
సన నిట్టులనియె నా ♦ సారంగధరుఁడు
పోపొమ్మ చాలు నీ ♦ బుద్ధులు వట్టి
పాపంబు గట్టక ♦ పలుకులుమాని
నను నీవు పిన్నటి ♦ నాఁటనుండియును
మన సూఁదఁ గొలిచిన ♦ మందెమేలమునఁ
బలికితిగాని నా ♦ భావసంశుద్ధి
తలఁపనేరవు రవిఁ ♦ దఱుమునె తమము
నిప్పు[3]నుజెదలంటు ♦ నే నామనంబు
గప్పునేకామవి ♦ కారంబు లెందు
వామాక్షు లెటువంటి ♦ వారైననేమి
భూమీశ్వరుఁడువేఁటఁ ♦ బోయిననేమి
మాతల్లిరత్నాంగి ♦ మాఋ చిత్రాంగి
పాతకంబనక నా ♦ పైఁ దప్పులెన్ని
పతితోడనేల కో ♦ పము పుట్టఁజెప్ప
నతఁ డేల ననుఁబ్రతుఁ ♦ డనక దండించుఁ
జాలు నీపని శంక ♦ చయ్యనఁబోయి
వాలాయమునను బా ♦ ర్వముఁ గొనివత్తు
విడువిడుమని చేయి ♦ విడఁబాఱఁ దిగిచి

---

1. 'నృపు' లోని 'నృ' అను దాని యుచ్చారణము 'న్రు' గా వినఁబడుటచేఁ గాఁబోలు 'ండు' యతిస్థానమున నుపయోగింపఁబడినది. ఇట్టివి యింకను గలవు. ఇచట 'రెంటి' యని సవరించినచో యతి సరిపడును. 2. మోరు. 3. నిప్పునెంజదలంటు.

వెడమతిఁ దనపాలి ♦ విధిఁద్రిప్పఁజోవఁ
జక్కని వారిలోఁ ♦ జక్కనివాని
... ... ... ... ... ... ... ...
నిగనిగమనుజాతి ♦ నీలాలరంగు
[1]నిగుడు వక్రత గల ♦ నెఱివేణివానిఁ
గలువలచెలికాని ♦ కలకలనవ్వు
కళగలయ[2]టిముఖ ♦ కమలంబువానిఁ
దెలిదమ్మిరేకుల ♦ తెలివినొందించి
తలచుట్టి పాఱునే ♦ త్రంబులవానిఁ
బసిఁడి మించిన మాచి ♦ పసిఁడియువన్నె
కొసరించుమైచాయఁ ♦ గొమరారువాని
చిన్నెలు వాఱఁదీ ♦ ర్చినపట్టుకాసె
సన్నపుకటి మీఁదఁ ♦ జెన్నొందు వానిఁ
జరణపద్మంబుల ♦ ఝుంకించిమ్రోయు
బిరుదునూపురమునఁ ♦ బెంపొందువానిఁ
జిలుకతెక్కలకొత్తి ♦ జిగిదువాళించు
నలరారుపచ్చల ♦ హారంబువానిఁ
గడునొప్పు పద్మరా ♦ గముల పతకము
వెడదయురంబున ♦ విలసిల్లువానిఁ
గళకులవజ్రాల ♦ కమ్మగెంటీల
తళుకుల చెక్కుల ♦ తళుకులవానిఁ
బలుచనిపన్నీటి ♦ పదనిచ్చి మెదిచి
తిలకంబు కస్తూరిఁ ♦ దీర్చినవాని
శృంగారమలవడ ♦ చెలువొంద మంచి
చెంగల్వపువ్వులు ♦ చేర్చినవాని
ఠీవిగా జిగి ముర ♦ డింపంగమయిని
గోవజవ్వాజిని ♦ గుడ్చినవాని
భువన సమ్మోహనం ♦ బుగ నుదయించఁ
దివ్యుగుయౌవనలక్ష్మిఁ ♦ దిలకించువాని
సారంగధరు రూప ♦ [3]సంపన్నుఁగన్ను
లారంగ తెప్పల ♦ ల్లార్పకచూచె
నాలోన భావజుం ♦ డలరులవిల్లు

1. నిగనిగమని........నిగిడివాతెర. 2. యట్టి. 3. సంపదగన్ను.

లీలఁగైకొని మంచి ♦ లే వింటినారిఁ
జెలువార నెక్కించి ♦ చెంగల్వమొగ్గ
ములికినారస మేర్చి ♦ [1]ముంచి (నతే)నె
పరగించియాలీఢ ♦ పాదస్థుఁడగుచుఁ
దిరముగా సంధించి ♦ తెగనిండఁదీసి
గురుకుచమధ్యంబు ♦ గుఱిచేసి లాఁచి
సరిగోలఁబడ నేసి ♦ చలమున నార్చె
నప్పుడు పూఁబోఁడి ♦ యంతరంగమునఁ
గప్పిన కామవి ♦ కారంబు కతన
మానంబు పేటెత్తి ♦ మర్మంబు గదలి
మేనెల్లఁ బులకించి ♦ మెచ్చులు వ్రెదలి
తమకంబు నంతంత ♦ దట్టమై నిగుడ
గమకించి యందెలు ♦ ఘల్లుఘల్లనఁగ
మొలనూలురంతుగా ♦ మ్రోయ మాణిక్య
కలితకంకణఝణ ♦ త్కారంబు లెసఁగ
నోసపరి బాగుగా ♦ నోదవిననడల
దుసికిలఁబాఱి సం ♦ ధులనాభిదోఁప
దిన్నని నూఁగారు ♦ తీగె చూపట్టి
యున్నవ నెన్నడు ♦ మందంద వణఁక
గొబ్బునఁ బయ్యెద ♦ కొంగు దొలంగ
గుబ్బచన్నులమించు ♦ గురువులు దాఁటి
[2]తరళహారంబుల ♦ తళుకులు చెదర
నెరయు వెన్నెల గాయు ♦ నెఱినవ్వు దోఁప
ఘనరత్న తాటంక ♦ కాంతులు వ్రెలయఁ
గనుఁదోయిమెఱుఁగు ద్రో ♦ క్కని చోట్లఁ ద్రొక్క
ముద్దుఁగ్రుమ్మడి వీడి ♦ మొనగోర లీల
దిద్దిన కస్తూరి ♦ తిలకంబు గరఁగ
సీమంత మౌక్తిక ♦ శ్రేణి నెమ్మోము
తామరపువ్వుపైఁ ♦ దకతకలాడఁ
గురులు తూఁగంగను ♦ గ్రొన్నెలసోగ
మరువంపురెమ్మ మ ♦ న్మథుకరవాలు
చిత్తరురూపును ♦ చెంగల్వ[3]జోక

1 ముంచి......నెపదనిచ్చి. 2. తార...నెరసి...లేనవ్వు. 3. జోకైన చెంగల్వ.

పుత్త్రి చకోరంబు ♦ మలయుక్రొమ్మించు
రతిపువ్వుఁబోఁడి భా ♦ రతి ముద్దు చిలుక
లత యనఁ బసిఁడి న ♦ లాకన నొవ్వ
గరువంబు మురువును ♦ కలికితనంబు
మురిపెంబు నొయ్యార ♦ మును దడబడఁగఁ
గలహంసనడకల ♦ కస్తూరిమృగను
పొలసినలీల న ♦ ఘార్వ్యవాసనలు
కలసి క[illegible] ♦ గాన[illegible]జూచి
వలచి యేకాచు నా ♦ ర్యసి చం[illegible]మునను
వచ్చి చిత్రాంగి ♦ వసుధేశ నుతుఁడు
ఆచ్చుగా నెదురేగి ♦ యడుగుల కెఱఁగి
వినయ మేర్పడ నున్న ♦ వి[illegible]ల్లువానిఁ
గనుఁగొని యలవాలు ♦ గంటి ఘుట్లనియె
నీరూపురేఖలు ♦ నీ జాణతనము
నీరాజసంబును ♦ నిచ్చలుఁ బొగడ
వీనుల విందుగా ♦ వినివినివేడ్కఁ
గానఁగా వేడుక ♦ గంటి ని న్నిపుడు
తలఁపులు తలకూడె ♦ దైవంబు దెచ్చె
గలిగెఁగన్నుల విందు ♦ గాఁజూడ నిన్ను
నేపనికైన మా ♦ కిఁకనీవు గలుగ
భూపాలునెడ భయం ♦ బులు వొందనేల
మెచ్చువన్నెలు మాని ♦ మేడలోపలికి
వచ్చి యొకించుక ♦ వడి విశ్రమించ
విచ్చేయుమనినఁ దా ♦ వింతనవ్వొలయ
నచ్చారు లోచన ♦ కతఁడు నిట్లనియె
నేణాక్షి వినుము నా ♦ కెప్పుడు మిగులఁ
బ్రాణపదంబైన ♦ పారావతంబు
పొడవు గాఁజని పెంపు ♦ పొడగాన లేక
వడివచ్చి యిచ్చోట ♦ వాలుటం జూచి
దాని వెంబడి వచ్చి ♦ ధరణీశ్వరుండు
లేనిచోటైనఁ ద ♦ ల్లివి నీవు గాన
రవిరశ్మికిని జొర ♦ రాని నీవున్న
భవనాంగణమునకు ♦ భయమింత లేక

చనుదెంచి నీపాద ♦ జలజంబు లెలమిఁ
గని మ్రొక్కఁ గంటిసౌ ♦ ఖ్యము లున్నవేళఁ
బనివినియెద నింకఁ ♦ బారావతంబు
గొనుచు నే ననిన రా ♦ కొమరువీక్షించి
పోయెదు గాకయీ ♦ పొరపొచ్చె మేల
నాయెడ ననుచున ♦ న్నరనాథు సుతుని
జనవునఁ జేపట్టి ♦ సౌధంబుమీఁద
ననువొందఁ గొనిపోయి ♦ యచటఁ జిత్తమున
రతులకు నేర్పుగా ♦ రాజీవ ముఖులు
పతులతోఁ జౌశీతి ♦ బంధనంబులను
గ్రీడించు గతులఁజి ♦ త్రించు మెఱుంగు
గోడలమెచ్చులఁ ♦ గొ సరించుమంచి
చల్లని ధూపవా ♦ సనలరంధ్రముల
నొల్లనఁ జలువడి ♦ నొప్పారుచున్న
ముత్తెంపు జాలకం ♦ బులను బంగారు
గుత్తంపుఁ దలుపులఁ ♦ గొనియాడ నొప్పు
గాజులోవరిలోన ♦ గరగరిమీఱ
రాజిల్లు నవపుష్య ♦ రాగ రత్నముల
మొగడలు వైడూర్య ♦ ముల మించుపంజు
పగడంపు వాచూరు ♦ పద్మరాగములఁ
గొమరార వెలుగొందు ♦ గోమేధికముల
నమరుకంభంబులు ♦ హరినీలమణులు
మలఁచిన కీలుబొ ♦ మ్మల పటికంపు
వెలుగాండ్లు తళతళ ♦ వెలయు దంతముల
మట్టంపుఁ దఱిగోళ్లు ♦ మంజి[1]టి తెరలు
పట్టుపట్టెడ వన్నె ♦ పరపును గలిగి
మహిఁజెప్పఁదగు తెర ♦ మంచంబు క్రేవ
బహురత్న రుచులచే ♦ భాసిల్లుచున్న
గద్దెపై నా రూప ♦ కందర్పు నుంచి
తద్దయుం బ్రియమునఁ ♦ దత్పాదములును
పసిఁడి కుంభములతోఁ ♦ బన్నీటఁగడిగి
పొసఁగ వాసించిన ♦ భుగభుగ వగల

1. **మంజిష్టి.**

పచ్చడి బాగాలుఁ ♦ బండుటాకులును
బచ్చకర్పూరంబుఁ ♦ బాటించి యొసఁగి
కలగొని వీణియ ♦ కస్తూరి మెఱుఁగు
గులికి గేదంగిరే ♦ కులు తలఁ జెరివి
కడఁగి వాసించిన ♦ కమ్మదవ్వాది
కడునొప్పు నుదయభా ♦ స్కరమున మెదిచి
చిక్కగా మేళవిం ♦ చిన చందనంబు
మిక్కిలి తనువుగా ♦ మెయినిండ నలఁది
త్రోరంపు వజ్రాల ♦ దుహిలీల డాలు
పేరెంపు కెంపుల ♦ పిడిమీఁదఁ దిరుగఁ
గరపద్మమున మించు ♦ గమకించు గచ్చు
సురటివ్రట్టువ గాలి ♦ సుడియంగఁ ద్రిప్పి
పసిఁడి హంసావళి ♦ పట్టు పుట్టములు
నసదృశమణికీలి ♦ తాభరణములు
కట్టనిచ్చిన నవి ♦ కరపల్లవముల
ముట్టి కుమారుఁడా ♦ ముదిత కిట్లనియెఁ
దల్లిదండ్రులు గూర్చి ♦ దాఁచిన ధనము
లెల్ల బుత్రులవిగా ♦ కెవ్వరి సొమ్ము
వలసిన యప్పుడే ♦ వచ్చి కొనిపోదు
నలినలోచన వీని ♦ నా దాఁపరముగ
నలమి బెట్టెలఁబెట్టు ♦ మని ప్రియంబెసఁగఁ
దలకొని పలుకునా ♦ తని నెమ్మనంబు
లలిత బిబ్బోక వి♦ లాస భావములఁ
గలిత విభ్రమభావ ♦ గతుల నేమిటను
బదనుగావింప నో ♦పక సిగ్గువిడిచి
కదిసి పట్టఁగఁ జొచ్చు ♦ కదలు వీక్షించి
తల్లినేఁ జనుదెంచి ♦ తడవాయె ననుచు
నుల్లమారఁగ నన్న ♦ నొదవుఁ దత్తరము
మానంబు పేటెత్తి ♦ మఱచి చిత్రాంగి
వానికి నడ్డమై ♦ వాకిట నిలిచి
కందర్పునకు నన్నుఁ ♦ గట్టొప్పగించి
యెందు పోఁదలఁచెద ♦ వింక నీవనుచు
గుణవంతు రత్నాంగి ♦ కొడుకుఁ బోనీక

మణిబంధ బంధుర ♦ మాణిక్య ఖచిత
వలయ కాంతులు పైదు ♦ వాళంబు చేయ
వలచేత నతనిపై ♦ వలువంటఁ బట్టి
కలకల నవ్వుచుఁ ♦ గమలాయతాక్షి
పలికె నిశ్శంకతో ♦ భావజాకార
కన్నులకన్నెఱి ♦ కముకదుఁబాయఁ
జెన్నారఁగోరి చూ ♦ చినసుఖం బయ్యె
జక్కవకవ రాజ ♦ సము బిసాళించు
చక్కని నాగుబ్బ ♦ చన్నుల మొనలు
దాకొని నీయుర ♦ స్థలమున నొత్తి
తూకొన సౌఖ్యంబు ♦ దొరకదుగాక
యనినఁ గాలిన సూదు ♦ లదరంటఁ జెవులఁ
జొనిపిన యట్లైన ♦ నురసుర స్రుక్కి
యొదవిన పెనురిమ్మ ♦ నొక్కింత సేపు
మదిబీరు వోయిక్ర ♦ మ్మఱఁ దెలివొంది
తలపోసి మంత్రినం ♦ దనుని వాక్యములు
దలఁగూడె ననుచు నెం ♦ తయుఁ జిన్నవోయి
వణఁకుచుఁ గన్నీరు ♦ వడియు వాతెరను
దడుపుచు సారం గ ♦ ధరుఁ డిట్టులనియె
పినతల్లి వని నిన్నుఁ ♦ బెద్దయు నమ్మి
చనుదెంచ నిట్టిమో ♦ సము చాలఁగలిగెఁ
దలపోయ వినఁజెప్పఁ ♦ దగునె యీపలుకు
నిలువక వాక్రువ్వ ♦ నెట్లాడె నోరు
ఎలనాగ యెదిరియె ♦ త్తెఱుఁగక వట్టి
వలవంతఁ బొరలెదు ♦ వావి వోవిడిచి
తల్లియే దైవంబు ♦ దలపోయ ననుచు
నుల్లమారఁగఁ జెప్పు ♦ చుందురు బుధులు
కలలోనఁ బరకాంతఁ ♦ గదియుట నాకు
చెలియలి గామించి ♦ చే పట్టుకొనుట

... ... ... ... ... ... ... ...

కులశీలములుమది ♦ గోరి రత్నాంగి
కలవడజన్మించి ♦ నట్టి నాకేల
మదికింపుగానిదు ♦ ర్మార్గవర్తనము

వదలు మీాతల్పు భూ ♦ వల్లభు నాన
పదివేలు నేల నా ♦ భావ సంశుద్ధి
మదనాంతకుఁడు దక్క ♦ మనుజు లెఱ్గుదురె
అనుటయు జాలిన ♦ వ్వాలమ నాలేమ
మనుజేశుసుతునకు ♦ మఱియు నిట్లనియె
సారంగధర భూమి ♦ జను లెల్ల కడలఁ
గోరి నుతించు నీ ♦ గుణములు నీవు
తెలుపుకోనేల ప ♦ తివ్రత గన్న
చెలువుండ వపుడువు ♦ చిత్తంబు గంటి
దైవంబు గాను నీ ♦ తల్లిని గాను
భావింప నృపభోగ ♦ భామినిగాని
భావజు [1]గుఱిబారిఁ ♦ బాఱిన పిదప
వావు లేటికి ధర్మ ♦ వర్తనం బేల
రతిరాజునాన నా ♦ రాచిలుక తోడు
చతురత నీతోడి ♦ సరససంభోగ
లీలఁ దేలక వద ♦ లిచనిపో లేను
వాలాయమిఁక నని ♦ వాకిలి మూయఁ
దివురు చిత్రాంగితో ♦ ధీరతఁ బలికెఁ
గువలయాధీశ్వరు ♦ కూరిమికొడుకు
పరగమాతండ్రి చే ♦ పట్టిన యపుడె
తరళాయతాక్షి నా ♦ తల్లివినీవు
ఎలనాగ రత్నాంగి ♦ యేమి నీవేమి
తలపోసిచూడు మా ♦ తత్తరముడిఁగి
తోయంపు బుగ్గల ♦ తోయంబులైన
కాయంబు ప్రాయంబు ♦ గట్టిగా నమ్మి
కావరంబునఁగన్నుఁ ♦ గానవు జముఁడు
గావుపట్టక నిన్నుఁ ♦ గావఁడు సుమ్మ
నెమ్మది యట్లుండె ♦ నిమ్మహినీకు
సమ్మదంబున నెల్ల ♦ చనవులనిచ్చి
లోలత నఱచేతి ♦ లోనిమ్మపండు
లీలఁబోషింప లా ♦ లిత వైభవమున
సుకసుకంబున నుండి ♦ స్రుక్కకచావఁ

1. మహి.

గెకరించెదవు విధీ ♦ గెలువనీవశమె
మటుమాయ మదనుని ♦ మాయలఁజిక్కి
కటకటా యేటికిఁ ♦ గసమసచేసి
మునునిన్నెఱింగియు ♦ మునుమిడి నడువు
మనుటయుఁ జత్రాంగి ♦ యనియె నాతనికి
నెన్నఁడు నేరిచి ♦ తీ దిట్టతనము
లిన్నివిచారింప ♦ నేటికి నీకు
జముని నెక్కించి దో ♦ సము గొండఁజేసి
సుమహిత సంసార ♦ సుఖమూలమైన
కాయంబుచపచప ♦ గా విడనాడి
ప్రాయంబు నొకతృణ ♦ ప్రాయంబుచేసి
సురిగిపోఁజూచెదు ♦ సుద్దులుమాను
నరనాథుఁడిం కొక్క ♦ నాఁడు నాకల్ల
సాకుసాకులఁబట్టి ♦ చంపించు చావు
మేకొంటి నెక్కడి ♦ మీఁదటి తగవు
నెయ్యంబు గల దింక ♦ నీకును నాకు

... ... ... ... ... ... ... ... ... ...

నెక్కడి పాపంబు ♦ లెక్కడివావు
లెక్కడి కొడుకులు ♦ ఎక్కడితల్లి
యిల వారకామిను ♦ లెవ్వరియాం[illegible]
వలచిపట్టిన [1]దాని ♦ వదలక నడుపు
వలచుట కష్టమా ♦ వలవదే రంభ
నలకూబరునకును ♦ నలమహీపతికి
వలవదె దమయంతి ♦ వలరాజు నకును
వలవదె రతిదేవి ♦ వలపేమి చేసె
నించు విల్కాఁడుమ ♦ హేంద్ర జాలకుఁడు
మంచివాడవు నీవు ♦ [2]మరపు మీవట్టి
జగజాలిమాటల ♦ జరిపెదు ప్రొద్దు
సుగుణములు గారొకో ♦ సురలును దొల్లి
మరఁగఁడె కూఁతు దా ♦ మరసాసనుండు
వలవఁడే గౌతమ ♦ వనిత కింద్రుండు
నిలుకడచాలదె ♦ నీకంటె ఘను(లు)

1. తాల్మి. 2. మరవుమీ.

... ... ... ... ... ... ...
ఈ వెడమాటలు ♦ ఇవియేలతల్లి
క్రమమున జగములు ♦ గల్పింపఁ బ్రోవ
సమయింపఁ గర్త ♦ లై సన్ను(తి గన్న)
... ... ... ... ... ... ... ... ...
బోవుగాకటు వలె ♦ బోవనన్యులకు
రమణినీవెన్నిన ♦ రంభయు రతియు
దమయంతి యునుబట్టి ... ... ...
... ... ... ... ... ... భావజు కేళి
కలిచిరే యపకీర్తిఁ ♦ గలగవు లేచి
తొలఁగవు దురితంబు ♦ త్రోవకుమున్న
కలఁగవు ... ... ... ... ... ...
మెలఁగవునామాట ♦ మెయికొని బుద్ధిఁ
జెలఁగవు ముకురంబు ♦ [1]చేతికి నేల?
చాలుపోపొమ్మను ♦ సారంగధరుని
తా ... ... .. ... ... ...
(పలుకు) చిత్రాంగినాఁ ♦ పై గృపారసమా
కులుకు నీ చూపుని ♦ గుడ్చి కై కొనవు
కాకవియోగాగ్ని ♦ కాక చేఁబూర్ణ
రాకాసుధాకారు రా ... ... ...
డాక చేమకరాంకు ♦ డాక చేనిట్లు
పోకప్రాణంబులు ♦ బొందితో నిలుతుఁ
జేకొమ్మని కనుల ♦ చిలుపలు గ్రమ్మ
మీటుచు వేడునా ♦ మెఱుఁగారు బోణిఁ
బొదవిన కందర్ప ♦ భూతంబు సోకు
వదలింప మాటల ♦ వశముగా(దంచు)
స్నా—
జిలుగుదుప్పటి దాని ♦ చేతఁబో విడిచి
భయమునఁ బినతల్లి ♦ భవనంబు వెడలి
రయమారఁ జనుచున్న ♦ (రత్నాంగి పుత్రు)
కదిపించి
పలుమారు చిత్రాంగి ♦ పగచాటి పలికె

---

1. చెప్పనకేల.

నోరిమానము నిలుప ♦ నోపక నిన్ను
గోరిపట్టిన నోర (గొలఁదులువలికి)
... ... ... ... ... ...(విర) హాగ్నిఁ ద్రోచి
కడపట తలపువ్వ ♦ కందక నీవు
వెడలి పోయెద విటు ♦ వినుము నా పూన్కి
పుడమీశు నిచటనె

నా కల్ల నీమీఁద
విపరీతముగఁ జెప్పి ♦ విరస మెక్కించి
తోడమచ్చంబు నీ ♦ దుప్పటిఁ జూపి
పీడెల్లఁ గనుఁగొన ♦ విఱిచి కట్టించి
పనిచిన పదములుఁ ♦ బాణిపద్మములు
గనెలుగాఁ గోయింతుఁ ♦ గత్తుల ననిన
నటఁ ద్రోచి పోవఁగా ♦ ళ్లాడక నిలిచి
పటుబుద్ధి పలికెభూ ♦ పాల నందనుఁడు
తల్లి నాయెడ నీకుఁ ♦ దగునె కోపంబు
మల్లడిగొను చున్న ♦ మన్మథు వెతకుఁ
గాక నీపలుకువి ♦ ఘాత మాటలకుఁ
జీకాకుపడి ధర్మ ♦ శీలంబువదలి
తెక్కలి ప్రాణంబు ♦ తీపిని గోర్కె
నిక్కంబుగాఁ దీర్చ ♦ నిమిషార్థ సుఖము
కొడఁబడ జనులచే ♦ నోగిఁ రట్టు దిట్టు
గుడిచి యీతనువుపీ ♦ డ్కొని (నంత) జముని
దూతలచే నొచ్చి ♦ తుదివచ్చి హీన
జాతిఁ బుట్టుట కంటె ♦ జగములోఁ గీర్తి
వెలయ నీకును మహీ ♦ విభునకుఁ బ్రియము
దలకొనునంతకుఁ ♦ దలయొగ్గి మనను
గట్టిగా నిలిపి కొం ♦ కకచావు కాస
గట్టియుండఁగ దైవ ♦ గతి యటమీఁద
వనజాక్షి నేఁబోయి ♦ వచ్చెద ననుచుఁ
దన నగరికి వచ్చి ♦ ధరణీశ సుతుఁడు
దొరల లెంకలను భృ ♦ త్యుల వీడుకొలిపి
వెరవిడి చిత్తంబు ♦ విరవిరఁ బోవ
మృదు తల్పమున మేను ♦ మెల్లనఁ జేర్చి

కాదుకకు తనచేసి • కొన్న నేరమికి
విన్ననై వగచుచు • వెచ్చనూర్పుచును
మిన్నుపైఁ బడ్డట్లు • మిన్నకయుండ
నచటఁ జిత్రాంగియు • నంగజుకేళి
కచలించు తనకోర్కె • కాదని సుతుఁడు
నమ్మతించక త్రోచి • చనుటయు నిట్లు
గ్రమ్మునఁ గోపంబు • గజనిమ్మపఙ్క్తి
చుట్టంబులై కోరి • చూడనొప్పారు
మిట్ట పన్నుల వాఁడి • మిగిలిన గోళ్లఁ
దనుఁదానె బఝ్ఝరి • తెంబుగా వ్రచ్చు
కొని నేలఁబడి మైల • కొ[illegible] మును[illegible]
మునుగఁదైకొని వెళ్లు • మూర్ఛమును[illegible]
అని చతుర్థ భువ • నాథుని పే[illegible]
వినుతవేదాంతము • వెన్నుని [illegible]
[illegible]కొప్పలమ[illegible]డ • శ్రీ[illegible]
భానునారి[illegible] • భావుని పే[illegible]
భృ[illegible] • శ్రీరామన్న[illegible]
గంగాత[illegible] • గిరి [illegible]
[illegible]మతా[illegible] • యకి దేవు[illegible]
శుభమూర్తి మ[illegible] • [illegible] దేవు[illegible]
ఘనము కీర్తికాంతభ • [illegible]వృత్తి హృదయ
వనజప్రభావద • వాకిటిపే[illegible]
నారవి తారాశ • శాంకమై వెలయు
గౌరనామాత్యుపుం • గవ కృతంబగుచు
ననుపొందనీనవ • నాథ చరిత్ర
మనుకావ్యమునఁ బ్రథ • మాశ్వాసమయ్యె

ప్రథమాశ్వాసము సంపూర్ణము.

# నవనాథచరిత్ర

## రెండవ యాశ్వాసము

శ్రీజగన్నుత రూప ♦ చిత్తజుండైన
రాజమహేంద్రధ ♦ రాతలేశ్వరుఁడు
నంతలోఁ జిత్రాంగి ♦ నంతరంగమునఁ
జింతించి చిత్తంబు ♦ చెందలిరాకు
వాలుతూఁకునకును ♦ పలపులకొండ
గాలిచొక్కునకును ♦ గమకించి మరలి
పురము సొత్తెంచుచోఁ ♦ బుణ్యకామినులు
సరసముత్యాలసే ♦ సలుపైని చల్ల
శృంగారములఁ జేసి ♦ జీవంబులెసఁగు
బంగారు బొమ్మల ♦ భంగిఁజెన్నారు
ధవళేక్షణలు కల ♦ ధౌత పాత్రములఁ
బ్రవిమలరత్నదీ ♦ పము లమరించి
వరుస నివాళింప ♦ వందిమాగధులు
పొరిఁబొరి గైవార ♦ ములు చేయ నెలమి
రాజిల్లు తన[1]కోట ♦ రమునకు వచ్చి
రాజమహేంద్రధ ♦ రాత లేశ్వరుఁడు
రవుతుల దొరలదీ ♦ ర్పరులను భటులఁ
గవుల గాయకులను ♦ గ్రమమున ననిపి
కలయ వాసించిన ♦ కనక కుంభముల
జలమున జలకంబు ♦ చతురతఁ దీర్చి
మంచావరించిన ♦ మాడ్కిని జిలుగు
మించిన చీరెలు ♦ మెచ్చుగాఁ గట్టి
యగరు దూపించిన ♦ యలరులు దురిమి
మృగమద పంకంబు ♦ మెయినిండనలఁది
యరసి చూచినమధు ♦ రాహారములను
బరితృప్తుఁడై యడ ♦ పము వానికేలు
వలచేత నూఁదిను ♦ వర్ణ పాదుకలు

---

1. **తన పోటరము.**

మెలుపు మీఱఁగ మెట్టి ♦ మెల్లనె నడచి
యరిగి చిత్రాంగియ ♦ భ్యంతర గృహము
కరమొప్పఁ జొచ్చి యా ♦ కపటాత్మురాలి
చందంబుచూచివి ♦ స్మయమున మునిఁగి
డెందంబులోనఁబా ♦ టిల్లిన భీతిఁ
బలికె నిదేలయో ♦ పద్మ పత్రాక్షి !
ఎలమి నల్లంతనా ♦ కెదురుగా వచ్చి
మొలకనవ్వులు చేసి ♦ ముదమురంజిల్లఁ
బాలయు నీమెఱుఁగు చూ ♦ పుల నివాళించి
యుపచారములు పెక్కు ♦ లొనరింతు వేమి
నెపము నా కిదె నేఁడు ♦ నీవొనరుపవు
ముదిత నాయెడఁ దొల్లి ♦ మోహంబు లేదు
మృదుభాషణలు లేవు ♦ మేలంబు లేదు
శృంగార మలవడఁ ♦ జేయక చెలుల
సంగడిమెలఁగక ♦ చనవుగాఁ జదువు
శుకముఁ గైకొనకమిం ♦ చులు దొంగలించు
ముకురంబుచూడక ♦ మురియుచు నడచు
రాయంచ నొల్లక ♦ రత్నవిపంచి
వాయించ సొగయక ♦ వాసన మీఱు
పరువంపుఁ బూబంతి ♦ పట్టక ప్రోది
పురినెమ్మియాటయిం ♦ పులును గైకొనక
జగతీతలంబున ♦ శయనింప నేల
తగు హంసతూలికా ♦ తల్పంబు గలుగఁ
గడుమైలపుట్టంబు ♦ గట్ట నీ కేల
మడఁకమాయనితులాం ♦ బరములుఁ గలుగ
నెవ్వరు నీదెస ♦ నెగ్గాచరించి
రెవ్వరు నీతోడ ♦ నెదురు భాషించి
రేతరితనమున ♦ నింతి నీమీఁదఁ
బోతుటీఁగకు నైన ♦ పొలసి పోరాదు
లోలాక్షి నీదెస ♦ లోఁగక జుట్టు
ప్రేలినెవ్వరుఁ జూప ♦ వెఱతు రెప్పుడును
అలుకుచు నామంత్రు ♦ లతివ నీయాజ్ఞ
తలమోచి తీర్తురు ♦ తడయక పనులు

పోకుండ నీయాన ♦ పొడిచిన భయము
పైకొని పాఱెడు ♦ పామైన నణఁగు
నెలనాగ నీకునే ♦ నేచన వైనఁగ
నెలఁత నేఁ డేమిట ♦ నీకు [1]వెర్గంద
నలఁగఁగారణమేమి ♦ యల పూవుఁబోఁణు
లలుగుదు రొకవేళ ♦ నాత్మనాయకుల
వల పొత్తిచూడ భా ♦ వంబునఁ దలఁచి
కలకంఠి నిను దక్కఁ ♦ గలనైన నొండు
వెలఁది పొందెఱుఁగఁ బూ ♦ విలుతుఁడు సాక్షి
పలుకులేటికి నమ్ము ♦ పచరణ గాదు
ధవళాక్షి నీమోము ♦ దామరపువ్వుఁ
[2]గవవారు మదమధు ♦ కరశాబములును
గురులుఁ జుట్టంబులు ♦ కొదమ చందురుఁడు
దరుణి నీ నుదురును ♦ దగ సందడిల్లు
నిగిడి వీనులఁ దాఁకు ♦ నీలోచనములు
మగబేడిసలుఁ బొత్తు ♦ మను తల్లిప్రజలు
చిలుకలకొలికి నీ ♦ చిగురువాతెరయు
నలబింబఫలములు ♦ ననుఁగు వియ్యములు
ప్రసవసుగంధి నీ ♦ బాహువల్లికలు
బిసకాండములునొక్క ♦ పేగుబందుగులు
వనిత నీజిగిమించు ♦ వలుదపాలిండ్లు
నొనర జక్కవలును ♦ నొకగూటి పిల్ల
[3]లనువుగఁ బిడికిట ♦ నణఁగు నీనడుము
మనసిజుదేవిదా ♦ మధ్య మొకజోక
కలహంసగమన సై ♦ కతములు మించు
తొలఁకు నీ జఘనంబు ♦ తోడఁబుట్టువులు
సరసిజ గంధినీ ♦ సవరని తొడలుఁ
గరితుండములును ద ♦ గ్గఱినబంధువులు
బాలకి నీపాద ♦ పల్లవంబులును
నేలకెందమ్ములు ♦ నెత్తురుఁ బొత్తు
సౌందర్యమున నీకు ♦ సరియెన్నఁ గలరె
చందన గంధులు ♦ జగతిని నెందు

1. నీకు వెరగంద్ద. 2. గలవారుమధుకర కీరసారములు. 3. లణువన.

నలికులవేణినీ ♦ యలుక దీఱినను
దళుకు సుపాణి ము ♦ త్యములపేరిత్తుఁ
బద్మాక్షి నీముఖ ♦ పద్మమెత్తినను
బద్మరాగంబుల ♦ పతకంబు లిత్తుఁ
[1]సుదతిరో నాదెస ♦ చూచి నవ్వినను
ముదమొప్ప పచ్చల ♦ ముద్రిక లిత్తుఁ
బడతి నీ వొక తియ్య ♦ పలుకు పల్కినను
గడునొప్పు వజ్రాల ♦ కడియంబు లిత్తుఁ
గలకంఠి నీవునన్ ♦ గౌఁగిలించినను
వలసిన యూళ్లును ♦ వాహనంబులును
దొడవులు మాడలు ♦ దోరహత్తుగను
దడయక నీయన్న ♦ దమ్ములకిత్తు
సుందరి బహువిధ ♦ సురత సౌఖ్యముల
నొందింప వేడ్కల ♦ నోలలార్చినను
బ్రాణ మిత్తునటంచు ♦ బదశిరోమహిత
మాణిక్య కాంతులు ♦ మలయుచు దివ్య
పదనఖమణిపంక్తి ♦ పయి బిత్తరింపఁ
గదిసి మ్రొక్కినఁ దన ♦ కపటంబు నెరప
నిది దఱి యనుచు నా ♦ యిభరాజగమన
గొదుకుచుఁ బొరలి క ♦ న్గొలఁకులఁ జూచి
యుసురని బిట్టు ని ♦ ట్టూర్పులు నిగుడ
మునుఁగు వాయఁగఁ బుచ్చి ♦ మోమర వాంచి
యొయ్యనఁ గరపద్మ ♦ మూఁతగా లేచి
యయ్యవ [2]ని పుని తో ♦ నతివ యేడ్చుచును
నరనాథ నీ వర ♦ ణ్యములకు వేఁట
కరిగిన వెనుకనె ♦ య్యంబునఁ బొంది
గడవఁ జొప్పడక నా ♦ కలికి రాచిలుకఁ
గడువేడ్కఁ గైకొని ♦ కరముపై నునిచి
తేనెలు గులుకు త ♦ దీయవాక్యముల
వీనుల విందుగా ♦ వినుచు నవ్వేళ
వినువక మైకొందు ♦ విడచిపోనమృత

---

1. సుందరి నాదెస. 2. నీ బాధతో.

రసమున నుమిసి[1]క ♦ ర్పరమున దొలఁచి
వెలఁది ముత్యపుఁ బోణి ♦ వెలసివజ్రాల
తళుకునఁ దొలఁచియు ♦ ధళధళ మెలఁగు
ప్రాలేయధామబిం ♦ బము కెలనేల
వ్రాలెనో యన నభి ♦ రాగంబు మించు
మీనుమీసము లీల ♦ మిసమిస మించు
మేని క్రొమ్మించుల ♦ మెఱుఁగు వెన్నెలల
వెదచల్లు నొకమంచి ♦ వెల్లపావురము
ముదము దీపింప నా ♦ ముందట వ్రాలె
వ్రాలిన నెందుండి ♦ వచ్చె నిచ్చటికి
నాలోకనోత్సవం ♦ బయియుండ నిపుడు
పొడతోఁచె నని తల ♦ పోయఁ బావురముఁ
గడి పట్టునెపమునఁ ♦ గడువన్నె మెఱసి
మనమున శంకణు ♦ మాత్రంబు లేక
చనుదెంచె నిచటికి ♦ సారంగధరుఁడు
వచ్చిరెప్పార్పక ♦ వాఁడు నావలనఁ
జెచ్చెర వీక్షించి ♦ చిత్తమంతయును
జడిగొన్న భావజు ♦ సాయకనిహతిఁ
దొడరిదొప్పఁగఁదోఁగి ♦ [2]ధృతిఁ దుప్పఁదూలి
వావి త్రోవిడిచి కా ♦ వరమునఁగదిసి
చేవట్టి ననువన్నె ♦ చిరునవ్వు నిగుడ
మత్తచకోరాక్షి ♦ మరువంపు లాక
క్రొత్తముత్యపు బొమ్మ ♦ కొఱనెలసోగ
చిలుకలకొలికి వా ♦ సించినకలువ
మెలఁగు తొలకరికారు ♦ మెఱుఁగ కాముకుల
డెందంబుగుఱులు బీ ♦ టికవాఱ నాటు
కందర్పమోహన ♦ కాండంబుతోడ
జగడించు నీకటా ♦ క్షంబు నామీఁద
నిగుడించి నన్నుమ ♦ న్నించుట తగదె
నీ నెరికురులకు ♦ నీ మోమునకును
నీ నయనములకు ♦ ని పల్కులకును

---

1. కర్పూర. 2. ఉచ్చారణ వశంబున 'ధృతి' యని భ్రాంతిపడి యిట్టియతి కవియే ప్రయోగించియుండును. చూ. పుట 41. నృపు... రెండు.

నీ చేతులకు నొప్పు ♦ నీ చన్నులకును
నీ చిఱుఁ దొడలకు ♦ నీ పదంబులకు
సరి సమానము జోడు ♦ సవ తైన సాటి
1తర మెనయిక యని ♦ తమ్మున్ను బొగడి
వానివానికిఁ బోల్చి ♦ వర్ణింప లజ్జ
నూని నీకును వెఱచి ♦ యూడనింబాడిఁ
చిఱుత తేంట్లును మ్రాని ♦ చిల్లులు సొచ్చె
నెఱిచంద్రుఁ డుదయాద్రి ♦ నెత్తంబు నెక్కె
గఱ చెడి బేడిసల్ ♦ గలిసె పెఱ వఱద
వఱలు రాచిలుకలు: ♦ వదనముల్ వ్రాల్చె
వడిగొనఁ బాఱె తీ♦వలు చెట్లఁ బ్రాఁకె
నడఁగెఁ జక్కవలువ ♦ నంబుల నడుమ
విరుల విల్లును జూడ ♦ వెనుకకు వంగెఁ
బరగ నేలలు వట్టె ♦ బయలుదామరలు
నీ చక్కదనమును ♦ నీ జవ్వనంబు
నీ చతురతకును ♦ నీవిలాసముకు
నీకు నేక్రియఁ దగు ♦ నృపుఁ డిదె మొదలు
నాకు నీకునుగాక ♦ నలినాయతాక్షి
పలికినవడిని దు ♦ ర్భాషలు చెవులఁ
జిలికిన నులికి నా ♦ సి గ్గటు గావఁ
గలవారి నెవ్వరిఁ ♦ గానకే వగచి
తలకొన్నఁ గినుక నా ♦ దర్పాంధుఁ జూచి
పలికితి నోరి! నా ♦ పతి లేని వెనుక
నలుకక కనుఁబెట్టి ♦ యంతఃపురంబు
వన్నెలు పచరించి ♦ వడిఁ జొచ్చి వచ్చి
నన్నుఁ జేవట్టి మ ♦ న్మథ వికారమున
వెడమాట లాడెదు ♦ విభుని కేఁగూర్తు
నొడలు ప్రాణంబులు ♦ నుర్వీశుసొమ్ము
లెక్కడ నీవేడ ♦ యేను నీ కేడ
చక్కఁగ వచ్చిన ♦ జాడగాఁ జనుము
పాపాత్మ! పినతల్లిఁ ♦ బట్టి యీరీతి
నేపినకష్టులే ♦ యెడనైనఁ గలరె?

1. తరమెన్న.

అని విడనాడిన ♦ నలుక దీపించ
నను బల్మి నాలింగ ♦ నంబు గావించి
కొంజక కొనగోళ్ల ♦ గుబ్బల వ్రచ్చె
ముంజేతికంకణం ♦ బున కద్ద మేల?
కన్నులారంగ నిదె ♦ కనుంగొను మనుచు
నన్నీలవేణి ప ♦ య్యెద వాయం దివిసి
యుబ్బి క్రొన్నెత్తురు ♦ లొలుకుచు నున్న
నబ్బికమైనట్టి ♦ యంకుశ ఘాత
జనిత రేఖాంకిత ♦ సమదద్విపేంద్ర
ఘనకుంభముల లీల ♦ గనుగంది కుందు
కుచములు సూపి డ ♦ గ్గుత్తికం బెట్టి
పచరించి వేగుచుం ♦ బ్రాణేశ! నీకు
నీవిధం బంతయు ♦ నెఱింగింపం గోరి
నీవు వచ్చినదాంక ♦ నిలిచితిం గాని
చావం బంతము నాకు ♦ సారంగధరుండు
వావిరిం జెయింబట్ట ♦ వచ్చిన యపుడె
నాకు మామవు నీవు ♦ నాయంబు దప్పి
నీకుం గోడలి ముట్ట ♦ నింద వాటిల్లు
నరుగుము నీవు ర ♦ త్నాంగి సంగడికి
సురతసౌఖ్యంబుల ♦ సొక్కింప నేర్చె
ననుచు నంతటం బోక ♦ యా మాయలాంఁడి
జననాథుచే నున్న ♦ చాయల పిడెము
కఱకఱి మీఱ ది ♦ గ్గన నెఱం బెఱికి
మెఱుంగులు గిఱికొన ♦ మెడం జేర్చుకొన్నం
గని సంభ్రమంబునం ♦ గదిసి చే వట్టి
పెనంగి యాచురి విడి ♦ పించి భూధవుండు
దాని కిట్లనియె జం ♦ దన గంధి నిన్ను
మానంబు గొనిన దు ♦ ర్మార్గవర్తనునిం
గరుణమై సుతుం డని ♦ కాచి పోనియక
పొరిగొలిపించి నీ ♦ పొగులు వారింతు
నని యూరడిలం బల్కి ♦ యచ్చోటు వాసి
మనమునం గోపంబు ♦ మల్లడిగొనంగం
గొలువున కేతెంచి ♦ కోలల వారి

నలుగడఁ బంపి స ♦ న్మంత్రుల బంధు
జనుల నాప్తుల మ[1] హా ♦ జనులను దొరల
నొనరంగఁ బిలిపించి ♦ యుచితాసనముల

... ... ... ... ... ... ... ... ...

జడిగొని కార్యని ♦ శ్చయబుద్ధి దొరఁగి
చెలువేది బయలు వ్రా ♦ సిన చిత్రరూప
ములలీలఁ బలుకక ♦ మోములు వంచి
కొని యున్నయప్పు డ ♦ క్కవల యేశ్వరుని
కనియె నయార్జితుం ♦ డను మంత్రివరుఁడు
ఇది మహా పాతకం ♦ బిచ్చఁ జింతింపఁ
గొదుకక వాక్రువ్వఁ ♦ గూడ దెవ్వరికి
నెందు నేకఫలందు ♦ నే జాతివారి
యందును నిట్టి య ♦ న్యాయ వర్తనము
మును చెప్ప వింటిమే ♦ మారత్రోపునను
దనవన్నె మెఱసి యం ♦ తఃపురంబునకు
నలుకక తాఁ బోవు ♦ టది తప్పు తొలుతఁ
దలఁచి చూచిన దొడ్డ ♦ తప్పౌనొ కాదొ
సవతియీసునఁబట్టి ♦ జంపింపఁ దలఁచి
సవరగా నన్నృత భా ♦ షలు దొంతిచేసి
చెప్పెఁబొమ్మనరాదు ♦ చిత్రాంగి మరుగు
దప్పించి సారంగ ♦ ధరు చేఁత నీకుఁ
జూపిన న్యాయము పోఁ ♦ జూపినమీఁద
నీపాపమున రాజ్య ♦ మేమి గాఁగలదొ
జగముఁలో నపకీర్తి ♦ సమకొను జయము
దిగుఁబ్రతాపము దప్పుఁ ♦ దేజంబు మాయుఁ
గులము గుద్దలి గాఁగఁ ♦ గొన్న యానీచు
వలదు పుత్రుం డను ♦ వాత్సల్యమునకుఁ
గృపఁజేసి వెళ్లి పోఁ ♦ గొట్టిన నైనఁ
జపచపనై యాజ్ఞ ♦ సాగదు మీఁద
దుర్మార్గుఁ డై తల్లి ♦ దొరలిన పాప
కర్ము నిప్పుడె పట్టి ♦ కట్టి తెప్పించి
వెసఁ బాము గఱచిన ♦ వ్రేలును బోలె

---

1. ల విద్వాంసుల.

మసలక ఖండించి ♦ మనుట కార్యంబు
అనవిని మతిమంతుఁ ♦ డనుమంత్రి పలికె
మనుజేశ నయశాస్త్ర ♦ మత మిది గాదు
ధనము వోయిన మన ♦ స్తాప మొందినను
దనయింట దుశ్చరి ♦ త్రము పుట్టినైన
వెలవెల్లనై వెల్లి ♦ విరివి గావింప
వల దనియెడి నీతి ♦ వాక్యంబు గలదు
తనయులు తమ పిన ♦ తల్లు లిండ్లకును
జనవున నొకవేళఁ ♦ జనుట తప్పేమి
తరుణులు తమచేయు ♦ తప్పు లన్నియును
బురుషులపైఁ జూపి ♦ బొంకు సేయుదురు
కుసుమసౌరభములు ♦ గుది గ్రువ్వవచ్చు
నినుకబొమ్మల నీట ♦ నీఁదింపవచ్చు
[1]వానగండ్లు గుడుల్గ ♦ వడి గట్టవచ్చు
గానియింతుల మనో ♦ గతి గానరాదు
తన సహోదరినైనఁ ♦ దనయునినైన
జనకునైనను గడుఁ ♦ జక్కనివాని
మనమారఁ గనుఁగొన్న ♦ మదిరనేత్రులకుఁ
దనువెక్కులజ్జాప ♦ దం బని మున్ను
పాండుతనూజుల ♦ పత్ని నిక్కంబు
పుండరీకాక్షు స ♦ మ్ముఖమునం బలికె
నాకుఁజూడఁగ నర ♦ నాథ చిత్రాంగి
నీకుమారుని రూప ♦ నిర్జిత మదనుఁ
జూచి తాలిమిఁ దూలి ♦ గ్రుక్కక పట్టి
లోఁచిన వాఁడటు ♦ లోను గాకున్న
నలిగి యీరీతిమా ♦ యలువన్నెఁగాని
తలపోయ సారంగ ♦ ధరుఁడటు వంటి
దోషంబునకు నేల ♦ తొడరు నాగేంద్ర
భూషణు వరమునఁ ♦ బుట్టినయతఁడు
ఆలిమాటకు రాము ♦ నడవులం బనిచి
[2]జాలిఁ బొరలిన ద ♦ శరథునిపగిది
తోడెఁబడఁ బుత్త్రునిఁ ♦ దునిమించి పిదపఁ

---

1. వనగండ్లు గుళ్లుగా. 2. జాలింబడి పొరలిన.

బొడము శోకాగ్నులఁ ♦ బొరలుదు వీవు
ననుటయుఁ గొలువెల్ల ♦ నామతిమంతుఁ
గొనియాడ నరనాయ ♦ కుఁడు నట్లమంత్రి
యొరసి వీడ్వడ నాడు ♦ చున్న వాక్యముల
నురువడి నుయ్యాల ♦ లూఁగు మనమున
నిది కార్య మని నిర్ణ ♦ యింపఁజొప్పడక
కదిసినమోహాసా ♦ గరమున మునిఁగి
యిటుచూడవచ్చిన ♦ నింతిపై నేర
మటుచూడవచ్చిన ♦ నాత్మజుతప్పు
కప్పి పుచ్చఁగరాదు ♦ కాదనరాదు
తప్పు గానఁగ రాదు ♦ దండింప రాదు
ఏమిచేసెదఁ గింక ♦ నిటమీఁద ననుచు
భూమీశ్వరుఁడు తన ♦ బుద్ధి నందంద
పలుమాఱు వగచి తె ♦ ప్పలు వాలవైచి
తల యూఁచి చూపులు ♦ ధరణిపైఁ జేర్చి
వేలు ముక్కున నిడి ♦ వెఱఁ గంది యున్న
నాలోన నీతిజ్ఞుఁ ♦ డను మంత్రి వలికె
మతిమంతు చెప్పిన ♦ మాటలన్నియును
హితములై మితములై ♦ యింపొదవించు
నలఘుమత్తేభక ♦ ర్ణాగ్రంబుకంటెఁ
జలదళ పల్లవాం ♦ చలములకంటెఁ
బొడవుసౌధధ్వజ ♦ స్ఫురణాల కంటెఁ
గడుఁ జంచలము కల ♦ కంతుల మనను
చిత్రాంగి తనకల్ల ♦ చెప్పనే యిపుడు
ధాత్రీశ సారంగ ♦ ధరుని నెంతయును
మెత్తనిమాటల ♦ మెయికొల్పి యింక
నొత్తిచూడఁగఁ బంపు ♦ మొకబుద్ధిమంతు
ననుటయు భూపాలుఁ ♦ డట్ల కా కనుచుఁ
దన కూర్చుబంధులఁ ♦ దగునాప్తజనుల
హితులను సత్పురో ♦ హితులను బంధు
మతిమంతులను దగు ♦ మాన్యులఁ గూర్చి
చనుఁడన్నవారును ♦ జయ్యన నేగి
ఘనవజ్రతోరణ ♦ కలితదీధితుల

గిఱిగొను దినకర ♦ కిరణ జాలమునఁ
[1]దఱచగు టెక్కెముల్ ♦ దళతళబొలయు
మిసమిసమనవింత ♦ మెఱుఁగులు నిగుడు
పసిఁడి మేడలయందు ♦ భాసిల్లుచున్న
నంగజాలలచేత ♦ నవసరం బడిగి
సంగతిగాఁ జొచ్చి ♦ సారంగధరునిఁ
గని మ్రొక్కి నిలిచినం ♦ గనువేడ్కవారిఁ
దనగద్దె చేరువఁ ♦ దపనీయరత్న
రచితంబులై చాల ♦ రంజిల్లుచున్న
యుచితాసనంబుల ♦ నునిచి మన్నించి
యేమికార్యంబు మీ ♦ రిట వచ్చుటకును
భూమీశ్వరుఁడు పిల్వఁ ♦ బుత్తెంచె నొక్క
చెప్పఁ డేర్పడ నన్నఁ ♦ జెప్ప శంకించి
చెప్పుదు మని యోలిఁ ♦ జేతులు మొగిచి
యోకుమారక సద్గు ♦ ణోదయ మమ్ము
భూకాంతుఁ డిచటికిఁ ♦ బుత్తెంచె మాకు
భావించి చూడ నే ♦ పట్టుననైన
నీవురాజును జూడ ♦ నెఱి నొక్కరూప
యొకవిన్నపము చేయ ♦ నొగి [2]వెఱచుంటి
మకలంకబుద్ధి నీ ♦ యానతి లేక
సన్నుతంబగు మహీ ♦ శ్వరుఁడు వేఁటాడఁ
జన్నపిమ్మట నంగ ♦ జాలలఁ దఱిమి
తమకించి పారావ ♦ తముచొప్పు వట్టి
నెమకు నెపంబున ♦ నీతి వ్రావిడచి
రాణివాసముఁజొచ్చి ♦ రాజుకు మిగులఁ
బ్రాణపదంబైన ♦ పణఁతి చిత్రాంగిఁ
గనుగొని మోహించి ♦ కనుఁ గానలేక
మనసునఁ బిరిగొన్న ♦ మదనాతురమునఁ
జేపట్టి కఱకఱిఁ ♦ జేసితి ననుచు
నావిద్రుమాధరి ♦ యలయుచుం దనకుఁ
జెప్పిన గోపంబు ♦ చిత్తంబులోన
నుప్పొంగి కొలువున ♦ నుంచి భూవిభుఁడు

1. తరిమిడక్కటమున. 2. వెఱచియున్న.

నిను నంతవట్టును ♦ నిజముగా నడుగుఁ
డనిన నాతఁడు భీతి ♦ నాత్మలోఁ గలఁగి
యెక్కడనుండి నేఁ ♦ డిటు సంభవించె
నక్కట యిట్టి మ ♦ హాపరాధంబు
బాపురే మాయలు ♦ పన్ని చిత్రాంగి
రూపించెనే యిట్టి ♦ రోఁత నామీఁద
నాయమ్మ నామీఁద ♦ నాగ్రహంబునను
ఈయుపాయము గడి ♦ యించిననైనఁ
జేకొని తనకింత ♦ చెవి నాస నేల
భూకాంతుఁ డిదె పోలుఁ ♦ బోలదు [1]అనక
జనని నాపై లేని ♦ సడి మోప నట్టి
జనకుండు నదియె ని ♦ శ్చయమునుం జేయ
నెల్లవిధంబుల ♦ నిట్టి చోనింకఁ
గల్లరినేఁ గాక ♦ కలరె తక్కరులు
ధరణీశు నాపాలి ♦ దైవంబు గాఁగఁ
బరమసమ్మదమున ♦ భావింతు నాత్మ
వినుఁ డింక నొక్కటి ♦ వేఁడెద మిమ్ము
జననాయకుని ప్రోలఁ ♦ జను లెల్ల వినఁగ
పాటించి నావిన్న ♦ పము గాఁగ మీరు
మాటలు విన్నవిం ♦ పఁగవలెఁ గొన్ని
నిర్మలమతిఁ బూని ♦ నీతిమార్గమున
ధర్మంబు పెంపొంద ♦ ధర నేలురాజు
తప్పు విచారించి ♦ దానికిఁ దగిన
చొప్పున దండించి ♦ శుభమునఁ బొందుఁ
గావున నీకళం ♦ కము నాకుఁ బాయు
దేవతాముఖమైన ♦ దిబ్యఁ బట్టించి
మన్నింపు మనుఁడుపి ♦ మ్మట మాటలేల
తన్నుఁ జిత్రాంగిముం ♦ దటఁ బెట్టి నిలిపి
తెలియ నాడించిన ♦ దెస నిట్టికల్ల
కలిగిన శిక్షగాఁ ♦ గావింపు మనుఁడు
అటమీఁదఁ బరమేశు ♦ నాజ్ఞ యెట్లుండె
నటు గాక పోనేరఁ ♦ దని వారి కెలమిఁ

---

1. యనక.

బసిఁడి కోటలనుంచి ♦ బహుమాన మొదవఁ
బొసఁగఁ గర్పూర తాం ♦ బూలమ్ము లొసఁగి
బొండన్న వారును ♦ బోయి యారాజు
దండ ప్రణామంబు ♦ తగ నాచరింప
వలనొప్పఁ గాఁబోయి ♦ వచ్చిన[1] తెఱఁగు
వెలఁదిగా నంతయు ♦ వినిపింపఁ గోరి
అవధారు! విన్నపం ♦ బవనీశ తిలక
తివిరి దేవరయాన ♦ [2]తిక్రమంబునను
జని యథోచితగతి ♦ సారంగధరునిఁ
గనుఁగొని మానేర్చు ♦ క్రమముల నెల్ల
నడుగఁ గలంతయు ♦ నడిగితి మేము
కడుఁబుణ్యుఁడో ◌ఁ గాని ♦ కల్లరి గాఁడు
తిరముగా దేవ భూ ♦ దేవ సన్నిధిని
[3]బరిసెనంబున దిబ్బఁ ♦ బట్టించి గాని
యొంత విచారంబు ♦ లూహింపఁ గాదు
మండలాధీశ్వర ♦ మఱియు నే మతనిఁ
దఱిమి నే మింకఁ ద ♦ థ్యము చెప్పుమనిన
నఱమరలేక చి ♦ త్రాంగి నీమాట
ధట్టించి యడిగిన ♦ ధరణీశు తోడఁ
గట్టిగాఁ జెప్పెడిఁ ♦ గాన పొం డనియె
నావుడు వారి నం ♦ దఱఁ దోడుకొనుచు
భూవరుఁ డపు డంతి ♦ పురమున కేగి
కనుఁగొని శయ్య డి ♦ గ్గన డిగ్గి యచట
నొనర హేమ స్తంభ ♦ మూఁతగా నిలిచి
మునుఁగు డగ్గఱఁ దిగిచి ♦ మూఁగుద చందమున
వసివాళ్లు వాడుచు ♦ వదనంబు వంచి
కాటుకకన్నీరు ♦ కడగోర దిద్ది
మీటుచు నున్న యా ♦ మెలఁతుకఁ గదిసి
యవనీశు ననుమతి ♦ నాదొగల్ చేరి
ధవళాక్షి సారంగ ♦ ధరుఁడు నేఁ డిటకుఁ
బారావతంబునె ♦ పంబున వచ్చి

1. తెఱంగెల్ల. 2. 'అనతి' శబ్దము సంస్కృత మనుభ్రాంతిచేఁగవి ప్రయోగించి యుండును. 3. బరిసెనంబుగ.

కోరిన రూపు క ♦ న్గొని తాల్మి వదలి
చేరి దర్పాంధుఁడై ♦ చెయివట్టె ననుచు
మీరు చెప్పితి రని ♦ మేదినీ నాథుఁ
డెల్లవారును విన ♦ నేర్పడఁ బలికెఁ
దెల్లంబుగాఁ దన ♦ తెఱఁగెల్ల నడుగ
ననిపినఁ బోయి మే ♦ మాకుమారకుని
గని చాల దూఱి ని ♦ క్కము చెప్పు మనినఁ
గటకటా! తనమీఁది ♦ కల్ల నామీఁద
నిటు మోపి రాజున ♦ కెడలుగాఁ జెప్పి
నట్టి దేవులనె మీ ♦ రడుగుఁ డీమాఱు
గట్టిగా ననియె నే ♦ గతి దీని కనిన
నెలుఁగెత్తి యొకరీతి ♦ నేడ్చుచు బిట్టు
చలపట్టి నన్నేల ♦ చంపెదో రాజ
రచ్చల కెక్కించి ♦ రట్టు చేసెదవు
చచ్చినచా వయ్యె ♦ సరివారిలోనఁ
దెగి చావఁబోయినఁ ♦ దివిరి పట్టెదవు
నగుబాటు చేసితి ♦ నాలజ్జఁ గొంటి
నీకు లే దటిసిగ్గు ♦ నేఁడునా కేల
నీకార్యవాదులు ♦ నీవుఁ గన్నార
నిటు జూడుఁడని వారి ♦ యెదుటికిఁవచ్చి
కుటిలాత్మురాలు పై ♦ కొంగు వ్రూఁదివిసి
కలయంగఁ బురినీళ్లు ♦ గ్రమ్ముచు నున్న
వలుద చన్నుల మీఁది ♦ వ్రప్పులు చూపి
యివియెల్ల నాతప్పు ♦ లీ దుప్పటియును
అవునో గాదోయని ♦ యద చూడ విభుఁని
ముందట నిడెఁ [1]గింక ♦ ముప్పిరి గొనఁగ
నిందు సందేహంబు ♦ లేటికి ననుచుఁ
గ్రచ్చర పేరోల ♦ గమునకు వచ్చె
వచ్చి భూవిభుఁడు వి ♦ ద్వాంసుల నెల్ల
ధర్మాసనము గూర్చి ♦ తల్లిఁ గామించి
దుర్మదంబునఁ బట్టి ♦ దోషంబుఁ బెట్టి
నటువంటి పాపాత్ము ♦ నడరెల్ల నణఁగ

1. యింక.

నెటువలె దండింప ♦ నిపుడు గర్తవ్య
మనుటయు సభవారు ♦ నట్టి దురాత్ముఁ
గొనిపోయి నఱకేయి ♦ ఘోరాటవందు
గనెలుగాఁ జేతులుఁ ♦ గాళ్లు గోయింపఁ
జను నని ధర్మశా ♦ స్త్రములు శోధించి
పలికిన నృపుడు న ♦ ప్పని సేయుఁ డనుచుఁ
దలవరులకుఁ జెప్పి ♦ తగువారిఁ బంచిఁ
చయ్యన లోనికిఁ ♦ జని పాన్పుమీఁద
నొయ్యన మెయిఁ జేర్చి ♦ యొదవు నెవ్వగల
మునుఁగెడు నంతలో ♦ [1]మునుఁగంగ నెంచి
ఘనతరగోపురా ♦ గ్రంబుననుండి
యారవిమండలం ♦ బనుజాజువన్నె
పారావతము వ్రాలె ♦ ఁబశ్చిమా[2]బ్ధికిని
వనరుహాలక్ష్మి క ♦ ల్వలకును గాపు
చనఁ బూనుటయు మును ♦ సరసులునడప
నెడయాడువిధమున ♦ నిందును నందుఁ
దడఁబడ మదషట్ప ♦ దము చరియించి
బగివాయఁగాఁబడె ♦ భయమునఁబ్రియుల
మొగములు మోహంబు ♦ ముప్పిరిగొనఁగఁ
బలుమాఱు సూచుచుఁ ♦ బద్మగంధములు
సెలవుల జాఱంగఁ ♦ జేష్టలు మఱచి
వెలయఁజిత్రించిన ♦ విధమున నుండె
జలజషండంబున ♦ జక్కవకవలు
అలమహానటుఁడు సం ♦ ధ్యాతాండవంబు
లలి నటియించి క ♦ ళాసించుగతిని
కీలెత్తి కంకణా ♦ కృతి భుజగేంద్ర
లోల ఫణామణు ♦ లోమ్గిచి పైఁదోఁచు
మురువుగ్రొమ్మించుల ♦ మొలకలు నిగుడఁ
బొరిఁబొరి నక్షత్ర ♦ ములు పొడసూపెఁ
దివిరి భూతము కేలఁ ♦ ద్రిప్పెడికొఱవి
నవియు స్ఫులింగంబు ♦ లడరుచందమున
నెడనెడ మెఱయుచు ♦ నెల్ల దిక్కులను

1. మదమున సూర్య, 2. మాద్రికిని.

మిణుఁగురుఁబురువులు ♦ మెఱసె నత్తఱిని
[1]మిత్తివాకోఱల ♦ మీఱి లోవంక
కత్తులు తళతళ ♦ గ్రాలఁ ద్రిప్పుచును
గింకఁబేర్చిన కాల ♦ కింకరులట్లు
ఝుంకించి అంకెలు ♦ చటులహుంకృతులు
నడరంగఁ దలవరు ♦ లార్భటం బెసఁగ
వడిఁ గోలదివియల ♦ వారిఁ దోకొనుచు
బలువిడిఁ జనుదెంచి ♦ పాపని నగరు
కలయఁ బ్రవేశించు ♦ క్రందు సందడిని
సురిగియాసుద్ది యే ♦ డ్చుచు వచ్చితనకుఁ
బరిచారు లెఱిఁగింపఁ ♦ బర్వినభీతి
వెలువడిపోలేక ♦ వెసఁ దప్పివడ్డ
పులుఁగుకైవడి బీరు ♦ వోయి చిత్తమునఁ
దలపోయఁ దొడఁగె రా ♦ తనయుఁ డోతల్లి
చలపట్టి లేని దో ♦ షమును నామీఁదఁ
బచరించి నూయలు ♦ పన్ని భూపాలు
నెచరించి కోయింప ♦ నెట్లాడె మనను
నీమన స్సాడెఁబో ♦ నృపుఁడు వివేక
మేమియు లేక యి ♦ ట్లేలకో నన్ను
నలవొందఁ గట్టుమ ♦ న్నాఁడునా తప్పు
కలరూ పెఱుంగక ♦ కనికరం బుడిగి
యురకయు తెగి చంప ♦ నొప్పనఁజేసెఁ
బొరయక నే మున్ను ♦ వొవలేనైతిఁ
గర్మపాశంబులు ♦ కాళ్లఁ బెనంగ
నిర్మూలమై పోయె ♦ నేఁటితో ధర్మ
మేల యీజాలి నా ♦ కిటమీఁద దిక్కు
కాలకంఠుఁడుగాక ♦ కలరె తక్కొరులు
అని ధీరుఁడై యున్న ♦ యా శుభాకారు
వినుతయశోధారు ♦ విమలవిచారు
సారంగధరుని స ♦ జ్జనదృక్చకోరు
సారంగధరుఁ జేరి ♦ సారమేయములు
చిఱుపులి నరికట్టి ♦ చీకాకుపఱుచు

1. మృత్యువుకో.

తెఱఁగున నదలించి ♦ [1]దీనునిఁ జేసి
ఘనతరకాలోర ♦ గము చుట్టివట్టు
కొను గారుడికుని లా ♦ గునఁజుట్టువట్టి
గుదియించ జడముడి ♦ క్రొవ్విరులెల్లఁ
జెదర నల్గడలందుఁ ♦ జెవులఁ దూఁగాడు
లలితమౌక్తికకుండ ♦ లంబులసోగ
తళుకుల తళతళ ♦ తలచుట్టు పాఱఁ
బడివడఁ దిగిచి శో ♦ భిల్లుహారములు
జడిగొని ... .. ... ... సందులుగట్ట
నడిరేయిఁగొనిపోయి ♦ నఱుకుద మనుచుఁ
గడుభయంకరలీలఁ ♦ గావలియుండ
నా వార్త వినియుల్ల ♦ మగల రత్నాంగి
చావుతో సరిఁజేయఁ ♦ జనుమూర్ఛనొంది
ధరణిపైఁ బడికొంత ♦ తడవుకుఁ దెలిసి
పరిచారకులు దాను ♦ భయమున లేచి
యడుగులు దొట్రిల్ల ♦ సందియల్ మ్రోయ
ముడివిడి క్రుమ్ముడి ♦ మూపుపైఁ జాఱఁ
బగడంపువాతెర ♦ పద నింక లీల
జిగిఁదప్పి పాపట ♦ చీకాకుపడఁగ
ఘనకుచంబులమీఁద ♦ గమనవేగమునఁ
బెనఁగొని ముత్యాల ♦ పేరులుదూల
నీలాలకంబులు ♦ నెరిఁదప్పి చెదర
వాలుగన్నుల నీరు ♦ వరదలై పాఱ
నేలబఁయ్యెదచేర ♦ నెమ్మేను దీగె
[2]సోలుచు నసియాడ ♦ సొంపులుజాఱ
వదనంబుచెమరింప ♦ వసుధేశుఁ డున్న
సదనంబునకునేగి ♦ జననాథ నేఁడు
నాపుత్రరత్నంబు ♦ నఱికింప నీకు
నేపాప మొనరించె ♦ నింతిమాటలకుఁ
గొడుకుఁ గోయించిన ♦ క్రూరాత్ముఁడనుచు
వడి నొవ్వఁ దిట్టరే ♦ వసుధలో జనులు
కావరంబున నీవు ♦ గానవు నీతి

1. దిదిపుజేసి. 2. సోలపున.

త్రోవఁ జిత్రాంగిమం ♦ దులు తలకెక్క
భూమిలో రాజులు ♦ భోగిభామినుల
పై మోహ మొసఁగిన ♦ పదివేల నిచ్చి
పుచ్చిరి కాదేని ♦ పుత్రుఁ గోయింప
నిచ్చిరే యెందైన ♦ నిటు దయమాలి
గురుభక్తినిరతుండు ♦ కోమలాంగుండు
దురితదూరుండు బం ♦ ధురమానఘనుఁడు
వినయభూషణుఁ డతి ♦ విమల మానసుఁడు
గానబులప్రోడ నా ♦ కొడుకు కిట్టి కాంత
కేమిటి కొడఁబడె ♦ నిది కపటంబు
కామాంధుఁడవు కన్ను ♦ గానవుగాక
యింకనైనను బుత్రు ♦ నీ తప్పుఁగాచి
రక్షించివిడువుము ♦ చాలు నొండేని
పురము వెల్వడఁగొట్టి ♦ పొమ్మన్ననైన
నరిగి తాపసవృత్తి ♦ నడవులలోన
నాకులు భక్షించి ♦ నర్థి నుండెదము
నాకొడలును నేను ♦ నా కూర్మిసుతుఁడు
దూరభూములకైనఁ ♦ దొలఁగిపోయెదము
ఈరాజ్యభోగంబు ♦ లింతియే చాలు
ననుచు రత్నాంగి దుః ♦ ఖావేశముసను
తను దూఱునప్పు డా ♦ ధరణీవల్లభుఁడు
తెలిసియుండెలియని ♦ తెఱఁగున నుఱకె
తలవంచి చిత్రాంగిఁ ♦ దలఁచుచునుండె
నప్పుడు రత్నాంగి ♦ యంతరంగమున
ముప్పిరిగొను శోక ♦ మును నోర్వలేక
దాసీజనంబులు ♦ తగిలి యే తేర
నాసూనుఁ జూపరే ♦ నయనాభిరాము
నని ప్రలాపించుచు ♦ నాత్మజునగరు
చని చొచ్చిపోవ నా ♦ సమయంబునందు
నలి నింద్రజిత్తుండు ♦ నాగపాశముల
బలిమిఁ గట్టిన రామ ♦ భద్రుని పగిది
నలఁగుచుఁ దలఁచుచు ♦ నాత్మదైవంబు

1. సాంపెడలియున్న.

సొలయుచునలయుచు ♦ సొంపేదియున్న
పుత్రరత్నముఁ జూచి ♦ పురపురఁబొక్కి
చిత్రాంగియింతగాఁ ♦ జేసెనే యనుచుఁ
జెందమ్మిరేకులఁ ♦ జెనకు హస్తముల
ముందలయును మొగం ♦ బును మోదుకొనుచుఁ
గొడుకుపైఁ బడియేడ్చి ♦ కొంత దడవునకుఁ
గడలేనిశోకాగ్నిఁ ♦ గ్రాలుచుం బలికె
నిది యేమి చేసితి ♦ వే తండ్రి యనుచు
మదిమదినుండి యీ ♦ మరు లేల పుట్టెఁ
గనిపెంపదే తల్లి ♦ గాదె చిత్రాంగి
ననుఁ జూచినట్లు మ ♦ న్ననఁ జూడవలదె
తొల్లినీయెడలేని ♦ దుష్టవర్తనము
చెల్లఁబోనేఁ డేల ♦ చేకురె నిట్లు
పరభామపైఁ జూపు ♦ పరపనివారు
పరులమర్మము లెత్తి ♦ పలుకనివారు
తలపోయఁగా దేవ ♦ తాసము లనుచుఁ
బలుకువాక్యస్థితిఁ ♦ బాటింపవలదె
కొడుక ని న్నెప్పుడు ♦ గుణవంతుఁ డనుచు
నుడుగుచు నుందు నా ♦ నోరు నేఁ డణఁగె

..................................

దండినోములు నోచి ♦ తగ గొడ్డువీఁగి
కడపటనీయట్టి ♦ కల్యాణశీలుఁ
గొడుకుగాఁ గని ప్రాపు ♦ గుడువలేనైతిఁ
జన్నిచ్చి యింతగా ♦ సవరించి పిదప
నిన్నుఁ జిత్రాంగికై ♦ నేఁడు గొంపోయి
యెఱుక మాలిన వసు ♦ ధేశుని బారి
గొఱియఁగా నొప్పించి ♦ కోయింప వలసెఁ
బసిబిడ్డనాఁడు నీ ♦ పాద పద్మముల
నెసఁగు వ్రాఁతలఁ జూచి ♦ యెఱిఁగినవారు
ఎన్నిక మీఱ న ♦ నేక కాలంబు
చెన్నొంద మను నని ♦ చెప్పిరి గాని
నడురేయి కరచర ♦ ణంబుల కోఁత
వడి చత్తు వని యేరుఁ ♦ బలుకరు తనయ

చావులులేవురకో ♦ [1]చనద యీ రీతి
దేవతలకు నైనఁ ♦ [2]దీరదె వగవ
విధి దిట్టు గుడువఁగా ♦ [3]వెదకె ని న్నిట్లు
వధకు నీ వర్హుండ ♦ హా? గుణాధార !
ఎవ్వరిఁ దొల్లి నే ♦ నేమి చేసితినొ
యివ్విధంబున వేఁగ ♦ నిప్పుడు వలసె
నని యిట్లు శోకాగ్ని ♦ నలయుచు నున్న
తన తల్లి వదనంబు ♦ తప్పక చూచి
యమ్మ నేఁ జిత్రాంగి ♦ నంత రంగమున
నెమ్మితో భావింతు ♦ నీ మాఱుగాను
మాయమ్మ నన్నుఁ గా ♦ మాతురంబునను
డాయ వచ్చినఁ బొందఁ ♦ దగదు పొ మ్మనుచుఁ
బలుదెఱంగుల వేఁడఁ ♦ బడినఁ గై కొనక
తొలఁగి వచ్చితిఁ గాని ♦ దోష మే నెఱుఁగఁ
బోలు పొందెఱుఁగక ♦ భూవల్లభుండు
ఆలిమాటలె నిక్క ♦ మని మది నమ్మి
యొప్పగించక నన్ను ♦ నూరక చంప
నొప్పించె సభవాకు ♦ నున్నట్లు చంప
నరిమురిఁ దోఁచిన ♦ యప్పటి కొలఁది
నొరగ నాడిరి శివుఁ ♦ డొక్కఁడే యెఱుఁగుఁ
గన్న మోహంబునఁ ♦ గ్రాఁగుచు నీకు
నిన్నిచదుర్దశ ♦ నిటకు రావలసె
మేదినీవిభు నాజ్ఞ ♦ మీఱి పోరాదు
రాదువో యిట్లుండ ♦ రత్నాంగి నీకుఁ
గలనైన నవనీశుఁ ♦ గల్లరి యనకు
చెలిమిఁ దప్పకు మమ్మ ♦ చిత్రాంగి దేవి
నాకూర్మి లెంకల ♦ నాయిష్టసఖుల
నాకయివడిఁ జూడు ♦ న న్నింక మఱవు
మడలక విచ్చేయు ♦ మని బుద్ధిచెప్పి
యడుగులం బడియున్న ♦ యక్కుమారకుని
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి ♦ కోరి దీవించి
[4]పుచ్చిహాయని యేడ్చె ♦ పోవుచు బిట్టు

1. చనదు యీరీతి. 2. దీనికి. 3. విధికి నీవిట్లు. 4. హాయనియేడ్చివా పోవంగబిట్టు

ఇంత పాపముసేసె ♦ నే మహీనాథుఁ
డింతటితోఁబాసి ♦ తే పట్టి యనుచుఁ
దలయూఁచి నుతుమోము ♦ తప్పక చూచి
తలవరులకు నెల్లఁ ♦ దగ నప్పగించు
నక్కఱం బచరించు ♦ నక్కునం జేర్చుఁ
జెక్కిలి నొక్కుచుఁ ♦ జెరఁపలు దీర్చుఁ
బోయెద నని లేచుఁ ♦ బోలేక మగుడుఁ
బోయెఁ బ్రాణము లని ♦ పొగిలి మూర్ఛిల్లుఁ
గ్రమ్మఱం దెలివొందుఁ ♦ గన్నీరు నించు
ముమ్మడి గొనుపుత్ర ♦ మోహంబుకతన
నట చనంగా లేక ♦ హాయని నిలుచుఁ
గటకటయని వగ ♦ గతుల రత్నాంగి
పొడగన్నవారెల్లఁ ♦ బురఁబురఁబొక్క
నడలుచు మగుడి గృ ♦ హంబున కరిగి
[1]పుడమిపైఁ బలుమాఱు ♦ పొరలుచు బిట్టు
కొడుకుఁ బ్రలాపించు ♦ కొనుచుండె నంత
నడురేయి యగుటయు ♦ నగరరక్షకులు
తడయక సారంగ ♦ ధరుని బంధములు
సడలించి వీడిన ♦ జడఁ జక్క నల్లి
మొగలిఱేకులు మీఁద ♦ మురువుగాఁ జెరివి
మృగనాభితిలకంబు ♦ మెచ్చుగాఁ దీర్చి
పలుచగాఁ గుంకుమ ♦ పంకంబు నలఁది
చెలువారు నెఱిపట్టు ♦ చీరఁ గట్టించి
పొలుపొంద భూషణం ♦ బులు చక్కదిద్ది
కలువపువ్వులదండ ♦ గళమున వేసి
[2]వెలయఁ గప్పురముతో ♦ వీడెంబు లొసఁగి
పటుఖడ్గఖేటక ♦ పాణులై యతని
నటు తోడుకొనుచును ♦ నరుగు నవ్వేళ
తఱచుగా శళముల ♦ తఱచుఁ జెండాడి
[3]తొఱఁగు రేచులును క్రం ♦ దుగ గుంపుగూడి
యఱచు నక్కలు నిట్టు ♦ నట్టుగ బిట్టు
పఱచుతోడేళ్లును ♦ బటు[4]కుశాగ్రములఁ

1. 2. ఇటనన్వయము సరిపడుచున్నను నొకపాదము పోయినట్లున్నది తినుఱుకు. 4. నభాగ్రముల

గఱచుదుప్పులవేగఁ ♦ గఱచి బొండుగలు
విఱిచి నెత్తురుఁ ద్రావు ♦ వేఁగి వలఁగులు
మెఱుఁగుఁగోఱలుదోఁప ♦ మెడ నెత్తి నోళ్లు
దెఱచి పైనుఱికిన ♦ దిశదప్పఁ దాఁట
మఱచి మల్లడిగొను ♦ మన్నుబోతులను
గఱచి గర్జించెడి ♦ కడిదిబెబ్బులులు
వాఁగువంతల నూరి ♦ వఱలునీరంబు
కేఁగు నేఁదులఁ బట్టి ♦ నెఱనెడ వెదకి
మూఁగుదుప్పులఁ బట్టి ♦ మూర్కొనలేక
తూఁగుకాకుల మెడ ♦ తునుము నొండొండ
మూఁగు నులూకస ♦ మూహభారమున
వీఁగు బంధురవట ♦ వృక్షశాఖలను
దూఁగు నుయ్యాలఁ బట్టి ♦ [1]తూఁగుటుయ్యాల
లూఁగు నెలుంగుల ♦ నోర్చు మృగములు
జిఱుకులు గొని పాఱి ♦ చీలు చిమ్మటలు
నఱిముఱి వాపోవు ♦ నట్టి కాఱడవి
నలుగక వడిఁ జొచ్చి ♦ యానట్టనడుమఁ
గులపర్వతముఁ బోలు ♦ కొండ చేరువను
నిలిపి కొండఱు ప్రోయి ♦ నృపుని ముమ్మాఱు
సెలవులు గొని వధ ♦ శిలమీఁద నునిచి
కడునొప్పు తొడవులు ♦ గ్రమమునఁ దిగిచి
పొడవైన యతని మూఁ ♦ పులు జానువులను
గడచు చేతులు నలి ♦ కము గల నడుము
వెడఁద యురంబును ♦ వీనులఁ దాఁకు
నిడువాలుఁ గన్నులు ♦ నీలంపుఁ గురులు
నుడురాజబింబంబు ♦ నోరపైన మోము
తప్పక వీక్షించి ♦ తల లూఁచి మతుల
ముప్పిరిగొను శోక ♦ మున నశ్రు లొలుక
యా తలారులు చేతు ♦ లాడక వికల
చేతస్కులై కొంత ♦ సే పూరకున్న
వారలం గనుఁగొని ♦ వసుధేశ సూనుఁ
డీరీతి నెడసేయ ♦ నేల భూవిభుఁడు

1. తూరినుయ్యాలల లూగు నెలుగుగల లొప్పత్రమిగములు.

సెలవులు మూఁడు ని ♦ చ్చినమీఁద మీరు
నలినాసనుఁడు మున్ను ♦ నా నిటలమున
వల నొప్ప నిట్లుగా ♦ వ్రాసి పుట్టించెఁ
దొలఁగునె తొల్లింటి ♦ దుష్కర్మఫలము
మీరు నాకును నేను ♦ మీకు నెన్నఁడును
వైరంబు చేసిన ♦ వారము గాము
మీరు నాబిడ్డలు ♦ మీకుఁ బాపంబు
చేర దేలిక పంపు ♦ చేయంగఁ బూని
కొలిచినవారికిఁ ♦ గొంకక తండ్రిఁ
బొలియింపు మన్నను ♦ బోరిగొనవలయు
అలుకక చేయుఁ డే ♦ మైనను జేయఁ
గలచేఁత నావుడు ♦ గలఁక పోవిడిచి
తలవరు లప్పుడా ♦ తనయుని తోడఁ
దలపుము నీ యిష్ట ♦ దైవంబు నన్నుఁ
దల్లిదండ్రుల నాత్మఁ ♦ దలఁతునా మున్ను
పల్లదంబునఁ గోయఁ ♦ బంపినవారు
ధర్మదేవత నేను ♦ దలఁచెద నన్న
నిర్మలమైన నది ♦ నేఁటితో నణఁగెఁ
దల్లియుఁ దండ్రియు ♦ దైవంబునాకు
నెల్లభంగుల జగ ♦ దీశ్వరుండైన
యా [1]మహాదేవుఁడే ♦ యని మనం బనెడి
తామరపువ్వులోఁ ♦ దరుణేందు ధరుని
శంకరుఁ బార్వతి ♦ స్తనకుంభలిప్త
కుంకుమాంకితవక్షుఁ ♦ గొమరార నునిచి
తరలక యుండెన ♦ త్తఱి వాఁడి మీఱఁ
కుఱుచకత్తులు నూఱు ♦ కొని కుమారకునిఁ
గటికివారలు చేరి ♦ కాళ్లుఁ జేతులును
బటువుగా నొక్కటఁ ♦ బట్టి గుత్తులకు
వఱదలై నెత్తురు ♦ వడియ సందంద
గఱగఱఁ దఱిఁగినఁ ♦ గప్పైన నెగులు
నుప్పతిల్లిన వెత ♦ నుర్విని గీళ్లు
తప్పినబొమ్మచం ♦ దంబున వ్రాలి

1. దేవుని ననుదినం బేను.

LIBRARY 4-9-87

వడిమూర్ఛ మునిఁగిన ♦ పాపనిం జూచి
యడరుచు తలవరు ♦ లాచావుచేటు
కని పోద మనుచు న ♦ క్కడఁ జేరువందు
మునుపైనపొదలలో ♦ మునిఁ గుండి రంత
నొదవిన మూర్ఛఁ దా ♦ నొయ్యనఁ దెలిసి
వెదకి నల్దెసలును ♦ వీక్షించి యచట
నెవ్వరిఁ బొడగాన ♦ కిచ్చలో భీతి
నివ్వటిల్లంగ నా ♦ నృపకుమారుండు
భోరునఁ గన్నులఁ ♦ బొడమిన బాష్ప
ధారలు వదనప ♦ ద్మంబుపైఁ జాఱఁ
దొరఁగునెత్తుటఁ దొప్పఁ ♦ దోఁగిసన్నంపు
విరిసిన నెఱివేణి ♦ వీపుపై నంట
నుదుట దట్టంబుగా ♦ నూల్కొన్న చెమటఁ
జెదరి కుంతలములు ♦ చీకాకుపడఁగ
నా తీవ్రవేదన ♦ నసువు లూఁటాడ
హాతాత హామాత ♦ యనుచు నందంద
భూతలంబునఁ బడి ♦ పొరలుఁ బల్మారు
వాత లాలలు గ్రమ్మ ♦ వాపోవు మిగుల
నాతురంబున బొందు ♦ నవయవంబులను

... ... ... ... ... ... ... ... ... ...

బడిబడి పంక్తులై ♦ పాఱు చీమలను
దుడువఁగోసిన గండ్లఁ ♦ దోఁగి జుమ్మనుచు
నేఁపికాట్లాడిన ♦ యీఁగలఁ బోవఁ
జోఁపఁ జేతులులేక ♦ నుజ్జున గ్రుక్క
పొరిఁబొరి రక్తంబు ♦ పొలునుకంపునకు
నరుదెంచు మృగముల ♦ నలిగి యదల్పఁ
ద్రాణయు లేకుండి ♦ తలవరులార !
ప్రాణంబు లుండ వీ ♦ పాటి మీరైన
నేతెంచి తలద్రెంపుఁ ♦ డే నొప్పి కోర్వ
భూతసంఘములార! ♦ పొరిపుచ్చుఁ డింక
నీనొప్పికే నోర్వ ♦ నెడపక వచ్చి
పూని చంపరె మృగ ♦ పుంజంబులార !
చాలనే దుఃఖంబు ♦ సైరింపఁ జాలఁ
గాలువరే తన్నుఁ ♦ గార్చిచ్చులార !

అనియని విలపించు ♦ నలమరి వగచుఁ
దనమది నొక్కింత ♦ ధైర్యంబు నిలిపి
పాయునే తనకర్మ ♦ ఫల మని వగచు
మాయురే చిత్రాంగి ♦ మా యని పొగడుఁ
గటకట ! దైవమా ! ♦ కరుణింపు మనుచు
నిటు చేయఁ దప్పు నే ♦ నేమి చేసితిని
మరులువెట్టినవారి ♦ మాయలుగాక
పరికింప దైవ మే ♦ పట్టునఁ గలఁడు
అనుచు దైవము దూఱు ♦ చగ్రభాగమునఁ
దునకశై పడిన చే ♦ తులఁ బదంబులను
నలిఁ జూచి మంత్రినం ♦ దనునివాక్యములు
తలపోసి తలయూఁచి ♦ తార్కాణ మిచ్చి
యొకమరి నవ్వు వే ♦ ఒకమరి యేడ్చు
నొకపరి పాడు వే ♦ ఒకపరి మూల్గు
నొకపరి గిరిశ ! మ ♦ హోరగాభరణ !
సకల లోకేశ్వర ! ♦ శశికళాకల్ప !
పురహర సితికంఠ ! ♦ భూతేశ ! నీవె
శర ణని యీరీతి ♦ సంతాప మందు
నవనీశుసుతుతోడ ♦ న[1]నుకంప మీఱ
దివినుండి యాధర్మ ♦ దేవత వలికె
నో కుమారక ! వల ♦ దుడుగుమీ వగపు
నీకు నీవిధి తప్ప ♦ నేర దె ట్లనిన
వినుము నీతొల్లింటి ♦ వృత్తాంత మెల్ల
వినిపింతు నని పల్కె ♦ విస్మయం బొదవ
నవనిపైఁ గౌశాంబి ♦ యను పట్టణమున
ధవళచంద్రుండను ♦ ధరణీశుఁ డేలు
ననుపమమతులు జ ♦ యంతసుమంతు
లను మంత్రివరు లిద్ద ♦ ఱతనికిఁ గలరు
ఆయిరువురలోన ♦ ననఘు సుమంతుఁ
బాయక మన్నించుఁ ♦ బార్థివేశ్వరుఁడు
దానికి ననిశంబు ♦ దనరుసుమంతుఁ
బూని జయంతుఁ డె ♦ ప్పుడుఁ జంప నలుగు

1. అనిశంబుమీర.

నటు గొంతకాలంబు ♦ నరిగినపిదపఁ
గుటిలవిచారి ద ♦ త్తుఁడు జయంతుండా
కువలయేశ్వరుకూర్మిఁ ♦ గొనసాగఁ గూర్చు
భువనసుందరియను ♦ భోగిని వరవుఁ
గాకినియనుదానిఁ ♦ గడుబ్రియం బొదవ
నేకాంతమునఁ దన ♦ యెడకు రప్పించి
మాడలు బహువిధ ♦ మణి భూషణములు
వీడంచు నన్నెల ♦ వెలయుపుట్టములు
నుల్లమారఁగఁ గట్ట ♦ నునిచియాయింతి
పల్లవకోమల ♦ పాణిపద్మములు
తనహస్తమునఁ బట్టి ♦ దగ్గఱఁ దిగిచి
విను మని పలికె నో ♦ విమలేందువదన
పతి నన్ను నెప్పుడుఁ ♦ బలుచగాఁ జూచు
మతిమంతుఁడనుచు ను ♦ మంతు మన్నించు
దాన వాఁ డెంతయు ♦ దర్పించి కన్ను
గానకయున్నాఁడు ♦ గావున నతనిఁ
జెఱుచు నుపాయంబుఁ ♦ జింతించి నీకు
నెఱిగింపఁ బిలిచితి ♦ నేరీతి నైన
నుడుగక కనుపెట్టి ♦ యుండి యేమరిన
యెడ సుమంతుని చెప్పు ♦ లెసఁగ లాగించి
కొనిపోయి పరులు గ♦న్గొనకుండ మొఱఁగి
తనదారు భువనసుం ♦ దరి పాన్పుక్రిందఁ
గలఁగక యునిచి నా ♦ కంటిలో నెరసు
తొలఁగించి నీవు నా ♦ తుందుడు కార్పు
మని వేఁడుకొనుటయు ♦ నటుచేయఁ బూని
తన కెడరైన న ♦ త్తఱి నొక్కనాఁడు
వంచన మీఱ భూ ♦ వల్లభు దేవి
మంచంబుక్రింద ను ♦ మంతుపాదుకలు
నించి యున్నంత వ ♦ న్నెలు పచరించి
యంచితలీల న ♦ య్యబ్జాక్షికడకు
వచ్చి పాంచాలుని ♦ వడువున నపుడు
పచ్చవిల్తునికేళి ♦ బ్రమద మొనర్చి
రొయ్యన తమ్మలం♦ బుమియ మస్తకము

నయ్యాన వంచి మం ♦ చముక్రింద మిగుల
నొప్పారు వన్నెల ♦ యుద్దంబు గాంచి
చెప్పు లెవ్వరి వివి ♦ చెప్పు లె మ్మనిన
నుల్లంబు ఝల్లని ♦ యులికి యాయబల
వెల్లనై కన్నీరు ♦ వెడల నయ్యువిద
వడగాలిఁ గంపించు ♦ వనలతఁ బోలి
నొడలు వడంక దా ♦ నొండాడ లేక
పుడమి నంగుష్ఠాగ్ర ♦ మున వ్రాయుచుండె
నడరుకోపంబున ♦ నటఁ బాసి విభుఁడు
చనుదెంచి కొలువుండు ♦ సచివముఖ్యులను
బనిముఖంబులవారి ♦ బంధుల బుధుల
రప్పించి యాపాద ♦ రక్షలు వేగఁ
దెప్పించి వారల ♦ దిక్కు వీక్షించి
యెఱిగింపుఁ డీచెప్పు ♦ లెవ్వరి వనిన
వెఱఁగుసంశయములు ♦ వెఱపును గదుర
నుడిఁగి యొండొరులమో ♦ ములు చూచుకొనుచు
బుడుబుళ్లఁ బోవున ♦ ప్పుడు ప్రోలఁ జూచి
కాలకేతుం డను ♦ కడిఁదితలారి
కేలడఁగించి యా ♦ క్షితితలేశ్వరుని
చెవి డాసి తెలియఁ జూ ♦ చితిఁ బొంక నేల
యివి సుమంతునిచెప్పు ♦ లిది దప్ప దనినఁ
గనుఁగవ కెంపులు ♦ గదుర సుమంతుఁ
గనుఁగొని వసుమతీ ♦ కాంతుండు వలికె
నోదురాత్మక! మది ♦ నొరుల నమ్మంగఁ
గా దని విశ్వాసి ♦ గా నిన్ను నమ్మి
సారమైనట్టి యా ♦ సకలసామ్రాజ్య
భారంబు నీయందె ♦ పాటించి నిలిపి
చంపఁ బెంపను నీకుఁ ♦ జన విచ్చి భాగ్య
సంపన్నుగాఁ జేసి ♦ సమ్మదం బొదవ
నన్ని వేళల నీకు ♦ నవసరం బిచ్చి
మన్నించుటకు ఫల ♦ మా యిది యనుచు
నీతిజ్ఞులను ధర్మ ♦ నిర్మలమతుల
భూతలపతి చూచి ♦ బుద్ధి మీ రితని

కర్మంబునకు గతి ◆ గావింపుఁ డనిన
ధర్మశాస్త్రముఁ జూచి ◆ ధరణీశు కసిరి
మొదల వీనికిఁ గల ◆ మొల్ల మంతయును
వదలక కొనిపోయి ◆ వడి నడురేయి
విఱిచి కట్టుక పోయి ◆ విపినంబులోన
నఱకఁ బంపుము చర ◆ ణములఁ జేతులను
అనిన మీ రటు సేయుఁ ◆ డని తలవరులఁ
గనుఁగొని సెల విచ్చి ◆ కాంతఁ గూపమున
నూకించి పిదపఁ దా ◆ నును గొల్వు విడిచె
నాకమలాప్తుండు ◆ నపరాబ్ధిఁ గ్రుంకె
నత్తఱిఁ దలవరు ◆ లామంత్రిముఖ్యు
నొత్తిబంధించి మ ◆ హోగ్రతం బొంది
తనయులు నాలును ◆ దల్లి బంధువులు
జనులును ఘనశోక ◆ జలధిలో మునుఁగ
నాపూతవర్తను ◆ నపరాధహీను
వాపోవ నాఘోర ◆ వనభూమిలోనఁ
గడఁగి చేతులుఁ గాళ్లు ◆ గనెలుగాఁ గోసి
విడిచిన నడలుచు ◆ విశ్వేశ! గిరిజ!
నగరాజ కోదండ! ◆ నన్న కారణము
పగగొని కృపమాలి ◆ పట్టి కోయింప
నీ కపటోపాయ ◆ మెవ్వఁడు వన్నె
[1]నాకుటిలాత్ము న ◆ ట్టడవిలో నిట్లు
గోఁతలఁబడి గోడు ◆ కుడువని మ్మనుచు
నాతీవ్రవేదనఁ ◆ బ్రాణముల్ విడిచె
నా జయంతుఁడ వీవు ◆ నానుమంతుండు
రాజమహేంద్ర భూ ◆ రమణుఁ డీరీతి
నేకాలమున నెవ్వఁ ◆ డేది గావించు
నాకాలమున వారి ◆ కటు కాక పోదు
కావునఁ దొల్లి దు ◆ ష్కర్మంబుకతన
నీవిధి పాటిల్లె ◆ నింతియె కాని
యీజన్మమందు నీ ◆ యెడఁ గల్ల లేదు
రాజనందన మేలు ◆ రాఁగల దింక

1. కులాత్మకుడు.

జేరువ నున్నది ♦ సిద్ధపదంబు
శారీరసిద్ధియు ♦ సమకూరు ననుచుఁ
జెప్పి యాయశరీరి ♦ చెచ్చెర నణఁగె
నప్పుడు తలవరు ♦ లా విధం బెల్లఁ
జొప్పడ విని రాజు ♦ సుదతిమాటలకుఁ

... ... ... ... ... ... ... ... ... ...

జెల్లఁబో పాపంబు ♦ చేసి కోయించెఁ
గల్లరిగానియీ ♦ ఘనపుణ్యు నకట
కలదె వివేకంబు ♦ కామాంధున కని
సొలయుచుం జని పురిఁ ♦ జొచ్చి యుండఁగను
జేగురుగా మేనఁ ♦ జెందిన కెంపు
ప్రోగిడి దిగ్వధూ ♦ ముఖదర్పణములఁ
దళతళమని తెల్పు ♦ దలకొన వెలచి
వలరాజు శరములు ♦ వాఁడిగా దిద్ది
యుదధికి మిన్నంద ♦ నుబ్బు గావించి
పొదలు జక్కవల గ ♦ బ్బులు దొట్రుచేసి
మరి చకోరములకు ♦ మరులు పుట్టించి

... ... ... ... ... ... ... ... ...

తోయజంబుల నేఁచి ♦ తొగల నిక్కించి
యాయిట్టి కందు మే ♦ నందు చెన్నొంద
వెలఁదిమించులకుప్ప ♦ వెన్నెల లప్ప
కలువల యొప్పు చీఁ ♦ కటి మూఁకవిప్పు
రమణుల కను మించు ♦ రసికుల పొంచు
అమృతంబు ముద్ద తి ♦ య్యంబుల లొద్ద
విరహుల బలునుంట ♦ విబుధుల పంట
సురతంబులకు నింట ♦ సొబగుల వెంట
హరు తలపువ్వు సౌ ♦ ఖ్యంబుల కొవ్వు
చిరయశోధార రా ♦ జీవాప్తు మేర
గడలిరాయని పట్టి ♦ గగనంబు ముట్టి
పొడిచెఁ జల్లనివేల్పు ♦ భువనముల్ పొగడ
నప్పుడు మత్స్యేంద్రుఁ ♦ డాకొండనుండి
యొప్పారు గుహలలో ♦ నుండి దా వెడలి
రాకుమారునియార్త ♦ రవము కర్ణముల

సోఁకిన నాలించి ♦ సోద్దెంబు నొంది
యి మ్మహాటవిలోన ♦ నీ నడురేయి
నిమ్మహి వినవచ్చె ♦ నీ యొంటియేడ్పు
కరుణ వాటిల్ల న ♦ క్కడ కేగి చూచి
తిరిగివచ్చెదఁగాక ♦ దీని కే మనుచుఁ
గుఱుచ కెంజడల లోఁ ♦ గొప్పుగా నివిరి
చిఱుకొమ్ము లలవడఁ ♦ జెరివి వెన్నెలలు
మునుముగా ననలొత్తు ♦ భూతి మైనెల్ల
నునుపుగా నలఁది నీ ♦ నులఁ గ్రొత్తమించు
దళుకొత్తు చంద్రకాం ♦ తంపుఁగామాక్షు
లలవడ నించి క ♦ ట్టాణి ముత్యములఁ
[1]బోలఁజాలెడు శంఖు ♦ పూసలమాల
మాలికగాఁ బూని ♦ మఱి సమానంబు
గాశరుద్రాక్షులు ♦ గరుడపచ్చలును
జాలఁగూర్చిన పేరు ♦ జాతిగాఁ బూని
కడునొప్పు పద్మరా ♦ గంబులడాలు
కడలొత్తు నెరిపట్టు ♦ గంత వహించి
యలఘువిచిత్ర ది ♦ వ్యౌషధమణులు
గల కక్షపాలయుఁ ♦ గరపంకజమున
లాగైన పటికంపు ♦ లాతంబు వింత
బాగుగాఁ గైకొని ♦ పచ్చవన్నియలఁ
బసను మించిన యోగ ♦ పట్టె బిగించి
మిసమిసమని జిగి ♦ మీఱెడు పొడల
నొఱపైన యొడ్డాణ ♦ మొనర బిగించి
మెఱుఁగులు గిఱికొని ♦ మెఱయు దంతముల
పొగుల రవము గొ ♦ బ్బున మ్రోయ మెట్టి
యాగిరి డిగ్గి య ♦ ల్లల్లన వచ్చి
యొడలి నెత్తుటఁ దోఁగి ♦ యొదవిన నొప్పిఁ
బుడమితో నిజముఖాం ♦ భోజంబు మోపి
పనవుచునున్న భూ ♦ పాలకుమారుఁ
గనుఁగొని వీనులఁ ♦ గరపంకజములఁ
జేరిచి గురునాథ! ♦ శివ!శివా! వీని

1. ముత్యములు పోలింపజాలు శంకుపూసల వనమాల.

మారుతసన్నిభు సుతు ♦ మారుఁ గుమారు
నీ విధంబునఁ గోయ ♦ నెంతటి తప్పు
గావించెనో చెప్పఁ ♦ గా విందమనుచుఁ
గదిసి యోవత్స! యె ♦ క్కడి వాడఁ వెంటి
విది యేల వచ్చె నీ ♦ కీ దురవస్థ
చెప్పుమా యనవుడుఁ ♦ జెవులలో నమృత
ముప్పతిల్లెడు వేడ్క ♦ నొయ్యన లేవ
ముంజేతు లూఁతగా ♦ ముఖ మెత్తి నేత్ర
కంజాతములు విచ్చి ♦ కమలాప్తతేజు
నానాథముఖ్యుని ♦ నతులప్రభావు
భూనాథసూనుండు ♦ పొడగాంచి మ్రొక్కి
తనకరదండముల్ ♦ దలమీఁదఁ జేర్చి
వినయ మేర్పడఁ బల్కె ♦ వినుమ యోతండ్రి

... ... ... ... ... ... ... ... ... ... ...

యనఘ రాజేంద్రమ ♦ హేంద్రభూపాలు
తనయుండ సారంగ ♦ ధరుఁడనువాఁడ
నని తనవృత్తాంత ♦ మంతయుఁ జెప్పి
వెకలినై నాపాలి ♦ [1]విధి ద్రిప్పుకొలుప
నొకపావురము వెంట ♦ నొంటిమై నున్న
పినతల్లి యింటికిఁ ♦ బ్రీతి నేగుటయుఁ
గనుఁగొని యాయమ్మ ♦ కామాతురమునఁ
దనుఁబట్టుటయు నీవు ♦ తల్లి వేఁ గొడుకఁ
జనునె నీకీ దుర్వి ♦ చారము మీఁద
నేమిటఁ బెడబాయు ♦ నీపాతకంబు
భూమీశుఁ డెఱిఁగినఁ ♦ బొరిగొలిపించు
వలదు పొమ్మని తన ♦ [2]వంకకురాక
తొలఁగివచ్చినఁ దన ♦ దోష మంతయును
నాకల్లగా నర ♦ నాథుతోఁ జెప్పి
యీక్రియఁ గోయించె ♦ నింతియ కాని
పరికింప నాయెడఁ ♦ బాపంబులేదు
పరమేశునాన నీ ♦ పాదంబులాన
సుతుఁ డని దయలేక ♦ సుదతిమాటలకు

1. దిట్టుకొలుప. 2. వంతునకు.

మతి దప్పి కోయించె ♦ మనుజనాయకుఁడు
సరములు దివియఁ బ్రా ♦ ణము పట్ట రాదు
పురువులు దొలువంగఁ ♦ బొరిపొరిఁ దుడువఁ
జొఁపఁ జేతులు లేవు ♦ చూడుమా మొండ్లు
భూపాలసుతుని కీ ♦ పోఁడిమి వచ్చెఁ
1దఱిసి పాదములు హ ♦ స్తంబులుఁ బట్టి
తఱుఁగు వారలఁ దన ♦ తలయును ద్రుంప
వేఁడుకోనై తి నే ♦ వెఱచుచు నిన్ను
వేఁడెద జీవంబు ♦ వెళ్లిపోఁ దనకు
మందుగల్గిన సిచ్చి ♦ మన్నించు నిన్నుఁ
జెందదు పాపంబు ♦ సిద్ధయోగీంద్ర !
అని తెల్పెంది మ ♦ హాత్మ నీపెంపు
మనమునఁ దలపోయ ♦ మఱచి యీ రీతి
నుడివితి నా తప్పు ♦ లోఁగొని నన్నుఁ
గడుఁ గృప మీఱ నీ ♦ కడగంటఁ జూచి
నాతప్పు సైరింపు ♦ నా తల్లిఁ దండ్రి
2 వైతివి నీవె నా ♦ యార్తానురక్ష
నీవెవ్వరయ్య మ ♦ న్నించి యీవేళ
నావగ పార్వ మ ♦ నంబునఁ జూచి
విచ్చేసినట్టి శ్రీవి ♦ శ్వనాథుఁడవొ
నిచ్చలుఁ బ్రియమార ♦ నీగిరిగుహలఁ
జెలఁగుచు వసియించు ♦ సిద్ధముఖ్యుఁడవొ
తలపోసి తెలియ నా ♦ తరమె నీ మహిమ
చూడుమా నీగాలి ♦ సోఁకి నామేన
నూడుగాఁ బర్వుచు ♦ నున్న యీనొప్పి
నడఁగించె నిచ్చోట ♦ నయ్య యొక్కింత
తడ వుండవేయని ♦ దైన్యంబు దోఁపఁ
బలుకు రాకొమరుని ♦ పలుకుల కాత్మ
నలయుచుఁ గదిసి మే ♦ నల్లన నిమిరి
యడలకు మన్న నీ ♦ కకట ప్రాణములు
విడువ నేమిటికిటు ♦ విను మున్ను వాలిఁ
బొంచి వేసిన దోష ♦ మున వేటువడఁగ

1. దఱింగి. 2. యాతివి

చెంచుచేఁ గృష్ణుఁడు ♦ చేసిన కర్మ
ఫల మేరి నైనఁ గు ♦ డ్వక దైవమేల
తొలఁగిపోనిచ్చు నెం ♦ దును శరీరికిని
బరువడి ననుభవిం ♦ పక పోవరాదు
సురుఁగక నొకవేళ ♦ సుఖదుఃఖములను
గావున శౌర్యంబు ♦ గలిగి శంకరుని
భవునిఁ బార్వతిపతి ♦ భక్తవత్సలునిఁ
గృత్తివాసుని సుధా ♦ కిరణకలాపుఁ
జిత్తంబులోన ను ♦ స్థిరముగా నిలిపి
పటుబుద్ధినుండు మా ♦ పదలెల్ల నణఁగు
నిటుగాన నినుఁ జెందు ♦ నిష్టసౌఖ్యములు
అని బుజ్జగించుచు ♦ నను వెంద నెత్తి
కొనిపోయి యల్లనఁ ♦ గువలయకుముద
జనితసౌరభముల ♦ చలు వగ్గలించి
తనదునీరున యిగ ♦ తాళించుచున్న
దొనఁ జేర్చి మేను ♦ నెత్తురు వ్రోవఁగడిగి
తనివివ్రా నుదకంబుఁ ♦ ద్రావించి పిదపఁ
గనుదోయిఁ దడిపి యం ♦ గములకు నుసురు
దనువున రప్పించి ♦ తగ గ్రుచ్చియెత్తి
కొనిపోయి తా నుండు ♦ గుహాలోన నునిచి
మును గ్రోలఁ జిక్కిన ♦ మొదవులపాలఁ
బరితృప్తుఁ జేసి యా ♦ పార్థివపుత్రు
కరచరణోత్పత్తి ♦ గలిగించు వెరవు
ననిచినకృప మీఱ ♦ నాథుఁ డుల్లమున
నొనరి విచారింపు ♦ చుండ నావేళ
నంతకంతకు వెలుఁగ ... ... ...లలు
వింతగాఁ జంద్రుండు ♦ వెలవెలఁబాఱెఁ
గంతులుడక్కెఁ జ ♦ క్కని చకోరములు
కంతుపూవిల్లును ♦ గవిసెన నించెఁ
దఱచుగాఁ జుక్కలు ♦ తలచూపకణఁగెఁ
దఱఁగె వెలుఁగు గృహం ♦ తరదీపములను
గలయఁ గుక్కుటకంఠ ♦ కాహళుల్ మొఱసెఁ
బులుఁగులెల్లను బోరి ♦ పోరి నెలుఁగించెఁ

బరిమళంబులు గ్రోల ♦ భ్రమయించు మధుప
గరుడంచలంబులఁ ♦ గడలెత్తి సన్న
గరువలి వీవంగ ♦ ఘనదీర్ఘికలను
దరఁగలన్ తూలికా ♦ తల్పముల్ గ్రాల
మెలఁగెఁ జల్లనిగాలి ♦ మేడలమీఁద
నిలువున నొప్పు వె ♦ న్నెలలబయళ్లఁ
దగుహంస తూలికా ♦ తల్పంబునందుఁ
జిగురాకు బోణుల ♦ జిగిమించుచున్న
యురములు దాఁకొని ♦ యొత్తి యొండొరుల
కరదండములు దల ♦ గడల నమర్చి
ధమ్మిల్ల బంధంబు ♦ తగ వీడుపడఁగఁ
దమ్మిలంబులచొక్కు ♦ తడఁబడఁ గలసి
విలసిల్లు నెరజాణ ♦ విటుల గుండియలు
ఝళుకెక్కఁ దూరుపుఁ ♦ జాయ గెంపెక్క
లాగుగాఁ దీర్చిన ♦ లత్తుక రేఖ
బాగున జిగిమించు ♦ పవడంపుఁ దీగె
జోక జేగురుపట్టె ♦ [1]సొబగునరాగి
రేకుచందమున [2]చెం ♦ ద్రికనింపుబరణి
మూఁకుడు విధమున ♦ ... ... ... ...
... ... ... ... ... ♦ మురువునరాము
గండగొడ్డలి లీలఁ ♦ గ్రమమున నాత్మ
మండలం బెసఁగఁగ ♦ మర్త్య లింద్రునకుఁ
జారువైభవలీల ♦ సమకొనఁ జేరి
కోరి పట్టిన తోఁపు ♦ గొడుగన మఱియు,
శ్రీ సొంపుమీఱ శ ♦ చీదేవి చెవిని
భాసిల్లు కెంపుల ♦ పసిఁడి య్యాకనఁగ
నలిగి యనురులపై ♦ [3]నదిమిపట్టియును
జలశాయి వేసిన ♦ చక్రమో యనఁగ
మలహారు కుడికన్ను ♦ మహిమలచెన్ను
కలువలపెంపు జ ♦ క్కవలకు సొంపు
వ్రతముల చేవ కై ♦ వల్యంబు త్రోవ
క్రతువులయొప్పు చీ ♦ కటిమూఁకవిప్పు

1. సొబగునపరంజి 2. చంద్రంపుబరణి. 3. మీఁదలిమినట్టియును.

తమ్ములపెచ్చు నె ♦ త్తమ్ములమెచ్చు
తమ్మివిభుఁడు పూర్వ ♦ ధర మెక్కి నంత
రాజమహేంద్ర ధ ♦ రాత లేశ్వరుఁడు
భూజననుతుఁడైన ♦ పుత్రు నారీతిఁ
దప్పు శోధింపక ♦ దండింపఁ బంపి
రెప్పఁ బొందించి ని ♦ ద్రింపఁ జొప్పడక
యూరక నిట్టూర్పు ♦ లొదవఁ దల్పమున
నారాటమున వేఁగు ♦ నంతకుఁ బొరలి
వెలయ మేల్కొనివచ్చు ♦ విధమున వచ్చి
వలను మీఱఁగ రేపు ♦ వరుసగ సల్పు
వలయు కృత్యము నొక ♦ వగఁగాను సలిపి
కొలువున కేతెంచి ♦ కొండ పైఁబడిన
పరువడి నేదియుఁ ♦ బలుకక యున్న
సరగున నగరిర ♦ క్షకు లేగుదెంచి
తోరంపు మణుల దీ ♦ ప్తులు సందడింప
సారంగధరుని భూ ♦ షణములు తెచ్చి
ముందట నిడి పాద ♦ ములమీఁద వ్రాలి
యందంద యేడ్చుచు ♦ నాకాశవాణి
పలవించు రత్నాంగి ♦ పట్టి నూరార్చి
పలికిన యాకాశ ♦ పద్ధతిం జెప్ప
విని విస్మయంబున ♦ వెఱఁగు చిత్తమున

... ... ... ... ... ... ... ... ... ...

తట్టుముట్టాడంగఁ ♦ దనమంత్రివరులఁ
జుట్టంబులను మహీ ♦ సురులను దొరలఁ
దనవెంటఁ గొంచు నం ♦ తఃపురంబునకుఁ
జనుదెంచి యాపాప ♦ జాతి రప్పించి
భూమీశ్వరుఁడు దీని ♦ బుద్ధి భేదింప
సామవాక్యంబులం ♦ జన దని పెలుచ
నదలించి కాదు లే ♦ దనుచు నీకల్ల
పొదలిపుచ్చగ నింకఁ ♦ బోలదు నీకు
నాకాశవాణి నీ ♦ యటమటం బెల్ల
దాఁకొని చెప్పంగఁ ♦ దలవరుల్ దెలియ
విని వచ్చి కొలువెల్ల ♦ విస్మయం బందఁ

దనకుఁ జెప్పిరి చెప్పు ♦ తథ్య మింకన్న
నొక్కక న్రుక్కక ♦ నుసలక భీతి
దక్కక తన దిట్ట ♦ తనము దీపింప
బలికెఁ జిత్రాంగి తాఁ ♦ బన్నినమాయ
తెలియ నీరాత్రి ♦ ... ... ... ... ...
... ... ... ... ...ర ♦ త్నాంగి దేవియును
దలవరులకు నెల్లఁ ♦ దగులంచ మిచ్చి
తనతనూభవు బారి ♦ తలఁగంగఁ జేసె
నని ప్రియుం గనుఁబ్రామి ♦ యాకాశవాణి
నొకటి గల్పించి దు ♦ రుక్తులు గొన్ని
ప్రకటించి తనుఁ జంపఁ ♦ బన్నినయట్టి
నాటకం బనుట మా ♦ నవనాథ నీకుఁ
దేట తెల్లంబు సం ♦ దేహంబు లేదు
కాకున్న రాత్రి యీ ♦ గతిఁ బల్కనట్టి
యాకాశవాణి యెం ♦ దరిగె నేఁ డనుచు
ధాత్రీశుతో నెదుర్ ♦ తాటించి నిలిచి
చిత్రాంగి పలుకునా ♦ చిత్రంబులోన
నాకాశవాణి యి ♦ ట్లనియె నరేంద్ర
నీకుమారుని రూప ♦ నిర్జితకంతు
నతిమోహమున ఱెప్ప ♦ లార్పక చూచి
బతిమాలి చిత్రాంగి ♦ భావసంభవుఁడు
గడు వాఁడిచిగురాకుఁ ♦ గత్తిచేఁ దాల్మి
గడిబాలు?గాపింపఁ ♦ గ్రమ్మఱ రతికిఁ
జిత్తంబు లోపలఁ ♦ జీకాకుపఱచు
తత్తరంబునఁ బట్టఁ ♦ దమకించుటయును
రతిబోణి నీవు మా ♦ రత్నాంగి మాఱు
మతిదప్పి యిట్లభి ♦ మానంబు విడిచి
పాపంబు[1]గట్టుక ♦ పైఁబడఁ జాలుఁ
బోపొమ్మనుచుఁ ద్రోచి ♦ పోయిన నలిగి
కొనగోళ్లతోఁ జను ♦ గుబ్బలు వ్రచ్చి
కొని నీకు గణఁకనె ♦ క్కొనఁ గుమారకుని
చేతగాఁ జూపి చే ♦ సిన బూమె లెల్ల

---

1. పాపంబుగట్టక.

నీ తలంపునఁ జాల ♦ నిజముగ నమ్మి
కృపమాలి పగవాని ♦ క్రియఁ దప్పుచేసి
యపరాధహీను ర ♦ త్నాంగి తనూజు
విమలభూషణు నీతి ♦ విమలచారిత్రు
వినుత గుణాధారు ♦ వీతకళంకుఁ
బట్టి కోయించి యీ ♦ పాపంబు వెంటఁ
గట్టుకొంటివి పల్కఁ ♦ గాదు నీతోడ
నని యూరకుండిన ♦ నధిపుఁ డుల్లమున
మునుఁగఁ గప్పిన శోక ♦ మున మూర్ఛనొంది
తెలిసి గొబ్బున నుప్ప ♦ తిల్లెడు బాష్ప
జలములు కన్నుల ♦ జరజరఁదొరుఁగ
నాపాపజాతి చి ♦ త్రాంగి వీక్షించి
కోపాగ్ని మది దరి ♦ కొనఁగ నిట్లనియె
నినుఁ బట్టి నాపట్టి ♦ నిర్మలచరితు
వనధిగంభీరుని ♦ వంశవిస్తారుఁ
గులనగధీరుని ♦ గురుభక్తినిరతు
నలఘుతేజోధనుఁ ♦ డగు భాగ్యవంతుఁ
బరమేశువరమునఁ ♦ బడసినయట్టి
పురుషరత్నముఁ దగఁ ♦ బోనాడుకొంటి
నాలిమాటలు చెవి ♦ నాలించి జగతి
నాలిలఁగోయించె ♦ ననుచు భూజనులు
తనుఁ బ్రువ్వఁ దిట్టరే ♦ ధరణీశవరులు
... ... ... ... ... ... ... ...
పాపంగ రానట్టి ♦ పాపంబు దన్నుఁ
బ్రాపించె నారక ♦ పంకానఁ గూలఁ
బాలైతి నని పల్కఁ ♦ పార్థివేంద్రునకుఁ
బోలుపొందుగ మదిఁ ♦ బొంక నోరార్ప
నే యుపాయములేక ♦ నిలఁ గాలివ్రేల
వ్రాయుచుండిన నెఱ ♦ వాది చిత్రాంగిఁ
బాతాళవివరంబు ♦ పగిది నెంతయును
లోఁతు మీఱిన నూతి ♦ లోనఁ ద్రోయించి
నిగుడ శోకాగ్నులు ♦ నిండుమనమున
జగతిపైఁ బొరలుచు ♦ సారంగధరుని

తెలివియు రూపంబుఁ ♦ దేజంబు గుణముఁ
బలుమాఱు పేర్కొని ♦ పలవింపుచున్న
క్షితినాథునకు మతి ♦ జితసురమంత్రి
మతిమంతుఁ డనుమంత్రి ♦ మఱియు ని ట్లనియె
మనుజేశ యిట్లుండ ♦ మానంబుఁ దొఱఁగి
చనునె నీ వీగతి ♦ సంతాప మొందఁ
బాయక చేసిన ♦ పనికి రోదనము
సేయుట గతజల ♦ సేతుబంధనము
నీకు లోకములోన ♦ నింద రావలసి
చేకొనవైతివి ♦ చెప్పినబుద్ధి
పరమేశువరమునఁ ♦ బడసినయట్టి
పరమపుణ్యుం డగు ♦ భక్తవత్సలుఁడు
ధరణీశసారంగ ♦ ధరుఁ డేల హానిఁ
బొరయు శుభంబులు ♦ వొందు నయ్యనఘు
ననవుండు భూపాలుఁ ♦ డా మతిమంతుఁ
గనుఁగొని నీ వన్ని ♦ గతులఁ గార్యంబు
పుట్టఁ జెప్పఁగఁ బాప ♦ మును బోల్పనైతిఁ
బట్టి నూరక వెసఁ ♦ బట్టి కోయించి
తింక నా నేరమి ♦ కింకనిక్షింకు
లింక నేటికిఁ బర ♦ మేశ్వరుకృపను
జావకుండినఁ జాలు ♦ సారంగధరుని
వేవేగఁ గొనివచ్చి ♦ వెజ్జులఁ బెట్టి
ముదమార నిచ్చలు ♦ మోళ్లు గాపించి
బ్రదికించుకొని వానిఁ ♦ బట్టంబుగట్టి
నెట్టన నేగుదు ♦ నేఁ దపంబునకు

... ... ... ... ... ... ... ...

ననుచు భూవిభుఁడు ర ♦ త్నాంగియుఁ దాను
దనబంధుజనులతోఁ ♦ దడయక కదలి
నగరరక్షకులు ముం ♦ దరఁ ద్రోవఁ జూపఁ
బొగులుచుఁ దానటు ♦ వోయి కట్టెదుర
దళముగా నెత్తుటఁ ♦ దడిసిన వధ్య
శిలమీఁదఁ ద్రెంచివే ♦ సి మునున్నయట్టి
పడియున్న పదములుఁ ♦ బాణిపద్మములుఁ

బొడగాంచి నందనుఁ ♦ బొడగానలేక
కడుపు భగ్గల్లనఁ ♦ గడఁగు శోకాగ్ని
నడలుచు హా పుత్త్ర ♦ హా పుత్త్ర యనుచు
నామహీశుఁడును ర ♦ త్నాంగిదేవియును
భూమిపైఁ బడి మూర్ఛఁ ♦ బొంది యొక్కింత
తడవుకుఁ దెలిసి సుం ♦ దరియును దాను
నడుగులు తడఁబడ ♦ నశ్రులు రాల
నాపొంత పొదరిండ్ల ♦ నచ్చటితరుల
నేపార గిరులను ♦ నెలమిఁ గొలఁకులఁ
బొదల నెలుంగెత్తి ♦ పుత్త్రునిఁ జీరి
వెదకుచు నోలతా ♦ బృందంబులార !
కరులార ! గిరులార ! ♦ ఖగపంక్తులార !
తరులార ! హరులార ! ♦ తాపసులార !
కానరే మాపుత్త్రుఁ ♦ గమలాప్తతేజుఁ
గానరే మాపట్టిఁ ♦ గాంతామనోజుఁ
గానరే మాసుతుఁ ♦ గల్మషదూరుఁ
గానరే మాసూనుఁ ♦ గనకాద్రిధీరు
ననియని విభ్రాంతు ♦ లై నోళ్లు నొవ్వఁ
దనువులు చెమరింపఁ ♦ దనరు వారలకు
[1]గుటిపట్టు లెగయంగఁ ♦ గుత్తుక లెండ
మరలుచుఁ గ్రుమ్మరి ♦ మగువయుఁ దాను
జనుదెంచి యాకర ♦ చరణఖండములు
తనయురంబునఁ జేర్చి ♦ ధరణీశ్వరుండు
వివిధభంగులఁ బ్రలా ♦ పించుచు నుండె
అవి దాను గైకొని ♦ యారాజుదేవి
మక్కువ నెక్కొన ♦ మాటిమాటికిని
గ్రక్కున నక్కున ♦ గదియించుకొనుచుఁ
గొడుకుఁ జిట్టాడింపఁ ♦ గోరి నిన్నెలమి
నడుగిడు మనెడి నీ ♦ యడుగు లివయ్య
తటుకున రమ్మన్న నా ♦ తండ్రి నీ వనుచుఁ
జిటికెలు వెట్టు నీ ♦ చేతు లివయ్య
ఒత్తి నా చన్నిచ్చి ♦ యోమినమేని

1. గురుపెట్టు.

నెత్తురా యీ క్రొత్త ♦ నెత్తు రోయన్న
కావి మించినపుష్ప ♦ తైలంబు లంటు
నీ వెంట్రుకలు నేఁడు ♦ నేలపైఁ గలసెఁ
బేదకై నను బుట్టి ♦ పెక్కేండ్లు మనక
మేదినీశునకు జ ♦ న్మించి ప్రాయమున
మహితసామ్రాజ్య సం ♦ దలకుఁ బాసి
గహనంబులోన నీ ♦ గతిఁ జావవలసె
మునుపు నిక్కముఁ జెప్ప ♦ ముడిఁగి తా [1]నుండి
వెనుకఁ దా నశరీరి ♦ వినువీథినుండి
పలుకుకండిన నేమి ♦ పలికిన నేమి
చలమున నినుఁ గోసి ♦ చంపినమీఁదఁ
బలుకుపంతము చెల్లు ♦ బడిగఁ జిత్రాంగి
కులభూషణుని నిన్నుఁ ♦ గోసివేయించెఁ
జావకుండిన నేమి ♦ చచ్చిన నేమి
వావిరి తన కూర్మి ♦ వనితమాటలకుఁ
దఱిఁగించినట్టి నీ ♦ తండ్రి నీవెంటఁ
దఱిమి వచ్చుట యని ♦ దాఁగితో కాక
కడిమి వాల్మెకములు ♦ గఱచి యొండెడకు
వడిఁ గొనిపోయెనో ♦ వనభూమిలోనఁ
గడుభయంకరలీలఁ ♦ గ్రాలుభూతములు
మిడుకకుండగఁ బట్టి ♦ మ్రింగెనో కాక
తక్కక పనిఁ దీర్చి ♦ తలవరుల్ నిన్ను
నొక్కని డించి పో ♦ వుటయు భీతిల్లి
వాపోవఁ గరుణించి ♦ వచ్చి ని న్నెలమిఁ
జేపట్టి బ్రతుకఁ బో ♦ షించెద ననుచు
ఘనపుణ్యుఁ డెవ్వఁడు ♦ గైకొని చనెనో
తనయ ని న్నెటువలెఁ ♦ దడయక మఱతు
నీయొప్పు నీరూపు ♦ నీ విలాసంబు
నీ యొప్పు నీచొప్పు ♦ నీరాజసంబు
నీదునెయ్యంబును ♦ నీ వినయంబు
నీదుచారిత్రంబు ♦ నెటువలె మఱతు
ననుచు రత్నాంగి బి ♦ ట్టడల భూవిభుఁడు

---

1. కొండొ.

వినువారి కేడ్పురా ♦ విలపింపఁ దొడఁగె
నేమని పుత్త్రిక ♦ యేడ్తురా పాప
మే మని తలపోతు ♦ నెక్కడఁ బోయి
తే మని నను డాఱి ♦ తెం దున్నవాఁడ
వే మాడ్కి నిటువత్తు ♦ వెన్నఁడు చూతు
నా మహాదేవుని ♦ నమృతాంశుధరుని
రామావిలాసాభి ♦ రామవామాంగు
సేవించి శ్రీవిల ♦ సిల్లఁ గన్నట్టి
దేవతాసము నన్నుఁ ♦ దెలివి పోకాడి
నిందించి మతిమంతు ♦ నీతిమార్గంబు
పొందునఁ బోక దుర్ ♦ బుద్ధిని నట్టి
కొఱగామి చేసి లో ♦ కులు నవ్వనైనఁ
గొఱవి గడ్పన నుంచు ♦ కొనఁగఁ బాలైతిఁ
దప్పును నొప్పును ♦ దరువాతఁ దెలిసి
చెప్పెద మని యొక్క ♦ చెఱ నుంచనైతిఁ
బట్టి కట్టింపక ♦ పారిపో బెదరు
పుట్టించుగతిఁ దల ♦ పోయలేనైతిఁ
బాదు చాలక వేగ ♦ పడి పనిఁ దీర్ప
నా దురాత్ముని జెందు ♦ నాపద లన్న
నీతివాక్యము మది ♦ నిలుపలేనైతి
నాతాల్మి తెగటాఱె ♦ నా తెల్వియణఁగె
నిందును నందు న ♦ నేక సౌఖ్యములు
పొందించునుతు లెందుఁ ♦ బుట్టరుగాక
జగమున నిమిషార్థ ♦ సౌఖ్యంబు లొసఁగు
మగువ లెందుఁ గలరు ♦ మదిఁ దలపోయ
నని విచారింప లే ♦ నైతి నా కింకఁ
జనునె ముందటఁ గూడు ♦ చవి యని కుడువ
నీరజహిత తేజ ♦ నీవు లేనట్టి
యీ రాజ్య మేటికి ♦ నీతను నేల
విడుతుఁ బ్రాణము లని ♦ వేగ్రైనగుండు
మెడఁ గట్టుకొనిలోఁతు ♦ మీఱిన నదికి
మకరభోజనముగా ♦ మను జేశుఁ డరుగ
నకలంకగతిఁ బల్కె ♦ నాకాశవాణి

ఓహో నరేంద్ర నీ ♦ కుచితమే యిట్టి
సాహసం బొనరింపఁ ♦ జంద్రశేఖరుని
నందనుఁ డగు మీన ♦ నాథునియొద్దఁ
బొందొంద నిపుడు మీ ♦ పుత్త్రుఁ డున్నాఁడు
చిరతరంబుగ దేహ ♦ సిద్ధియు మున్న
కరచరణోత్పత్తి ♦ గలుగు నాతనికిఁ
బరితాప ముడిఁగి నీ ♦ పట్టణంబునకు
నరుగు భూవర యన్న ♦ నందఱు వినఁగఁ
బలికిన శోకంబు ♦ పాసి రారాజ
తిలకంబు రత్నాంగి ♦ దేవియు నంత
వారుఁ బురమునకు ♦ వచ్చి రావిభుఁడు
కోరి నగరమేలు ♦ కొనుచుండె నంత
నట మీననాథుండు ♦ నా కుమారకునిఁ
బటువుగా నొకమంచె ♦ పైఁదగ నుంచి
గోపాలకుఁడు భక్తిఁ ♦ గొనియిచ్చుచున్న
యాపాలు పోయుచు ♦ నతని కధ్యాత్మ
విద్యోపదేశంబు ♦ వెలయఁ గావింప
నుద్యుక్తుఁ డౌచు రా ♦ జోన్నతసుతుని
నను వొంద సిద్ధాస ♦ నాసీనుఁ జేసి
యనుతుర్యయోగంబు ♦ లం దంగములును
నందలి దేవత ♦ లాగణంబులును
బొంద నాస్పర్శముల్ ♦ పొసఁగ నెర్గింప
నాగురునాథు వా ♦ క్యములఁ జిత్తమున
బాగుగా నిలిపి యా ♦ పగిదిఁ బ్రవీణుఁ
డై యోగసౌఖ్యంబు ♦ లందుచు నుండె
నాయోగిముఖ్యుండు ♦ నట్లు యుండఁగను
గొనకొని యాలీలఁ ♦ గొంతకాలంబు
పనిచిన మంచెపై ♦ పట్టి సారమున
యోగసమాధిఁ దా ♦ నొయ్యనఁ దెలిసి
వేగంబె ధారుణీ ♦ విభుతనూజునకుఁ
గరచరణోత్పత్తిఁ ♦ గలిగింపఁ జేయ
స్థిరముగా నూర్ధ్వదృ ♦ ష్టియు నిలిపింపఁ
జక్కఁగా నిలిచినఁ ♦ జయ్యన మీఁద

నొక్కఁగుం డగయంగ ♦ నువ్వన వైచి
యదియె చూడుము నీవు ♦ నందలిచూపు
వదలిన శిరముపై ♦ వడిఁబడు ననుడు
నాచూపు మరలింప ♦ నాత్మలో వెఱచి
రాచూలి యోగమా ♦ ర్గమున నుండఁగను
బదపడి యాతని ♦ భాగ్యంబుకతన
ముదమార నాలుగు ♦ మొండ్లులయందుఁ
గరపదంబులయందుఁ ♦ గనుపించు మొలక
లలరిక్రొమ్మొన్నులు ♦ నల్లనే వచ్చి
లలితాంఘ్రికరయుగ ♦ ళంబుల వ్రేళ్లఁ
బరగగోళ్లను రెంటఁ ♦ బని విస్తరించి
నాఁడునాఁటికిఁ జాల ♦ నయమెక్కి వచ్చు
పోఁడిమి కానాథ ♦ ముఖ్యుఁ డుల్లమున
ముద మంది యతనికి ♦ ముక్కంటికరుణఁ
బదకరాంబుజము లు ♦ ద్భవమంది మించి
కడిఁదిమైఁ దొల్లిటి ♦ కంటెను మించి
యొడికమై వ్యవహార ♦ యోగ్యమై యుండఁ
జేయుదు నని మీఁది ♦ శిలఁ బాయఁ దీసి
కాయజారాతికిఁ ♦ గడుభక్తి మ్రొక్కి
యాతని నిలమీఁద ♦ నల్లన దించి
చేతులు చంకలఁ ♦ జెలువొంద గ్రుచ్చి
పట్టి మెల్లనె యెత్తి ♦ పాదము లుర్వి
మెట్టింప ధైర్యంబు ♦ మిగుల రానుతుఁడు
లాగుగా నూఁది మె ♦ ల్లనె నడుపాడ
నాగతిఁ బూన హ ♦ స్తాంబుజంబునకుఁ
దనచేతి దండ మూఁ ♦ తగ నిచ్చి నడువఁ
బనుపుచు నిజగుహా ♦ భవనంబులోనఁ
బనుపడ నడిపించి ♦ పదపడి వెడలి
చని కొంతదవ్వుదాఁ ♦ జరియింపఁజేసి
కరుణించి యతనికిఁ ♦ గలసిద్ధు లెల్ల
నరుదుగా నొసఁగి కృ ♦ తార్థునిఁ జేసె
నయమెక్కి మొండ్లను ♦ నాల్గింటియందు
నయముగ రంగవ ♦ ర్ణంబులై మొలచెఁ

గరములుఁ బదములుఁ ♦ గమనీయలీల
నెరుపులై[1] యున్నజా ♦ డెఱిఁగి యాతనికి
నరుదార చౌరంగి ♦ యనునామ మొసఁగి
మరి వాని కిట్లనె ♦ మత్స్యేంద్రుఁ డెలమిఁ
దనయ నేమాల్యవం ♦ తంబున కిఁకఁ
జనియెద నామహా ♦ శైలంబునందు
దీపించు నతిచిత్ర ♦ దివ్యౌషధములు
చేపడు మాకుఁ జె ♦ చ్చెరఁ నింక వినుము
గురుభక్తి నిరతుండు ♦ గోపాలుఁ డతని
వెరవార శిష్యుఁ గా ♦ వింపు చిత్తమునఁ
దలపోసి నీకు ని ♦ త్యంబునుం బాలు
వలె నెడచేయక ♦ వలసి యిన్నాళ్లు
పాలు నిచ్చలుఁ బోసి ♦ పాటించె నింత
కాలంబు మనల న ♦ క్కఱ నెక్కొనంగ
యోగిత్వ మతనికి ♦ నొనరింపవలయు
నాగుణోన్నతునకు ♦ నాలస్య ముడిఁగి
నిడివిగా నుండక ♦ నేమించినట్ల
కడులెస్సగా నుండు ♦ గతియయ్యె నేని
యిమ్ము నీయుపదేశ ♦ మెలయ నాతనికి
సమ్మదం బొదవ మా ♦ శాసనంబునను
అనుచుండఁ జనుదెంచి ♦ యావులపాలు
గొనుచు నచ్చోటికి ♦ గోపాలకుండు
వచ్చి దుగ్ధము లిచ్చి ♦ వరుస సద్భక్తి
చెచ్చెర భక్తిని ♦ ల్చిన వానిమీఁదఁ
గరుణామృతము నిండ ♦ కడకంటిచూపు
పరగించి పలికె నా ♦ పరమయోగీంద్రుఁ
డామహితాత్ముపెం ♦ పంద నౌషధము
లామాల్యవంతంబు ♦ నందు సిద్ధించుఁ
గాన మా కచటికిఁ ♦ గదలంగవలయు
మానక నీ వింక ♦ మాకిట తెచ్చు
పాలు నిచ్చలుఁ బోసి ♦ పరితృప్తిఁ జేసి
మేలుగా సవరింపు ♦ మీ మమ్ముఁ బోలి

1. యున్న చౌరంగి.

యనుచుఁ జౌరంగిని ♦ నప్పనసేసి
మనమార మేము గ్ర ♦ మ్మఱ వచ్చినీకు
వినుత యోగాభ్యాస ♦ విధమెల్లఁ దెలిపి
తనుసిద్ధియును నిచ్చి ♦ ధన్యుఁ జేసెదము
మసలక చనుదేర ♦ మా కబ్బకున్న
నెసఁగ నీ కుపదేశ ♦ మిచ్చుఁ జౌరంగి
సేవింపు మితని ను ♦ స్థిరభక్తి ననుచు
వేవేగఁ బళుపాలు ♦ వీడ్కొల్పి యంత

... ... ... ... ... ... ... ... ... ...

ఘాలుచులాతపుఁగోలఁ ♦ బుటికయుం బూని
తలఁపునెత్తము లోనఁ ♦ దరుణేందుమౌళి
నిలిపి మ్రొక్కుచు గుహా ♦ నిలయంబు వెడలి
చని పురంబులు నూళ్లు ♦ శబరులయిండ్లు
వనములు నదులును ♦ వరశైలములును
బాలుచు తీర్థములును ♦ బుణ్యాశ్రమములు
నెలమితోఁ జూచుచు ♦ నేగి ముందటను
గనియె మత్స్యేంద్రుండు ♦ ఘనరత్నశృంగ
జనితవజ్రాళీల ♦ సద్దిగంతరముఁ
గమనీయకందర్ప ♦ కన్యకాకేళి
సముచిత నిర్మల ♦ చంద్రకాంతమును
ఘనదంతిహతిసింహ ♦ ఖరనఖోత్పాత
వినుతముక్తావళీ ♦ విశదదంతమును
అమితశాఖాసృగ ♦ వ్యాధూతవృక్ష
సుమహితశిఖర వి ♦ శ్రుతలతాంతమును
సన్ముఖకిన్నర ♦ జన దార రచిత
మన్మథోదంతంబు ♦ మాల్యవంతంబు
కని డాయఁ జని కౌతు ♦ కంబు చిత్తమున
నెనయంగ నన్నగ ♦ మెక్కుచో నందు
మును దపమున్న స ♦ న్మునులు మోదంబు
మనమునఁ బెనఁగొన ♦ మనసిజాంతకుని
నందనుండగు మీన ♦ నాథుండు వచ్చె
నిందుల కాయోగి ♦ కెదురుగా నేగి
పొడగందు మనుచు గుం ♦ పులుగూడి వచ్చి

తడయక దర్శించి ♦ తగ సన్నుతించి
ముకుళితహస్తులై ♦ ముందట నున్న
సకలమునీంద్రులఁ ♦ జల్లఁగాఁ జూచి
పొందొందఁ గాఁగిటఁ ♦ బొందించి వారి
నందఱఁ గుశలంబు ♦ లడిగి యాశైల
మెలమి వారును దాను ♦ నెక్కి యా మీఁద
నెలయు హోమాగ్నులు ♦ వేదనాదములు
పరపుగాఁ దీర్చిన ♦ పర్ణశాలలును
సరసకిన్నరవధూ ♦ చతురగానములు
కలకంఠ శారికా ♦ కల పిక కీర
కలకలంబులు గల్గి ♦ కాయలఁబువుల
బాగుగాఁ బరిపక్వ ♦ ఫలములచేత
పీఁగు వృక్షంబులు ♦ విలసిల్లుచున్న
వనముల నభినవ ♦ వనజమనోజ్ఞ
వనజాకరంబులు ♦ పరుసగఁ గనుచు
వినతులై తాపసుల్ ♦ వెలయంగఁ దెచ్చి
తన కిచ్చునర్ఘ్య పా ♦ ద్యములు గైకొనుచు
నాయాయితావుల ♦ నతిభక్తిఁ దనకుఁ
బోయు దుగ్ధాహార ♦ ములఁ దృప్తుఁడగుచు
వారి వీడ్కొని చని ♦ వలసిన మందు
లారఁ గైకొని యమ్మ ♦ హాద్రిపై నొక్క
గుహ నివాసముచేసి ♦ కొని వసియించి
మహితయోగానంద ♦ మగ్నుఁడై యుండె.
నంతలో నచ్చట ♦ నా చవురంగి
సంతసంబున నిజ ♦ చరణహస్తములు
ఒడికమై వ్యవహార ♦ యోగ్యంబు లైనఁ
దడయక గుహ వెల్లి ♦ తత్సమీపమునఁ
దెరువరుల్ వచ్చెడి ♦ తెరువున నొక్క
పరవైన ఱాతిపైఁ ♦ బరగఁ గూర్చున్న
తఱి నొక్క వైశ్యుఁడు ♦ త్తముఁడు మిర్యముల
పెటికలు త్రోవగాఁ ♦ బెక్కుగొంపోవఁ
గని యివి యేటి వె ♦ క్కడి కేఁగుచున్న
వనుచుఁ జౌరంగి త ♦ న్నడిగిన వాఁడు

సుంకరియనుభీతి ♦ స్రుక్కి నేర్పనను
బొంకి తప్పించుక ♦ పోద మటంచు
నవి జొన్న లనుటయు ♦ నట్లుగా నాత్మఁ
దవిలి తలంపఁ జి ♦ త్రముగ నా పెఱిక
లందలి మిరియంబు ♦ లవి జొన్నలైనఁ
బొందుగాఁ జని యొక్క ♦ పురమును జొచ్చి
వచ్చి యా మాటలు ♦ వడి విడ్చి చూచి
యచ్చెరువడి బొంకు ♦ నాత్మ నూహించి
యూఱక పుణ్యుని ♦ నొగి సుంక రనుచు
మొఱగి పల్కిన మాకు ♦ మోసంబుకతన
నీచేటు పుట్టెను ♦ నింక నీ పెఱిక
లాచక్కటికి గొంచు ♦ నరిగి యాఘనుని
దగఁ గాంచియాతప్పు ♦ దయ మీఱఁ గావ
దిగదిగ నొగిని ప్రా ♦ ర్థించెద ననుచుఁ
పెఱిక లెత్తించి యా ♦ బేహారి చనిన
మఱియుఁ జౌరంగియు ♦ మఱి యివి యేటి
వనిన వాఁడును మిరి ♦ యమ్ముల పెఱిక
లని నిజమాడిన ♦ నాసిద్ధముఖ్యుఁ
డప్పుడు తనమది ♦ నట్లుగాఁ దలఁపఁ
జెప్ప నచ్చెరువుగాఁ ♦ జెచ్చెరఁ జొన్న
లన్నియు మిరియంబు ♦ లై తొల్లియట్ల
యున్న వర్తకులును ♦ నొగిఁ దమలోనఁ
పెఱికలమాటలు ♦ పెడవైచి చూచి
వెఱ గంది వచ్చి యా ♦ విమలాత్మునకును
ముదమునఁ జాఁగిలి ♦ మ్రొక్కి నీవాక్య
మది దేవతావాక్య ♦ మనుచు నత్తెఱఁగు
వివరంబుగాఁ జెప్పి ♦ వీడ్కొని చనిన
సవరనై వాక్సిద్ధి ♦ చౌరంగి తనకుఁ
గల్గుట యెఱిఁగి త ♦ క్కటిసిద్ధులెల్లఁ
గలిగె నటంచుఁ దా ♦ క్షత్రియుం డగుచుఁ
జేసినపంతముఁ ♦ జెఱచి గర్వమున
నా సమీపంబున ♦ నరుదుగా నిత్య
తీపుమించినపాలఁ ♦ దృప్తునిఁ జేసి

చేపట్టి తన్నుఁ బో ♦ షించినయట్టి
గోపాలకునిఁ దన ♦ గురునివాక్యమును
ద్రోపునూకుడుఁ జేసి ♦ తొల్లి మత్స్యేంద్రుఁ
డరిగినత్రోవఁ దా ♦ నద్రులు నదులుఁ
బురములు దేశముల్ ♦ పుణ్యతీర్థములుఁ
జూచుచుఁ[1] బోవనా ♦ నుద్దెఱుంగమిని
డాచేత దుగ్ధభాం ♦ డంబు ధరించి
గోపాలకుఁడు వచ్చి ♦ గుహావాత నిలిచి
యాపాలకుండ గు ♦ హాంతరమ్మునకుఁ
జూపినఁ దొల్లిటి ♦ జాడఁ గైకొంట
దోఁపకయున్న నం ♦ దుకుఁ జనఁ జొచ్చి
యాఁదటఁ జౌరంగి ♦ నరసి లేకున్న
వేదనఁ బొందుచు ♦ వెలికి నేతెంచి
నాగుహ కవ్వల ♦ నాగుండ్లమీఁద
లాఁగలఁ బడెలఁ బ ♦ ల్లముల లోయలను
గలయంగ వెతకుచుఁ ♦ గడు నెలుఁగెత్తి
పలుమాఱుఁ బిలుచుచుఁ ♦ బర్వినవగలఁ
దనలోన నిట్లని ♦ తలపోయఁ దొడఁగెఁ
గొనకొని ననుఁ బిల్చి ♦ గురుఁ డొప్పగించి
చనినది మొదలు ని ♦ చ్చలు దుగ్ధములను
మునుపటివలెఁ దెచ్చి ♦ ముదమున నొసఁగఁ
గైకొన కిప్పు డె ♦ క్కడి కేగ నొక్కొ
పైకొని మృగములు ♦ పట్టిప్రాణములు
గొనియెనో కొనిపోయి ♦ క్రూరదానవులు
దునుమభూతంబులు ♦ తోడిఁబడఁ దినెనో
తెరువు దప్పెనో పెక్కు ♦ దిక్కుల నిట్లు
పరికించి చూచి యే ♦ పట్టున నైనఁ
జౌరంగి గాన నీ ♦ చంద మెట్టిదియొ
ధారుణి తోయంబు ♦ దహనవాయువులు
దివియును జంద్రుండు ♦ దిననాయకుండు
శివుఁడు వాగ్ధవుఁడు రా ♦ జీవలోచనుఁడు
సాక్షిగా గురు వని ♦ చౌరంగిఁ గొలుతు

---

1. వానిదా.

దఱుత నిన్నో కా ♦ తలఁ చెద ననుచు
నోదవు శోకము నిల్ప ♦ నోపక మఱియు
[1]నదవదపడుచు ని ♦ ట్లనియెఁ జౌరంగి
మఱువక గురునాథు ♦ నూఱుగా నిన్ను
నఱలేక తలఁపుదు ♦ ననవరతంబు
లేదు నాయెడఁ దప్పు ♦ లేశమాత్రంబు
మోదంబు మీఱ నే ♦ మును చేసినట్టి
పొరపేమి యని చిన్నఁ ♦ బోయిన మోముఁ
దొరఁగు బాష్పములుపైఁ ♦ దొరఁగ గోపకుఁడు
విసిఁగి చౌరంగిని ♦ వెదకుట మాని
మసలక చనియుఁ దా ♦ మందలోపలికి
గోపాలకులఁ బిల్చి ♦ గోవులమందఁ
జూపి యప్పనఁ జేసి ♦ క్రుక్కక చావ
సమకట్టియుఁ గడు వి ♦ సర్జించి జాలిఁ
గుములుచుఁ దానుండు ♦ గుడిసెలోపలను
నించుక కను మూయు ♦ నెడ మీననాథు
డంచితంబుగఁ గల ♦ నరుదెంచి పలికెఁ
జావ నేటికిఁ బుత్ర ♦ చౌరంగి వచ్చె
మావసించిన యట్టి ♦ మాల్యవంతమున
కనిన మేల్కని గురుఁ ♦ గని వెఱఁగంది
తనమది నిల్పి స ♦ ద్భక్తితో మ్రొక్కి
మఱునాఁడు తాఁ జని ♦ మత్స్యనాథుండు
గుఱుకొని వసియించు ♦ గుహావాత నిండఁ
బెనురాళ్లఁ దెట్టెగాఁ ♦ బెట్టి చాలించి
చనక నిశ్చలభక్తిఁ ♦ జనుదెంచి యరసి
పోవుచు నిహపరం ♦ బుల శ్రీగురుండు
దైవంబు భావింపఁ ♦ దన కనుచుండె
నంతఁ జౌరంగియు ♦ [2]నమ్మాల్యవంత
చెంతను వడ యెండ ♦ చే దప్పి గదిసి
వెరవార జలములు ♦ వెదకుచుఁ బోయి
సరసిజ కుముద వి ♦ స్తారంబు చక్ర
సారస హంస ప్ర ♦ చారంబు పంక

1. సెదవడి:—నిట్లని. 2. గియుమాల్య వంతంబు చేరువ యెండవడచే.

దూరంబు వాసనా ♦ తులితపానీయ
పూరంబు పుష్పిత ♦ భూరుహోదార
తీరంబు నుల్లస ♦ ద్వీచి వితాన
సారంబు నైనకా ♦ సారంబుఁ గనియెఁ
[1]గని మనంబునఁ గౌతు ♦ కంబు సిద్ధింపఁ
జనఁజొచ్చి చయ్యనఁ ♦ జౌరంగి పాణి
కమలపుటంబునఁ ♦ గమలముల్ నించి
తిమిరికొన్నను దప్పి ♦ తీఱకయున్నఁ
దనుఁ బొడగాంచిన ♦ దవ్వులఁ దొలఁగి
చనుమృగపక్షిసం ♦ చయము వీక్షించి
యరుగుచు నంత స ♦ హా[2]కరభూజంబు
చలిత శాఖోచ్ఛాయ ♦ జడిగొను చున్న
సైకతస్థలిఁ బథి ♦ శ్రమ మెల్ల దీఱఁ
జేకొని శయనించి ♦ చిత్తంబు నలర
నంచితలీల శా ♦ ఖాగ్రంబు లందు
సంచరించెడి శుక ♦ శారికా బర్హి
కలపిక కలకంఠ ♦ కలకలధ్వనులు
పలుమాఱు వీనుల ♦ పండువై పొలయ
వినుచు సుఖంబున్న ♦ వేళ నహీంద్రుఁ
డొనర నచ్చటి కొక్కఁ ♦ డొయ్యన వచ్చి
తీరపాదప మెక్కి ♦ తిరముగా దాని
తోరంపు గొమ్మలఁ ♦ దోఁకఁ దాఁ జుట్టి
జలపానతృష్ణ నా ♦ సరసిలోపలికిఁ
దల చాచి తోయంబు ♦ త్రాగునయ్యెడను
నెగ డందులోనుండి ♦ నిగిడి యాపాము
దగులఁబట్టిన నది ♦ తల్లడపడఁగ
నుదగొమ్ముతోనంటఁ ♦ జుట్టినతోఁక
వదలక తివుపాము ♦ వడిమీఁద నెగడు
కడిమిమైఁ దివియవృ ♦ క్షము వేళ్లతోడఁ
దొడిఁబడఁ బెకలి త ♦ త్తోయంబులందు
భోరున బుగ్గలు ♦ వుడమంగ మునిఁగె

1. ఇటువన్వయము సరిగానెయున్నది కాని యొకపాఠము లుప్తమైనట్లున్నది.
2. సహాకార భూజంబు జరిత ...జెలి.

నారీతి సిద్ధుఁడు ♦ నాజలగ్రహము
బలిమికి నాశ్చర్య ♦ పడు నంతలోనఁ
గలుషించి నక్రముఁ ♦ గంపింపఁ గఱచి
విడుపించుకొని పాము ♦ వృక్షంబుతోను
వడిఁ దేలి మీఁదికి ♦ వచ్చె నత్తరువు
వదలి చయ్యనఁ జని ♦ వదలని యలఁత
నొదుఁగుచు నొకకాష్ఠ ♦ మొయ్యనఁ గఱఁ-
కొనివచ్చునాఁడు న ♦ క్కజము మూలంబు

... ... ... ... ... ... ... ... ... ...

దప్పికిఁ జనుదెంచి ♦ తగుజలం బాను
నప్పుడు మిగుల దా ♦ నాఁ కొన్నదగుట
నొదుఁగుచు దానిని ♦ నొయ్యనఁ గదిసి
యదరంటఁ బట్టె న ♦ ల్లప్పుడు పాముఁ
గదిసియుఁ జౌరంగి ♦ కరుణ దీపింప
మొదల వృక్షము నిల్చ ♦ మోపినకాష్ఠ
మక్కజంబునఁ దెచ్చి ♦ యాపాముపొట్ట
వక్కలమోపిన ♦ వడిఁగూడి పొదలి
సైక్యమై మెఱుఁగారు ♦ సంది గొందెఱుఁగ
రాకుండె నప్పు డా ♦ రట మెల్ల మాని
ఫణినాథుఁ డొయ్యనఁ ♦ బడగెత్తి నిక్కి
ఖణి మీఱ చౌరంగిఁ ♦ గనుఁగొని పలికె
ననఘాత్మ మీ రెవ్వ ♦ రయ్య నేఁడే మొ
పనికిఁగా నిచటికే ♦ పగిది వచ్చితిరి
ననుఁజావకుండఁ బ్రా ♦ ణములు గాచితిరి
మనిపిన తెఱఁగు న ♦ మ్మతిఁ జెప్పవలయు
ననినఁ జౌరంగియు ♦ య్యహికులోత్తముకు
విను మని పలికె న ♦ వ్విధ మెల్లఁ దెలియ
సరసిజాసన పాక ♦ శాసన ప్రముఖ
సురగణమకుట భా ♦ సురమణి కిరణ
బృందరంజితపాద ♦ పీఠు[1]డై మెఱయు
కందర్పసంహారు ♦ గారాపుఁబట్టి
మీననాథుం డను ♦ మేటి సిద్ధునకు

1. పీఠుఁడై.

నేను శిష్యుఁడ ధర ♦ ణీపతి సుతుఁడ
నహినాథ చౌరంగి ♦ యనెడి సిద్ధుఁడను
మహిమఁ బెంపొందిన ♦ మద్గురుదేవుఁ
డీమాల్యవంతమ ♦ హీధరమందు
క్షేమంబుమీఱ వ ♦ సించి యున్నాఁడు
వారలదివ్యాంఘ్రి ♦ వనజంబు లర్థి
చేరి కొల్చెద నను ♦ చింత నున్నాఁడఁ
గడు దప్పిగొని యుద ♦ కంబులు గ్రోల
నెడపక మడుఁగున ♦ కేతెంచి జలము
నిమ్ములఁ ద్రావి నే ♦ నీచెట్టునీడ
నెమ్మది వసియించి ♦ నీ విధం బెల్లఁ
గనుచుంటి నని తన ♦ కథ లొప్పఁ జెప్పి
కొనుమిదె నీవుగై ♦ కోఁ దెచ్చినట్టి
మందు చక్కని దని ♦ మసలక యిచ్చె
డెందంబునందుఁ బా ♦ టిల్లు మోదమున
నతనితో నురగ మి ♦ ట్లనియె భూతేశ
సుతుఁడైన మత్స్యేంద్ర ♦ సూనుండ వగుటఁ
జనఁగాను మిత్తు నీ ♦ సంధానకరణి
ననుచుఁ జౌరంగికి ♦ నౌషధం బొసఁగి
మఱియు నిట్లనియెను ♦ మత్స్యేంద్రుఁ జూడ
నతిమెడు ముదము నా ♦ యంతరంగమునఁ
దెలుపుమ యది యేమి ♦ తెఱఁగన్నఁ దొల్లి
తలపోయనొక్క గం ♦ ధర్వుఁడ నేను
శాపకారణమున ♦ సర్పవేషంబు
నేపారఁ గైకొని ♦ యిట్లున్నవాఁడ
నమ్మహాత్ముసిఁ జూచి ♦ నప్పుడే తనకు
నుమ్మరంబగు శాప ♦ మోక్షంబు గలుగుఁ
గ్రచ్చర సంధాన ♦ కరణి నీ కిప్పు
డిచ్చితి నిచ్చెద ♦ నిఁకదీనితోడ
మందులు మీ రిందు ♦ మరలి యేతేరఁ
బొందుగా నట వేగఁ ♦ బోయి రమ్మనుచుఁ
వినయమొప్పఁగఁ బాము ♦ వీడ్కొని వేగఁ
జనియె నచ్చటు వాసి ♦ చౌరంగినాథుఁ

డరిగి ముందటం గాంచె ♦ నామాల్యవంత
ధరణీధరమును నం ♦ తట దుగ్ధవంత
వరసరోవరఫుల్ల ♦ వనజాతజాత
పరిమళంబులు మును ♦ పడం గానుకిచ్చి
తవిలి సేవింప మో ♦ దము మీాఱం జూపి
చవురంగిపై వీచెం ♦ జల్లనిగాలి
యతం డప్పు డాశైల ♦ మల్లన నెక్కి
నుతికెక్కుచున్న స ♦ న్మౌని నివాసముల
కరిగి జగత్పూజ్యుం ♦ డగుమీానవాథు
చరణపద్మంబులు ♦ సద్భక్తిం గొలిచి
బ్రదుకుసిద్ధుండం జొ ♦ రంగి నే ననుచు
నొదవుసంప్రీతి వా ♦ రొసవు దుగ్ధములు
గొని తృప్తి నొందుచు ♦ గురునాథుం డున్నం
గని గుహాభవనంబు ♦ గదియంగ నేగి
యాలోనం బరమయో ♦ గానంద వార్ధి
నోలలాడుచునున్న ♦ యోగివరేణ్యుం
బొడగాంచి యందంద ♦ భువిం జాంగి మ్రొక్కి
కడుభక్తితోం గర ♦ కమలంబు మొగిచి
శ్రీగురునాథ యా ♦ శ్రితపారిజాత
యోగిగోచరవంద్య ♦ యోగిప్రభావ
యోగిచూడామణి ♦ యోగవిజ్ఞాన
సాగరపూర్ణిమా ♦ సంపూర్ణచంద్ర
భోగిభూషణ పుత్త్ర ♦ భువనైకవినుత
రాగవిరోధాది ♦ రహిత సంసార
దూర దుస్తరమహా ♦ దురితాంధకార
వారిజమిత్ర ♦ గీర్వాణపారీణ
విజితారిషడ్వర్గ ♦ విమలాంతరంగ
సుజనానుకూల వి ♦ శ్రుతదయాలోల
యని వినుతింపంగ ♦ నతి సంతసించి
కని యాత్మయోగంబు ♦ కర మర్థితోను
దెలిసి శంకరు మహా ♦ దేవుం బరేశుం
దలంచి చేతులు మోడ్చి ♦ తలం జేర్చి మ్రొక్కి
క్షితిం జాంగి మ్రొక్కిన ♦ శిష్యు లె మ్మనుచు

నతికృపామతిఁ బల్క ♦ నాతఁడు భక్తి
సంధిల్లఁ దనకుఁ ద ♦ త్తుకుఁ డిచ్చినట్టి
సంధానకరణి ని ♦ జంబుగాఁ జూపఁ
బ్రమదంబుతోడఁ జౌ ♦ రంగి నీ కెచట
సమకూరె నిప్పుడు ♦ సంధానకరణి
నావుడు నామీన ♦ నాథుతో నతఁడు
తా వచ్చినట్టి వి ♦ ధంబును ద్రోవఁ
బొడగాంచినట్టి యా ♦ భుజగంబుకథయుఁ
దడయక చెప్పి మీఁ ♦ దట నయినట్టి
లలితదివ్యౌషధ ♦ లాభంబు దెలియఁ
బలికి మి మ్మటకు రాఁ ♦ బ్రార్థనఁ జేసె
నాపన్నగాధిపుం ♦ డనుటయు ముదము
దీపింపఁ బలికె ను ♦ స్థిరమతిఁ బూని
యోగవిద్యాభ్యాస ♦ [1]మొనరిస్తి నీకు
బాగుగాఁ గరపద ♦ పాటవం బెసఁగ
నున్నదె మమ్ము ని ♦ ట్లూఁదినభక్తిఁ
బన్నుగాఁ గొలుచు గో ♦ పాలముఖ్యునకు
క్షేమమే యనుటయు ♦ శ్రీ గురునాథ
మీ మహామహిమను ♦ మించుతత్పాణి
పదయుగములఁ బొల్చి ♦ ప్రతిదివసంబు
విదితయోగాభ్యాస ♦ విధము నేమరక
పూని యనుష్ఠింతుఁ ♦ బుణ్యాత్ముఁడైన
ధేనుపాలకుఁడు ను ♦ స్థితి నున్నవాఁడు
నావుడు విని మీన ♦ నాథుఁ డి ట్లనియె
నీ విందు వచ్చుట ♦ నిజముగాఁ జెప్పి
వినుతికెక్కిన యోగ ♦ విద్యోపదేశ
మొనరంగఁ బశుపాలు ♦ కొసఁగితే యనిన
వడఁకుచుఁ జౌరంగి ♦ వాతెఱ భీతిఁ
దడుపుచు విన్ననై ♦ తలవంచి పలికె
గురునాథ వేగ మ ♦ గుడనైతిఁ జెప్ప
వెర వేది మొఱఁగి యా ♦ విమలాత్ముతోడఁ
జెప్పక యిందు వ ♦ చ్చితి నింక నిట్టి

1. ఇది వ్యాకరణవిరుద్ధముగా నున్నను గవిప్రయుక్తమని యే తోఁచెడిని

తప్పు సహించి చి ♦ త్తంబునఁ గరుణ
చిప్పిల నన్ గటా ♦ క్షించి రక్షింపు
... ... ... ... ... ... ... ... ...
మని వేఁడుకొనుమాట ♦ మఱి బిట్టు చెవులఁ
గనలుశూలము నాటి ♦ కసిగినట్లయిన
నుల్లంబు గలఁగి బి ♦ ట్టులికి బాష్పములు
వెల్లుగాఁ దొరఁగంగఁ ♦ బెచ్చుదుఃఖమున
నలఁగుచు మత్స్యేంద్రుఁ ♦ డనియెఁ జౌరంగిఁ
దలపోయ నాయాజ్ఞఁ ♦ దలమీఱి నీవు
ఒక గొల్లవానిగా ♦ నూహించి తట్టి
సుకృతాత్ము నవిశంబు ♦ శుద్ధచారిత్రు
గురుభక్తి నిరతు స ♦ ద్గుణ విభూషణునిఁ
బరహితవ్రతలోలుఁ ♦ బరమకల్యాణు
వంచించి రాఁ గాళ్లు ♦ వచ్చెనే నీకు
నించుక మసమున ♦ నీతియు లేదు
నాత ... ...నైన ♦ నమ్మించి చెఱుచు
పాతకంబున కొడఁ ♦ బడదె నీమనసు
తిట్టురట్టుల కోర్చి ♦ తెఱపమాటలకు
నట్టకనడు రేయి ♦ నందనుం డనెడి
యక్కఱలేక నీ ♦ యంఘ్రిహస్తములు
చక్కచేయించిన ♦ జనపతిపట్టి
వగునీకుఁ గనికర ♦ మదియేల కలుగు
జగతిపై నింబబీ ♦ జము నించియుండ
మొలచునే వింతగా ♦ ముదము దీపింప
సలలితమధుర ర ♦ సాలభూరుహము
కప్పురంబునఁ బాదు ♦ గావించి పసిఁడి
కొప్పెరఁ బన్నీరు ♦ కొని తెచ్చి పోసి
తనరఁ బెంచినఁ దొల్లి ♦ తనకంపు మాని
వనరుహంబులతావి ♦ వలచునే యుల్లి
క్షత్త్రియుల్ దమపని ♦ సమకూరుదనుక
మిత్రులఁ బోలిన ♦ మిన్నక పుట్ట నుండి
యచ్చి వచ్చినవేళ ♦ నభియాతులట్లు
చెచ్చెర నొకకీడు ♦ చేసి పోవుదురు

నీచాత్మ ప్రొద్దున ♦ నీకు క్షీరముల
నేచిన సద్భక్తి ♦ నిచ్చి పోషింపఁ
గరచరణోత్పత్తి ♦ గలిగె నీ కనుచుఁ
బరిణామ మందు న ♦ ప్పశుపాలతిలకు
నే మని మొఱఁగితి ♦ వే మని చూతు
నీమోము పోపొమ్ము ♦ ని న్నోమినట్టి
ఫలమెల్లఁ గలిగె నా ♦ పాల వసింప
వల దని గోపాల ♦ వ(రునిఁ జి)త్తమునఁ
దలఁచి యోసజ్జన ♦ స్తవనీయచరిత
తలకొన్నగురుభక్తిఁ ♦ దము మీఱరాని
యలఘుపుణ్యాధికు ♦ లవనిఁ జెక్కండ్రు
గలరు లే రనరాదు ♦ గాని నీ వంటి
వారలఁ గాన మె ♦ వ్వాలనను నిన్ను
గారవంబున శిష్యుఁ ♦ గావించు కొనెడి
యా పుణ్య మేటికి ♦ నబ్బుఁ జౌరంగి
కీ పాపకర్మున ♦ కిచ్చెలో నమ్మ
(నుల్ల) మారఁగనమ్మి ♦ యుపదేశ మీక
[1]కల్లచేసెనె యూర ♦ కయొకన్ను మొఱఁగి
చౌరంగి వచ్చిన ♦ జాడ నీ వెఱుఁగ
నేరక గుహలోన ♦ నెనుక విభ్రాంతి
నెచ్చటఁ బరికించి ♦ తెచ్చటఁ బిలచి
తెచ్చట వగచితి ♦ నెచ్చటఁ దిరిగి
తయ్యయో శిష్యుండ ♦ నడకించిపోయె
నెయ్యెడఁ బొడగాంతు ♦ నింక నే ననుచు
జూమర్లు గుడుచుచు ♦ సొలయుచు నాత్మ
నేమని దూఱితి ♦ వింక నీకిట్టి
యోగ మేనునువచ్చి ♦ యొసఁగుదు నీకు
వేగంబె ఘనయోగ ♦ విద్యోపదేశ
మనుచు దిగ్గున లేవ ♦ నమిన్మన నాథు
కనియెను జౌరంగి ♦ హస్తముల్ మొగిచి
గురునాథ భవదీయ ♦ కోమలపాద
సరసిజంబులు గొల్వఁ ♦ జయ్యాస నాత్మ

1. కల్లచేసితివూర

గరకొనుతమకంబు ♦ కతన నీ పంపు
మఱచి వచ్చిన తప్పు ♦ మన్నన మీఱఁ
గోపంబు తక్కి లోఁ ♦ గొని తొల్లిటట్ల
చేపట్టి కరుణ వీ ♦ క్షింపవే నన్ను
సకలజగత్ప్రాజ్య ♦ జనకుఁ డారీతి
నొక విచారముచేయ ♦ కూరక పంపి
యఱవంగఁ గోయించె ♦ నంఘ్రిహస్తములు
నఱకించుటయును బ్రా ♦ ణములు నూటాడ
వనరుచు నున్న జీ ♦ వన్మృతు నన్ను
మనిచితి విఁక నీదు ♦ మహిమ వర్ణింప
నలశేషుఁడును జాలఁ ♦ డనిన నాభోటి
కలవియే నాతండ్రి ♦ కలవియె తల్లి

... ... ... ... ... ... ... ... ...

వైనను నీవె మా ♦ స్వామివి నీవె
అనియని పలుమాఱు ♦ నందంద వేఁడు
కొనుచుఁ జాఁగిలియు బ్రమొ ♦ క్కుచు నున్నవానిఁ
గలఁగిన చిత్తంబు ♦ గల మీననాథుఁ
డలుకఁ జాలింపకి ♦ ట్లనియెఁ జౌరంగిఁ
జెదరక నీవైన ♦ ర్చిన కల్లతనము
పదివేలు చెప్పిన ♦ పాయ దుల్లమునఁ
బాపాత్మ నీవు నా ♦ పంపినపంపుఁ
ద్రోపునఁగూటమి ♦ దొలఁగి వచ్చితివి
గాన నేరమికి నీ ♦ కతన సంతాన
హీనుండ వైయుండు ♦ మింకని ఘోర
శాపమిచ్చిన తఱి ♦ సామర్థ్య మడఁగెఁ
దాపంబు దీపింపఁ ♦ దన గురు నాథు
పదముల వ్రాలి బా ♦ ష్పాంబుసంకలిత
వదనుఁడై మగుడలే ♦ వక గురునాథ
బడుగుపిచ్చుక మీఁదఁ ♦ బాశుపతాస్త్ర
మడరించు గతి మది ♦ ననుకంపలేక
దీనుని నీయాజ్ఞ ♦ దీకొనలేని
వాని నెంతటి వానిఁ ♦ గాఁ దలంచితివి
శాపమిచ్చితి వని ♦ చాల దుఃఖించు

నాపన్నుఁ జౌరంగి ♦ నాత్మ నొక్కింత
కనికరం బొదవంగఁ ♦ గనుఁగొని భర్తృ
తనయుఁ డిట్లనియెఁ బు ♦ త్రక నేము నీకు
వెలయనిచ్చిన యోగ ♦ విద్యయు నెన్నఁ
గలసిద్ధియును మఱేఁ ♦ గాయసిద్ధియును
దప్పదు సిద్ధసం ♦ తతి లేదు గాని
చొప్పడ నఱికి యె ♦ చ్చోటనైనఁ బాత
నిగిడించి మించియు ♦ నీమహీరుహము
జగతిపైఁ బరుగు నీ ♦ సంతాన మనఁగ
ననుచుఁ జౌరంగి నూ ♦ రార్చి సమ్మదము
నొనరించి కదలిన ♦ యోగివరేణ్యుఁ
డరుదుగా మును వచ్చి ♦ నట్టి మార్గమున
నరిగి నరేంద్రు మ ♦ హా మహీధరముఁ
గని తనతొల్లిఁటి ♦ ఘనగుహాద్వార
మున నున్నసిలలెల్లఁ ♦ బుచ్చిపోవైచి
పటుబుద్ధిఁజొచ్చి లో ♦ పల నిజకక్షు
పుటదండములు నిల్పి ♦ భూతేశుతనయుఁ
డగ్గుహాంగణమున ♦ నచ్చ వెన్నెలల
నిగ్గులు దులకించు ♦ నిర్మలస్ఫటిక
భాసురోపలముపైఁ ♦ బ్రమదంబు మీఱ
నాసీనుఁడై యెప్పు ♦ డరుదెంచు నిటకు
గోపాలతిలకుఁ డా ♦ గురుభక్తినిరతు
నేపార వీక్షింప ♦ నెప్పుడు గలుగు
హృదయంబు విలసిల్ల ♦ నింక నా కనుచు
నెదురు చూచుచునుండె ♦ నింతట నతఁడు
గురు నాత్మఁ గానక ♦ కుందుచు నపుడు

### గోరక్షసిద్ధునికథ.

పొరిఁ [1]జిన్న వోయిన ♦ మోముతోడుతను
ముదుకుగొంగడి నిండ ♦ మూసుఁగిడి పసుల
నదరించుకోలయు ♦ నావులపాల
కుండయుఁ గేలఁగై ♦ కొని తలవంచి
యొందుదిక్కులఁ జూపు ♦ లొలయంగ నీక

1. పొరి పొరిచిన్నపోయిన మోముతోడ.

దుగుదాయ మొదవఁ ద ♦ ద్గురుగుహ డాసి
మొగమెత్తి యానాథ ♦ ముఖ్యు నీక్షించి
సయ్యన ముదము నా ♦ శ్చర్యముం బొదవ
నయ్యె వచ్చె నటంచు ♦ నందంద వసుధఁ
జాఁగిలి మ్రొక్కి త ♦ చ్చరణముల్ ఫాల
భాగంబు గదియించి ♦ భక్తి నుతింప
నాపశుపాలుని ♦ నత్యాదరంబు
దీపింపఁ బిలిచి త ♦ దీయమస్తమున
వక్షస్థ్సలంబు మో ♦ వఁగఁ గాఁగిలించి
పక్షమేర్పడను గృ ♦ పాదృష్టిఁ జూచి
సేమమే గురునాథ ♦ సేవానురక్త
సేమమే సుజనభూ ♦ షిత గుణోదార
సేమమే పావన ♦ శీలసంపన్న
సేమమే గోపాల ♦ శేఖర నీకు
నీమహీశులకును ♦ నీ బంధువులకు
నీమందపసికిని ♦ నీ గొల్లలకును
మేలె నెమ్మదె భద్ర ♦ మే కుశలంబె
చాల నేరమిచేసెఁ ♦ జౌరంగి నీకు
నుపదేశమీక ని ♦ న్నూరక మొఱఁగి
చపలుఁడై మాయున్న ♦ శైలంబునకును
జనుదెంచుటయు నాత్మ ♦ సంతాప మంది
నిను సిద్ధుఁగావింప ♦ నేనె వచ్చితిని
నీ గురుభక్తికి ♦ నీ నడవడికి
నీ గోలతనముకు ♦ నీ ధర్మరతికి
నిచ్చలో మెచ్చితి ♦ నింక నిక్కముగ
నిచ్చెద నాకు భూ ♦ తేశుఁడు గఱఁక
నిచ్చిన సామర్థ్య ♦ మింక నీ కనుచుఁ
(జెచ్చెరఁ) జౌరంగి ♦ చేరి నీ వతనిఁ
గొనిపోయి నర్మదఁ ♦ గ్రుంకువెట్టించి
కొనిరమ్ము నావుడు ♦ గురునకు మ్రొక్కి
గోపాలవరునిఁ దో ♦ డ్కొని యటపోయి
యాపుణ్యనదిలోన ♦ నవగాహ మొనరఁ
జేయించి తెచ్చినఁ ♦ జిత్తమేర్పడను

నా యోగిపుంగవుఁ ♦ డా పశుపాలు
నను వొంద సిద్ధాస ♦ నమునఁ గూర్చుండ
నునిచి మహాదేవు ♦ నురగభూషణునిఁ
దలఁపులోపలఁ నిల్పి ♦ తన దివ్యపాణి
జలరుహం బతని మ ♦ స్తకమున నిలిపి
మసలక యొక్కొక్క ♦ మంత్రోపదేశ
మొసఁగి తదీయ పూ ♦ ర్వోత్తరాంగంబు
లెఱిఁగించియును నియ ♦ (మించెడి) క్రమము
నెరయంగ నెఱిఁగించి ♦ నెరి నటమీఁదఁ
బూర్వయోగాభ్యాఁగా ♦ బోధించి పిదప
వేర్వేఱ గుణములు ♦ వేధలు తెలిపి
కడమ సంకల్ప వి ♦ కల్ప వంక ...
... ... ... వైచి ని♦ష్కల్మషుఁ జేసి
సిద్ధముఖ్యుఁడు మరి ♦ శివుఁ డిచ్చినట్టి
సిద్ధులన్నియు నెడ ♦ సేయక యొసఁగి
సిద్ధులలోనఁ బ్ర♦ సిద్ధుఁగాఁ జేసి
బుద్ధిలోపలఁ దల ♦ పోసియు నెప్పు
డెదిగెడి గోపుల ♦ నింద్రియంబులను
వదలక రక్షించు ♦ వాఁడు గావునను
అచ్చుగా గోరక్షుఁ ♦ డనియెడి నామ
మిచ్చితి ననుటయు ♦ నిలఁజాఁగి మ్రొక్కి
(పదభక్తి)చౌరంగి ♦ పదముల కెఱఁగి
చెదరక వచ్చి ని ♦ ల్చిన శిష్యునకును
సీరువట్టు దొలంగ ♦ నిద్రహారములు
... ... ... ... ... ... ... ... ...
... ... ... ... ... ... ... ... ...
మట్టుపడంగను ♦ మఱువఁగాఁ జేయఁ
జాలినయట్టి యా ♦ షధముల నిచ్చి
కాలపంచకశక్తి ♦ కారణంబైన
ప్రకటసమాధిఁ జౌ ♦ రంగియుఁ దాను
నకలంకమతి నుండె ♦ నమ్మీననాథుఁ
డింతట రాజ మ ♦ హేంద్రభూపాలుఁ
డంతరంగంబున ♦ నంతకుఁ దనరు

సుతు నాజ్ఞ పెట్టించ్చి ♦ [1]సురసుర వెచ్చి
మతితప్పి తేజంబు ♦ (మాలి యావెన్క)
నంతకగోచరుం ♦ డయినఁదదీయ
సంతతియందు రా ♦ జ్యము నిస్తరించఁ
గలవార లెవ్వరుఁ ♦ గలుగమిఁ జేసి
యలకక సామంతు ♦ లగు బలవంతు
లొక్కొక దుర్గంబు ♦ (నొగినాక్రమించి)
పెక్కుభంగులఁ బ్రజా ♦ పీడ యొనర్పఁ
గనుకని వారు నల్ ♦ గడ విచ్చి పఱవ
జనశూన్య మయ్యెఁ ద ♦ జ్జనపదం బెల్ల
నతనిభాండారము ♦ నాలమందలును
బ్రతి లేని గజములు ♦ బహుతురంగములుఁ
గణఁజంబు లాదిగాఁ ♦ గలుగు సంపదలు
గణుతింపఁజోద్యంబు ♦ గాఁగ నెచ్చోటి
వచ్చోట నణఁగె ము ♦ న్నటఁ బశుపాలుఁ
జెచ్చెరఁగానన ♦ సీమయందెల్ల
వెదకి కానక తోడి ♦ [2]వ్రేలును వగల
నదవదఁ బొందుచు ♦ నంత నత్యుగ్ర
మృగములు మెసఁగి చం ♦ పెనకాఁ దలంచి
మగిడి యేగిరి తమ ♦ మందల కచటఁ
గదలక మరికొంత ♦ కాలంబు చనఁగఁ
దుది మును మీన నా ♦ థుండు సమాధిఁ
దెలిసి తాఁ జౌరంగిఁ ♦ దెలిపి గోరక్షుఁ
[3]దెలుపు నీ వనగ ను ♦ స్థితి నాతఁడట్ల
గావించె నిద్ర మే ♦ ల్కనినచందమున
నావల్ల వృత్తముఁ ♦ డల్లనకన్ను
గవవిచ్చి పెద్దయుఁ ♦ గాలంబు కణఁక
... ... ... ... ... ... ... ... ... ...
... ... ... ... ... ... ... ... ... ...
వికసింపఁ జేసి వా ♦ విరి గురుస్వామిఁ
గనుఁగొని నేవచ్చి ♦ కడుతడ వయ్యెఁ
బనివినిమెద నన్నుఁ ♦ బనుపు మందలకుఁ

1. యనుజాలవెచ్చి 2. పెయ్యలు. 3 దెలుపునీవని సుస్థితిని మీననాథుడెల్ల.

జేరఁ బ్రొద్దుటికన్నఁ ♦ జిఱునవ్వు నవ్వి
యారాజయోగి యి ♦ ట్లనియె నోమాట
పసులును మీ భూమి ♦ పతులుఁ దదీయ
వసురత్నధాన్యాది ♦ వస్తుసంతతులుఁ
బొలుపఱి తడవయ్యెఁ ♦ బురమును నేలఁ
గలసెఁ దొల్లిటివారు ♦ గారుభూజనులు
నని వారి విభ్రాంతి ♦ యడఁగింపఁ దలఁచి
పెనుపొందఁ జౌరంగిఁ ♦ బిలిచి మీ రేగి
మీపురంబును రాజు ♦ మీగోకులంబు
నేపార వీక్షించి ♦ యేగి రం డనుచు
ననిపిన సుముఖులై ♦ యాగిరి డిగ్గి
చన జనశూన్యమై ♦ చాల రూపడఁగు
తమభూమిఁ గాంచి త ♦ ద్దయు విస్మయంబు
సమకొని గోరక్షుఁ ♦ జౌరంగి సూచి
రాజసంబున సుర ♦ రాజును బోలు
రాజనరేంద్ర భూ ♦ రమణుఁ డెం దేగెఁ
దిరముగా నమరావ ♦ తీ పట్టణంబుఁ
బురణించు మాంధాత ♦ పుర మెం దణంగె
నాపురజనులును ♦ నట్టి సంపదలు
నాపురపాలురు ♦ నా గోవ్రజంబు
నెటఁబోయె నేమయ్యె ♦ నెం దేగె నెచట
మటుమాయమయ్యె శ్రీ ♦ మాంధాతప్రోలు
పోలఁగా నలనీరు ♦ బుగ్గలకంటెఁ
జాల నిస్సార మీ ♦ సంసారసుఖము
అని మది రోయుచు ♦ నచ్చట నచట
మునుమైన పట్టణం ♦ బులను వీక్షించఁ
జని యొకకొంత దే ♦ శమునఁ జరించి
మనము గ్రమ్మఱనేగి ♦ మత్స్యేంద్రు చరణ
సరసిజాతములు ని ♦ శ్చల భక్తిఁ గొలిచి
పరమయోగానంద ♦ పదవి నుండుదము
పద మని వచ్చి యా ♦ పర్వతం బెక్కి
ముదమార గురునికి ♦ మ్రొక్కి వీక్షించి
దేవ మీ రప్పుడు ♦ దివ్యచిత్తమున

భావించి యేపక్కిఁ ♦ బలికితి రట్ల
లేకపోయినవి తో ♦ ల్లిటివి యేమియును
మాకు దుర్మోహంబు ♦ మదమును బోలె
ననుటయు మత్స్యేంద్రుఁ ♦ డల్లన నవ్వి
వినుము గోరక్షక ♦ వెలయ శరీర
సిద్ధులాదిగఁగల ♦ సిద్ధులన్నియును
సిద్ధించె మును మీకు ♦ శీతాంశుధరుఁడు
మన్నన నొసఁగిన ♦ మహనీయమహిమ
లన్నియు నొసఁగెద ♦ మవి నీవు దాల్ప
ప్రథమ శిష్యుండు చౌ ♦ రంగి మా కయిన
బుధగుణంబులను ని ♦ పుణుఁడవుగానఁ
బ్రఖ్యాత రాజ్యభా ♦ రముఁదాల్చి సిద్ధ
ముఖ్యుండవై నీవు ♦ ముదమున శిష్య
జనబోధకరయోగ ♦ శాస్త్రంబు లెలమి
నొనరింపు మనుటయు ♦ యోగిశేఖరుని
చరణంబులకు వ్రాలి ♦ చౌరంగినాథుఁ
డరయ మాకంటెను ♦ నగ్రశిష్యుండు
మైకొనఁ బంపుఁ డే ♦ మరక యయ్యనఘుఁ
జేకొని మిముఁ బోలె ♦ సేవింతు ననిన
నగు నది చెప్పిన♦యట్ల మాయాజ్ఞ
మిగిలి యాతఁడు తెంపు ♦ మెయి నిన్ను మొఱఁగి
మమ్ము సందర్శింప ♦ మాల్యవంతముకుఁ
గ్రమ్మఱి వచ్చిన ♦ కతమునఁ జాలఁ
గోపంబు వొదవిన ♦ గురుపదంబునకుఁ
బాపినారము గాన ♦ పాత్రుండ వీవె
నావుడు శ్రీ గురు ♦ నాథ నీ వలుగ
నేవెంటఁ దలఁప నే ♦ నెంతటి వాఁడఁ
దప్పులన్నియు భవ ♦ త్పదపద్మసేవ
నొప్పులైనవి మున్ను ♦ నున్న వేమిటికి
నేరకున్నను రక్ష ♦ ణీయుల మమ్ముఁ
గారుణ్యమునఁ బ్రోవఁ ♦ గా మీకుఁ బోలు
మన్నింపు మనుటయు ♦ మా మాటదప్ప

[1]నిన్ని చెప్పకు మన్న ♦ నీకోనకున్న
గోరక్షు గురుఁడు గ♦న్గొని యిట్టు లనియెఁ
జౌరంగి గురుని ప ♦ త్తుస్థితి దలఁపఁ
బరమార్థ మెందురాఁ ♦ బనిలేదు మాకుఁ
బరిణామ మియ్యది ♦ పని కియ్యకోనుము
అని బుద్ధిచెప్పిన ♦ నంగీకరించి
వినతుఁడై హస్తార ♦ విందముల్ మొగిచి
యున్న గోరక్షుని ♦ నున్నతంబైన
సన్నుతం బగు యోగ ♦ సామ్రాజ్యమునకు
మొదలఁ బట్టముగట్టి ♦ ముదమొప్పఁ దనకు
మదనారి యొసఁగిన ♦ మహిమ లన్నియును
దప్పక కృపచేసి ♦ ధన్యుఁగావించె

సర్పరూపమొందిన గంధర్వునికథ.

నప్పుడు చౌరంగి ♦ హస్తముల్ మొగిచి
గురునాథ నాతోడఁ ♦ గుంభీనసంబు
పరగఁజెప్పిన వాక్య ♦ పద్ధతి మీకు
విన్నవించితి నందు ♦ విచ్చేయుచిత్త
మున్నదేనియుఁ జను ♦ టొప్పు నిం కనిన
ఫలము సేకురునట్టి ♦ పని మేలుచేసి
తలఁపించి తని గుహ ♦ ద్వారంబునొద్ద
చాటుగాఁ గల్పించి ♦ చౌరంగి త్రోవ
పాటిగాఁ జూప నా ♦ పథమున నెలమి
నరిగి కబంధర ♦ త్నాకరం బనఁగఁ
బరగెడు మడువును ♦ బద్మ పుష్పములుఁ
గని చేరఁజని ముఖ ♦ కమలంబునందుఁ
గనుపట్టు ఘనఘర్మ ♦ [2]కణము లాదివ్య
జలములఁ గడిగి యా ♦ షండాంబుజాత
కులశీతలచ్ఛాయఁ ♦ గొనియాడఁ దగిన
విమల సైకత భద్ర ♦ వేదిఁ గూర్చుండు
సమయంబునను గురు ♦ స్వామికిఁ నెఱఁగి
ఘనభుజంగము దప్పి ♦ గదిసి యచ్చటికిఁ
జనుదెంచినట్టి యా ♦ జాడయు దాని

---

1. చెప్పక మన్ననీయ మీయన్న. 2. ఘనకర్ణ కన్నులా.

పెనుపున వ్రేళ్లతోఁ ♦ బెకలి తోయముల
మునిఁగి క్రమ్మఱఁ దేలి ♦ మున్నున్నయట్టి
కుదురునఁ బడిన యా ♦ కుజముఁ జౌరంగి
ముదమారఁ జూపి చె ♦ ప్పుచు నున్నవేళ
విచ్చిన పడగలు ♦ వెలికి లోపలికి
వచ్చుజిహ్వలు విష ♦ వహ్నిధూమములు
నిగుడు హుంకృతులును ♦ నిడుదవాలమును
జిగిమించు పొడలును ♦ జిఱునిప్పు లురులు
గన్నులుఁ గెంపారు ♦ కంఠముల్ తలల
నన్నిట మెఱయు క ♦ ట్టాణిమణులును
గలిగి గరంటక ♦ ఘుర్ఘురధ్వాన
మొలయ నయ్యురగేంద్రుఁ ♦ డొయ్యన వచ్చి
మడుఁగు డగ్గఱి విని ♦ ర్మల సలిలంబు
కడుపారఁ గ్రోలి ము ♦ ఖంబు నిక్కించి
చేరి యా[1]పైన నా ♦ సీనులై యున్న
వారలలోనఁ బూ ♦ ర్వము గనుంగొన్న
చౌరంగి వీక్షించి ♦ చయ్యన నేగి
కోరి తా మును సమ ♦ కూర్చినయట్టి
భవ్యప్రభావసం ♦ పదఁ జెప్పమీఱు
దివ్యౌషధంబులఁ ♦ దెచ్చి సద్భక్తి
మెఱయఁ గానుక లిచ్చి ♦ మీననాథునకు
నెఱఁగి త్రిలోకైక ♦ హితపుణ్యచరిత
పరమకృపాలోల ♦ భక్తానుపాల
దురితవిదూర బం ♦ ధురశుభాకార
పరమేశవరపుత్ర ♦ భవలతాదాత్ర
[2]నిరుపమశాంతాత్మ ♦ నిర్మలచ్ఛాత్ర
వారక నీమహ ♦ త్త్వము మున్నువినియు
భూరితేజఃస్ఫూర్తిఁ ♦ బొలయు నిన్నిపుడు
కనియు నాకన్నులు ♦ గల ఫలంబెల్ల
నొనరఁ గాంచినఁ బాసె ♦ నురుశాపదుఃఖ
మనుచు నప్పుడు భుజం ♦ గాకృతి మాని

1. పైనవాసీనులై యున్న అనియే వ్రాతప్రతి పాఠము. 2. నిరుపమశాంత నిర్మల శతచ్ఛాత్ర.

తన పూర్వ గంధర్వ ♦ తనము వహించి
వినయంబుతోఁ దన ♦ వృత్తాంతమెల్ల
మనమార నిట్లనె ♦ మత్స్యేంద్రుతోడ
వినుపింతు మీకు నో ♦ విమలప్రభావ
యనిమిషాధిపుకడ ♦ నాదికుండలిక
నామంబు గలుగు గం ♦ ధర్వుఁడనేను
పామునై యున్న నె ♦ పం బిది వినుము
ద్వాపరమునఁ బాండు ♦ వంశంబునందు
నాపరీక్షి [1]తుఁడను ♦ నట్టి భూవిభుఁడు
వేఁటకై చని మహా ♦ విపినమధ్యమున
మాటలాడని నియ ♦ మంబునఁదపము
మేకొనిచేయు శ ♦ మీకు కంఠమున
భీకరంబగు పాము ♦ పీనుఁగు వైచి
పోయిన నమ్ముని ♦ పుంగవు శిష్యుఁ
డాయతప్రళయకా ♦ లాగ్ని కల్పుండు
శృంగినామకుఁడు చె ♦ చ్చెర వచ్చి కంఠ
(సంగతమైన) భు ♦ జంగశవంబు
తలఁపక యచలుఁడై ♦ తప మాచరించు
నలఘుతేజుని గురు ♦ నప్పుడు చూచి
యీ మహాత్ముని మెడ ♦ నీసర్పశవము
నేమూర్ఖు వైచె వాఁ ♦ డేడుప్రొద్దులకుఁ
దక్షకవిషవహ్ని ♦ దారుణశిఖలఁ
[2]బ్రక్షీణచేష్టుఁడై ♦ భస్మమై పోవు
నని శాప మిచ్చిన ♦ నది యా శమీక
మునిశిష్యవరులచే ♦ మున్వాడ నెఱిఁగి
యడరిన ప్రాణభ ♦ యంబున రాజు
కడుఁబొడవగు నొంటి ♦ కంబంబుమేడ
లోనుండ నంతటి ♦ లోఁ దక్షకుండు
నా నృపుఁ జంపుట ♦ కై విప్రవేష
మలవడఁ దాల్చి తా ♦ నరుదెంచుత్రోవ
విలసిల్లునొకవట ♦ వృక్షంబునీడ
శయనించియుండ నీ ♦ జగతీశు నురగ

1. క్షిత్తుండుయనెడి. 2. ధక్షణ.

భయవిముక్తునిఁ జేసి ◆ బ్రతికింతు ననుచుఁ
దా వృద్ధవిప్రుఁడై ◆ ధన్వంతరియును
వేవేగ వచ్చి యా ◆ విటపిమూలమునఁ
జేరిన నతని వీ ◆ క్షించి తక్షకుఁడు
1ఈ రెవ్వ రిచటికి ◆ నేల వచ్చితిరి
నావుడు తక్షక ◆ నాగేంద్రుచేతఁ
జావక యుండ నా ◆ 2సంజీవశక్తిఁ
జూపి యాభద్రాత్మ ◆ జునిఁ గావఁజనెద
నా పేరు వినుము ధ ◆ న్వంతరి యనిన
నేనె తక్షకుఁడ నీ ◆ వెట్లు రక్షింపఁ
బూనెదు మద్విష ◆ 3పూర్ణదంష్ట్రలను
గఱచెద భస్మంబు ◆ గాను నీ వటము
నుఱక ము న్నున్నట్టు ◆ లుండఁ జేసెదవె
చూచెదఁ గాక నీ ◆ చోద్యంబు ననుచు
నేచి నిజాకార ◆ మేర్పడఁ బెరిఁగి
విలయకాలానల ◆ విషఫణిజ్వాల
చలదుగ్రజిహ్వావి ◆ శాలఫణంబు
కుఱుచగా 4నోరకు ◆ గోడించి యొడిసి
కఱచిన గొబ్బునఁ ◆ గ్రమ్మ విషాగ్ని
పటలంబుచే భగ ◆ భగఁ గాలి పడిన
పటుతర వటతరు ◆ భస్మపుంజంబుఁ
జేరి సంజీవని ◆ సిద్ధమంత్రముల
నీర మాక్షణమె మం ◆ త్రించి చల్లినను
బసిడాలు నాకుజొం ◆ పములతో నొప్పి
యొసఁగు కొమ్మలతోడ ◆ నింద్రగోపముల
బాగునఁ బెంపారు ◆ ఫలములతోడఁ
దూఁగుశాఖలలోనఁ ◆ దొలఁకులయందు
నెలకొను బహుపక్షి ◆ నివహంబుతోడ
నలఁగక దానిపై ◆ నటనున్నయంత
యున్నతితోఁ గూడ ◆ నుప్పరం బెగసి
పన్నుగఁ బాదునఁ ◆ బడి విలసిల్లు
వృక్షంబుగను గొని ◆ వెఱఁగంది నిలిచి

---

1. మీ రెవ్వ. 2. స్వరమంత్రశక్తి. 3. పూరదష్టు. 4. కుఱుచగానోర యొగ్గాణించి యొడిసి.

తక్షకుఁ డిట్లనె ♦ ధన్వంతరికిని
మహితాత్మ నీదివ్య ♦ మంత్రంబు మహిమ
మహిఁ జిత్రమగు నైన ♦ మనఁ జేయరాదు
మునిశాపదగ్ధుఁడై ♦ ముడిఁగిన నృపుని
ననఘ నీ కతఁ డిచ్చు ♦ నర్థ మేనిత్తు
మిన్నక పొమ్మని ♦ మితిచేయరాని
పెన్నిధిఁ జూపినఁ ♦ బ్రియమంది మరలి
యరిగె ధన్వంతరి ♦ యప్పుడు నేను
తరువుతోఁ దొడిఁబడ ♦ దగ్ధమైనట్టి
పరితాపమునఁ జేసి ♦ పాపంపు జీవు
లురగంబు లనుచు వా ♦ యోడక తమ్ము
దూషించుటయు నల్క ♦ తోఁ దక్షకుండు
భీషణదృష్టిఁ గం ♦ పింప వీక్షించి
జాతీయమైన మా ♦ చ ... ... ... ...
ఈ తెఱంగున మున్ను ♦ నెఱిఁగియు నెఱిఁగి
చెడ నాడితివిఁ గానఁ ♦ జెచ్చెర నీవు
కడుక్రూర మగు భుజం ♦ గమవు గమ్మనుచు
శాపమిచ్చుటయు నా ♦ క్షణమె నే నురగ
రూపంబు పూని యే ♦ రూపున నింక
నగు శాపముక్తి నా ♦ కని వేఁడుకొన్న
నగజేశునకుఁ గూర్మి ♦ నందనుండైన
ఘనుమీననాథునిఁ ♦ గాంచి భాషింపఁ
గనియెదు శాపమో ♦ క్షం బని పలికి
చనియెఁ దక్షకుఁడు నీ ♦ సందర్శనంబు
మనమునఁ గోరుచు ♦ మగిడియు మునిఁగి
యీభంగి నుండుదు ♦ నీమఁడుగందు
నాభాగ్యవశమున ♦ నాథవరేణ్య
నెమ్మి విచ్చేసితి ♦ నీప్రసాదమునఁ
గ్రమ్మఱనాకంబు ♦ గనుగొనఁ గంటి
నని విన్నవించి వి ♦ యద్వీథి కెగసి
చనియె గంధర్వుండు ♦ సమ్మదం బెసఁగ
నని చతుర్దశ భువ ♦ నాధీశు పేర
వినుత వేదాగమ ♦ వేద్యుని పేర

భావనాతీత ప్ర ♦ భావుని పేర
సేవకోత్పలషండ ♦ శీతాంశు పేర
గంగాతరంగసం ♦ గతమాళి పేర
భృంగీశతాండవ ♦ ప్రీతాత్ము పేర
ఘనముక్తిశాంత భి ♦ షావృత్తిహృదయ
వనజప్రభాతది ♦ వాకరు పేర
నభిమతార్థప్రదా ♦ యకు పేర నిత్య
శుభమూర్తి మల్లికా ♦ ర్జును దేవు పేర
నారవితారశ ♦ శాంకమై వెలయు
గౌరనామాత్య పుం ♦ గవకృతంబగుచు
నను వెంద నవసిద్ధ ♦ నాథ చరిత్ర
మను కావ్యమున ద్వితీ ♦ యాశ్వాస మయ్యె ॥

# నవనాథ చరిత్ర

## తృతీయాశ్వాసము

శ్రీ మీననాథుఁ డం ♦ చితభక్తిఁ దనకు
నామేరుగంధర్వుఁ ♦ డర్పించి నట్టి
సారంబులైన యా ♦ షధము లన్నియును
గోరక్షుచేతికిఁ ♦ గొమరొప్ప నిచ్చి
కదల నల్లంతఁ జొ ♦ క్కపు మొల్లవిరుల
నొదవినకొప్పును ♦ నొకవంక చెంప
నడఁచిన యేదుకొ ♦ య్యయును జేగురను
బెడఁగుగాఁ దీర్చిన ♦ పెడవంకబొట్టు
వింతగాఁ జెక్కుల ♦ వెన్నెలచల్లు
దంతంపుఁ గమ్మలు ♦ ధళధళమంచు
[1]బరిమించుచున్నగు ♦ బ్బలమీఁద వ్రాలు
గురువిందపూసల ♦ గుబ్బసరంబుఁ
బిరిగొన నల్లంటి ♦ [2]పెన్చిన నెమలి
పురి పచ్చవన్నెల ♦ పుట్టంబుఁ జంక
బరువుగాఁ బూనిన ♦ పండ్లపుట్టికయుఁ
జెలువొందఁ జేత రా ♦ చిలుకలగూఁడుఁ
బచ్చికస్తురితోడ ♦ భద్రేభమదము
మెచ్చుగాఁ గూర్చిన ♦ మేనిపూఁతయును
గరమొప్ప ఘర్మాంబు ♦ కణములు గలయ
నెరసిన నెమ్మోము ♦ [3]నిండార నివము
వెలసిన విరితమ్మి ♦ పోలుపు నటింప
నలకలఁ బద నిచ్చి ♦ నట్టి పిల్లొత్తు
వలపు పిసాళింప ♦ వాలుగమీల
తళకుల మించియుఁ ♦ దలచుట్టి పాలు
నిడువాలు గన్నుల ♦ నిగ్గులు వెలయ
నొడికంబుగావ. ♦ ...న మరుని

1. పరిమించు. 2. వెంజిన. 3. లింపారలవము......దమ్మివొర.

నీలోత్పలాస్త్రంబు ♦ నిగనిగ మెఱుఁగు
నీలపుత్రిక మరు ♦ నెలఁతుక కేలఁ
గేళిశుకంబు నాఁ ♦ గీర్తింపఁదగిన
బాల యొక్కతె తన ♦ పజ్జ నేతేర
నెక్కువెట్టిన విల్లు ♦ నేర్చిన (యమ్ము)
చిక్కువెంద్రుకకొప్పు ♦ చెవినున్న పీక
గోరోజనముబొట్టు ♦ గురువెందపేరు
పారుటాకులకాసె ♦ పచ్చనిపారక
పీలినెట్టెపుజుట్టు ♦ పెంచపూదండ
లీలఁ జెన్నారు పు ♦ ళిందుఁ డొక్కరుఁడు
వచ్చి యమ్మడుపున ♦ వారిపూరంబు
చెచ్చెరఁ గ్రోలి యా ♦ చేరువ నున్న
సరసరసాలభూ ♦ జంబులనీడఁ
దరుణియుఁ దాను మో ♦ దంబున నుండి
కెలఁకులఁ గలయ నీ ♦ క్షించి బాలార్క
తులితాంశు మీననా ♦ థునిఁ బొడఁగనియు
నీమహామహుఁడు భూ ♦ తేశ్వరుం డై నఁ
బాములు తొడవులు ♦ ఫాలలోచనముఁ
బులితోలుకప్పును ♦ బునుకకంచమును
గలువలచెలికాని ♦ కళయును గలుగు
మనసిజాంతకునికు ♦ మారుఁడై వెలయు
ఘనుఁడు మత్స్యేంద్రుఁడు ♦ గాఁబోలు ననుచుఁ
గూరిమి ముదమునఁ ♦ గొంకుచుఁ జేరి
గోరక్షుచేత ని ♦ క్కువము నెఱింగి
తరుణియుఁ దానును ♦ ధరఁజాఁగి మ్రొక్కి
పరిపక్వఫలములు ♦ పాయ కర్పించి
యోగీంద్రవంద్య నే ♦ నొక చెంచువాఁడ
నీగిరితటమున ♦ నెసఁగిన వేడ్క
నొనర వేఁటాడుచు ♦ నొక్కొక యెడలఁ
గనిన విచిత్రముల్ ♦ గల వనేకములు
ఇవి యవి యని వాని ♦ నిచ్చలో నెరయ
వివరింపలేక య ♦ వ్విధము మీతోడ
విన్నవించెద నని ♦ వేడుక మీఱ

నున్నచోటను దైవ ♦ యోగంబు కతన
విచ్చేసి తనఘాత్మ ♦ విను మత్తెఱంగు
మెచ్చుగా నొకరాతి ♦ మీఁద నెప్పుడును
వెలుఁగొందుఁ దేజంబు ♦ వెస డాయఁబోయి
నిలిచిన పసిఁడివ ♦ న్నెయుఁ బొల్చుదేహ
మరయ మంటయు(ను) గా ♦ దది యెట్టి దనిన
నరు దంది యచ్చట ♦ నారసం బున్న
దాకందు వెఱఁగింపు ♦ మనుటయుఁ దన్నుఁ
దోకొని శబరుండు ♦ త్రోవచూపుటయుఁ
జని వాఁడు చెప్పిన ♦ చక్కటి వెలుఁగు
ఘనతర తేజంబు ♦ గని శిష్యవరుల
కది చూపి యలరుచు ♦ నన్నగం బెక్కి
కదిసి కూర్చుండి శం ♦ కరునిఁ దలంచి
యా రసదేవత ♦ నర్థిఁ బ్రార్థించి
(కోరి దోసి)లియొగ్గి ♦ కొని యున్నయంత
గ్రక్కున నాశిలా ♦ గర్భంబు వెడలి
నిక్కిన మెఱుఁగులు ♦ నింగి నిండార
రాజితవజ్రక ♦ రండంబుతోడఁ
దేజరిల్లుచు మహా ♦ దేవు తేజంబు
చెచ్చెర వచ్చి దో ♦ సిటిలోన నున్న
నచ్చపుభక్తి హ ♦ స్తాంబుజాతములఁ
బొదివి యల్లన శిరం ♦ బునఁ జేర్చి ముదము
గదుర గోరక్షుని ♦ కరమునఁ బెట్టి
యాపుళిందునిఁ గొని ♦ యాడినఁ జిత్త
మేపార మఱియువాఁ ♦ డిట్లని పలికెఁ
బొడగంటి నొకమహా ♦ భూతంబు నొక్క
యెడ నది యెట్లన్న ♦ నేకలం బొకటి
కడువాఁడి నామీఁదఁ ♦ గదిసిన నమ్మ
తొడిగి యేసినఁ దప్పఁ ♦ దూఱి యాయమ్మ
ఖంగున నొకరాతి ♦ కడఁ బడి మేలు
బంగారమైన న ♦ ప్పట్టున నున్న
రాలతో మత్ప్రద ♦ రమ్ము లన్నియును
నోలి మోపినఁ గన్న ♦ నొక్కటియైనఁ

గర మొప్పఁ బసిఁడియుఁ ♦ గాదయ్యె, నన్నఁ
బరుసవేదియుఁ జూపు ♦ పద మని యచటి
కరిగి పై నున్న రా ♦ ళ్లటు పాయఁ ద్రోచి
తరుణార్కమండల ♦ ధగధగద్యుతులఁ
బొలుపొందు ఘనశిలా ♦ ముఖము వీక్షించి
చెలఁగి పద్మాసనా ♦ సీనుఁడై శివునిఁ
దలఁచి మ్రొక్కుచుఁ గర ♦ తలము లొగ్గుటయు
వెలుఁగుచు నందుండి ♦ వెడలి దోసిటికి
నరుగుదెంచిన భక్తి ♦ నౌదలఁ జేర్చి
పరుసవే దిది దీనిఁ ♦ బదిలింపు మనుచు
గురుభక్తిరతుఁడైన ♦ గోరక్షు కిచ్చె
... ... ... ... ... ... ... ... ...
మఱియుఁ బుళిందుఁ డా ♦ మత్స్యేంద్రుతోడఁ
దెఱఁగొప్ప నిట్లనె ♦ దేవ యింకొక్క
చిత్రంబు గంటి నీ ♦ క్షితిధరప్రాంత
ధాత్రీధరంబున ... ... ... ...వజ్ర
కాంతిఁ జెన్నొందు శృం ♦ గము గల దచటి
కింతింత నుండి తా ♦ రేమి తలఁచిన
నప్పదార్థము లెల్ల ♦ నచ్చెరువార
నప్పుడు వచ్చు రా ♦ వనుభవంబునకు
నావుడు నచటు చిం ♦ తామణిస్థాన
మావరమణి చేతి ♦ కబ్బినఁ గాని
సిద్ధింప వెందుఁ బ్ర ♦ సిద్ధంబులైన
సిద్ధు లటంచు నా ♦ సిద్ధముఖ్యుండు
నెఱుకు చూపిన త్రోవ ♦ నేగి దీధితుల
గిఱిగొన మెఱసి యా ♦ గిరి నెక్కి వాఁడు
గుఱుతు చూపిన భక్తిఁ ♦ గూర్చుండి యపుడు
కఱకంఠునకు మ్రొక్కి ♦ కరము లొగ్గుటయుఁ
దను బ్రస్తుతింపుటఁ ♦ దలఁపురత్నంబు
ఘనపథంబున మించు ♦ గములు రాణింప
హస్తపుటంబున ♦ నరుదుగా నిల్వ
మస్తకంబునఁ జేర్చి ♦ మన్ననచేసి
ర మ్మని పిలిచి గో ♦ రక్షుచేతికిని

గ్రమ్మఱ నిచ్చి కి ♦ రాతు కెర్గించ
నావేళ గురునకు ♦ నభివందనంబుఁ
గావించి పాణి పం ♦ కజములు మొగిచి
కొనకొని చౌరంగి ♦ గోరక్షసిద్ధు
లనిరి మహాత్మ యీ ♦ యద్భుతమహిమ
యెఱుకమాత్రపువాని ♦ కేరీతి నుర్వి
నెఱుఁగఁవచ్చెడు నాన ♦ తీఁదగు నన్నుఁ
దనదివ్యదృష్టి నా ♦ తని తెఱం గెఱిఁగి
ఘనమీననాథుఁడు ♦ గాండీవి మున్ను
పూని తపంబుస ♦ ల్పుచు నున్నవేళ
వానిపైఁ గరుణించి ♦ వరము లీఁ దలఁచి
చెంచుచేఁత లమరు ♦ శివుఁడుఁ బార్వతియు
నంచితలీలఁ దా ♦ మరుగుచోఁ ద్రోవ
నొకశబరాలయ ♦ మొయ్యనఁ జేర
నకలంకచిత్తుఁడై ♦ యం దొక్కయెఱుక
వారిఁ దోడ్కొనిపోయి ♦ వనఫలంబులను
నారగించఁగ నిచ్చి ♦ యమృతోపమాన
మగుశీతలోదక ♦ మర్పించి మనను
చిగురొత్తఁ బ్రియమొన ♦ ర్చిన సంతసిల్లి
యాతఁడు సౌజన్య ♦ మెసఁగఁ గిరాత
జాతుఁడై ననుఁ జాల ♦ సత్కారమిపుడు
గావించె మన కటు ♦ గాన సత్పుత్త్రు
నీవలె నని భవా ♦ నీశు లూహించి
యతనితో ననిరి మ ♦ హా బలాధికుఁడు
నతిమహామాన్యుండు ♦ నమితశౌర్యుండు
నలఘుతేజస్వియు ♦ నగుసుతుం డొకఁడు
గలుగు నావుడు మాకుఁ ♦ గలిగె నీవేళ
నపరభవంబున ♦ నటువంటి పుత్త్రుఁ
గృపసేయు మనుచు [illegible]మొ ♦ క్కిన నట్లకాక
యనుచును స్వేచ్ఛమై ♦ యాభవుఁ డుమయుఁ
జని రంతఁ గాలవ ♦ శంబున నుండి
యీయుగంబున వాఁడు ♦ నింతియుఁ బుట్టి
యీయనఘునిఁ గాంచి ♦ రితఁడు నిధాన

దర్శనాముఁడు గానఁ ♦ దద్దయు నితఁడు
దర్శింపఁ జాలె నే ♦ తద్విషయంబు
లని చెప్ప శబరున ♦ కభిమతార్థంబు
లొనరంగ నిచ్చి తా ♦ రుత్తరదిశకు
భోరునఁ జనుచుండ ♦ ముందట నేగు
చౌరంగి యొకమహీ ♦ జమునీడఁ గొంత
తడవు గానఁగరాక ♦ తత్తరుచ్ఛాయఁ
(గడవ న)వ్వలఁ బోడ ♦ గాన వచ్చుటయు
వెఱఁగొంది మత్స్యేంద్రు ♦ వెనుక సద్భక్తి
గుఱుకొని యేతెంచు ♦ గోరక్షకుండు
ఈచిత్ర మెట్టిదో ♦ యెఱిగింప వలయు[1]

### మేఘనాద సిద్ధుని కథ

పొలతియుఁదానును ♦ బుత్త్రుఁడుఁ గూడి
కొలనిలోపలికి డి ♦ గ్గుచునుండ వచ్చి
పెలుచ గర్జించుచుఁ ♦ బెటపెట మొరసి
పడుమహీసురు తల ♦ పైఁబడ నుఱికి
వడివిప్రకుని(మెడ) ♦ వాత(నుబట్టి)
గడువాఁడి కోఱలఁ ♦ గఱచిన నొగుల
నొడలు నెత్తుటఁ దోఁగి ♦ యో మహాదేవ
యనుచు నేలకు వ్రాలు ♦ నాత్మేశు నార్త
నినదము న్విని భీతి ♦ నెక్కొనఁ బాఱు
పఱతెఁ జంపఁగ వెంటఁ ♦ బడువాలుమృగము
కఱఁక వీక్షించి ది ♦ గ్గన నమ్ముఁ దొడిగి
యనువొంద దృఢముష్టి ♦ నమరించి విల్లు
కొనలుమోవఁగఁ దెగఁ ♦ గొని దృష్టి నిలిపి
మాఁగి తా నొకమ్రాను ♦ మాటున నుండి
తూఁగ నేయుటయు న ♦ ద్భుతముగా నిగిడి
నట్టెద నదరంట ♦ నాటిన మూట
గట్టి వేసినరీతి ♦ గాఁ దుక్కుడగుచు
నుప్పరం బెగసి యా ♦ యుగ్రమృగంబు
గుప్పున ధరమీఁదఁ ♦ గూలెఁ గూలుటయుఁ
జెట్టు సయ్యన డిగి ♦ చేరి యావిప్రు

1. ఇటఁగొంత గ్రంథము దీనిమాతృక వ్రాయునప్పటికే పోయియుండును.

[1]పట్టికిఁ బత్నికి ♦ భయమెల్లఁ దీర్చి
వారిఁ దోడ్కొనిపోయి ♦ వసుమతీవిభుఁడు
ధారుణీసురుని ముం ♦ దటఁ దెచ్చి నిలిపి
తియ్యనిజలములు ♦ తెచ్చి వక్త్రమునఁ
జయ్యనఁ బోసి లో ♦ చనములఁ దడిపి
యలఁతఁదేర్చినఁ గన్ను ♦ లల్లనఁ దెఱచి
పొలఁతిఁ బుత్త్రునిఁ జూచి ♦ భూవిభుఁ జూచి
(యనఘా)త్మ మీ రెవ్వ ♦ రయ్య [2]నావుండు
మనుజనాయకుఁడు బ్రా ♦ హ్మణున కిట్లనియె
యేనొక్కనృపుఁడ మ ♦ హీదేవతిలక
పూని కొలనిజలం ♦ బులను నేఁ గ్రోలఁ
గొలనిలో దిగఁబోయి ♦ కూలకుంజమునఁ
బులిఁ బొడగని యేయఁ ♦ బూని యున్నంత
నీవుఁ బుత్త్రుండును ♦ నెలఁతయు నీరు
ద్రావ నేతెంచి ముం ♦ దటఁ బరికించి
కనుఁగొననేరక ♦ ఘనతరవ్యాఘ్ర
మున కెదురైతి రా ♦ పులి యంతఁ బోక
వెస నీవధూమణి ♦ వెంటఁ బట్టుటయు
మసల కేసితి దాని ♦ మహిమీఁదఁ గూల
నీవంటిబహుపుణ్య ♦ నిధి కిటువంటి
చా వయ్యెనే యని ♦ సంతాప మందు
భూవరుఁ జూచి యా ♦ భూసురోత్తముఁడు
చావులు లే వనఁ ♦ జనదు చర్చింప
దేవతలకు నైన ♦ దీనికి నడల
నీవాలుమృగముచే ♦ నిట్టిదుర్మరణ
మగుటకు వగచెద ♦ నాత్మలో ననుచుఁ
డగిలి యేడ్చుచు నున్న ♦ తనయు వీక్షించి
[3]తనయు డగ్గఱఁ బిల్చి ♦ తన్ముఖాంబుజము
తనయురంబునఁ జేర్చి ♦ తార్కొన నెత్తి
యన్న నే నడిపెడి ♦ యాచారవిధులు
సన్నుతమతిఁ బూని ♦ జరుపు మీ వింక

---

1. పట్టితాపము భయమెల్లనుదీర్చి. 2. దీని వ్రాఁతప్రతులలోఁ బెక్కుచోట్ల 'నావుండు' అనియే యున్నది. 3. తనయ డగ్గరవచ్చి.

నలయక వేదశా ♦ స్త్రాభ్యాసనిరతి
సలుపుము దినమును ♦ సజ్జనగోష్ఠిఁ
బాయక యతిథిస ♦ పర్య లెప్పుడును
జేయుము సుకృతను ♦ [1]తృప్తులఁ బొంద
నెల్లభూతంబుల ♦ యెడ దయ మీఱ
నుల్లసిల్లుము భక్తి ♦ నుడురాజధరుని
మన్మథాంతకుని సం ♦ మాన్యప్రభావుఁ
జిన్మయాత్ముఁ [2]దలంపు ♦ చిత్తమునందు
నని బుద్ధిచెప్పి ని ♦ జాంగన కేలు
తనకేలఁ దగిలించి ♦ తనయునిఁ జూపి
వనిత యీతఁడు పిన్న ♦ వాఁడీమహోగ్ర
వనము భయంకర ♦ వ్యాళశార్దూల
భూతసంకుల మొంటిఁ ♦ బోనీకు మవుల
నాతతకందమూ ♦ లాహారణార్థ
మిటమీఁద వలవదు ♦ మీకు నిం దుండఁ
బటుబుద్ధి సన్ముని ♦ ప్రవరాశ్రమమున
వసియింపుఁ [3]డిఁకఁ దరు ♦ వాతికృత్యంబు
లెసఁగింపు కులశీల ♦ మేమర కుండు
మని వెండియును వసు ♦ ధాధీశు ముఖముఁ
గనుఁగొని యావాల్మె ♦ కంబు బారికినిఁ
బాపి రక్షించి తీ ♦ పణఁతిని శిశువు
నేపారఁ గరుణమై ♦ నిఁక వీరి నొక్క
మునియాశ్రమము చేరు ♦ పుము నీకు నొదవు
ననుపమసకలయో ♦ గాధికఫలము
లనుచు మహాదేవు ♦ నంబికారమణు
మనమున నునిచి న ♦ మశ్శివాయ యని
విడిచెఁ బ్రాణంబులు ♦ విప్రుఁ డావేళఁ
దొడతొడ గన్నీరు ♦ దొరఁగ దైన్యంబు
మొగమున నెసఁగంగ ♦ ముదిరిన వగను
బొగులు తనూజుని ♦ ముద్దులమొగము
గుదిగొన్నకూర్మి న ♦ క్కునఁ బలుమాఱు
గదియించి ముద్దిడి ♦ కన్నీరు దుడిచి

1. సంతృప్తి బొగడొందు. 2. త్మను దలచుచు చిత్తమందు. 3. తరవాదారి కృత్యంబు.

భూనాయకునిఁ జూచి ♦ భూసురవనిత
మానవేశ్వర కృపా ♦ మతి నీకుమారు
మునియాశ్రమముఁ జేర్పు ♦ ముద మంద ననుచు
... ... ... ... ... ... ... ... ...
[1]గతిఁ గూడ ననలము ♦ ఖంబు కేగెదను
... ... ... ... ... ... ... ... ...
కడుకాలమును నుండఁ ♦ గాఁ జాల ననినఁ
బుడమిఱేఁ డాత్మలోఁ ♦ బురపురఁ బొక్కి
యమ్మ నీ కిట్లాడ ♦ నగునె డెందమున
మమ్మడిగానుశోక ♦ మునఁ జాల బెంగ
విడిచినఁ బ్రాణముల్ ♦ విడుచు నీబాలుఁ
డుడుగు మీ కతనను ♦ నుత్తరక్రియలు
పరలోకగతుఁ డైన ♦ పతి నాత్మలోనఁ
బరమేశ్వరునిఁ బోలె ♦ భక్తి భావించి
మ్రొక్కుచు భూతలం ♦ బునఁ గడు వినుతి
కెక్క గంగాది వా ♦ హినులను గ్రుంకి
యమితతపోధను ♦ లైననన్మునుల
కమరంగఁ బరిచర్య ♦ లర్థిఁ జేయుచును
బరమ [2]సంయమ వ్రత ♦ పాలనం బెసఁగ
జరుపుచు నడవడి ♦ జగములు పొగడఁ
జేకొని పుత్రుఁ బో ♦ షింపుచు నుండు
నీ కుమారుం డుండ ♦ నిక్కంబు గాను
నీరజానన నిన్ను ♦ నీ తనూభవుని
భోరునఁ దోడ్కొని ♦ పురమున కేగి
నూటి కొక్కటి నేర్చి ♦ నుతిమీఱఁ బాడిఁ
జాటువ కెక్కు[3] వ ♦ త్సల ధేనువులను
బెక్కింటిఁ జెచ్చెరఁ ♦ బ్రీతిగా నిత్తు
నిక్కంబు నావుడు ♦ నృపుని వీక్షించి
యా విప్రకాంత ♦ యిట్లనియె భూనాథ
నీవంటి సత్కృపా ♦ నిధి మాకుఁగలుగఁ
బతిలేని సుతు లేల ♦ ప్రాణంబు లేల
పతిలేని సకల సం ♦ పదలును నేల

1. పతిగూడ. 2. సంశయముల వ్రతి. 3. మచ్చల.

నాకును నాప్రాణ ♦ నాథున కొక్క
లోకంబు నను నింక ♦ లోవంగ వలదు
వసుధేశ నీవిచ్చు ♦ [1]వాటి నన్నిటినిఁ
బొసఁగ నీ వడుగుఁ జే ♦ ర్పుము విను మొకటి
విపినంబులోఁ బ్రాణ ♦ విభుఁడును నేనుఁ
దప మాచరించెడి ♦ తఱి నొక్కనాఁడు
శివయోగియొకఁడుచె ♦ చ్చెర చనుదేరఁ
బ్రవిమలమతి నర్ఘ్య ♦ పాద్యాదు లిచ్చి
కరమొప్ప ఫలములఁ ♦ గందమూలములఁ
బరితృప్తిఁ గావింపఁ ♦ బరిణామ మంది
నెలఁత నీ భర్తయు ♦ నీవును వినయ
మొలయంగఁ జేసిన ♦ యుపచారములకు
మిగులఁ బ్రీతుఁడనైతి ♦ మీ కొక్కసుతుఁడు
పొగడొంద జన్మించు ♦ భువన పూజ్యుండు
వాఁడును నొక యోగి ♦ వర్యునికరుణఁ
బోఁడిమిగా సిద్ధ ♦ పురుషుఁడై వెలయు
నని చెప్పి యతఁ డేగె ♦ నటమీఁదఁ గొన్ని
దినములు చనఁగనా ♦ దివ్య యోగీంద్రు
పలికినట్లుగనె గ ♦ ర్భం బొగిఁదాల్చి
నెలలు తొమ్మిదియును ♦ నిండ నాలోన
ఫలముల కని యోగి ♦ పతియును నేను
వెలయ నీవనములో ♦ విహరించువేళ
మెఱుపులు తళతళ ♦ [2]మెఱయ మిన్నగల
నుఱుములు ఘుమఘుమ ♦ నుఱుమఁ బెల్లొదవు
వానఁ దోఁగుచు నొక్క ♦ వటమహీరుహము
తో నొత్తగిలి యాత్మఁ ♦ దురగలిగొనెడి
బీతునఁ గంపింపఁ ♦ బెటపెట మనుచు
నాతఱి నంబర ♦ మందు మిణ్గుర్లు
పరువడిఁ జెదరంగఁ ♦ బడియెఁ బెన్పిడుగు
అరుదుగా నప్పుడా ♦ యశని పాతమున
వటమహీరుహమును ♦ వడి నిలఁగూలె
విటతాటమై బిట్టు ♦ విఱిగి మ్రోయుచును

---

1. వాటినన్నియును 2. మెఱవ.

అప్పుడు శ్రుతిదుస్స ♦ హంబుగ దిశలఁ
గప్పిన రవమున ♦ గర్భంబు గలఁగి
పడి నూడిపడియె నీ ♦ వడుగు వానయును
నుడిగె నేమును భయం ♦ బొయ్యనఁ దెలిసి
కొడుకు నక్కున నెత్తు ♦ కొనివచ్చి పెంచి
వడుగుఁ గావింప స ♦ ర్వజ్ఞుఁ గానెల్ల
చదువులు గఱపె నా ♦ శ్చర్యంబు మీఱఁ
బాదవిన ప్రేమను ♦ భూసురోత్తముఁడు
అటుగాన మేలగు ♦ నవనీశ తిలక
యిటుమీఁదఁ బరితాప ♦ మేల చిత్తమునఁ
బనుపుము ననువేగఁ ♦ బ్రాణేశుఁ గూడ
ననఘాత్మ యిదియది ♦ యని యాన తీక
యనవుడు నట్లకా ♦ కని చితి పేర్చి
చని మహీనాథుఁడు ♦ చ్చటి చెంచుపల్లె
ననలంబుఁ దెచ్చిన ♦ నలరి యా విప్ర
(వనిత యాత్మే)శుపై ♦ పరలు రక్తంబు
గడిగి తానును నుద ♦ కము లాడి పిదపఁ
గొడుకును మడుఁగునఁ ♦ గ్రుఁకించి శవము
పాదమీఁద నిడి పూర్ష ♦ సొంపలరంగఁ
గదియఁ గౌఁగిటఁ జేర్చి ♦ క్రమము దీపింపఁ
[1]ద్రేతాగ్నులాయాయి ♦ రీతులఁ నెల్లఁ
బుత్రునిచే మంత్ర ♦ పూతంబుగాఁగఁ
బెట్టించుకొని యొక్క ♦ పెట్టున నగ్ని
చుట్టు దరికొని కాల్ప ♦ జువ్వన నింగి
నడరఁ జీలలు ద్రుంగి ♦ యా పుణ్యసాధ్వి
తడయక ప్రియుఁడును ♦ దానును గూడి
యమరలోకము కేగి ♦ రంత శోకాగ్నిఁ
గుములుచు వడుగును ♦ గువలయేశ్వరుఁడు
నున్నచో నచటికి ♦ యోగసిద్ధ్యబ్ధి
పున్నమచంద్రుఁడై ♦ పొలుపొందు ఘనుఁడు
పరమేశ్వరుని కూర్మి ♦ పట్టి మత్స్యేంద్రుఁ
డరుదుగా నిజతేజ ♦ మడర నేతెంచె

1. త్రోతాగ్నులాయయి చేతుల.

వచ్చి తోయములాడి ♦ వనజాకరమునఁ
జెచ్చెరఁ గ్రోలి యా ♦ చెంగట నేలఁ
బటుబాణహతి సొల్గి ♦ పడియున్న పులినిఁ
బొటపొట కన్నీరు ♦ పొరిబొరి దొరుఁగ
వగలఁగుందుచు నున్న ♦ వడుగును నృపునిఁ
దగఁగ వీక్షించి యం ♦ తయు మాకుఁ దెలియ
నెఱిగింపుఁ డనిన మ ♦ త్స్యేంద్రుకు భక్తి
నెఱిఁగి భూనాయకుం ♦ డిట్లని పలికె
వనమున వేఁటాడ ♦ వచ్చి యీ సరసిఁ
దనివోవ జలములు ♦ ద్రావి వెల్వడుచు
నల పొదరింటిలో ♦ నణఁగి లాఁచున్న
పులిఁగని మ్రానెక్కి ♦ పొంచి యేయంగ
గమకించి వడిఁ జండ ♦ కాండంబు వింట
నమరించు నాలోన ♦ నలర నే తెంచి
కూరిమి విప్రుండు ♦ కొమ్మఁ జేకొనుచు
[1]నీరాన మడుగులో ♦ నికి డిగునంత
గర్భముల్ గలఁగ భీ ♦ కరముగాఁ బులియు
నార్భటంబున నయ ♦ మార లంఘించి
యొఱలంగ విప్రుని ♦ యుత్తమాంగంబుఁ
గఱచి యంతటఁ బోక ♦ కడఁగి యీ వడుగు
తల్లిపైఁ గవయ ♦ న త్తఱిఁ బులినేలఁ
ద్రెళ్లనేసితి నేను ♦ తీవ్రభల్లమున
నా విప్రనందనుం ♦ డనఘ యీ శిశువు
భావమునం బలి ♦ భక్తి దీపింప
ననలముఖంబున ♦ నాత్మకుఁగూడఁ
జనియె నీతని తల్లి ♦ సద్గతి కనుచు
విన్నవించిన మహీ ♦ విభుమీఁద మిగుల
మన్నన మెఱయఁగా ♦ మత్స్యేంద్రుఁ డనియెఁ
బొడిపొడిగాఁ ♦ గాలిపోయిననైనఁ
దడయక బాలుని ♦ తల్లిదండ్రులను
వెరవుగాఁ బ్రతికింప ♦ వెలయు సంజీవ
కరణి నే నటు చేయఁ ♦ గాదు వారిప్పు

1. నీటికి.

డమరలోకంబున ♦ నమితసౌఖ్యములు
సమకొని యున్నారు ♦ సమ్మదం బెసఁగ
నా దివ్యదేహుల ♦ నలజడిపెట్ట
రా దటుగాన గా ♦ రవము నిండార
దిక్కెవ్వరును లేక ♦ దీనుఁడై యున్న
యిక్కుమారునిఁ బ్రోచు ♦ టెక్కుడు ధర్మ
మిత్తు సిద్ధిని నేను ♦ నితనికి ననుచు
సత్తుగా నాతని ♦ జన్మప్రకార
మంత నృపుఁడు చెవు ♦ లారంగఁ జెప్ప
వింతగా నేర్పడ ♦ విని సంతసిల్లి
మీననాథుఁడు దయ ♦ మీఱ గోరక్షు
తోన నిట్లనియె నా ♦ ర్తుని నీ కుమారు
నెమ్మితోఁ జేకొని ♦ నీ వుపదేశ
మిమ్ము నాపనుపున ♦ నింక నోం డనక
నావుడు మాఱాడ ♦ నణఁకి ఫాలంబు
మోవ భూస్థలిఁ జాఁగి ♦ మ్రొక్కి చౌరంగి
కతిభక్తి నెఱఁగి నే ♦ ర్పలరంగ విప్ర
నుతుని సిద్ధాసన ♦ స్థునిఁగాఁగఁ జేసి
ధీయుతుఁడై విభూ ♦ తిస్నాన మొనరఁ
జేయించి మత్స్యేంద్రు ♦ శివునిఁ దలంచి
హస్తపంకేరుహ ♦ మనురక్తి నతని
మస్తకంబున నుంచి ♦ మఱి నాలుగైన
యోగంబు లలవడ ♦ నుపదేశ మిచ్చి
[1]లాగుగాఁ గృప సిద్ధు ♦ లన్నియు నొసఁగి
సిద్ధశరీరుఁగాఁ ♦ జేసి మత్స్యేంద్ర
సిద్ధున కిరువురుఁ ♦ జేరి మ్రొక్కుటయు
నలరి నామం బిడ ♦ నాత్మలోఁ దలఁచి
చెలఁగి మేఘధ్వనిఁ ♦ జేసి యీ వడుగు
జనియించె నని వీని ♦ జననిచే మున్ను
వినినచందంబు భూ ♦ విభుఁ డెఱింగించె
నామాట విన్నాఁడ ♦ నగు మేఘనాద
నామ మొప్పఁగ నని ♦ నాథముఖ్యుండు

1. లాగుగాసిద్ధు లన్నియు గృప నొసంగి.

భూనాథు దీవించి ♦ పొమ్మన్న నతఁడు
మీననాథుకు భక్తి ♦ మీఱంగ మ్రొక్కి
దేవ నన్నును గృపా ♦ దృష్టి వీక్షించి
కావింపవే సిద్ధుఁ ♦ గా నన్న నవ్వి
మనుజేశ సకల సా ♦ మ్రాజ్య సౌఖ్యముల
మనమార నీవు నె ♦ మ్మది నుంట మాని
యోగీశ్వరత్వంబు ♦ నుల్లంబులోన
నీగతి నాసింప ♦ నేమిటి కనినఁ
బుడమిఱేఁడును రాజ్య ♦ భోగంబునందు
నొడఁబడ దిప్పుడు ♦ నుల్ల మెబ్భంగి
నింక నే మని యాన ♦ తిచ్చిన మీకు
శంకరు నా నని ♦ చాఁగి మ్రొక్కుటయు
మదిలోనఁ గృపమీఱ ♦ మత్స్యేంద్రుఁ డతని
వదనము వీక్షించి ♦ వసుమతీనాథ
నీదేశ మెయ్యది ♦ నీ తెఱంగెల్ల
నాదట నెఱిఁగింపు ♦ మన్నఁ గేల్మోగిచి

### విరూపాక్ష నాథుని కథ.

యనఘాత్మ వినుము ము ♦ న్నాదిత్యవంశ
వనధిచంద్రుం డన ♦ వసుధఁ జెంపెసఁగు
నట్టి గణ్యావంతుఁ ♦ డను భూమిపతికిఁ
జుట్టాలసురభిమై ♦ సొంపు గావింప
నంజని యను పేర ♦ ననమశీలమున
రంజిల్లు నమ్మహా ♦ రాష్ట్రాధినాథు
సుత(కును నిరువురు ♦ సుతులమునొక్క)
యతివయుఁ బుట్టిరి ♦ మగ్రజుపేరు
మహిఁ జెంపు నొప్పఁ గు ♦ మారచంద్రుండు
దహనలోచనుపేరఁ ♦ దగు విరూపాక్షుఁ
డ(నువాఁడనేనంత ♦ నగ్రజు) రాజ్య
మున నిల్పి ప్రజకెల్ల ♦ ముదమునఁ దీర్తు
నేపున నొక్కనాఁ ♦ డే నరణ్యముల
లోపల వేట స ♦ ల్పుచు వచ్చివచ్చి
పెడ లీకవిల్లును ♦ బిడుగునకంటె
కడువడి మెఱుఁగులు ♦ గ్రక్కుబాణములు

ధరియించి గిరినిశా ♦ దపశిఖరమున
గురువులు వాతెడి ♦ గువ్వ నేయంగ
లేక చింతించు ♦ పులిందునిఁ జూచి
యాకీలు దెలిసెద ♦ నని చేరఁబోవ
నా లోన[1] గూఁటికి ♦ నల్లనఁ జేరు
లీల నట్టిట్టు చ ♦ లింపఁక గువ్వ
నిలిచిన నమ్ము సం ♦ ధించి చాపంబు
బలు తెగ గొని యేయఁ ♦ బరగుచునున్న
పొడ గాంచి యేనును ♦ బో నమ్ముదొడిగి
నడిఁకిన వాని డెం ♦ దంబు కపటము
తెలియంగ డాసి యి ♦ త్తెఱఁగెట్టి దనుచుఁ
బలికిన వాఁడు చె ♦ ప్పక కొంత దవ్వ
నుసలి యిట్లనియె భూ ♦ నుత తప్పఁబలుకఁ
బొసఁగఁగా వినుము క ♦ పోతంబుగుండెఁ
బరగ మ్రింగిన భూమి ♦ పతి యగు దీని
సిరము మ్రింగినవాఁడు ♦ సిద్ధుఁడై వెలయు
మానవేశ్వర దీని ♦ మాంసంబుఁ దిన్న
వాని కాఁకలి నీరు ♦ వట్టును జరయుఁ
దనుకక పెక్కు వ ♦ త్సరములు బ్రతుకు
నని చెప్పె నొక్క మ ♦ హాత్ముండు నాఁటఁ
గొలె దీనిఁ బడనేయఁ ♦ గొలఁది గా కలసి
వల నేది యిట్లున్న ♦ వాఁడ నే నన్న
వడిచాప మెక్కించి ♦ వాలమ్ముఁ దొడిగి
తడయక తెగనిండఁ ♦ దాదృష్టి నిలిపి
భూమిపైఁ గూలఁగ ♦ పోతంబు నేసి
యామ స్తకము గుండె ♦ యామాంసమేను
మసలక కైకొని ♦ మాంసంబు బోయ
కొసఁగితిఁ దలఁదింటి ♦ ను త్తమాంగంబు
మరిగుండె యిచ్చితి ♦ మాయన్నకంత
నరుదుగా ధరణీశుఁ ♦ డై యున్నవాఁడు
ఆఁకలి నీరువ ♦ ట్టాదిగా జరయు
లేకయున్నాఁడు పు ♦ లిందుండు నిపుడు

1. గూండుతు.

నాకును నీదర్శ ♦ నంబయ్యె నింక
నాకిరాతుని మాట ♦ కనుగుణంబుగను
జెలఁగి కృతార్థునిఁ ♦ జేసి రక్షింప
వలయు ననవుడు త ♦ ద్వాక్యంబులకును
మది ననుమానింప ♦ మత్స్యేంద్రుతోడ
విదితంబుగా నంత ♦ వినువీథి నుండి
వలనొప్ప నాకాశ ♦ వాణి యిట్లనుచుఁ
బలికె నీతఁడు పూర్వ ♦ భవమున విభవ
లీలతో మెఱయు క ♦ ళింగ దేశమున
శీలసంపన్నుఁడై ♦ చెన్నొందు నొక్క
ధరణీసురోత్తము ♦ తనయుఁ డాద్విజుఁడు
మరణమొందిన వాని ♦ మానిని పిదప
కులటయై మును చనుఁ ♦ గుడిచెడి శిశువు
నులిచి నిష్కృపతోడ ♦ నొకచోట వైచి
పోయిన మఱియొక్క ♦ భూసురవర్యుఁ
డాయర్భకునిఁ గాంచు ♦ నరిగి మోహమున
వరలఁ జేకొని పెంచి ♦ వడుగుఁ గావించి
[1]పరువెప్ప నపుడు వి ♦ వాహంబునకును
ధనము సంపాదింపఁ ♦ దలపోయు జాడ
మనమున నెఱిఁగి స ♦ మ్మతి బేరమాడి
యర్థమార్జించెద ♦ ననుచు నావడుగు
సార్థముఁ గూడుక ♦ చని దూరభూమి
నొకపురి వేశ్యయై ♦ యున్నట్టి జనని
నకలంకమతిఁ దల్లి ♦ యగుట యెఱుంగ
నేరక కవయుచు ♦ నిత్యకర్మములు
ధీరుఁడై సలిపి వ ♦ ర్తింపుచు న్నతని
యాచార మెడలింప ♦ కనువుగా దనుచు
నీచాత్మురాలు బా ♦ నినచేతఁ గల్లు
వల నొప్పఁ దెప్పించి ♦ వాఁడు నిచ్చలును
జలములు గ్రోలెడి ♦ సగ్గడ నించి
యున్నంత నీరువ ♦ ట్టాదవ విప్రుండు
మున్ను గ్రోలినయట్లు ♦ ముదము దీపింప

1. పెరవొప్ప.

జలబుద్ధి నాకల్లు ♦ చవిగొని యెఱిఁగి
వలచేత సగ్గడ ♦ వసుధపై వైచి
పరితాప మొందుచు ♦ బాష్పబిందువులు
దొరఁగ లంజను జూచి ♦ దోషాత్మురాల
తగునె యీకపటకృ ♦ త్యంబు సద్విప్రుఁ
డగునన్నుఁ జెరుప నీ ♦ కగు లాభ మేమి
కటకటా యిఁకఁ దన ♦ గతి యేమి యనుచుఁ
బొటబొటఁ బొక్కు నా ♦ భూసురుఁ జూచి
యావారవనిత యి ♦ ట్లనియె నీదేశ
మేవంక నీపురి ♦ యేది నీగోత్ర
మంతయు నెఱిఁగింపు ♦ మని వాఁడు చెప్ప
వింతగా విని విని ♦ వీఁడు మత్పుత్రుఁ
డని బిట్టు మూర్ఛిల్లి ♦ యల్లనఁ దెలిసి
కనుఁగవ బాష్పాంబు ♦ కణములు దొరుఁగ
వెగచుచు నున్నట్టి ♦ వెలఁది వీక్షించి
మగువ నీ వేటికి ♦ మఱఁగెద వనినఁ
దన పూర్వచరిత మం ♦ తయుఁ జెప్పి నీవు
తనయుఁడ వగుదువు ♦ తల్లి నే ననినఁ
బుడమిపైఁ బడి మూర్ఛఁ ♦ బొంది యొక్కింత
తడవుకుఁ దెలి వొంది ♦ తరియింప నలవి
గాని దుస్సహమాతృ ♦ గమనాఘ మద్య
పానదోషములు చౌ ♦ ప్పడె నొక్కమొదను
ఈ మహాపాతక ♦ మింక నొండొకట
నేమార్గమునఁ బాయ ♦ దెడపక పోయి
గంగ గాళిందిలోఁ ♦ గలసి వెంపొంది
పొంగుచుఁ బ్రవహించు ♦ పుణ్యతోయముల
నొనరఁ బ్రాణత్యాగ ♦ మొనరింపకున్న
ననుచుఁ దాఁ గొనివచ్చు ♦ నట్టి యాసరకు
వరుసతోఁ దుతఁ దమ ♦ వారి కిమ్మనుచు
వెరవువచ్చిన వణి ♦ గ్వితతి కొప్పించి
చని ప్రయాగను గృత ♦ స్నానుఁడై యతఁడు
తనపాపములఁ జెప్పి ♦ తద్విము క్తియును
ధరలోన భూపతి ♦ త్వము సిద్ధపదముఁ

దెఱఁ గొప్పఁ దనకు సి ♦ ద్ధింపను గోరి
యానదిలో (బడి ♦ ప్రాణముల్ దొ)లఁగి
తా నట్టిఘోర పా ♦ తకములఁ బాసి
పదపడి ఘూర్జర ♦ పతిగ జనించి
విదితంబుగా రాజ్య ♦ విభవంబు లందెఁ
దనభావ వశత ... ... ... ... ...
గని కృతా(ర్థుం)డయ్యెఁ ♦ గరుణఁ జేకొనుము
నావుడు నమ్మీన ♦ నాథుఁడు ధర్మ
దేవతావాక్యంబు ♦ దృఢబుద్ధి నూఁది
గోరక్షుఁ బిలిచి యీ ♦ కువలయేశునకు
(నారంగ) యోగవి ♦ ద్యాభ్యాసములను
దెలిపి సిద్ధునిఁ జేసి ♦ తె మ్మన్న మ్రొక్కి...
వల నొప్ప నాసరో ♦ వరమున నృపునిఁ
జెచ్చెరఁ గ్రుంకించి ♦ సిద్ధాసనమున
నచ్చుగా నునిచి ని ♦ జాంతరంగమున
మన్మథవైరిని ♦ మత్స్యేంద్రుఁ దలఁచి
తన్మస్తకమున హ ♦ స్తముఁ జక్క నిలిపి
యెల్లయోగంబులు ♦ నెల్లసిద్ధులును
దెల్లంబుగా నుప ♦ దేశించి తెచ్చి
ముదమున గురునికి ♦ మ్రొక్కించి తేజ
మొదవ పే రితనికి ♦ నొనరింపుఁ డనుచు
విన్నవించిన భక్తి ♦ వెలయునీవిభుకుఁ
గన్నవారలు మును ♦ కాలకంధరుని
పే రిడినా రింక ♦ వేఱొకనామ
మీరాదు గావున ♦ నీవిరూపాక్షు
నాథాఖ్య యొసఁగు ను ♦ న్నతి నంచు మీన
నాథుండు పలుక ♦ నందఱు సంతసిల్లి
రంతఁ దపస్వుల ♦ యాశ్రమభూము
లెంతయు వేడుక ♦ నీక్షింపఁగోరి
తనశిష్యవరులతోఁ ♦ దడయక కదలి
మనమార నరుగుచో ♦ మత్స్యేంద్రుఁ డెదుటఁ
గడిఁది భల్లూకంబు ♦ కసమస రేఁగి
బెడిదంపుఁ గోఱలు ♦ బిట్టు నోగల్చి

కఱచినమేని యా ♦ గంట్లను నెల్ల
వఱదలు గాఁగను ♦ వడియ రక్తంబు
తోరంబుగాఁ దొప్ప ♦ దోఁగి వాపోవు
ధారుణీసురునితోఁ ♦ దా నంతఁ గదిసి
యురుదుష్టమృగబాధ ♦ లొందక యుండ
నరయుచు శరచాప ♦ హస్తుఁడై యున్న
యొఱుకును వీక్షించి ♦ యిది (యేమొనాకు)
నెఱిఁగింపు మన్నవాఁ ♦ డెఱిఁగి యిట్లనియె
విను నాథముఖ్య యీ ♦ విప్రువర్తనము

వంచక పురోహితునికథ.

వినుపింతు నేఁగన్న ♦ విన్న మార్గమున
నవనిపై సింహాద్రి ♦ యనుపురం బేలు
నవిరళంబుగను సిం ♦ హళుఁడను (రాజు)
గల దాతనికి ల ♦ క్షణ మంగళాంగి
పలుక నేర్చిన మంచి ♦ బంగారుప్రతిమ
మెలఁగెడి తొలుకారు ♦ మెఱపు పుష్పాస్త్రు
పొలతుక కేళిపూఁ ♦ బోణి జీవంబు
గలచిత్రరూపు పుల్ ♦ గడిగిన రత్న
కలశ కందర్పుఁడు ♦ కరసానఁ దీడి
పొది నేర్చి కైకొన్న ♦ పూమొగ్గతూపు
మదచకోరంబు కో ♦ మలపుష్పలతిక
చిలుకలకొలికి గొ ♦ జ్జెఁగ మించు చంద్ర
కళ నాఁగ రూపరే ♦ ఖా విలాసములఁ
జె(న్నారు చుండు) నం ♦ జని యనుకన్య
యన్నాతి భువనమో ♦ హనముగా నొదవు
చున్న [1]యవ్వనలక్ష్మి ♦ నొప్పారు కన్య
నన్నరేంద్రుకు మాన్యుఁ ♦ డై యంతిపురము
నందును దనకడ ♦ నాఁక లేకుండఁ
బొందున బ్రతుకుచు ♦ భూరి సౌఖ్యముల
నెసఁగు పురోహితుం ♦ డితఁడు కురూపి
మిసమిస మనెడి తు ♦ మ్మెదలమైకప్పు
నెఱపెడి కురులుఁ గ్రొ ♦ న్నెల వింత చెన్ను

1. 'యౌవను' అనవచ్చును.

మఱపించునుదురును ♦ మలయు బేడిసల
మఱిఁగించు కన్నులు ♦ మణి దర్పణముల
తెఱఁగగు చెక్కులుఁ ♦ దిలకుసుమంబు
మిగులునాసికయును ♦ మేలిమి మొల్ల
మొగడల నగు దంత ♦ ములు బింబఫలము
దలఁపించు నధరంబు ♦ దర్పకుశంఖ
కలితసౌభాగ్యంబుఁ ♦ గడచిన గళము
బిసముల నటమటిం ♦ పెడి బాహులతలుఁ
గిసయంబుల పెంపు ♦ గెలుచు హస్తములుఁ
జిన్నిజక్కవలతోఁ ♦ జిటిపాటిసేయు
చన్నుమొగ్గలుఁ [1] బాప ♦ చందంబు లీల
తిన్నతనంబా మ ♦ తించు నూఁగారు
నన్నువపిడికిట ♦ నణఁగు నెన్నడుము
సైకతంబుల మించు ♦ జఘనంబు ననఁటి
బ్రోఁకల నిరసించు ♦ ముద్దు పెందొడలుఁ
గనకకాహళల బిం ♦ కము దువాళించు
నునుజిఱుదొడలుఁ జెం ♦ దొవలసోయగము
[2]కలవైన బ్రేఖల ♦ నమరు మీఁ గాళ్లు
అలవైన వేడ్కల ♦ నలరు విధములఁ
పొలఁగనలరు పెం ♦ పొందు మన్మథుని[3]
లాలిత సామ్రాజ్య ♦ లక్ష్మి చందమున
గరువంపుఁ గలహంసి ♦ కల వింతగతుల
మురువు బిసాళించు ♦ మురిపెంపు నడల
మనసిజ మోహన ♦ మంత్ర దేవతను
మొనపు చందమున నూ ♦ పురములు మొరయ
శృంగార మలవడఁ ♦ జేసి సిచ్చెలుల
సంగడి మెలఁగు న ♦ జ్జలజాక్షిఁ జూచి
మోహించి కామాంధ ♦ మునఁ దారతమ్య
మూహింపలేక పె ♦ ల్లొదవు తత్తరము
చిత్తంబుఁ బిరివీకు ♦ చేయ నారాట
మెత్తి విధాన ♦ న్నేల పుట్టించె
నీ మాలకులమున ♦ నిది గాల్చి పోయి

---

1. పువ్వుచందంబు. 2. నలవైన యిందిరల్ నమర. 3. పొలుపలరపా... పెంపుతు.

నే మున్నె యొక ధారు ♦ ణీ వల్లభునకుఁ
బుట్టినట్టైన నీ ♦ పొలఁతి వరించు
నట్టి మహాభాగ్య ♦ మబ్బుఁగా తనకుఁ
జెడితిరా యిఁక నేమి ♦ సేయుదు ననుచుఁ
గడుపును బిసుకుచుఁ ♦ గటకట యనుచు
నిలిచినచో నొక ♦ నిమిషార్ధ మైన
నిలువ నోపక కూడు ♦ నీళ్లును బాసి
కడుజాలిఁ బొందుచుఁ ♦ గన్నంబులోన
పడిఁ దేలు గుట్టిన ♦ వాని చందమున
విలవిల వ్రాపుచు ♦ వేదనఁ జాల
నలయుచు నొక యుపా ♦ యమును జింతించి
జననాథు నశ్వర ♦ క్షకులలో నొకనిఁ
గొనకొని వానికిఁ ♦ గోరిన ధనము
లొనరంగ లోలోన ♦ నొసఁగి నిన్నొక్క
పనిఁ బంప వేడెద ♦ బయలు వ్రాకుండఁ
జేసెద వేనియుఁ ♦ జెప్పెద ననుచు
బాసలు గొని నీవు ♦ భయ మింత లేక
నీ రేయి మందడి ♦ యెల్ల మై మఱచి
తారు నిద్రించు న ♦ త్తఱిఁ జిచ్చు పెట్టి
నీ వాజిశాలల ♦ నీర్చేసి తేని
భావంబు లోన నా ♦ పలుకులు మెచ్చి
తగ నృపుం డిచ్చు న ♦ ర్థంబులో నీకు
సగ మిత్తు ననుచు వి ♦ శ్వాసంబు చేసి
వాని వీడ్కొనివచ్చి ♦ వడి నంతిపురము
లోనికిఁ జని నృపా ♦ లునిఁ బొడగాంచి
యహిమకరుం డాది ♦ యయిన తొమ్మండ్రు
గ్రహములు నేఁడు నే ♦ కాదశస్థాన
ఫలదులై సర్వ సం ♦ పదలు నొసంగ
వలయు మీ కనుచు దీ ♦ పన లిచ్చి చంక
నచ్చుగా నిడిన పం ♦ చాంగంబు ముష్టిఁ
జెచ్చెర విప్పి వీ ♦ క్షించి నాఁటితిథి
వారతారాదులు ♦ వరుసతోఁ జెప్పి
యూరకె పెరగొంది ♦ యొకకొంత సేపు

తల యూఁచి పలికె భూ ♦ తలనాథ నేఁడు
ప్రలయాగ్నియును బోలి ♦ పర్వెడి చిచ్చు
కాలుప నీ తురం ♦ గంబులఁ గట్టు
శాల లన్నియును భ ♦ స్మంబు లౌ ననిన
నిది చోద్య మనుచు సా ♦ హిణుల రప్పించి
విదితంబు గాఁగ నా ♦ విప్రునిమాట
చంద మెఱింగించి ♦ జతన మై యుండుఁ
డందఱు నని పంపె ♦ నంత నారాత్రి
పాపపువిప్రుని ♦ పనికిఁ దా మున్ను
తాపికాఁడైన పా ♦ దలి మందడీఁడు
జ్వాలకలాపభీ ♦ షణముగా నశ్వ
శాలల నగ్నిఁ గ్ర ♦ చ్చరఁ దరికొల్పె
నప్పుడు వెనుమంట ♦ లందంద నభముఁ
గప్పి పెల్లెగసినఁ ♦ గలకల నంత
వడిఁ బాఱుతెంచి కా ♦ [1]వలివారు విభునిఁ
దడయక రం డనఁ ♦ దత్తరపడుచుఁ
బరిజనంబులుఁ దానుఁ ♦ బరతెంచి వారిఁ
బురికొల్పుటయును బెం ♦ పునఁ జొచ్చిపోయి
తోఁకలు మండి మూ ♦ తులు గాలి యగ్ని
సోఁకవీఁపులు ప్రీలి ♦ చుంచులు గమరి
బలుమంటలెగసి చెం ♦ పలు గాలి పిఱుఁదు
లురిసి కంఠములతో ♦ ళ్లూడి గర్భంబు
లుడుకెక్కి బంధంబు ♦ లూరువడిఁ దెంచి
విడివడి హేష లు ♦ ద్వేగముఁ దెల్ప
బలువిడి నిట్టట్టుఁ ♦ బఱచుగుఱ్ఱముల
వెలివడఁ దిగిచి యా ♦ వివిధమాణిక్య
కలితంబులైన కం ♦ కణములు పైఁడి
జలపోతనంబులఁ ♦ జాల నొప్పారు
పల్లనంబులు నెర ♦ వట్టుపల్లములు
కల్లెంబులును గొంత ♦ కాలంగఁ దిగిచి
తెచ్చియుఁ జిచ్చెల్లఁ ♦ దెగ నార్చి రంత
నిచ్చలో నిజపురో ♦ హితు నెఱుకకును

1. వలివారి గూడిరండని భూ విభుడు.

వెఱఁగంది ధారుణీ ♦ విభుఁ డుల్లసిల్లి
తెఱఁ గొప్పఁ బిలిచి తో ♦ డ్తెం డని భటులఁ
బనిచిన వారును ♦ బఱచి వేవేగఁ
జనుదెం డని పిలువ ♦ జగదీశవిభుఁడు
పుత్తెంచె ననుడుఁబో ♦ పొమ్ము మామాట
చిత్తంబులో విశ్వ ♦ సింపఁడు నృపుఁడు
నిద్దుర గన్నుల ♦ నిండఁ గ్రమ్మెడిని
ప్రొద్దునఁ జనుదెంచి ♦ [1]పొడగాంతు ననిన
మగిడి యామాటలు ♦ మానవేశ్వరుకుఁ
దగ విన్నవింపఁ ♦ దాఁ దఱితీపు చేసి
పిలిచి యాతనికి న ♦ భీష్టవస్తువులు
వలసినయంత న ♦ వారణ నొసఁగి
యనిపిన నాసొమ్ము ♦ నందులో సగము
కొని హయరక్షకుఁ ♦ గొమరొప్ప నిచ్చి
మనమున నలరుచు ♦ మఱియుఁ గొన్నాళ్లు
చన నిచ్చి యతఁడొక ♦ [2]సఖ్యవంచనము
చేయంగ మనమునఁ ♦ జింతించి ధరణి
నాయకునొద్ద నం ♦ తఃపురిలోనఁ
ద్రిజగముల్ గెలువంగఁ ♦ దివురుమన్మథుని
విజయధ్వజముఁ బోలి ♦ విలసిల్లుచున్న
యనుపమ శుభలక్ష ♦ ణాంగిఁ దత్పుత్రిఁ
గని చేరఁ బిలిచి త ♦ త్కరపంకజమునఁ
గలభాగ్యరేఖలు ♦ గలయ వీక్షించి
తల యూఁచి యంతటఁ ♦ దనముక్కుమీఁద
వ్రేలిడి వెడవెడ ♦ వేసాలు వేసి
మేలు కీ డని మాకు ♦ మేదినీనాథ
చెప్పకుండినఁ దప్పు ♦ చెప్పినఁ జిత్త
మప్పు డెట్లగునో మే ♦ లైన మామొఱక
మెచ్చరుగాని యే ♦ మేనియుఁ గీడు
వచ్చిన మము దూఱ ♦ వత్తు రందఱును
గాన మే మిప్పుడు ♦ కన్నదోషములు
పూని చెప్పెద మీవు ♦ బుద్ధిగా వినుము

1. పొగడొందననిన. 2. సంఖ్యదుర్జనము.

విను వినకుండుము ♦ వివరించుకొనుము
కొనకుండు మనుచును ♦ గుటిలాత్మ నతని
చెవిడాసి కూఁతురు ♦ చేవ్రాలఫలము
వివరించి చూచితి ♦ విను మీకుమారి
నీయింటనుండిన ♦ నీవు నీప్రజలు
నీయేలుదేశంబు ♦ నిర్మూలమగును
అన విని భీతితో ♦ నతఁ డాడుమాట
తనకు నంతకుమున్న ♦ తార్కాణ యగుట
దలపోసి యక్కటా ♦ తల్లిపే రిడితి
నెలమి నీబాలిక ♦ నేగతి విడువ
నొడఁబడు చిత్త మీ ♦ యువిదయే నాకుఁ
గొడుకైనఁ గూఁతైనఁ ♦ గూర్మి నెక్కొన్న
మోహసాగరమున ♦ మునిఁగి యుపాయ
మూహింప కే నింక ♦ నునిచితి నేని
హాని పుట్టును నవ్వ ♦ డందఱుఁ గవిసి
నానాముఖంబుల ♦ నన్నునిందింతు
రొకతెను విడిచిన ♦ నుర్వికి నాకు
సకల భూప్రజలకు ♦ సమ్మదం బొదవుఁ
జేకొనఁ దగు నయ ♦ స్థితి విచారించి
... ... ... ... ... ... ... ... ...
యింక సందేహంబు ♦ లేలని యాపె
తల్లి కంతయుఁ జెప్పఁ ♦ [1]దడవుగ దాని
యుల్లంబు ఝల్లని ♦ యొడలెల్ల వణఁక
శీతాంశుబింబంబు ♦ చెన్నుఁగైకొన్న
కూఁతురువదన మ ♦ క్కునఁ గదియించి
కన్నీరు గ్రమ్ముచుఁ ♦ గంపించుగుబ్బ
చన్నులపై జాఱఁ ♦ జమట మైఁ దొరుఁగ
వెగచి యేడ్చుచునున్న ♦ వెడఁదశోకంబు
నిగుడ విప్రునిఁ జూచి ♦ నృపుఁ డిట్టు లనియె
వెఱతుము నీమాట ♦ వేలెమ్మి గడమ
నెఱిఁగింపు మీపాప ♦ నేమి చేసెడిది
నావుఁడు సిద్ధించె ♦ నా కోరి కనుచు

1. దడవయ్యాగాని.

భావంబులోపలఁ ♦ బ్రమదంబునొంది
యాతఁ డిట్లనె వను ♦ ధాధిప మిగులఁ
[1]జాతిగ నొకమంద ♦ సంబును జేసి
యాలోన మణికన ♦ కాంబరాభరణ
జాలంబు లొంద న ♦ చ్చపలాక్షి నునిచి
తలుపులు పదిలించి ♦ తగు తెప్పమీఁదఁ
బొలుపొంద నునిచి యు ♦ ప్పొంగు పెన్నీట
వెసఁబాఱ విడచిన ♦ వేవేగ శుభము
లెసఁగు మీకెల్లను ♦ నెలనాగ భాగ్య
మిటువంటి దన నేటి ♦ కీశ్వరుకరుణ
నటమీఁద నైనయు ♦ ట్లయ్యెడిఁగాని
యనుచు లే లెమ్మని ♦ యవనీశుఁ దఱిమి
యనువొంద ననిచియు ♦ నట్లు చేయంగఁ
బనుప వల్లనువారిఁ ♦ బదరి తిట్టుచును
దనలోన బెదరుచుఁ ♦ దడవు సేసినను
జెడుదురు నేఁ జాటి ♦ చెప్పితిఁ గన్య
వెడలింపుఁ డని లోను ♦ వెలియుఁ జూచుచును
సిడిముడిఁబొందుచు ♦ శిఖ మిట్టిమిట్టి
పడఁగఁ బొక్కలుద్రొబ్బు ♦ నెఱ నూలమాల
గుడుచుచుఁ దన కిటఁ ♦ గొలిచి వేళయ్యె
నెఱ చేయు కందల ♦ మెక్కించి పాపఁ
గొనిరండ యనఁ దల్లి ♦ కొఱఁగుచు మఱియుఁ
గనుఁగవ బాష్పాంబు ♦ కణములు దొరుఁగఁ
బాసి రాఁజాలని ♦ బాలికఁ బాయఁ
దీసి కోపించియు ♦ దేవులం గినిసి
యేమి యీ వెడయేడ్పు ♦ లేడ్చెద రనుచు
నామాట వినక భూ ♦ నాథుండు మున్న
తురగరత్నముల న ♦ త్యుగ్రానలంబు
కెరచేసె నీచేటు ♦ నెఱుఁగఁడో లేఁడో
మరులు కూఁతురు తోడ ♦ మరలింతుఁ[2]దొడుగ
నఱదిన్న బంగార ♦ మది యెల్ల నేల
యని విడనాడి మీ ♦ కటు చను దేరఁ

1. జాతిమందస. 2. తొడమరుదిన్న.

బనిలేదు వినుఁ డని ♦ బాలుఁ దోడ్కొనుచు
సచివులతోఁ గూడఁ ♦ జని బహు (రత్న)
నిచయముల్ నిండార ♦ నించిన పసిఁడి
మందసంబున నుంచి ♦ మఱి తెప్పమీఁదఁ
బొందుగా నునిచి తాం ♦ బోయి నట్టేటి
వడిఁ బాఱ విడిపించి ♦ వచ్చె నావిప్రు
కడఁ గూడి చదువు వె ♦ క్కలి బ్రహ్మచార్ల
నటమట నొజ్జలు ♦ నంతకు మున్న
తటుకున నరిగి మం ♦ దసఁ బట్టుఁ డనుచుఁ
బంపిన నందఱు ♦ బఱచి యయ్యేటి
వంపున మందస ♦ మచ్చునంతకును
నెదురు చూచుచునుండి ♦ యేటితీరమునఁ
బొదరిండ్లలోపలఁ ♦ బొంచున్న యంత
నభినవ కందర్పుఁ ♦ డన నొప్పుభూమి
విభుఁ డొక్కఁ డడవికి ♦ వేఁటమై వచ్చి
కడుదూపటిలి యుద ♦ కంబులు గ్రోలఁ
దడయక యయ్యేటి ♦ దరి కేగుదెంచి
రంగదుత్తుంగ త ♦ రంగఘట్టనలఁ
గ్రుంగుచు నెగయుచుఁ ♦ గూలంబుఁ జేర
వచ్చుమందసఁ గని ♦ వడి నీఁతగాండ్లఁ
బుచ్చి తెప్పించి త ♦ లుపులు బారు దెఱచి
కరసానదీర్చి యుం ♦ గజుఁ డొరలోన
కర మొప్ప నునిచిన ♦ కరవాలు వ్రాలె
నెరసంజ మబ్బులో ♦ నిగనిగమించు
నెరయ దీపించు క్రొ ♦ న్నెలపోగ వ్రాలె
సలలితరత్న పం ♦ జరములోఁ జాలఁ
జెలువారు ముద్దురా ♦ చిలుక చందమున
సన్నుతరత్నభూ ♦ షణదీప్తు లెసఁగ
నున్నట్టి బోఁటిని ♦ నుడురాజవదనఁ
జకితకురంగలో ♦ చనఁ గంబుకంఠిఁ
బికవాణిఁ బరిపక్వ ♦ బింబాధరోష్ఠిఁ
గుసుమకోమలిఁ గుంద ♦ కుట్మలరదనఁ
గిసలయపాణినిఁ ♦ గేసరగంధిఁ

గనకతాటంకను ♦ గరివైరిమధ్య
ననుపమజఘన ♦ నావర్తనాభిఁ
గరభోరు నరుణాపం ♦ కజకరయుగళఁ
దరళతారుణ్యనూ ♦ తనవిభ్రమాంగి
నంగనాతిలక న ♦ య్యబ్జాక్షిఁ గన్య
నంగజరాగ లో ♦ లాత్ముఁడై చూచి
వేవేగ మందస ♦ వెడల రప్పించి
భూవరుఁ డాపూవుఁ ♦ బోఁడి కిట్లనియెఁ
దనుమధ్య యే రాజ ♦ తనయ వేమిటికి
నిను మందసమున ను ♦ నిచి యిట్టు లేట
విడిచిన తెఱఁగెల్ల ♦ వినుపింపు మనుచు
నడిగిన నంత సి ♦ గ్గడరఁ గ్రొమ్మించు
... ... ... ... ... ... ... ... ...
లరయఁ జన్నులకుఁ బ ♦ య్యదఁ జాటుదిగిచి
తలవంచి చిరునవ్వు ♦ తనుకు వెన్నెలలు
పలుచని చెక్కుల ♦ పై బిత్తరింపఁ
దనపదాంగుళమున ♦ ధరణి వ్రాయుచును
మను జేశుతోడను ♦ మదచకోరాక్షి
తన తెఱంగంతయుఁ ♦ దప్పక చెప్ప
విని విస్మయం బంది ♦ విప్రు నిందించి
ధరణీశ్వరుండు గాం ♦ ధర్వవివాహ
మరయంగ శాస్త్రోక్త ♦ మగు నని యపుడు
నృపతి యాకన్యఁ బా ♦ ణిగ్రహణంబు
విప్ర సమ్ముఖమున ♦ వెలయఁ గావించి
మనమార మొదల న♦ మ్మందస నున్న
ఘనమైన వస్తువుల్ ♦ గైకొని యందుఁ
బూని తా నంతకు ♦ మున్ను వేఁటాడి
బోనునఁ దెచ్చిన ♦ బొల్లియెలుంగుఁ
జొరఁబెట్టి తలుపు ల ♦ చ్చుగఁ బదిలించి
తిరముగాఁ దొల్లిటి ♦ తెప్పపై నునిచి
యేటఁ బోవిడిచి యా ♦ యింతిఁ దోడ్కొనుచు
ఘోటక భటదంతి ♦ కోటులతోడఁ
దనపురి కేగినఁ ♦ దదనంతరంబు

అనువునఁ జనుచున్న ♦ యామందసంబు
వడుగులు కని యుబ్బి ♦ వడిఁ గుప్పిగంతు
లిడుచు నొండొరుఁ గేక ♦ లిడుచుఁ జప్పట్లు
కొట్టి చంకలువేసి ♦ కొనుచుఁ జెలంగి
పట్టి మందసఁ దెచ్చి ♦ పరగ నయ్యేటి
పొంతఁ బ్రబ్బినప్రబ్బ ♦ పొదలలో నునిచి
సంతసం బెసఁగ నొ ♦ జ్జలరాక కెదురు
చూచుచునుండి ర ♦ చ్చోట నావిప్రుఁ
డీచేటుపాటుఁ దా ♦ నెఱుఁగక దక్క
రాచకూఁతురు మనో ♦ రథసిద్ధి యెసఁగ
నాచపలాక్షిఁ జ ♦ య్యనఁ బొందకున్న
నేఁచిన నీమనం ♦ బెట్లాపవచ్చు
వేఁచి కాఱించు పూ ♦ విలుతుకే నింక
నని సంభ్రమింపుచు ♦ నర్కున కెఱఁగ
ఘనతరంబుగఁ గాయ ♦ గట్టిననుదుటఁ
బొడవైన పెనుబొల్లి ♦ బొట్టును మొదలఁ
బెడసి రాలుచునున్న ♦ [1]పెడతల నరల
దులిచినసికయు సం ♦ దులఁ బొఁకు వట్టి
బలువు గప్పిన గొగ్గి ♦ పండ్లును బిట్టు
పడికికం బెసఁగెడి ♦ బడబాకినోరు
జెడను [2]చెవులుఁ గుఱు ♦ వీఁచు గడ్డమును
బరుసు మీసముఁ జెక్కు ♦ పైఁ బులిపిరియు
నుఱుకుబొడ్డును మేన ♦ నొదవిన దద్దుఁ
బిల్లికన్నులు బల్ల ♦ పెరిఁగినకడుపు
గిల్లచూపులుఁ జాల ♦ గిరికొన్న బొచ్చు
బొలిబొట్టు గూనివీఁ ♦ పును బుఱ్ఱముక్కుఁ
గలుకును మెడమీఁది ♦ కంతియు నీచ
బోయిన పిఱుఁదును ♦ బుస్తుదోవతియు
దాయ జంక నిడిన ♦ దర్భసంబెలయుఁ
గోలయుఁ [3]గుఱుమెట్లు ♦ గొడుగును ముఱికి
పేలికెయును ముళ్లు ♦ బెట్టిన జంధ్య
ములును బంచాంగంబు ♦ ముష్టియుఁ జిల్లు

1. పడతటి. 2. చెయినినురుపించు గండమును. 3. గురుబిట్టు.

లోలసినకరతిత్తి ♦ యును నలవడఁగ
గారెలు బూరెలు ♦ ఖండమండిగెలు
పేరిననేయియు ♦ బెల్లంబుఁ బప్పు
ముడిచిన ముడియలు ♦ మూపున డోల్ల
వడియఁబుచ్చిన పోఁక ♦ వక్కలు నెండి
పోయిన యాకులుఁ ♦ బొనరఁ గతుకముల
హేయమై దుర్గంధ ♦ మెసఁగగఁ జెమట
వడియంగఁ గునుకుచు ♦ వచ్చె వచ్చుటయు
వడుగులు గాంచి పై ♦ వలువ లందంద

... ... ... ... .. ... ... ... ...

వడిదింపి దాఁటులు ♦ వైచుచు నెదురు
చని క్రందుగా నమ ♦ స్కారముల్ చేసి
మనమార మందస ♦ మనకు లోఁబడియె
ననవుడుఁ గడునుబ్బి ♦ యావటువ్రతతిఁ
గనుఁగొని నుతియించి ♦ కవుఁగిటఁ జేర్చి
సాముచేయుచు మల్ల ♦ సరచుచుఁ గోల
వేమారు విసరుచు ♦ విస్తాప మెసఁగఁ
బనసలు చెప్పుచు ♦ బ్రమసి పాఱుచును
గునియుచుఁ జప్పట్లు ♦ గొట్టి యాడుచును
వెగ్గలంబుగ నోరు ♦ విప్పి నవ్వుచును
వగ్గు కోఁతికి శివము ♦ వచ్చిన రీతి
కనుఁగొని హాస్యంబు ♦ గా వికారంబు
లొనరించి మఱియు శి ♦ ష్యులనెల్లఁ జూచి
మావేడు కింతట ♦ మానదు మీకు
గోవిందగంతులు ♦ కొన్ని వేసెదము
అనుచు ధోవతి మొల ♦ నంట బిగించి
తనమూట లటు వెట్టి ♦ తమకంబు నిగుడ
మడమలు పిఱుఁదున ♦ మాటిమాటికిని
వడిఁ దాఁక నందంద ♦ వడిఁ బొట్ట గదల
ముఖము చెమర్ప నూ ♦ ర్పులు సందడింప
శిఖ మిట్టిపడ వల ♦ చేదోర మూడ
నడుతల మొఱవ జం ♦ ధ్యంబులు ద్రెవ్వఁ
బెడకచ్చ విడ మల్లి ♦ పెద్దికి మూఁడు

పప్పుకూచికి నాల్గు ♦ భాస్కరుకైదు
అప్పలకాలు జం ♦ ధ్యాల కేశవుకుఁ
బది కుప్పిగంతులా ♦ భళుకుఁబదాఱు
పదుమూఁడు గోవింద ♦ భట్టుపిన్న(ని)కి
డేరవిఠ్ఠలుకుఁ బం ♦ డ్రెండు దోరాల
వీరయకెనిమిది ♦ వీథిమాధవుకు
నిరువది నచ్చాయ ♦ కేడు పాయసము
నరసింహునకు పదు ♦ నాల్గును నున్న
చల్లమల్లని కేడు ♦ సరి యనంతనికిఁ
బుల్లె విస్సయకును ♦ బురుషోత్తమునకుఁ
దులసి మంచనికిని ♦ ధ్రోతి శ్రీధరుకుఁ
బులగ మీశ్వరునకు ♦ బూరె లక్షునికిఁ
బట్టెవర్ధనము గో ♦ పాలుకు నెలమిఁ
దుట్టెరాఘవునకు ♦ దుల జనార్దనుకు
సత్రమయ్యలకుఁ బ ♦ చ్చళ్లక్రిష్ణకిని
సూత్రమల్లనికి జో ♦ స్యుల ధర్మనికిని
గూడ ముప్పదిరెండు ♦ గోవిందగంతు
లీడేర నేసితి ♦ నిం కోప ననుచుఁ
దనతొంటి గంతు లం ♦ తట మానివాండ్రుఁ
బనిచి యిట్లనియెనో ♦ ప్పార మీరెల్ల
మల్లడ గొనఁజేరి ♦ మందసఁ దెఱచి
కల్ల [1]చేయరు గదా ♦ కాఁగాదు అకట
నా కుపకార మొ ♦ నర్చినయట్టి
మీకును జేసెద ♦ మే మిటు వినుఁడు
అరుదుగా నిఖల మా ♦ నవధానములును
బరగంగ మంత్రాల ♦ పన్నాలు మిమ్ముఁ
దిట్టక కొట్టక ♦ ధృతిఁ జదివింతు
నెట్టుగా నేర్పుదు ♦ నిజ మింతవట్టు
అన్నగా ర్లాన మా ♦ యక్కమ్మతోడు
ఇన్నియు నిట్లుండె ♦ నింకొక్క భయము
పుట్టుచున్నది మాకు ♦ భూపాలపుత్రిఁ
బట్టి యొజ్జలు గాసిఁ ♦ బఱిచి రటంచు

1. చాయరుగదా.

బుగులుపుత్తురో మీరు ♦ పురిలోన ననుచు
నగవుచేయక నాకు ♦ నమ్మిక పుట్టఁ
గ్రచ్చఱ నొకబాసఁ ♦ గావింపుఁ డనుచుఁ
జెచ్చెరఁ దనతలఁ ♦ జెయ్యివెట్టించి
కొని మాకు నిఁక రాచ ♦ కూఁతురుఁ గదియఁ
జని విలాసంబుల ♦ సరసవాక్యములఁ
జిత్తంబు గరగించి ♦ సిగ్గెల్ల వాపి
సత్తుగా వేడుక ♦ సలుపఁ బోవలయు
మాకు సుఖంబు స ♦ మ్యక్కుగా మొదలఁ
దాఁకిన మరి పిల్చె ♦ దముగాని మీరు
సయ్యన నెడ గల్గఁ ♦ జనుఁ డన్న వడుగు
లయ్యెడ మరి నిల్వ ♦ కరిగి రావేళ
దాసి యామందస ♦ తలుపును నోర
చేసి యారొజ్జలు ♦ చెలువను జూడ
లోను వీక్షించి యె ♦ లుం గని తెలియఁ
గానని చీఁకటి ♦ కతనఁ జిత్తమున
నీలిచీర మునుంగు ♦ నిడిన యందంబు
దా లీలఁ జూచుచం ♦ దంబు గానోపుఁ
గాకున్న నేనాఁటఁ ♦ గలదు చర్చింప
భూకాంతుకన్యక ♦ బొల్లి మోమునకుఁ
గానియత్తెఱఁగు ని ♦ క్కంబుగాఁ దెలియఁ
గానక బాలిక ♦ గానఁ దనంతఁ
బలుకనేరక సిగ్గు ♦ పడియెడి ననుచుఁ
దొలుతవాక్యముల చా ♦ తుర్యంబు దెలియ
మాటలాడెద నంచు ♦ మరికొంత గదిసి
పాటలగంధి సం ♦ భాషింప వేల
నగుచుఁ జయ్యన వచ్చి ♦ నన్నుఁ గౌఁగిటను
బిగువారఁ జేకొని ♦ బిగియ వేమిటికి
నీవు పల్కక యున్న ♦ నృప పుత్రి నాకుఁ
బోవునే సిగ్గు ... ... ... ... ... ...
నని సన్నచేయుచు ♦ నకట యిం తేఁపఁ
జనునె మ మ్మింక మా ♦ సామర్థ్య మెల్ల
వెలయఁ జెప్పెద మిటు ♦ విను మని పలికెఁ

గులశీలములను ద ♦ క్కవగాని యాఱు
వేల బ్రాహ్మణుఁడ ఋ ♦ గ్వేదిని సభలఁ
జాలమించిన ఘన ♦ జటలఁబరీక్ష
గొనఁబంపి చూడు నా ♦ కొలఁది దుర్గోష్ఠిఁ
జనను మృత్తికను శౌ ♦ చంబులు చేతుఁ
గరతిత్తి నేమాఱఁ ♦ గాలంబులోన
సలుపుదు సంధ్యాది ♦ సత్క్రియ లెల్లఁ
బూనుదు నిన్నాన ♦ భోగాన నెపుడు
మానవేల్మియు రేపు ♦ మాపును సూర్య
సముపాసకుండఁ ♦ దిష్ఠన్మాత్రుగాను
కమలాక్షి నీకు నో ♦ క్కతికె మోహించి
చిక్కితిఁగాక నేఁ ♦ జేరఁ బరసతిఁ
బ్రక్కఁజేర్పవె యేక ♦ పత్నీ వ్రతుండ
బతము మాలెదనన్నఁ ♦ గైఁబడి రాక
వెతలఁ బెట్టెదవు నా ♦ విద్యలయందు
నూహింప మీరాజ్య ♦ మొకగచ్చ కాయ
ఆహికంబులఁబెట్టి ♦ యప్పాలు వార
వృద్ధి కొసంగుదు ♦ వేలుపుచెప్పు
పద్ధతి నేర్తుఁ బ్ర ♦ భాతకాలమున
దొరల యిండ్లకు నేగి ♦ తులసియుఁ బెట్టి
వరుస నిచ్చులు విన ♦ వారంబుఁ జెప్ప
గట్టిగా గొడుగులు ♦ గట్టను వండి
పెట్టను దర్భ సం ♦ బెల వరధాన్య
మెత్తఁ జేతులు చూడ ♦ నెలమి జంధ్యములు
నుత్తరుల్ సేయంగ ♦ నొగి బిక్షముడుగ
రాశికెక్కు విప్రుఁడఁ ♦ గాని మత్తి
గాఁడఁగాఁ జుమ్మది ♦ గాక వెండియును
బడుగులు వెల్లింతు ♦ బ్రహ్మరాక్షసికిఁ
గుడుతుఁ బీనుఁగు మోచి ♦ కొంపోదుఁ గాల
పురుషము నుభయతో ♦ ముఖి మృతిశయ్య
మరిమేషియును మృత్యు ♦ మహిషియు లవణ
తిలపిష్టగుడఘృత ♦ ధేనుకార్పాస
తిలపర్వతంబును ♦ దిలవర్తికయును

గృష్ణాజినము నాల ♦ కృత్తియు నార్ద్ర
కృష్ణాజినంబనఁ ♦ గీర్తింపఁ బడిన
ధరియింపరాని దు ♦ ర్దానముల్ గొందు
ఖరకరహిమకర ♦ గ్రహణకాలములఁ
గడికి నోరొక్కొక్కని ♦ ష్కముచేత నిడఁగఁ
గుడుతును బులగము ♦ కుత్తుక మోవ
విడువక యిట్టు లీ ♦ విధమున ధనము
గడియింతు నే నటు ♦ గానఁ బూఁబోణి
రొమ్ముపైన నీచన్ను ♦ లురముపైఁ గదియఁ
బఱతెంచి కౌఁగిట ♦ బంధింపకున్న
నీకు బ్రాహ్మల యాన ♦ నెయ్యియుఁ బప్పుఁ
బాకంబు రొట్టెలుఁ ♦ బంచదారయును
గండమండెఁగలును ♦ గారెలు నేత
వండినట్లును నాన ♦ వాలపాయసము
లడ్డువంబులును బె ♦ ల్లంబుబూరెలును
ఇడ్డెనల్ కుడుములు ♦ నిదె తెచ్చి నాఁడఁ
గోమలి పొత్తులఁ ♦ గుడుతము రమ్మ
మామనంబున వేడ్క ♦ మల్లడి గొనెడిఁ
బప్పుదెచ్చితి నన్న ♦ పాఱితే నపుడు
తప్పెఁబో నీజాణ ♦ తనము నే మెచ్చ
దవ్వులనైన [2]శ్రా ♦ ద్ధంబని విన్న
నవ్వాడ మున్నునే ♦ న చటికిఁ బోయి
పప్పు మండెఁగలును ♦ బాయసాన్నంబు
లప్పాలుఁ గొసరి తృ ♦ ప్తిగాఁ దిందు
నూర్పువుచ్చక తలఁ ♦ యూఁచక వార
కార్పక నే నొక్క ♦ కడవెడు దాఁకఁ
ద్రావుదు నాజ్య మం ♦ దఱు వెఱగందఁ
గావునఁ బెండ్లిండ్లఁ ♦ గలుగు భోజనము
[3]గాతికి నేరాక ♦ కలకాల మెల్ల
దాతల యిండ్ల శ్రా ♦ ద్ధంబు గోరుదును
నాతి నానుగుణగ ♦ ణం బెల్ల వినుము
జాతిగాఁ గొక్కోక ♦ శాస్త్రమంతయును

1. కృష్ణాజినము కృతియును నార్ధకృష్ణా. 2. శార్ధంబని. 3. ఘాతకు.

విన్నాడ నందుల ♦ విధమునఁ గవయు
కున్న లతాంగి నీ ♦ కోడినవాఁడ
వృద్ధని చూచితి ♦ వేని కామంబు
బుద్ధిఁబోలింపంగ ♦ ముదుకకు ఘనము
వామాక్షి నావిట ♦ త్వము జాణతనము
నామాట నమ్మవే ♦ నాభార్య నడుగు
మభినవమన్మథుం ♦ డనుచు నెల్లపుడు
సభవారు పొగడు నా ♦ చక్కదనంబు
భామలు కోరి త ♦ ప్పక చూచిరేనిఁ
గాముని మదిలోనఁ ♦ గానుకుఁ గొనరు
[1]అంగన యీ యింద్రి ♦ యావేగమిపుడు
పొంగుచువంగుదై ♦ పోలసిపోకుండ
రక్షించితేని వా ♦ రాణసి కరుగు
నక్షయంబగు పుణ్య ♦ మబ్బు నీకిపుడు
చందన గంధి యీ ♦ క్షణమె మీ పితరు
లందఱు స్వర్గస్థు ♦ లయ్యెద రిపుడు
కాక నీవేఁచినఁ ♦ గామాతురమున
మాకుఁ జావకపోదు ♦ మరణ మొందినను
జలమున బ్రహ్మర ♦ క్షసుఁడనై నేను
బొలియింపకయ నిన్నుఁ ♦ బోనీను సుమ్మ
మలయజగంధి నా ♦ మాటకు మాఱు
పలుకవు నక్కిళ్లు ♦ పడియెనో చెవుడు
దొడరెనో వెనుముద్ద ♦ దుటిగిరో నోర
నెడయ దవ్వులమాట ♦ లేల మా కనుచు
వెలుపల ధోవతి ♦ వేసి లోపలికిఁ
దలఁదూర్చి మోకాళ్లఁ ♦ దడవుచుఁ జొచ్చి
తలుపు దగ్గఱమూయఁ ♦ దడవయ్యె విప్ర
కులుసి మైజుంజురు ♦ గొన్న వెంట్రుకలు
నరపగడ్డంబును ♦ నలుపును జూచి
తెరలి యా మెలుఁగొక ♦ దిక్కున కొదిగి
వేఱె మృగం బని ♦ వెస గుబ్బుమనఁగఁ
బాఱుండు మన్మథ ♦ పరవశుం డగుచు

1. అంగనయిట్టియీయావిషయవేదనము.

నది పెద్దభల్లూక ♦ మను తెల్విలేక
యుదితేందుముఖి శంక ♦ నూఁది చిఱ్ఱనుచుఁ
దలఁగదవే యొజ్జ ♦ తన మూడ్చి మీఁదఁ
గొలువ నొజ్జలకొనె ♦ గుటగుట యనుచు
బలిమిఁబైఁ బడక లోఁ ♦ బడవు నీ వనుచు
నలుపారు నెలుఁగును ♦ నట వీఁగు దోఁకఁ
బ్రీతిమై రాకొమా ♦ రితెవేణి యనుచుఁ
జేత బిగ్గరఁబట్టి ♦ చేరఁదిప్పుటయు
గొటగొట [1]గోండ్రించి ♦ కోర లొండొంటిఁ
గటగటఁ దాఁకింప ♦ గర్భంబు గలఁగి
హాతాత హామాత ♦ యనుచు మోఁ చేతు
లూఁతగా వెనుకకుఁ ♦ నొఱగి వెలికిలఁ
బడి పాఱుకొని గుండె ♦ బలువిడి నడచి
పడఁగ నెలుంగని ♦ బాతళింపఁగను
నత్తఱి విప్రుపై ♦ నదరంట నుఱికి
క్రొత్త నెత్తురులొత్తఁ ♦ గ్రొవ్వాడి గోళ్లఁ
జిల్లులువ్రావంగ ♦ సిరమును నురము
గుల్లలత్తిగాఁ ♦ గొట్టియు మెడయుఁ
జరణయుగంబు గ ♦ ఱుములు నురంబుఁ
గరములు జిగిబిగి ♦ గా నొగిలించి
విడిచె నంతటితోడ ♦ విటశిఖామణికి
నడఁగెఁ దొల్లిటి విష ♦ యవ్యథ లెల్లఁ
గెరలి భల్లూక మీ ♦ క్రియఁ దన్నుఁ గఱవ
హరిహరి గోవింద ♦ యయ్యరో యనఁగ
దరియంగవచ్చి యం ♦ తయుఁ బోలఁ జూచి
మరివచ్చి వడుగులు ♦ మందసఁ గదిసి
పగచుచుఁ జేరి మీ ♦ వంటి పెద్దలకుఁ
దగిలి యీదురవస్థ ♦ దైవయోగమున
వచ్చె మానుపఁ గల ♦ వా రెవ్వ రనుచుఁ
జెచ్చెరఁ గాళ్లను ♦ జేతులు వట్టి
వెలికి నొయ్యనఁ దెచ్చి ♦ వెఱవకుఁ డింక
నెలుఁగు లే దిచ్చట ♦ నేఁగె దూరమున

1. నొండియు.

కనుచు గంట్లను నెల్ల ♦ (నడరెడు రక్త)
(మొన)ర వెల్వడ నొత్తి ♦ యుదకముల్ దెచ్చి
రోయకఁ దనువెల్ల ♦ రోఁత వోఁ గడిగి
తోయంబు ద్రావించి ♦ ధోవతిఁ గట్టి
యొల్లనఁ గూర్చుండఁ ♦ నునుపఁ దొల్లింటి
డిల్లంబు గొండొక ♦ తీరుపడంగ
హీనస్వరంబున ♦ నిట్లని పలికె
భూనాథుకన్య ని ♦ ప్పుడు మీర లెచట
నణఁచినారో చెప్పి ♦ ప్రాణదానంబు
తడయక చేయరే ♦ దయ మీఱ ననిన
వడుగు లిట్లనిరి ♦ మావంక కించిత్తు
దొడరదు నమ్ముఁడీ ♦ దుష్టవర్తనము
నాఁపుడు నున్నని ♦ నాభోక్త గాక
మీవశమా యింక ♦ మేదినీనాథుఁ
డిట్టి నా దుర్వృత్త ♦ మెఱిఁగిన వెడలఁ
గొట్టించు మేనెల్లఁ ♦ గుక్కచ్చులొత్తి
కావున నే నింకఁ ♦ గాసి కేగెదను
మావారి కింతయు ♦ మఱువక చెప్పుఁ
డని బ్రహ్మచారుల ♦ నందఱఁ బోవఁ
బనిచి తా నిచ్చటఁ ♦ బడియున్నవాఁడు
(దేవ నా) యెఱిఁగిన ♦ తెఱఁగిది యనిన
నీవంశికోత్తము ♦ నెలుఁగు నొప్పించ

... ... ... ... ... ... ... ... ... ...

నరయుఁగ నామీన ♦ నాథుఁ డిట్లనియె
నితని దుర్గుణము మా ♦ కెన్న నేమిటికి
మృతిఁ బొందఁ డెపుడు మా ♦ దృష్టి పైఁబడినఁ
బడెనుఁగా నెట్లైన ♦ బలునొప్పిఁ బాసి
యొడలు తొల్లిటియట్ల ♦ యుండుఁ గా కనుచుఁ
బలికిన నప్పుడు ♦ పరమయోగీంద్ర
తిలకునిదయఁ జేసి ♦ దిగ్గన విప్రు
నవయువంబులు గంటు ♦ లన్నియు మాని
సవరనై తొల్లింటి ♦ జాడనె యుండె
నంత నాభూసురుఁ ♦ డామీననాథు

కాతతభక్తి సా ♦ ష్టాంగ ప్రణామ
మొనరించి యోదివ్య ♦ యోగీంద్ర నన్ను
మనమునఁ గృప మీఱ ♦ మనిచి రక్షించి
తింకఁబోనొల్ల నే ♦ నెందు మీపాద
పంకజంబులు గొల్చి ♦ బ్రతికెద శిష్యుఁ
గావించుకొను మన్నఁ ♦ గలకల నవ్వి
నీవంటి బ్రాహ్మణు ♦ నికి నుపదేశ
మీక మఱెవ్వరి ♦ కిచ్చెద మేము
నీకులం బట్టిది ♦ నీశీల మదిగొ
యే మనవచ్చుఁ బొ ♦ మ్మెక్కడికైన
గామిడి వీక్షింపఁ ♦ గా దన బోయ
వినతుఁడై యిట్లను ♦ విను మనఘాత్మ
ఘనతరంబైన యీ ♦ గహనమధ్యమున
నుండు చోద్యపుగువ్వ ♦ యొకటి యెవ్వరికి
నిండు సాధింపంగ ♦ నెమ్మెన దాని
నొదిగి ... ... ... ... ... ... ... ...
... ... ... ... ... ... ... యేయంగలేక
పొంచియుండఁగ నొక ♦ భూపాలుఁ డరుగు
దెంచి నాతో దీని ♦ తెఱఁ గెట్టి దనిన
దీని గుండెను ధృతిఁ ♦ దిన్న మానవుఁడు
మానవేశ్వరుఁ డగు ♦ మఱి దీని మాంస
మానిన యతఁడు ని ♦ రామయుం డగుచుఁ
దా నెన్నఁ బెక్కేండ్లు ♦ ధరణిపై బ్రదుకు
దీనిమస్తముఁ దిన్న ♦ ధీరుండు సిద్ధుఁ
డై నిత్యసౌఖ్యంబు ♦ లందు నటంచుఁ
జెప్పినఁ జాల వి ♦ చిత్రంబు గాఁగఁ
దప్పక యా గువ్వ ♦ తలఁ ద్రెవ్వనేసి
కెరలి మాంసంబు నా ♦ కిచ్చి మస్తకము
ధరణీశ్వరుఁడు మ్రింగి ♦ దాని గుండియలఁ
దనతోడఁ బుట్టినా ♦ తనికిఁ గొంపోయె
ననవుడు మత్స్యేంద్రుఁ ♦ డా విరూపాక్షు
నాతనికిని జూప ♦ నవనీశుఁ డనిన
యాతఁ డీతండు గాఁ ♦ డనుటయుఁ దెలియ

వీక్షింపు మిప్పుడీ ♦ వేషాంతరంబు
దక్షతఁ గైకొని ♦ తానుంటఁ జేసి
యెఱుఁగంగలేవైతి ♦ వీతని ననఁగ
మఱియాతనిని జూచి ♦ మత్స్యేంద్రుఁ జూచి
యిలలోనఁ బక్షుల ♦ కీప్రభావంబు
గలుగ దెక్కతమునఁ ♦ గలిగె నీ గువ్వ
కానతియిమ్మన్న ♦ నంతలో నాత్మ
లోనఁ దెల్లమిగ నా ♦ లోకించివన్య
పతికి నిట్లనియె న ♦ ప్పరమ యోగీంద్రుఁ
డితర పక్షులకెల్ల ♦ నీ పెంపు గలదె
విను మీకపోతంబు ♦ వృత్తాంతమెల్ల

కపోత వృత్తాంతము

ననిమిషాధీశ్వరు ♦ కన్నివేళలను
మందారనాథనా ♦ మంబు గంధర్వుఁ
డందఱిలోనఁ దా ♦ నాప్తుఁడై యుండు
నుండనా దివిజేంద్రుఁ ♦ డొక్కదినమున
ఖాండవోద్యానంబుఁ ♦ గనుఁగొను వేడ్క
శృంగారములు చేసి ♦ జీవంబు గలుగు
బంగారుప్రతిమల ♦ పగిది రంభాది
వారకామిను లిరు ♦ వంకలఁ దన్నుఁ
[1]జేరిసేవింప శ ♦ చీ సమేతముగ
నరిగి యవ్వనములో ♦ నసదృశప్రసవ
పరిమళ విభ్రమ ♦ పరమసంగీత
మాధుర్య మంజుల ♦ మంజు మంజీర
మాధవీ వనలతా ♦ మంటపంబులను
వర్ణితషోడశ ♦ వర్ణసువర్ణ
వర్ణమనోహర ♦ వైభవ శోభి
పరిపక్వ మృదుతర ♦ ఫలరసపాన
పరిణత మదశుక ♦ ప్రకరానులాప
సరసరసాల వి ♦ శాల భూజములఁ
బరపారు నీడల ♦ బాలప్రవాళ
లలితారుణ ప్రవా ♦ ళగ్రాసలోల

1. జేరిసేవింపజేసిశసమే.

కలకంఠకులకంఠ ♦ కాకలారావ
రుచిర పున్నాగ భూ ♦ రుహమూలములను
ఖచర విద్యాధర ♦ కామినీ రణిత
చారు వీణారవ ♦ శ్రవణ విశాల
సారంగసంకుల ♦ జాతిలవంగ
లవలీలసత్కుంద ♦ లతికానుకుంజ
నివహంబులను నిజ ♦ నికట సంఫుల్ల
వకుళ చంపక కుర ♦ వక శతపత్ర
వికసిత స్తబక న ♦ వీనమరంద
రసధౌత కలధౌత ♦ రచితవేదికలఁ
బొసగంగఁ గేళి స ♦ ల్పుచునున్న వేళ
విరులుగోసెడు వేడ్క ♦ వెలయ రంభాది
తరుణులు తమలోనఁ ♦ దహాతహా నిగుడఁ
బరపైన గురివింద ♦ పందిరుల్ దాటి
నురగలపోరుగున ♦ నురుగుచు దాఁగి
చూతపోతమ్ముల ♦ నుడ గొమ్మ లెక్కి

... ... ... ... ... ... ... ... ... ...

కలయఁజూచిన కింశు ♦ కంబులు మెట్టి
చెలఁగెడు కలికి రా ♦ చిలుకలఁ బట్టి
చెలువారు తలిరాకు ♦ సెలగొమ్మ లూఁపి
కిలకిల నగుచు కో ♦ కిలలను జోఁపి
ప్రమదంబుమీఱ చం ♦ పకములు డాసి
కొమరు మించిన పువ్వు ♦ గుత్తులు గోసి
మలయజద్రుమముల ♦ మఱుఁగున దాఁగి
యలరు పెందీఁగెయు ♦ య్యాలల నూఁగి
తొరఁగుపూఁదేనెల ♦ తుంపర్ల జడిసి
పోరిఁబోరిఁ గలుగొట్ల ♦ పొంతను నుడిసి
యలమువాసనలను ♦ హాయని కోరి
ఫలములు గల మాది ♦ ఫలపాదపముల
గిరికొని నిమ్మల ♦ కెలఁకులఁ దనరి
తఱచైన పొన్నల ♦ తావులఁ జెలఁగి
కలికి కన్నుల తిల ♦ కంబులు చూచి
తొలఁగి యశోకప ♦ ల్లవల నోలి డాసి

1పొగడపూల సిగలఁ ♦ బొందికఁ జెరివి
మొగలిరేకులు చొల్లె ♦ ములఁ జాలఁ దుఱిమి
వన్నెలు పచరించి ♦ వనిత లందఱును
సన్నుతప్రసవభూ ♦ షణములు పూని
మురియుచుఁ జనుదెంచి ♦ ముందర నిల్వఁ
బురుహూతుఁ డా పువ్వుఁ ♦ బోండ్లనుదాను
వికసిత కనకార ♦ విందపరాగ
నికరపింజరితపా ♦ నీయమై తీర
కలితకల్పద్రుమ ♦ గళిత ప్రసూన
లలితసౌరభసము ♦ ల్లసిత (తరంగ)
జాలమై తన పొంత ♦ చందన శాఖి
బాలపల్లవభవ ♦ పవనకిశోర
శిశిరితకణ విరా ♦ జితమై శశాంక
విశదోర్మి డోలికా ♦ విసరవిహార
చతుర హంస బలాక ♦ సారసచక్ర
వితతకోలాహలా ♦ న్వితమై తనర్చు
కమలాకరంబు చెం ♦ గటఁ బారిజాత
కమనీయశాఖలఁ ♦ గలయఁ బెనంగి
తనరారు మల్లి ల ♦ తామండపమున
వినుతచింతామణి ♦ వేదిపై నుండి
జలకేళిసలుపు న ♦ చ్చర పువ్వుఁబోండ్ల
లలితవిలాసలీ ♦ లలఁ దనవేయి
కన్నులు విలసిల్లఁ ♦ గాఁగనుఁ గొనుచు
నున్నయత్తఱి నప్ప ♦ యోజాకరంబు
నందులో నొక రాజ ♦ హంసి తన మదిఁ
గందర్పకేళికిఁ ♦ గౌతుకం బెసఁగ
విభుక్రేవఁ బుచ్ఛంబు ♦ విప్పుచుఁ గదిసి
యభినవలీలఁ ద ♦ దగ్రభాగమునఁ
గ్రీడించి నులియుచుఁ ♦ గేకరింపుచును
జోడునాయక యీఁదు ♦ చును గాలుచాఁచి
క్రొంకుచు ముక్కున ♦ కొన మోపుకొనుచుఁ
బై కొనఁ దత్తర ♦ పడక మున్గుచును

1. పొగడల సైగలు పుక్కిటజెవిరి.

మలఁగి చూచుచుఁ బలు ♦ మా ఱెలయింపఁ
గలయక వేఱొక ♦ కలహంసివలన
నలముని జేశుతో ♦ నలిగి యొక్కింత
తలఁగి పోవఁగ వెంటఁ ♦ దగిలి తానలుకఁ
దెలుపవచ్చినఁ దరి ♦ తీపును బెట్టి
(య)లయించుఁ బైఁబడ ♦ నరిగి కట్టెదుర
నిలిచిన నొండొండ ♦ నిగుడించుఁ జూడ్కి
నెలమి పుచ్ఛము క్రేవ ♦ నేగిన మరలి
పదమెత్తి వెసనేయు ♦ బాలమృణాల
మదిదనకీఁబూని ♦ యరుదేర నలిగి
మేటితరంగల ♦ మీఁదికి దాఁటు
దాఁటినతోడనె ♦ దాఁటిననవులఁ
బొడవైన తామర ♦ పూగద్దె యెక్కి
వడినది చుట్టిరా ♦ వచ్చిన న్గైరలి
పొడుచుముక్కున నంత ♦ పోటు సహించి
తడయక నెయ్యంబుఁ ♦ దార్కొనఁ జేసి
కలయ వీక్షించు నా ♦ క్రమము నీక్షింపఁ
దలఁపులో నొరయు కం ♦ దర్పు దర్పమున
చలివెలుంగుల నీను ♦ చంద్రకాంతంబు
చలువల నొప్పారు ♦ జగతిపైఁ జాల
పరువమై వికసించు ♦ పన్నీరు గురియు
విరుల చప్పరములో ♦ విమలమై వెలయు
ఘనసారరేణుసై ♦ కతములలోన
నొనరు పానుపుమీఁద ♦ నుప్పొంగు వేడ్క
ననువుగ శచియును ♦ నమరనాథుండు
మనసిజక్రీడాభి ♦ మత సౌఖ్యలీల
నందుచునుండిన ♦ నా చప్పరంబు
నందుఁ గపోతమై ♦ యారతి చేష్ట
లందందఁ జూచుచు ♦ నణఁకువ నున్న
మందారనాథు నేమరి ♦ పాటుఁ గాంచి
యీగొంది నెటనుండి ♦ యేతెంచె నిప్పు
డీగువ్వ యనుచు ను ♦ రేశ్వరుం డాత్మ
నవ్విధంబంతయు ♦ నరసి యాగ్రహము

నివ్వటిలఁగ నోరి ♦ నీచవిచార
నిన్ను నేసఖుఁబోలె ♦ నెయ్యంబుమీఱి
మన్నింతు నెప్పుడు ♦ మది నరలేక
కపటరూపమున నీ ♦ కల్లగావింపఁ
జపలాత్మనీ కెట్లు ♦ సమకొనె మనసు
వదలక నినుఁ బట్టి ♦ వధియింపఁ దగిన
యదనైన నా చిత్త ♦ మట్లాడంబడదు
కావున భూమిపైఁ ♦ గాననసీమ
నీ విట్లు గువ్వవై ♦ నిలువు పొమ్మనినఁ
గడు భయంబున వాఁడు ♦ గజగజ మేను
వడఁక దైన్యంబున ♦ వాసవు కెఱఁగి
నాఃకేశ గుమతినై ♦ నాచేసినట్టి
యీ కల్ల కిదితగు ♦ నిటమీఁద నెట్లు
శాపమోక్షము నాకు ♦ సమకూరు నట్టి
యాపొందు దయమీఱ ♦ నానతీవలయు
నావుడు నిట్లను ♦ నముచిసూదనుఁడు
భూవలయమున న ♦ ద్భుతవిక్రమమున
దీపించు ఘూర్జర ♦ దేశాధిపతికి
నేపారఁబుత్రుఁడై ♦ యెల్లభోగముల
నసమానుఁడగు విరూ ♦ పాక్షభూపాలుఁ
డసమున వేఁటాడ ♦ నరుదెంచి నిన్నుఁ
దలఁద్రెవ్వనేయ నం ♦ తట శాపముక్తి
కలుగు నన్నను వాఁడు ♦ గ్రమ్మఱ మ్రొక్కి
యొకమహత్త్వంబు నా ♦ యొడల లోకముకుఁ
బ్రకటంబుగా వినఁ ♦ బడకుండ నన్ను
వెదకి చంపఁగరారు ♦ విబుధేంద్ర నాకు
నది గల్గఁ గృపసేయు ♦ మని విన్నవింప
నగుఁగాక నీ గుండె ♦ లర్థిఁ దిన్నతఁడు
జగతీశుఁడగు తర ♦ సముదిన్న యతఁడు
చిరజీవియై తెవుల్ ♦ చెందక బ్రతుకు
సిరము మ్రింగినవాఁడు ♦ సిద్ధుఁ డౌననిన
బలదైత్యభేది నా ♦ పై నిట్టి మహిమ
గలుగుట జగతిఁ బ్ర ♦ కాశంబుచేయ

ననుపు మొక్కని నన్న ♦ నమ్మాలతీంద్రుఁ
డనెడి గంధర్వుఁబో ♦ మ్మనియెఁ బోకాలి
నరనుత మందార ♦ నాథుండు గుప్వ
మరి నీకు దాని సా ♦ మర్థ్యంబు తెఱఁగు
మూలముట్టుగఁ జెప్పి ♦ పోయినవాఁడు
మాలతీంద్రుం డని ♦ మత్స్యనాథుండు
చెప్పిన నెఱుకను ♦ శిష్యపుంగవులు
నప్పుడుగొనియాడి ♦ రమ్మహామహుని
నా యోగిపుంగవుఁ ♦ డంత నాశబర
నాయకుఁజూచి స ♦ న్మతి విరూపాక్షుఁ
డడవికి వేఁటమై ♦ యరుదెంచి మమ్ముఁ
బొడగనినట్టి చో ♦ ప్పను సిద్ధుఁడైన
తెఱఁగును మావెంటఁ ♦ దిరిగెడువిధము
నెఱిగింపు మొగి నీవు ♦ నితనియగ్రజుని
కనికామరూపత్వ ♦ మతనికి నొసఁగి
చనియెఁ దా మునుల యా ♦ శ్రమములుచూడ

... ... ... ... ... ... ... ... ...

ననిచతుర్దశ భువ ♦ నాధీశు పేరఁ
భావనాతీత ప్ర ♦ భావుని పేర
సేవకోత్పలషండ ♦ శీతాంశు పేర
భృంగీశ తాండవ ♦ ప్రీతాత్ము పేర
గంగాతరంగసం ♦ గత మాళి పేర
ఘనవృత్తిశాంత భ ♦ తౌవృత్తిహృదయ
వనజప్రభాత ది ♦ వాకరు పేర
నభిమతార్థ ప్రదా ♦ యకు పేర నిత్య
శుభమూర్తి మల్లికా ♦ ర్జునదేవు పేర
నారవితారశ ♦ శాంకమై వెలయు
గౌరనామాత్యపుం ♦ గవ కృతంబగుచు
ననువొంద నీ నవ ♦ నాథ చరిత్ర
మనుకావ్యమునఁ దృతీ ♦ యాశ్వాసమయ్యె.

# నవనాథచరిత్ర

## చతుర్థాశ్వాసము.

శ్రీవిలసిల్ల నా ♦ సిద్ధ యోగీంద్రుఁ
డావలఁ గొంత ద ♦ వ్వరుగుచునుండ
నెలుకలుఁ బిల్లులు ♦ నెలమిమైఁ గూడి
పులులును గోవులుఁ ♦ బొందొంది పొసఁగ
సింగంబులును గరి ♦ శ్రేణులెసంగ
ముంగిసలును సర్ప ♦ ములును బొందొంది
గడిఁది రేచులు శశ ♦ కములును గదిసి
వడిమీఁఱు లేళ్లు శి ♦ వంగులుఁ గదిసి
బలుసాళువములును ♦ బత్తులుఁ దొరసి
చెలఁగి నచ్చెరువంది ♦ శిష్యు లందఱును
ముదమారఁ గరముల ♦ మొగిచి యిట్లనిరి
మదనారిసుతుఁడైన ♦ మత్స్యేంద్రునకును
గురునాథ పశుతతి ♦ [1]కూడి యన్యోన్య
విరసత్వ ముడిగి యీ ♦ విధమునఁ జేరి
యున్నచందము వెరఁ ♦ గొందించె ననుచు
విన్నవించిన నవ్వి ♦ వినుతింప నొప్పు
మునుల పుణ్యాశ్రమం ♦ బులఁ గల్గు ప్రాణు
లనిశంబు వైరమ ♦ న్యోన్యంబునొంద
వనుచున్నవేళ సం ♦ యమికుమారకులు
ఘనసమిత్కుశఫల ♦ కందమూలముల
కాచోటి కేతెంచి ♦ యమ్మీననాథుఁ
జూచి తదీయ తే ♦ జో విశేషమున
నరుదంది గోరక్షు ♦ నాథుల నడిగి
తిరముగా నయ్యోగి ♦ తెఱఁగెల్లఁ దెలిసి
యొనరఁ గౌతుకమున ♦ నొండొరుఁ గడవఁ
జని ముఖ్యులగు ముని ♦ జనములతోడ

---

1. తా.

నెందు నెన్నఁడుఁజూడ ♦ మిట్టి మహాత్ము
నిందుశేఖరుఁడు దా ♦ నీ జగంబునకుఁ
జరియించు వేడుకఁ ♦ జనుదెంచె ననఁగ
నురుతర భక్తి శి ♦ ష్యులు దన్నుఁగొలువ
భూనుతమహిమసాం ♦ పుఁ బెంపుమీఱు
మీననాథుండను ♦ మేటి సిద్ధుండు
వచ్చుచున్నాఁడు ♦ వాఁడుపో యనిన
నచ్చెరువునఁ గుతూ ♦ హలము సంభ్రమము
లందుచు నిజహృద ♦ యారవిందంబు
లందు సందడిగాను ♦ నమ్మహామహుని
నాదివ్య యోగీంద్రు ♦ నా జగత్పూజ్యుఁ
[1]జోదాము దర్శింపఁ ♦ బోదఁడని యనుచు
డాలుగడ్డములు కుం ♦ డలములు మెడల
వ్రేలుజన్నిదములు ♦ వ్రేళ్ల దర్భలును
భూతిపూఁతలు దేవ ♦ పూజ సజ్జలును
నాతతకృష్ణాజి ♦ నాంబరంబులును
వలుదరుద్రాక్ష తా ♦ వళములు నక్ష
వలయంబులును సిడు ♦ వాలైన జడలు
వినుత [2]నదీపుణ్య ♦ విమలాంబుపూర్ణ
ఘన [3]కమండలములు ♦ గరుడ మాణిక్య
కాండంబులను బస ♦ గమకించు వేణు
దండంబులును ఘోర ♦ తపమునఁ జాల
నలజడిఁబడి కృశ ♦ మైన దేహములు
నలవడ నేతెంచి ♦ యమ్మహామునులు
తనుఁ బదివేలు చం ♦ దముల దీవించి
వినుతులు గావింప ♦ వికసిల్లి వారిఁ
గరుణామృతము నిండః ♦ గడలొత్తు చూడ్కిఁ
బరిపాటి నందఱఁ ♦ బరగ వీక్షించి
చెన్నొంద వేర్వేఱ ♦ సేమంబు లడిగి
మన్నించె నెంతయు ♦ మత్స్యనాథుండు
దాన నుప్పొంగి సం ♦ తసమున మునులు

1. పోదండుదర్శింప బోదాడు యనుచు 2. సత్పుణ్యాది. 3. 'కమండలువులు' అని యుఁ బఠింపవచ్చును.

మానసంబున భక్తి ♦ మల్లడి గొనఁగఁ
జేతులు మొగిడించి ♦ సిద్ధయోగీంద్ర
భూతేశనందన ♦ భువనైకపూజ్య
నేఁడు మాతపముల ♦ న్నియు ఫలియించె
నేఁడు మా జపము ల ♦ న్నియును సిద్ధించె
నేఁడు మా కోర్కెల ♦ న్నియు సంభవించె
నేఁడు శివుండు స ♦ న్నిధియయ్యె మాకుఁ
బరమపావన భవ ♦ త్పాద సంస్పర్శఁ
బొరసి మాయాశ్రమ ♦ భూము లన్నియును
నతి విచిత్రంబులై ♦ యమరెఁ గారుణ్య
మతి నింక నరుదెంచి ♦ మా మఖశాల
లలర వీక్షించి కృ ♦ తార్థులఁ జేయ
వలెనని యాయోగి ♦ వరునిఁ దోడ్కొనుచుఁ
జని యర్ఘ్యపాద్యాది ♦ సముచితవిధులు
దనరఁ గావించి ప్ర ♦ త్యాహవనమున
దీపింపఁగా భక్తి ♦ ధేనుదుగ్ధములు
దీపులంటఁగ నిచ్చి ♦ తృప్తిఁ బొందింపఁ
దాను శిష్యులు ప్రమో ♦ దంబు నిండార
[1]నేను రాత్రంబులు ♦ నిచ్చ వసించి
కదలి మర్నాఁడు ఋ ♦ షికుని యాశ్రమముఁ
గదియఁబోవఁగఁ ద్రోవఁ ♦ గలగల మ్రోయు
కారాకుఁ బ్రోవులోఁ ♦ గానరాకుండ
శారుదూలమువలెఁ ♦ బడియున్న పాము
నడుము దిగ్గన మీఁన ♦ నాథుండు ద్రొక్క
వెడఁదగా విప్పి బల్ ♦ విసఁబడగెత్తి
యదరించి జిహ్వల ♦ ల్లార్చి బిత్తరము
నొడియుచుఁ గన్నుల ♦ నొగి నిప్పులురుల
మిడికించి కోఱలు ♦ మెఱవంగ నోర
నుడుగక భగభగ ♦ నొదవు ఫూత్కార
జనిత విషాగ్ని న ♦ చ్చటి పొదల్ గమర
ఘనతర భీషణా ♦ కారతఁ బేర్చి
యంతలోననె యమ్మ ♦ హా భుజగంబు

---

1. నయిదురాత్రిళ్లు నచటవసించి.

వింతగా మానవ ♦ వేషియై నిలువఁ
గని మీననాథుఁ ♦ డెక్కడఁ బొడగాన
మెనయ నేమిటి కిందు ♦ నిట్టి విచిత్ర
మని వెఱఁగందుచు ♦ నతని కిట్లనియె
మును భుజంగాకార ♦ మున నేఁచి యిపుడు
మనుజుఁడ వయిన యీ ♦ మార్గ [1]మెఱుంగ
వినుపింపు మనుటయు ♦ వినతుఁడై వాఁడు
తనపూర్వచరిత మం ♦ తయుఁ దెల్లముగను
వినుమని ముదమార ♦ వినుతించి పలికె

నాగార్జున సిద్ధుని కథ.

నిలలోనఁ దొల్లి న ♦ రేంద్రజిత్తనఁగఁ
గలఁడిందువంశ శే ♦ ఖరుఁడగు నృపతి
యారాజు సతి మాళ ♦ వావనీవిభుని
కూరిమికూఁతురు ♦ కొడుకనేనైతి
వారలు నేను ధ్రు ♦ వంబైన వేళఁ
జేరిన నాఁ డొక్క ♦ సిద్ధముఖ్యుండు
యెఱుకమైఁ దల పోయ ♦ నీ కుమారుండు
నెఱయోగి యగుఁగాని ♦ నృపుఁడుగాఁ డనుచు
నరిగిన పిమ్మట ♦ నై దేండ్లు చనఁగ
సరగున మాతండ్రి ♦ చదువు చెప్పించి
పరువడి నటమీఁద ♦ పంద్రెండో [2]యేఁట
నురువైభవంబున ♦ నుపవీతుఁ జేసి
యరుదుగా నిరువాగె ♦ హయములఁ బరపఁ
గరులనేర్పనఁ జిత్ర ♦ గతు(ల) నమర్ప
నిటలంబుగా వింట ♦ నిరుగడ నేయ
నెటువంటి జెట్లతో ♦ నెదిరి పెనంగ
బరిజింప నేర్పించి ♦ పరిణయంబునకు
నిరవొంద సమకట్టు ♦ నెడ నొక్కనాఁడు
వేఁటాడ మనమున ♦ వేడుక పొడమి
గాటమైనను వేఁట ♦ కాంద్రును గొలువ
నీకాననము చొర ♦ నిచ్చట నొక్క

1. వగుటయామార్గమాతెఱుగు. 2. ఇది కవిప్రయుక్తమనియే తోఁచెడిని.

సూకరంబు దఱుమ ♦ సుడివడ నొంచి
నురిఁగిన మృగముల ♦ చొప్పు నందఱును
నరిగి రెవ్వారు నిల్వ ♦ కంతట నొంటిఁ
దెరు వెఱుంగక తిట్ట ♦ దిరుగుచు నెదుర
నురగ కళేబరం ♦ బొక్కటిఁ గాంచి
తెలియక త్రోవర్లు ♦ దీనిఁ గన్గొన్నఁ
దలఁకుదు రని వింటిఁ ♦ దలఁగించి బిట్టు
చిమ్మిన నది పోయి ♦ చేరువం దపము
సమ్మదంబునఁ జేయు ♦ కౌశికుపైఁ బడియెఁ
బడుటయు నమ్ముని ♦ ప్రవరుండు గోప
మడర నామీఁదఁ ద ♦ ప్పరయక నన్నుఁ
గనుఁగొని పలికె భీ ♦ కరముగ నిట్టి
వనభూమి మునివృత్తి ♦ వదలక నీతి

... ... ... ... ... .. ... ... ... ...

పన్నగశవము[1]నె ♦ వ్వగచనవైచి
ముదముననున్న నీ ♦ మోహంబుకతన
నొదవుమత్తాగొని ♦ యురియుచు నిచట
పవనాశనంబవై ♦ పడియుండు మనుచుఁ
దివిరి పల్కినఁ దొంటి ♦ దేహంబు విడిచి
యురగంబనై దుఃఖ ♦ మోర్వంగ లేక
పరుసగా నమ్ముని ♦ ప్రవరు నిట్లంటి
నక్కట నాదోష ♦ మరయక నన్నుఁ
దక్కక శాపింపఁ ♦ దగునే మునీంద్ర
యెఱుఁగక చేసిన ♦ యెడ నెగ్గువెట్టి
చెఱుప రెవ్వాని ను ♦ స్థిరశాంతమతులు
కావరంబున నేను ♦ కల్ల చేసినను
గావక తెగఁజూడఁ ♦ గలదె ఘనులకు
నురుకృపాహీనులై ♦ యోపిక లేక
ధరఁ జేయు తపముల ♦ తప మెట్టితపము
ధరణీశ్వరుఁడ నేను ♦ దపసివి నీవు
దొరయుదే నాకు నా ♦ తోడి భూపతివె
శబరుండు ముట్టంగఁ ♦ జాలనిభుజగ

1. నెవ్వరు చనగవైచి

శబము నీమీఁద కొం ♦ చక పట్టివైవ
నే నంతనీచుండ ♦ నే తలపోయ
భూనుత దివ్యత ♦ పోధనప్రవర
తెరువునఁ బడియున్న ♦ దీని వీక్షించి
నరులు వెఱతురు ప ♦ న్నగభీతి ననుచు
వింటికొప్పునఁబాఱ ♦ విసరితిఁగాని
కంటకంబున వేయఁ ♦ గఱకంఠుసాక్షి
ధరణీశ్వరుండనై ♦ తినఁగాటమాని
యురగంబనై పడి ♦ యుండ నెట్లోర్తు
ముదముమీఱఁగ సౌధ ♦ ముల నుంటఁ దక్క
యొదిగి యేపుట్టల ♦ నుండుదు నింక
సరసాన్నములఁ దృప్తి ♦ సలుపుట యుడిగి
పురువులఁ దిన నొందుఁ ♦ బోదు నేనింకఁ
బొసగఁ గర్పూర తాం ♦ బూలంబు విడిచి
విసము పుక్కిళ్లనే ♦ వెరవునఁ దాల్తు
ననుఁజేరి ప్రేరేఁచి ♦ నరులు దవ్వులను
గని వెంటఁబడి చంపఁ ♦ గడఁగుదు రనుచుఁ
బలుమాఱు వగచునా ♦ పైఁ గృపామృతము
గులికెడిచూపు ని ♦ గుడిచి యూతపసి
తనమనోవీథి నెం ♦ తయుఁ దలపోసి
కనికల్ల నామీఁదనుఁ ♦ గలుగమిఁ దలఁచి
ననుఁజేరవచ్చి స ♦ న్మతిని నిట్లనియె
ననఘాత్మ నీ నేర ♦ మరయ కే నిట్లు
పాపంబు చేసి నీ ♦ పై నాగ్రహించి
శాపమిచ్చితి నేమి ♦ జాడ నీయఘము
పాయుదుఁ గాశిలో ♦ పలఁ దన్వువిడచి
పోయెడువారును ♦ బొల్చు శ్రీనగము
చేరి తదున్నత ♦ శృంగంబు చూచు
వారును గేదార ♦ వారిఁ బుణ్యాంబు
వలనొప్పఁ జేసిన ♦ వారును శాప
ములు తొలంగుదురని ♦ బుధులు చెప్పుదురు
గాని నే నటుచేయఁ ♦ గడఁగుట జాగు
మాన దీదురితంబు ♦ మరియొండు వెంట

నేల యీతలపోత ♦ యింద్రకీలంబు
శైలసానువులందుఁ ♦ జరియింపుచుండి
పడి తొలంగుదు నిట్టి ♦ పాప మేననుచు
... ... ... ... ... ... ... ... ... ...
పరమేశుఁ దనమనః ♦ పద్మంబునందు
తిరముగా ... ... ... ... ... ... ...
ధర్మదేవత రూపు ♦ దాల్చి వేవచ్చి
నిర్మలాత్మక చావ ♦ నీకేల యనుచు
నను వ్రేంద నటువట్టి ♦ యతనిఁ గూర్చుండ
నునిచి యిట్లనిపల్కె ♦ నో మునిచంద్ర
కడవఁ జేసినపాత ♦ కముసకు మదని
జడిగొను నట్టి ప ♦ శ్చాత్తాపమునకుఁ
బరిణమించితిఁ బూర్వ ♦ భవనమున నితఁడు
దారకొని చేసిన ♦ దోషంబు కతన
నురగరూపంబున ♦ నుండంగవలసె
నరసిచూడఁగ విను ♦ మదియు నెట్లనినఁ
బరికింపఁ దొల్లిటి ♦ భవమున వీఁడు
ధరణీశుఁడై పుట్టి ♦ తద్దయు వేడ్కఁ
దడయక వేఁటాడు ♦ [1](తలఁపున)మీఱి
కడుభయంకరమగు ♦ గహనంబుఁ జొచ్చి
ధీరుఁడై చనిచని ♦ తెరువున నున్న
ఘోరభుజంగంబు ♦ కుబుసంబుగాంచి
యంత నా తెరువున ♦ నరుదెంచు విప్ర
కాంతను బురుషునిఁ ♦ గడుముదమునను
నులికింపఁబూని యా ♦ యురగకంచుకముఁ
దలదూర్చుకొని ♦ చొచ్చి దారుణలీల
వడి బుస్సురని మ్రోయు ♦ సఁగఁదుచు నేలఁ
బడి బ్రాహ్మణుఁడు భీతిఁ ♦ బ్రాణముల్ విడిచె
నప్పుడు నెంతయు ♦ నంతరంగమున
ముప్పిరిగొను శోక ♦ మున నోర్వలేక
యావిప్రవనితయు ♦ నానృపుఁ జూచి
కావరంబున నిట్లు ♦ కపటంబుఁ దాల్చి

1. దద్దయుమీర.

నడుఁకక వెఱపించి ♦ నా ప్రాణవిభునిఁ
దొడిబడఁ జంపిన ♦ దోషంబు కతనఁ
దరువాతి భవమునఁ ♦ దరలక గట్టు
దరిఁ బెనుబామువై ♦ దారుణాటవిని
బడియుండు మన్చు శా ♦ పం బిచ్చి యగ్ని
వడిఁ జొచ్చెఁ దనప్రాణ ♦ వల్లభుఁ గూడ
నావిప్రవరుఁడ వీ ♦ వాధరారమణుఁ
డౌ వీఁడు తొల్లిఁటి ♦ యా పెనుబాము
కుప్పుసమే ఫణి ♦ కుల మయి తోఁచెఁ
దప్పదు దైవ కృ ♦ తం బట్లుగాన
వలవదు మునివర ♦ వగపు నీ కనినఁ
దెలిసి యాతఁడు ధర్మ ♦ దేవత కనియె
నోవక యీరాజు ♦ కొసఁగిన శాప
మేవిధంబున వీడు ♦ నిటమీఁదఁ దెలియ
నానతి యిమ్మన్న ♦ నామునిపతికి
ధీనుత యాధర్మ ♦ దేవత పలికెఁ
గ్రమముతోనటు గొంత ♦ కాలంబు చనఁగఁ
బ్రమద మారఁగ ముని ♦ పతుల రక్షింప
మీననాథుండను ♦ మేటి సిద్ధుండు
తా నిందుఁ జనుదేరఁ ♦ దత్పదస్పర్శ
కా కుండలాకృతిఁ ♦ గ్రచ్చఱ నుడిగి
కైకొనుఁ దొల్లి యా ♦ కార మానృపతి
సిద్ధదేహం బగుఁ ♦ జెచ్చెర నట్ల
సిద్ధించు నీకును ♦ సిద్ధపదంబు
అరుగుము నీయాశ్ర ♦ యమునకుఁ దొల్లి
తెఱఁగున నని ధర్మ ♦ దేవత చనియె
మునియుఁ గ్రమ్మఱవచ్చి ♦ ముదమున నాకు
ననయము వృత్తాంత ♦ మంతయుఁ జెప్పి
మన్నన మీఱ నా ♦ మదిఁ గుందు వాపి
సన్నుతంబగు నిజా ♦ శ్రమమున కరిగె
నేనును జిరకాల ♦ మీ యేరుమద్ది
మ్రానిపెండలనుంటి ♦ మఱి యిపుడిచటఁ
బావనంబైన మీ ♦ పాదపద్మములు

నావీఁపు సోఁకినం ♦ తనె శాప మెడలెఁ
గారుణ్య మిగురొత్తఁ ♦ గనుఁగొని తనకు
శారీరసిద్ధి ప్ర ♦ సాదింపు మనిన
మీననాథుండును వి ♦ స్మితముఖుఁ డగుచు
నానరేశ్వరున కి ♦ ట్లని యానతిచ్చె
రాజవై నెమ్మది ♦ రాజసౌఖ్యంబు
యోజఁ గైకొనుచుండు ♦ టుడిగి యీవెంటఁ
దగునె యోగీశ్వర ♦ త్వము నీకు ననిన
మగుడ నాతండనె ♦ మత్స్యనాథునకు

నో జగన్నుత దివ్య ♦ యోగినై మిగులఁ
దేజంబు గలిగి సు ♦ స్థిరభక్తియుక్తి
మ్రొక్కి నీపాదాబ్జ ♦ ములఁ గొల్చుచుంటఁ
దక్క రాజ్యములందుఁ ♦ దగులదు మనసు
అని యని మ్రొక్కుచు ♦ నాదండ వేఁడు
కొనుచున్న నత్తఱి ♦ గురుఁడైన శివుఁడు
ముద మలరఁగఁ దన ♦ మూందట నిలిచి
కదియవచ్చిన యట్టి ♦ గతి పొడసూపెఁ
దనయ నీ వనితకిఁ ♦ దయ నుపదేశ
మొనరింపు వీఁడు శి ♦ ష్యుఁడు మాకు మున్ను
నని యానతిచ్చి మ ♦ హాదేవుఁ డంతఁ

జనిన నాశ్చర్యంబు ♦ సమకొన మీన
నాథుఁ డాగోరక్ష ♦ నాథుకు మనుజ
నాథునిఁజూపి స్నా ♦ నంబు చేయించి
కొనిరమ్మన నాపుడు ♦ కువలయేశ్వరునిఁ
గొనిపోయి చేరువ ♦ కొలనఁ గ్రుంకించి
మెయినిండ భసితంబు ♦ మెఱివడిఁ బూసి

... ... ... ... ... ... ... ... ...

కాయంబునకు వన్నె ♦ కండమణివేసి

... ... ... ... ... ... ... ... ...

గుఱుతుగ నర్జున ♦ కోటరంబునను
నురగరూపంబున ♦ నుండుటఁ జేసి
నాగార్జు నాఖ్యుండ ♦ నం దగు ననిన
రాగిల్లి శిష్యులు ♦ ప్రణుతించి రంత

### ఖణికాఖ్య సిద్ధుని కథ.

నెసఁగు తపంబున ♦ నిఱ్ఱింకులింకి
వసివాఱ్ఱువాడుచు ♦ వంగిన మేను
ముడివడి మడిమలు ♦ మోవ ప్రేలాడు
జడలును వలచేతి ♦ జపమాలికయును
గాలిఁ దూలాడెడు ♦ గడ్డంబుఁ జాకఁ
బోల నునిచిన భూతి ♦ బుఱ్ఱకాయయును
నమలినజలపూర్ణ ♦ మగు కమండలము
కొమరారఁ [1]దూఁగాడు ♦ కుండలంబులును
దన కలవడఁ బ్రమో ♦ దంబు చిత్తమున
మొనయ నాక్షణమె స ♦ న్మౌని వచ్చె నటకు
నాలీలఁ జనుదెంచి ♦ యసమలోచనునిఁ
బోలి దిక్కులఁ జను ♦ భూరితేజమున
నొప్పెడు నాథము ♦ ఖ్యునిఁ గాంచి భక్తి
ముప్పిరిగొనఁ జేరి ♦ [2]ముదమునఁ జాఁగి
మ్రొక్కిన నిజకరం ♦ బున లేవనెత్తి
మిక్కిలి కృపఁజూచు ♦ మీననాథునకు
మునిపతి కరములు ♦ మోగిచి యిట్లనియె
ననఘాత్మ నావీను ♦ లార నీమహిమ
విన్నది మొదలుగా ♦ వెలయు నీమూర్తి
కన్నులపండువు ♦ గాఁ జూచుభాగ్య
మెన్నఁడు సమకూరు ♦ నింక నా కనుచు
నున్నచో నిచటి క ♦ త్యున్నతలీల
నరుగుదెంచితిరి కృ ♦ తార్థుండ నైతి
సరగున నొసఁగవె ♦ శారీరసిద్ధి
నావుడు నమ్మౌన ♦ నాథుండు దెలిసి
పోవఁగ నమ్మౌని ♦ పుంగవుం డెవ్వఁ
డనుచు నాగార్జును ♦ నాననాంబుజముఁ
గనుఁగొన్న నాతఁడు ♦ గరములు మోగిచి
యితఁడువో ముని శాప ♦ మిచ్చి తన్నిట్టి
గతినుండఁ జేసిన ♦ ఖణికాఖ్యుఁ డనిన
నామునిఁజూచి యి ♦ ట్లనె మీననాథుఁ

1. దూలగా. 2. ముదము సాష్టాంగ.

డీ మూర్ఖతనము నీ ♦ కేటికి నొదవె
బలియుకోపంబు పా ♦ పమునకుఁ దెరువు
కలఁగుఁ జిత్తము దాన ♦ గాసియగాఁ దపము
తపసికి శాంతంబు ♦ దయయు ధర్మంబుఁ
గృపయును దగుఁ గాక ♦ కినుక మే లగునె
మున్ను విశ్వామిత్ర ♦ మునియును నిట్లు
పన్నిన కింకఁ ద ♦ పమును బోనాడె
నని పల్కుటయు నమ్మ ♦ హాత్మునితోడ
ననువుగా నాగార్జు ♦ [1]నఁడు చెప్పినట్లు
తన పూర్వవృత్త మం ♦ తయు నొప్పఁ జెప్పి
వినుతించుటయు మోము ♦ వికసిల్ల నతని
దాయ రమ్మని పిల్చి ♦ తపముపైఁ బ్రేమఁ
జేయుము నీకును ♦ సిద్ధత్వ మేల
చనదు పొ మ్మనిన నా ♦ సంయమీశ్వరుఁడు
మనమార నిట్లనె ♦ మత్స్యేంద్రుతోడఁ
గూరలు వేళ్లును ♦ గూడుగాఁ గుడిచి
నారచీరలు గట్టి ♦ నట్టడవందు
నుపవాసములఁ గ్రుస్సి ♦ యోరంత ప్రొద్దు
జపములు సలుపుచు ♦ జలముల నడుమఁ
జలికాలమునను వే ♦ సవి బలుమంట
లలము పంచాగ్ని న ♦ ధ్యంబున మరియు
వానఁ దొప్పఁగఁ దోఁగి ♦ వణఁకుచు బయటఁ
బూని తపంబు స ♦ ల్పుట సాలఁగడిఁది
చాలు తపఃఫల ♦ చర్చ నీపాద
నాళీకాయుగసేవ ♦ నాకు సిద్ధించె
నింటిముంగటను బా ♦ లేఱుండ గుంట
వెంటఁ బాఱెడు నట్టి ♦ వీటేఁడి గలఁడె
యని చాఁగి మ్రొక్కిన ♦ నమ్మహాయోగి
తన శిష్యవరుల నం ♦ దఱను వీక్షించి
తెలుఁగొప్ప నిమ్మని ♦ దీక్ష యెట్లనుచుఁ
దరమిడి యేమి చే ♦ తము దీని కనిన

---

1. దుష్టునకుఁ బూర్వత్వము రాకపోవుట సంజ్ఞావాచకములలోఁ బ్రాయికముగాఁ గనఁబడుచున్నది.

దేవ యీతనికి సు ♦ స్థిరముగా నిందు
శ్రీవిలసిల్లెడు ♦ సిద్ధపదంబు
అని విన్నవించిన ♦ నమ్మీననాథుఁ
డనురాగమెసఁగ నా ♦ గార్జునుఁ జూచి
యిమ్మునిముఖ్యున ♦ కిప్డు సిద్ధత్వ
మిమ్ము నెయ్యంబున ♦ నీవన్నఁబూని
యా సంయమీంద్రుడు సి ♦ ద్ధాసనాసీనుఁ
జేసి శంకరు నాత్మఁ ♦ జేర్చి హస్తంబు
సిరమున నునిచి యా ♦ శ్రితులకు భక్తి
తెరువైన యోంకార ♦ దివ్య మంత్రంబు
లలర నాదట మొద ♦ లను కర్మయోగ
ముల రాజయోగంబు ♦ ముదమారఁ దెలిపి
చెచ్చెర నణిమాది ♦ సిద్ధులన్నియును
నిచ్చితా గురుఁ జూచి ♦ యింక నామంబు
ననఘాత్మ కృపసేయు ♦ మనిన మత్స్యేంద్రుఁ
డనియె నీతఁడు తప ♦ యజ్ఞానమునకు
ననుతాపమునఁ బడి ♦ యఘమెల్లఁ బాపు
కొనె ధర్మబుద్ధి కె ♦ క్కుడు ఖణిఁ గల్గి
కావున నీయోగి ♦ ఖణికాహ్వయమున
భూవలయంబునఁ ♦ బొగడొందు మందు
నన శిష్యులును వేడ్క ♦ నా మీననాథుఁ
గొనియాడ నా ఖణి ♦ [illegible]
నమరు తపస్సాధ ♦ నాళియు ధేను
సమితియు విజ్ఞాన ♦ సంపన్నులైన
మునిముఖ్యులకు నిచ్చి ♦ మోదంబుమీఱఁ
జనియె మత్స్యేంద్రుని ♦ చరణముల్ గొలిచి
యాసిద్ధముఖ్యుఁడు ♦ నద్రులు నూళ్లు
వాసికెక్కిన నదుల్ ♦ వనములు గడచి
పొంగారు పశ్చిమాం ♦ బుధి తీరమునను
మంగళావృతమగు ♦ మహనీయమైన
పుటభేదనము డాయఁ ♦ బోయెడువేళ
నటఁబురీశుఁడు మృతుఁ ♦ డైనఁ దన్మంత్రి
పుంగవుఁడైన ప్ర ♦ బుద్ధుండు నేర్పు

చెంగలింపుచు నుల్ల ♦ సిల్లు వాకిళ్లఁ
జాలఁ బెంపగు గజ ♦ శాలల నశ్వ
శాలల వడి రథ ♦ శాలల కడను
భండారమిండ్లలో ♦ పలివంక సేన
లుండఁగఁ దగిన తా ♦ వులను విశ్వాసు
లగువారి నునిచి య ♦ య్యవనీశ్వరునకుఁ
దగ నందనులు లేమిఁ ♦ దలపోసి చూచి
పట్టమేనుఁగు చేతఁ ♦ బట్టిన వానిఁ
బట్టంబుగట్ట నే ♦ ర్పడ నిశ్చయించి
యాసామజముకుఁ బ్రి ♦ యంబుతోఁ బూజ
చేసిన యావార్త ♦ చెవి సోఁకుటయును
మీననాథుఁడు వేడ్క ♦ మెఱయ శిష్యులకుఁ
డా నిది చెప్పియు ♦ ధాత్రీశుబొందిఁ
బ్రమద మారఁగఁ జొచ్చి ♦ రాజ్యవైభవము
లమరఁగైకొని మన ♦ మార భోగించి
క్రమ్మఱఁ జిత్రంబు ♦ గా వచ్చి యిట్లు
మిమ్ముఁ గూడుదుమ న్న ♦ మీననాథునకుఁ
జేతులు మొగిడించి ♦ శిష్యు లిట్లనిరి
యీతలంపేల మీ ♦ కిట్లు వాటిల్లె
ఘనయోగరాజ్య సౌ ♦ ఖ్యము ననిశంబు
ననుభవింపఁగ నొల్ల ♦ కకట సంసార
జనితసౌఖ్యముఁ గోరఁ ♦ జనునె యెట్లైన
ననఘాత్మ నినుఁదెల్ప ♦ నలవియె మాకు
నను నెడ గోరక్షుఁ ♦ డ మ్మహాత్మునకు
వినయమొప్పఁగ విన్న ♦ వించి మ్రొక్కుచును
జగతిలో సంసార ♦ సౌఖ్య నిర్మగ్నుఁ
డగు నేని మరి వాయ ♦ నభవుండు నోపఁ
డదిగాన మీమేన ♦ నట్టి సౌఖ్యంబు
గదిసిన పెంపును ♦ గణుతింప మంచి
దీక్రియ నుండ మీ ♦ రిచ్చగింపుదురో
మీకు బుద్ధియుఁ జెప్ప ♦ మే మెంతవార
మనఁగ మత్స్యేంద్రుఁ డి ♦ ట్లనియె గోరక్షు
ననఘాత్మ నీ చెప్పి ♦ నట్టిది బుద్ధి

యైనను సంసార ♦ మందలి సౌఖ్య
మాని చూడక తోఁప ♦ దది యెట్టి రుచియొ
యింక మాఱుత్తరం ♦ బిచ్చిన మీకు
శంకరు నాన మా ♦ చరణంబులాన
యనుటయు నొండాడ ♦ నలుకు గోరక్షుఁ
గనుఁగొని తాఁ బర ♦ కాయప్రవేశ
మరుదుగా నొసరించి ♦ యరుదెంచు దనుకఁ
దిరముగా మీరు మా ♦ దివ్య దేహంబు
నుడుగక కాఁచి యుం ♦ డుండుఁడ యనుచుఁ

### మీననాథుని పరకాయప్రవేశము.

దడయక యొక పర్వ ♦ తపు గుహఁ జొచ్చి
సిద్ధాసనస్థుఁడై ♦ శివునిఁ జిత్తమున
సిద్ధముఖ్యుండు సు ♦ స్థిరముగా నిలిపి
వాయువాకుంచన ♦ వశముగాఁ జేసి
యాయత కుండలి ♦ కనగ నూల్కొలిపి
యలవడ గ్రంథిత్ర ♦ యమును భేదించి
యల యూర్ధ్వకుండలి ♦ కల్లనఁ జేర్చి
యరుదుగాఁ బూర్వ యో ♦ గాఢ్యుఁడై పొల్చి
మరియుదశద్వార ♦ మార్గంబు లెల్లఁ
బ్రాతిగా సూక్ష్మరూ ♦ పము దాల్చి మీఁద
జ్యోతి స్స్వరూపుఁడై ♦ చొప్పున వెడలె
వేమారు శిష్యులు ♦ వెఱఁగంది చూడ
నామీననాథుని ♦ యాత్మ భూనాథు
బొందిఁ జొచ్చుటయును ♦ బోయి జన్మంబు
చెంది క్రమ్మఱను వ ♦ చ్చిన రీతి దోఁప
కన్నులు విచ్చె వ ♦ క్త్రంబును దెఱచెఁ
జెన్నొంద మేనెల్ల ♦ జీవంబు నిండె
నెన్నిక బంధువు ♦ లేడ్చుట మాన
మున్ను పోయిన ప్రాణ ♦ ములు రాజునకును
మగుడి వచ్చె నటంచు ♦ మంత్రులు దొరలు
తగుబంధుజనులు నం ♦ తఃపురాంగనలు
సయ్యన ముదమంద ♦ సకలభూజనులు
దయ్యంబు మనమీఁద ♦ దయ చేసె ననుచు

నేటి వాద్యంబులు ♦ మిన్నంది [మ్రోయఁ
చాటించి కనకకుం ♦ భంబులు నిలిపి
మకుటతోరణములు ♦ మణితోరణములు
ముకురతోరణములు ♦ ముంగ మొప్పఁ గట్టి
తఱచుగాఁ జిత్రప ♦ తాకముల్ నిలిపి
మెఱయుగలపడముల్ ♦ మెచ్చుగాఁ గట్టి
మహనీయమగు శిప ♦ మందిరంబులను
బహురత్నదీపికా ♦ పఙ్క్తు లునించి
యాడెడి పాడెడి ♦ మట్టి వారలకు

... ... ... ... ... ... ... ... ...

భాసుర మణిమయా ♦ భరణసువస్త్ర
గోసువర్ణాదులు ♦ కొండుకొండనుచు
వసుధామరుల కిచ్చి ♦ వారిఁ గారుణ్య
మెసఁగ బ్రాహ్మణసమస్త్ర ♦ పవిత్ర జనాది
సమితికిఁ బాయస ♦ శర్కరాపూప
సుమహితదధిమధు ♦ సూపాజ్యశాక
సరసఫలోపేత ♦ శాల్యోదనములు
వరుసఁ దృప్తిగఁ బెట్టి ♦ వారల నంత
నారాజశేఖరుఁ ♦ డందఱఁ జూచి
వీ రిట్టివారని ♦ వివరింపలేక
యూరకె మాటాడ ♦ కున్న నూహించి
యీ రోగమహిమచే ♦ నిట్టి విభ్రాంతి
[1]పరిగొనె నృపునని ♦ బంధువుల్ హితులు
[2]వరుస మీఱఁగ వైద్య ♦ వరుల సందఱను
మసలక రప్పించి ♦ మందు వెట్టించి
సుసరమై తెలివొందు ♦ చొప్పు లేకున్న
భూవరుమంత్రిప్ర ♦ బుద్ధుఁడా తెఱఁగు
భావించి యెవ్వఁడో ♦ పరమయోగీంద్రుఁ
డేపారఁ దన యాత్మ ♦ నీరాజు బొంది
లోపల నిలిపెనో ♦ లోఁ గానవలయు
ధీయుక్తి నితనికిఁ ♦ దెలిపి రాజ్యంబుఁ
జేయింపవలెఁ బూర్వ ♦ శారీరిగాను

1. బలిశగె నృపుడని. 2. వరులుమీరిన విప్రవరుల సందరును.

... ... ... ... ... ... ... ... ... ...

బరితోషితునిఁ జేసి ♦ పరమానురాగ
భరితుఁడై రాజ్య వై ♦ భవముల దృష్టి
పురికొనఁ దొల్లిటి ♦ భూపాల సతులఁ
బరకాంత లని మాని ♦ భావజ్ఞుఁ డెలమిఁ
బాటించు మోహాన ♦ బాణంబు లట్టి
పాటలగంధులఁ ♦ [1]బన్నిరువురను
రమణతో నెంతయు ♦ రమణీయులైన
రమణికాదేవియు ♦ రత్నావళియును[2]
సౌమ్యాంగియును [3]బుష్ప ♦ సంపూర్ణగంధి
రమ్యవిభ్రమయును ♦ రాజాననయును
జిత్రరూపికయును ♦ శీతావతియును
జిత్రభామినియును ♦ శ్రీగంధికయును
సొనర దాక్షాయణి ♦ శుభలక్షణయును
ననువారిఁ బరిణయం ♦ బై వారిపేర
బారహాకన్యక ♦ పట్టణం బొకటి
ధారుణీస్థలిఁ బ్రసి ♦ ద్ధముగఁ గట్టించి
వారినందఱ నుంచి ♦ వరచిత్రవస్త్ర
చారు భూషణ పుష్ప ♦ చందనాదులను
జాల నింపెసఁగుచు ♦ జాతి సత్వములు
పోలఁగఁ గళలుండు ♦ పొందు మేలెఱిఁగి
యనుకూల రతికేళి ♦ నందంద నేర్పు
లొనరఁ గ్రీడింపుచు ♦ నొక్కొక యెడలఁ
గడువేడ్కఁ గజతురం ♦ గంబుల నెక్కుఁ
దొడిగి పూసియు కట్టి ♦ తుంటవిల్తొప్ప
నసియాడు నడుములు ♦ నలసయానములు
రసమొలుక బింబాధ ♦ రంబుఁ గ్రిక్కిఱిసి

... ... ... ... ... ... ... ... ...

యొండొంటితో రాయు ♦ చున్న చన్నులును
గల వారసతులు డ ♦ గ్గఱి కుంచె లిడఁగఁ
గొలువుండి దిట్టయై ♦ కొండొక తడవు
మల్లులఁ బోరించు ♦ మధువేళ లీలఁ

1. పదినూరువురును. 2. రత్నావతియును రమణికయును రత్నా. 3. బ్రసవ.

జల్లుబోరాడును ♦ జలకూపములను
వనవాటికల లీల ♦ వర్తించు వెంటఁ
జను బంధుజనులతోఁ ♦ జలుపు సద్గోష్ఠి
నాటపాటల తోడ ♦ నభినవ రీతి
చాటువగా నర్థి ♦ జనులకు నొసఁగు
రాగిల్లి యీ రీతి ♦ రాజయి రాజ్య
భోగంబు లనుభవిం ♦ పుచు యోగసుఖము
మఱచి తా సంసార ♦ మగ్నుఁడై యున్న
తఱిఁబెద్దదేవికి ♦ ధరణీతలేశుఁ
డతిమోహ మొసరింప ♦ నారమణికకు

... ... ... ... ... ... ... ... ...

[1]మనమార మరినెల ♦ మసలె వేవిళులు
దనికి యాహార మం ♦ దలి చవిదప్పెఁ
[2]బలుచనై మెతీఁగె ♦ బడలె నెన్నడుము
కలిమిఁ గైకొన నాభి ♦ కడువికసించె
నారుగప్పె జఘ ♦ నంబు నున్నెక్కె
నూరులదరులను ♦ నూగారు పిరిసెఁ
బలకెక్కెఁ జెక్కులు ♦ పాలిండ్లమొనలు
నలుపెక్కెఁ దెలుపారె ♦ నయనంపు యుగ్మ
మా విధంబున నవ ♦ మాసముల్ నిండి
యావధూమణి గాంచె ♦ నభిరామమూర్తిఁ
దరుణార్కతేజు నం ♦ దను నట్టివార్త
ధరణీశ్వరుఁడు విని ♦ తద్దయు నలరి
కనక రత్నాంబర ♦ గజవాజి ధేను
ధనధాన్య తతులు మో ♦ దంబు దీపింపఁ
గవిబుధవందిమా ♦ గధసమూహంబు
కవనీసురులకును ♦ నాదట నొసఁగి
మరియర్భకునకుఁ గు ♦ మార మంజనఁగ
వరుస పేరిడి మణి ♦ ప్రకర దీధితులు
తులకించు ముద్దుల ♦ తోడవులు దొడిగి
పలుమాఱు నింపులు ♦ పచరించు వాని
ముద్దులఁ గడుఁజిక్కి ♦ మొదలి దేహాప్తున

---

**1. మనువార. 2. దంచనమైతీగె.**

సిద్ధులఁ దలఁపునఁ ♦ జింతింప మఱచి
రాగిల్లి యుండఁగ గో ♦ రక్షుఁడు మొదలు
గాఁగల శిష్యవ ♦ ర్గము దమలోనఁ
దలపోసి గురుఁడు సం ♦ తతరాజ్యభోగ
ములఁజిక్కి మఱచెని ♦ ష్ఠను మనలను
గడుఁబెద్ద కాలము ♦ కలాణ తనవు
కడనుండి దరలక ♦ కాచి యుండితిమి
ముదమున సన్మహా ♦ త్ముని కడకేగి
వదలక తోడితే ♦ వలె నిని ననఁగఁ
జౌరంగికార్యంబు ♦ చర్చించి చూచి
గోరక్షునాథుఁ గ ♦ న్గొని యుక్తు లసియె
నరనుతుఁడగు మీన ♦ నాథు దేహంబు
కరమర్థి మేమిటు ♦ గాచియుండెదము
కొదుకక చని నీవు ♦ గురునాథునాత్మఁ
గదియింపు నీదివ్య ♦ కాయంబుతోడ
గురుఁడు మాకందఱ ♦ కును ముఖ్యుఁడైనఁ
గరుణించి తమయందుఁ ♦ గల మహత్వంబు
నెమ్మితో నీయందు ♦ నిలిపెఁగావునను
సమ్మదంబున మీరె ♦ చను టొప్పు డుచిత
మనితన్నుఁ బ్రార్థింప ♦ నగుఁగాక యనుచుఁ
దనగురునాథుని ♦ తను వొప్పగించి
యచ్చోటుగదలి స ♦ య్యానఁ బట్టణంబు
చొచ్చె నవ్వేళ నా ♦ క్షోణీవిభుండు
పరిపరివిధములఁ ♦ బాదరసంబు
కరణి భంజళ్లఁ ద్రొ ♦ క్కని చోట్లు ద్రొక్క
తురఁగరత్నము నెక్కి ♦ తూర్యముల్ మ్రోయఁ
గరులును భటులును ♦ గవులు గాయకులు
దొరలు ప్రధానులు ♦ తోఁ జనుదేర
నరుదుగా వయ్యాళి ♦ కరుగంగఁగాంచి
మరలియే తేరఁ ద ♦ న్మార్గంబునందు
మరులువేషముపూని ♦ మాసినచిక్కు
తలయును జింపిబొం ♦ తయు శునకములు
నాలయు గోలయుఁ జేత ♦ నున్న పుర్రెయును

సెలవులఁబడి నుబ్బి ♦ చెక్కులమీఁద
నొలికెడుజొల్లుఁ గ్రే ♦ ళ్లురుకు చూపులును
వెడనవ్వుగదుర భూ ♦ విభుని డాయుటయుఁ
గడురయంబునఁ గోల ♦ కాం డ్రడదలించి
వడి వ్రేయవచ్చిన ♦ వారి వారించి
పుడమీశుఁడాతని ♦ పోలికఁ దెలిసి
దరహాస మిగురొత్తఁ ♦ దన పరివారముకు
నరిగి మంత్రులు మొద ♦ లగువారి ననిపి
యొక్కఁడునొక చోట ♦ నుండి యాజోగిఁ
దక్కక పిలిపించి ♦ దగ్గరనునిచి
వచ్చితె గోరక్ష ♦ వరుఁడ నాబొంది
నిచ్చలుఁ గాపంగ ♦ నినునమ్మియునిచి
వచ్చియుండఁగ నిట్లు ♦ వత్తురే నేను
వచ్చెద నని యున్న ♦ వాఁడ నావుడును
జాగిలి మ్రొక్కి హ ♦ స్తంబులు మొగిచి
శ్రీ గురునాథుతో ♦ శిష్యుఁ డిట్లనియె
చౌరంగిమొదలుగా ♦ సకలశిష్యులును
ధీరులై భవపేయ ♦ దివ్యకాయంబుఁ
గాచియున్నారది ♦ గాన మీయాత్మ
నాచింతవలదు మీ ♦ కని మాఱుపలికె
నెటు వ్రాయెనయ్య మీ ♦ కెఱుక మహాత్మ
కటకటా మున్నెఱుం ♦ గనివారిఁ దెలుప
నిరవగు నెఱిఁగియు ♦ నెఱుఁగనివారిఁ
దరమానె దెలుప వి ♦ గాత్మునకైన
రాజశేఖరుఁడు గా ♦ రవమున మీకు
నోజగాఁగఱపిన ♦ యోగమార్గమునఁ
దేజంబు మీఱ వ ♦ ర్తింపుట మేలు
రాజవై పెంపున ♦ రంజిల్లుకంటె
నలరునాభరణాదు ♦ లను వస్త్రములను
బొలఁతుల నందలం ♦ బుల గజంబులను
బొలుపొందు ఘనసౌధ ♦ ములు పట్టణములు
నిలువక చెడుటది ♦ నిక్కంబుగాన
వీనిపై మక్కువ ♦ విడిచివేంచేసి

ధీనుతభవదీయ ♦ దేహంబుఁ జొరుము
అనియని పలుమాఱు ♦ నందాద తఱిమి
తనకుఁ జెప్పంగ నా ♦ తని కిట్టులనియె
హరుఁడిచ్చి నట్టి యో ♦ గానందవార్ధి
పరఁగు నీసంసార ♦ బడబాగ్ని చేత
నివిలేని సౌఖ్యంబు ♦ లిటనాకుఁగలిగె
సవతుచేఁ బాయని ♦ సంబంధమునను
గాయమే మైనను ♦ గానిమ్ము సుతునిఁ
గాయజుసన్నిభుఁ ♦ గాంచితి నొకని
నేలితిభూతలం ♦ బింతయు సౌఖ్య
లీలఁ జాలంగఁ దే ♦ లితి నిదిమేలు
మీరలందఱును మా ♦ మీఁది సద్భక్తిఁ
జేరి యాబొంది ర ♦ క్షింపుఁ డేమరక
మఱికొంత కాలంబు ♦ మసలినపిదపఁ
దెఱఁగొప్పవత్తు నీ ♦ తెఱఁగున నీవు
వచ్చుట దెలియ నె ♦ వ్వరికి రాకుండఁ
జెచ్చెర నాప్రియ ♦ శిష్యపా మ్మనినఁ
దలయూఁచి వెఱఁగంది ♦ తనలోన గురుని
సొలయుచు సంసార ♦ సుఖము లీరీతిఁ
దీపిగా వేయని ♦ ధీరుఁడై మఱియు
గోపాలకుఁడు నిజ ♦ గురున కిట్లనియె
చిచ్చుకు వేఁకియు ♦ సీతుకుఁ జలియు
వచ్చిన మాన్పఁగ ♦ వచ్చునే యనఘ
పుడమియు మిన్నును ♦ [1]పానరంగఁ జేయ
వడిఁ బాఱునేఱుల ♦ వంకలుదీర్పఁ
దిమిరిసింధువు నీరు ♦ తీయఁగాఁ జేయఁ
గమలారిఁ జెందిన ♦ కందు వాపంగఁ
దలమె ము న్నెట్టి పె ♦ ద్దలకుఁ జింతింప
నిలమహాత్ములఁ బొంది ♦ నట్టితామసముఁ
దెలుప శక్తుఁడుగాఁడు ♦ దేవదేవుండు
సలలితసంసార ♦ సౌఖ్యంబు నీకుఁ
దలముసక్కులయ్యె ని ♦ త్తఱి నని తన్నుఁ

---

1. పుడమి మిన్నెల్లను పొగడుంగమైల.

బలుమాఱు దూఱు గో ♦ పాలు నీక్షించి
తఱలక సుఖముల ♦ తహతహఁ జిక్కి
మఱియు నిట్లనియె నా ♦ మత్స్యనాథుండు
మదగంధమునకు మూఁగి ♦ మలయుతుమ్మెదల
కదుపులుగలిగిన ♦ గంధేభములును
మంజిళ్లఁబరిపాటి ♦ మరిగిన నటన
రంజిల్లుచున్నసా ♦ మ్రాణి తేజులును
వలనొప్పదండెల ♦ వజ్రాలమించుఁ
దులకింప మించు నాం ♦ దోళికావళులు
జిగిఁ దొంగలించు రా ♦ జీవంబులకును
మగలైనకన్నుల ♦ మత్తకాశినులు
బహురత్నభూషణ ♦ భర్మాంబరములు
బహుళంబులగుచున్న ♦ బంగారువిండ్లు
గాటమై యెదిరిన ♦ కడఁదివైరులను
ఘాటిమై సఱుము స ♦ ద్భటసమూహములు
కరమొప్ప నమృతంబు ♦ కంటె మేలైన
సరసాన్నములును నీ ♦ చవులును విడిచి
యుడుగక యొంటిమై ♦ యొక గుహలోన
మడఁగియుండెడు యోగ ♦ మార్గంబునొల్ల
వడఁజను మింక నీ ♦ వచ్చినత్రోవ

... ... ... ... ... ... ... ... ... ...

నదియుఁగాకను సృష్టి ♦ కంతయుఁ దామె
మొదలైనయట్టి శం ♦ భుఁడు పద్మజుండు
నిందిరారమణుఁడు ♦ నిష్టసౌఖ్యముల
పొందు వాయఁగలేక ♦ పుష్పకోమలుల
నొడల నాననమున ♦ నురమునఁదాల్చి
కొడుకులఁగాంచి యె ♦ క్కుడు వైభవములఁ
దగ నుండుదురు తమం ♦ తటివార లొరులు
నిగిడెడుఁ జిత్తంబు ♦ నీవాక్యసరణి
ననుడు గోరక్షుఁ డి ♦ ట్లనియె మత్స్యేంద్ర
వినుము లోకములుగా ♦ వింప రక్షింపఁ
జంపను గర్తలై ♦ జగములలోనఁ
బొంపిరిపోవ రూ ♦ పులుమూఁడుదాల్చి

మెఱసియుందురుగాన ♦ మిన్నకవారిఁ
దఱుమలే దీపణ ♦ త్రయ మదిగాక
యెక్కడవ్రాయె మీ ♦ యెఱుక మాకింక
దిక్కెవ్వ రిటమీఁద ♦ దివ్యయోగంబు
నేటికి విడిచితి ♦ రీశుండు మీకుఁ
బాటించి యొసఁగిన ♦ పరమవిజ్ఞాన
మును సర్వసిద్ధులు ♦ మొదలంటఁ బోయి
కనుగానలేక యీ ♦ కష్టసంసార
జలధిలోఁబడి మూఢ ♦ జనుని చందమునఁ
దెలియనేర టంచు ♦ దీన దోషమునఁ
బలుమాఱు గ్రమ్మెడు ♦ బాష్పబిందువులు
దలముగా వదన ప ♦ ద్మంబుపై నెరయఁ
జింతింపఁ దన ప్రియ ♦ శిష్యుతోడుతను
నింతేల వత్స నీ ♦ కిట్లేడ్వఁ ననుచుఁ
దొరఁగు బాష్పములఁజేఁ ♦ దుడిచి తద్వక్త్రి
మురమునఁ జేర్చి య ♦ య్యోగి వరేణ్యుఁ
డనియె గోరక్షు నా ♦ యంతరంగమున
ననవరతము వాయ ♦ కతిముద్దులాఁడు
గలఁడు కొమారుఁ డొ ♦ క్కరుఁడు నీ వలని
చెలువంబు తేజంబు ♦ చేష్టలు ముద్దు

... ... ... ... ... ... ... ... ...

పలుమాఱు సగవులుఁ ♦ బరగుతదంగ
సౌకుమార్యంబు లో ♦ చనపర్వ మొదవఁ
గై కొని చూడవు ♦ గాని చూచినను
నదియె కొండాటమై ♦ యన్నియు మఱచి
యొదుఁగుదు వబ్బాలు ♦ నొనర నిచ్చటికిఁ
గొనివత్తు నని పోయి ♦ కొంత సేపునకుఁ
జనుదేర నురవు ప ♦ చ్చల పదకంబు
కళుకుల రావిరే ♦ కయు నింద్రనీల
ములముద్దికాయలు ♦ పుష్యరాగముల
బొద్దులుం గురువింద ♦ ములవిలసిల్లు
ముద్దుటుంగరములు ♦ ముత్యాలసరులుఁ
బులిగోరు నేవళం ♦ బులు నందమైన

నులిగడియంబులు ♦ నూపురంబులును
కనకఘంటలును మూ ♦ గలును గజ్జలును
దనరు [1]మేఖల కటి ♦ స్థలి నలవడఁగ
ముద్దులార్పడిపట్టి ♦ ముదమొప్పఁ దెచ్చి
యద్దివ్యయోగీంద్రుఁ ♦ డా శిష్యునకును
జూపి యక్కునఁ జేర్చి ♦ చుంచుదువ్వుచును
దీపు లుట్టఁగ వాని ♦ తెలివియు రూపుఁ
బలుమాఱు నంకించి ♦ పలికెడు గురునిఁ
దలఁపక గోరక్షు ♦ డగను నిట్లనియె
మును శుక్లశోణితం ♦ బులు ముద్దగట్టి
ఘనపాపరతలైన ♦ కాంతల యుదర
ములఁ జాల మలమూత్ర ♦ ములను నుప్పొంగి
[2]నెలలు గా నేహ్యపు ♦ నెలవులం బుట్టి
నీరుబుగ్గలభంగి ♦ నిమిషమాత్రమున
భోరున రూపఱి ♦ పోయెడి వీరు
నుతులె భవత్కృపా ♦ సుధపాడవైన
మతిసిద్ధదేహుల ♦ మగునేము గాక
యెందును నిల్వక ♦ యేగెడు నిట్టి
బొందికై విభ్రాంతిఁ ♦ బొరల నేమిటికి
నావుడు గోరక్షు ♦ నకు నిట్టు లనియె
నావరయోగీంద్రుఁ ♦ డకట రోఁతనుచు
ననియెదు మొదలు నే ♦ యనువున నీవు
జననంబు నొందితి ♦ సకలదేహులును
నీగతినే పుట్ట ♦ నెఱిఁగి నీకింత
[3]తీగఁదెంపఁగ నేల ♦ దీనఁగుమార
యను గురునాథుతో ♦ నఱుకమ్మి మరియు
ననియె గోరక్షుఁ డి ♦ ట్లవధరింపంగ
నేల సర్వేశ్వరుఁ ♦ డీ జగంబాత్మ
లీలకై మొదలఁ గ ♦ ల్పించెడి కొఱకు
నమరించినట్టి మి ♦ థ్యా భ్రాంతిగానఁ
దమసొమ్మనుచుఁ జిచ్చుఁ ♦ దఱిఁ బట్టరాదు
తక్కిన వేమియు ♦ దాఁచినఁ బోవు

1. మొంలకట్టుకటి. 2. నీలమై. 3. తెగతెంపగా నేల.

దక్కఁ గొనిపోవఁ ♦ జనదు మీ కింత
యజ్ఞాన మేటికి ♦ నలమె మీఁగోడి
నుజ్ఞాన మెల్ల న ♦ చ్చోఁ జూఱఁ బ్రాయె
నీకీటిఁ దరువాత ♦ నెఱుఁగి రే జగము
వారలచే నింద ♦ నచ్చు మీకరుణ
ననఘ నుజ్ఞానుల ♦ మైతిమి మేము
మును మీకుఁ బత్నిదా ♦ మొదలికి లేదు
తనువు మీఁదియు గాదు ♦ తనయుఁడేరీతి
జనియించె చెప్పుఁడా ♦ సహజమైనట్టి
మీ శరీరముతోడ ♦ మీయాత్మగూడి
వాసికెక్కినయట్టి ♦ వనితకుఁ గన్న
తనయునిఁ గొనియాడఁ ♦ దగు నదిగాక
జననాథులై మున్ను ♦ సమసినవారి
వీక్షింపవే యని ♦ వేవేల గతుల
నతఁడు సిద్ధ దే ♦ హాంధకారంబు
చెప్పఁబో నించుక ♦ చెవియొగ్గి వినెడి
యప్పుడు నందనుఁ ♦ డా యోగివరుని
చీరపై గింకిరి ♦ చేయ గోరక్షుఁ
జేరరమ్మని పిల్చి ♦ చేతికిఁ బుత్త్రి
నిచ్చి గోరక్షక ♦ యీ రోఁత గడిగి
తెచ్చి యిమ్మనుటయుఁ ♦ దెంపునఁ దిట్ట
మఱుఁగుకుఁ గొనిపోయి ♦ మత్స్యేంద్రుఁ డెలుపఁ
దెఱఁగొండు లేదని ♦ దిగ్గన బాలుఁ
బడవైచి కుదుకనఁ ♦ బదములు నూఁది
మెడఁద్రొక్కి మెఱుఁగారు ♦ మృత్యువు కోర
వడువున మిక్కిలి ♦ వాఁడైన చూరి
వడిఁగేలఁగొని పొట్ట ♦ వ్రక్కలు వాఱఁ
బొడిచి ప్రేవులు దుస్సి ♦ బొడ్డు మోవంగఁ
గడుపాఱగాఁ గోసి ♦ గజగజ గుండె
లదరఁ జేతులు గాళ్లు ♦ నా డొక్కలోని
కదిమి ముద్దగఁ జేసి ♦ యది మీఁదు గడిగి
చక్కన నరనాథు ♦ సన్నిధిఁ బెట్టి
వ్రుక్కక పలికెన ♦ చ్చుగ బాలురోఁత

చెచ్చెరఁ బాపి తె ♦ చ్చితినన్న రోఁత
నిచ్చలోఁ దలఁకొని ♦ యీక్షించి తన్ను
మునుఁగఁ గప్పిన పుత్ర ♦ మోహంబు కతనఁ
గనుగవ బాష్పపుఁ ♦ గణములు గ్రమ్మ
గోరక్షుఁ గనుఁగొని ♦ గురుఁడు నిట్లనియె
నీరీతి పాపంబు ♦ నేల చేసితివి
పక్షంబు లేక నా ♦ పట్టినిఁ బట్టి
కుక్షి వ్రచ్చితి విట్లు ♦ గురుసుతుఁ డనక
కొంతయు దయలేక ♦ కోసితి వీని

... ... ... ... ... ... ... ... ... ...

శీతాంశుభంగిఁ బెం ♦ చితిని యీ శిశువు

... ... ... ... ... ... ... ... ... ...

వధియించి చేసితి ♦ వట్టి దుష్కృతము
అని పుత్రకుని నుర ♦ మందునఁ జేర్చు
కొను గురునాథుతో ♦ గోరక్షుఁ డనియె
వినుఁడు మి మ్మీన్నయవి ♦ వేకంబుఁ బాపి
కొనిపోదు నటుచేయఁ ♦ గూడక యున్న
నెరవాడికత్తి క్రొ ♦ న్నెత్తురులొలుక
తరలక దిగ్గనఁ ♦ దనతలఁ గోసి
నిలుపుదు నిప్పుడు ♦ నీ మృదుపాద
జలజంబుపై నని ♦ సయ్యనఁ గత్తి
గళమునఁ గదియింపఁ ♦ గని సంభ్రమమునఁ
దలఁకొని లేచి యా ♦ తని చేయిపట్టి
చనదు పుత్రక సాహ ♦ సంబు మదాత్మ
నణఁగిన దుర్మోహ ♦ మణఁగె నీ కతనఁ
బొంది క్రమ్మఱ దించి ♦ బుద్ధిలో ననుచు
నందంద గోరక్షు ♦ నక్కున గదిమి
యీ జనపతి బొంది ♦ నేఁ బ్రవేశించి
రాజనై పెంపొంది ♦ రాజ్యంబు సేయ
వెరవు నేరక యున్న ♦ విభుఁ గూర్చు మంత్రి
పురుహూతు మంత్రి ను ♦ బుద్ధిఁ బ్రబుద్ధుఁ
డనువాఁడు నాకు రా ♦ జ్యము సేయునట్టి
యనువులు దెలుపుచు ♦ ననవరతంబు

నిచ్చలో నా తెఱఁ ♦ గెఱిఁగియు బయలు
పుచ్చక కొలిచె నే ♦ ర్పున నట్టి ఘనున
కెంతయు నెఱిఁగింప ♦ కేఁగుట మాకు
పంతంబుగాదింక ♦ పాపము వచ్చు
నని పిల్వఁ బంపఁ జ ♦ య్యనఁ జనుదెంచి
తనకు మ్రొక్కిన మంత్రిఁ ♦ దగ గారవించి
చేసన్నఁ గదియంగఁ ♦ జేర్చి గూఢమున
నా సిద్ధ ముఖ్యుఁ డి ♦ ట్లని యానతిచ్చె
నో మంత్రి తిలక మీ ♦ యుర్వీశ్వరుండు
దా మేనుదొలఁగిన ♦ తఱి వానిబొంది
లోన మదాత్మ గీ ♦ ల్కొనఁ జేసి రాజ్య
మూనిన వెలికి నే ♦ నుంట నీ వెఱిఁగి
తెఱఁగొప్ప నెవరికిఁ ♦ దెలుపక భక్తి
నరమరలేక మ ♦ మ్మనవరతంబు
కొలిచిన నీమంచి ♦ గుణముకు మెచ్చి
తలకొని నేనింకఁ ♦ దనయుఁగా నెలమిఁ
గైకొని యోగమా ♦ ర్గము నెఱిఁగించి
శ్రీకరంబగు దేహ ♦ సిద్ధియు నొసఁగు
కౌతుకమున నుంటిఁ ♦ గపటంబు లేక
నీతలం పెఱిఁగింపు ♦ నిజముగా ననుచు
నడిగెడు తఱిని మ ♦ త్స్యేంద్రుదుకు మ్రొక్కి
కడునుబ్బి మంత్రి శే ♦ ఖరుఁడు నిట్లనియె
నాకోరుకోర్కులు ♦ నాకు సిద్ధించె
చీకుకు దృష్టియుఁ ♦ జెవిటికి వినికి
యూఁకొన్నవానికి ♦ నభిమతార్థములు
మూకుకు వాకు రు ♦ గ్మునకౌషధంబు
సారమైనట్టి మీ ♦ చరణపద్మములు

... ... ... ... ... ... ... ... ...

ఇంకనామనమున ♦ కించుసేవయును
శంకరునాన మీ ♦ చరణంబులాన
నావుడు మత్స్యేంద్ర ♦ నాథుఁడుల్లంబు
వావిరి విలసిల్ల ♦ వరకృపామృతము
దళుకొత్తుచూడ్కు లు ♦ దనరఁ బ్రబుద్ధు

నలరంగ వీక్షించి ♦ యనియె మున్నెలమి
శివుఁడు నాకొసఁగిన ♦ సిద్ధులన్నియును
నవిరళ విద్యార ♦ హస్యముల్ దెలిపి
తక్కిన మణి మంత్ర ♦ తంత్రౌషధముల
జక్కన నెఱిఁగించి ♦ సకల సిద్ధులకు
పూజ్యుఁడై వెలయఁగఁ ♦ బుణ్యాతయోగ
రాజ్యపట్టము నుస్థి ♦ రముగాఁగఁ గట్టఁ
గోరి పాలించు నా ♦ కూర్మిశిష్యుండు
గోరక్షనాథుఁడీ ♦ గుణవిభూషణుఁడు
భూనుత సామ్రాజ్య ♦ భోగానురక్తి
నూని తమ్మెఱఁగఱ ♦ నుల్లంబులోన
మఱచి యేమున్న నీ ♦ మరులువేషంబు
తెఱఁగొప్పఁబూని యే ♦ తెంచినాఁ డిటకు
మముఁదోడుకొని పోవ ♦ మాకింక నిందు
నిముషమాత్రంబును ♦ నిలువంగఁ జనదు
జననాయకుని బొంది ♦ చయ్యనఁ బాసి
చనియెద మీ రాజ్య ♦ సంగతిఁ ద్రోవఁ
గావించి గోరక్షుఁ ♦ గదిసి రమ్మనుచు
వేవేగ బాలకు ♦ వృత్తాంతమెల్ల
నా విమలాత్ముతో ♦ నలయక చెప్పి

... ... ... ... ... ... ... ... ... ...

గోరక్షుచేతికిఁ ♦ గుణపంబు నిచ్చి
నేరుపుమీఱంగ ♦ నీవు దెమ్మనిన
పదపడి నామహీ ♦ పాలుని మేన
నొదవెఁ దాపజ్వర ♦ ముత్తమాంగమున
[1]నెరుపగ్గలింప న ♦ య్యెడ వైద్యులెల్ల
నరిమురిఁ జేరపు ♦ డౌషధక్రియల
నుపచరింపుచుఁ గర ♦ మొయ్యనఁ బట్టి
విపరీతమై నాడి ♦ విడిచి మీఱెడిని
భూవరుఁ బ్రతికింపఁ ♦ బోల దింకనఁగ
నావేళ నుత్స్యేంద్రుఁ ♦ డా సమీరణుని
నదిమి మూలాధార ♦ మందుఁ దానొత్తి

1. ఎరుపు-ఎరియు ధాతువునుండి యేర్పడినదై యుండునోపు.

పదపడి కుండలీ ♦ పదమున మధ్య
మునను న్న నాళీక ♦ మున గొల్పియందుఁ
గొనకొన కటయూర్ధ్వ ♦ కుండలిఁ జేర్చి
తడయక బ్రహ్మారం ♦ ధ్రమునఁగా జీవు
వెడలించి యామహీ ♦ విభు బొందివిడిచి
చనిన బంధువులు నా ♦ శ్చర్యంబునొంది
కనుఁగొనిరట దివ్య ♦ కాయంబు చొచ్చి
పొలంగ నిద్దుర ♦ వ్రోయి మేల్కనిన
లీలఁ దామరలఁ బో ♦ లెడి లోచనములు
విచ్చి శిష్యులనెల్ల ♦ వీక్షింపఁదడవ
గ్రచ్చుఱ ముదము సం ♦ భ్రమమును భక్తి
తోఁమై మనసులు ♦ తొంగలింపంగఁ
జౌరంగి మొదలుగాఁ ♦ జాఁగిలి మ్రొక్కి
చేతులు మొగిడించి ♦ శిరమునఁ జేర్చి
జాతిగా మత్స్యేంద్రుడు ♦ సన్నుతిఁ జేసి
రట రాజుచావున ♦ కడలెడువారిఁ
బటుబుద్ధి నూరార్చి ♦ పార్థివేశ్వరుఁడు
మన్నించు తనతోడి ♦ మంత్రుల హితుల
మన్నీలఁ బిలిపించి ♦ మఱి ప్రబుద్ధుండు
గప్పుమీఱఁగ నెఱుం ♦ గనివానిఁ బోలి
రప్పింపుఁడిప్పుడు ♦ రాకుమారకునిఁ
గ్రమమునఁ బట్టంబు ♦ గట్టుద మనుచు
రమణీజనముఁ బంప ♦ రయమున నేఁగి
పాపని తల్లికిఁ ♦ బ్రణమిల్లి వారు
భూపాలు మంత్రి ప్ర ♦ బుద్ధుఁడు మమ్ముఁ
బంపె నిచ్చటికి నీ ♦ పట్టిఁ బట్టంబు
సొంపారఁ గట్టింప ♦ శుభలగ్న మరసి
నావుడు భీతి న ♦ న్నాతి చింతించి
భూవల్లభుఁడు వచ్చి ♦ ముద్దార్చి వానిఁ
గొనిపోయె నప్పటిఁ ♦ గొలెరాఁడు నేఁడు

... ... ... ... ... ... ... ... ... ...

నందడి నెటు తప్పి ♦ చనియెనో నిద్ర
నొంది యేగృహమున ♦ నున్నాఁడో లేక

కడువెడసిద్ధుఁ డౌ ♦ క్కడును భూపాలు
కడ నుండె నట వాఁడు ♦ గైకొని చనెనొ
యెఱుఁగలేననిన స ♦ య్యంతి వాక్యముల
తెలుఁగు ప్రబుద్ధుతోఁ ♦ దెలియఁ జెప్పుటయు
వెలిమచ్చులను బుర ♦ వీధిసౌధములఁ
దలమైన రచ్చలఁ ♦ దగువారి యిండ్ల
బావులఁ గొలఁకులఁ ♦ బర్ణశాలలను
దేవాలయంబులఁ ♦ దెరలక వెదుకఁ
బంపి పాపని చేటు ♦ పాటు నిక్కముగ

... ... ... ... ... ... ... ... ...

నరయించి వగచుచు ♦ నారాజకులుని
నురుభుజబలవిక్ర ♦ మోన్నతునొకని
వెలయఁ బట్టము గట్టి ♦ విభు బొందితోడ
వలనొప్పఁ దొల్లిటి ♦ వనజలోచనల
సరగనగ్నిప్రవే ♦ శంబు సేయించి
మరి పెండ్లియైనట్టి ♦ మానినీమణులఁ
గరమొప్ప బారహా ♦ కన్యకానామ
పురమున నునిచి ప్ర ♦ బుద్ధినేర్పునను
దనరు నమాత్యుల ♦ దగ్గఱఁ బిలిచి
వినుఁడు ప్రాణంబులు ♦ విడుచు నవ్వేళ
ధరణీశ్వరుఁడు నన్నుఁ ♦ దనకుఁ బుణ్యముగ
నరసితీర్థంబుల ♦ నాడుమీ యనుచుఁ
బనిచెఁ గావున నింకఁ ♦ బతిహితం బొదవఁ
జనియెదనని రాజ ♦ సతుల నందఱను
దనపుత్ర వర్గంబుఁ ♦ దానప్పగించి

.. ... ... ... ... ... ... ... ... ...

వేడుకఁ దనపురి ♦ వెడలి గోరక్షుఁ
గూడి దిగ్గన వచ్చి ♦ గురునకు భక్తి
నానతుఁడై నిల్చె ♦ నపుడు గోరక్షుఁ
డానాథముఖ్యుని ♦ ట్లని వినుతించె
శ్రీగురునాథ సు ♦ స్థిర దయోదార
యోగిపుంగవ దివ్య ♦ యోగసంస్తుత్య
యోగిపీయూషప ♦ యోనిధి చంద్ర

నాగేంద్రవలయునం ♦ దన భవన్మహిమఁ
బ్రణుతింప భాషాధి ♦ పతియును శేష
ఫణియును జాలరే ♦ పట్టున నైన
మఱి జనంబుల కల్ప ♦ మతులకుం దరమె
మెఱమెఱయును లేక ♦ మీ పదాబ్జములు
నిరుపమభక్తిని ♦ నిచ్చలుఁ గొల్చి
పరిణామమున నుండు ♦ భాగ్యంబు దొరకె
ననుచు నానందాశ్రు ♦ లందంద తొరఁగఁ
గొనియాడ ముదమంది ♦ గోరక్షనాథు
గారవం బెసఁగంగఁ ♦ గౌఁగిటఁ గదియఁ
జేరిచి నీయట్టి ♦ శిష్యుండు గలఁడె
గాన నీ జగములఁ ♦ గలకాలమెల్ల
నే నెపంబునను జే ♦ టెసఁగక మెలఁగు
నీ దివ్యతనువున ♦ నీవుండు మాత్మఁ
బాదుగాఁ బదనిచ్చి ♦ పరమేశు కరుణ
నబ్బిన భవ్య యో ♦ గామృత లహరి
నుబ్బుతోఁ జొక్కన ♦ నుబ్బఁ గఁ గలిగె
ననియని భంగించు ♦ నా మీననాథుఁ
డానర గోరక్షుఁ ♦ డొందంగ మ్రొక్కి
మరి గురునాథుకు ♦ మఱుఁగుపడంగఁ
గరమర్థిఁ జౌరంగి ♦ కాళ్లకు మ్రొక్కి
చక్కనఁ దన పదా ♦ బ్జములకు నొరఁగఁ
దక్కన సిద్ధులఁ ♦ దగఁ గౌఁగిలించి
యా మీననాథుతో ♦ ననియె గోరక్షుఁ
డేమి సేయుదునింక ♦ నీ బాలు ననిన
వినుము గోరక్ష మా ♦ వీర్యంబువలనఁ
బెనుపొందెఁ గాన నీ ♦ పిన్నవానికిని
నిర్మలోదకముల ♦ నిండారు కొనఁగఁ
గూర్మాసనంబుగాఁ ♦ గొమరార నునుపు
మంజునాథాఖ్యను ♦ మహిమఁ బేరొంది
రంజిల్లు చిరతర ♦ ప్రఖ్యాతి ననిన
నగుఁగాక యని పలుక ♦ నానతి గైకొని
తగ నోనరించె నా ♦ తండు నాఁటనుండి

పుంజమై మేని దీ ♦ ప్తులు పర్వఁబొదలి
మంజునాథుండన ♦ మహిమఁ బెంపొంది
మెఱయుచునుండె నా ♦ మీననాథుండు
మఱి శిష్యవరుల స ♦ మ్మదమునఁ జూచి
పలికె నిచ్చట నుండఁ ♦ బనిలేదు మనకు
వలయు నెచ్చటికేని ♦ వడిఁజనవలయుఁ
గాకున్న సాకసా ♦ కల మన తెఱఁగు
లోకు లెఱింగిన ♦ లోకంబులోన
నపసడి వచ్చును ♦ నమ్మరు పెంపు
జపచపనో మునుల్ ♦ సలిపెడి భక్తి
నృపతు లీరసమున ♦ నిజపురప్రాంత్య
విపుల పర్వత గుహా ♦ విపిన భూచక్ర
పురవర ప్రాసాద ♦ ముల వసియించు
పరమయోగుల బాధ ♦ పఱతురుగానఁ
జను టుచితంబని ♦ చంద్రశేఖరుని
తనయుఁ డచ్చటు వాసి ♦ ధరణీధరములు
పుణ్యాశ్రమంబులు ♦ పుణ్యవాహినులు
పుణ్యతీర్థంబులు ♦ పురములు గడచి
నిర్మలోదకములు ♦ నిండారుచున్న
నర్మదఁ గని కృత ♦ స్నానుఁడై యచటఁ
దరలి ముందటఁ గొంత ♦ దవ్వుల వరలు
నెఱెలు సొంపారుచు ♦ నిగనిగమించు
చఱులను ముత్యాల ♦ సరులనఁ దొరఁగు
సరులను బుష్పమం ♦ జరులను బొల్చు
తరులను ఫలములు ♦ దళములు నేల
నురుల శాఖలమీఁద ♦ నొండొంటిదాఁటు
హరులును నీల మే ♦ ఘంబుల కరణిఁ

... ... ... ... ... ... ... ... ... ...

కరులును గలిగి భీ ♦ కరముగా నొప్పు
గిరులను నిండారు ♦ కెందమ్మి దొనలఁ
దనరు నరేంద్ర భూ ♦ ధర మెక్కి యచట
ఘన గుహా ద్వారంబు ♦ గప్పిన శిలలు
తలఁగ వేయించి మో ♦ దముమీఱ నందు

నెలకొని గురుభక్తి ♦ నిరతు గోరక్షుఁ
జూచి ప్రబుద్ధునిఁ ♦ జూపి మత్స్యేంద్రుఁ
డేచిన కృపఁబల్కె ♦ నిమ్మంత్రి ముఖ్యుఁ
డచ్చుగా మద్వాక్య ♦ మాత్మలో నమ్మి
వచ్చె సౌఖ్యములెల్ల ♦ వదలి నీ వెనుక
సమ్మదం బెసఁగ నీ ♦ సచివపుంగవుని
కిమ్ము నీవుపదేశ ♦ మొడసేయ కనిన
నగుఁగాక యని పోయి ♦ యా సమీపమునఁ
బొగడొందుకొలనఁ బ్ర ♦ బుద్ధుఁ గ్రుంకించి
ద్ధాసనంబుగాఁ ♦ జేసి శ్రీగురుని
బుద్ధిలోపల తిరం ♦ బుగ నిల్పి యున్న
మును చతుర్విధ యోగ ♦ ముఖ్యసిద్ధులను
తనరారు దివ్యోప ♦ ధములను మఱల
నిచ్చి ప్రబుద్ధు మ ♦ త్స్యేంద్రు సన్నిధికిఁ
జెచ్చెరఁ దెచ్చి సు ♦ స్థిర భక్తిఁ గేలుఁ
దామెరల్ మొగిడించి ♦ దగ బుద్ధసిద్ధు
నామ మా తనికి స ♦ న్మతిఁ గృపఁ జేసి
యా మహా యోగీంద్రుఁ ♦ డా గుహాలోన
క్షేమమారఁగ నిజ ♦ శిష్యులు దాను
నుప్పొంగ యోగామృ ♦ తోన్నతి కళలఁ
దెప్పలఁ దేలుచు ♦ ధృతిఁగొంతకాల
ముండి తా శిష్యుల ♦ ముదమునఁ దెలిపి
నిండారు సత్కృప ♦ నీక్షించి మఱియు
మీననాథుఁడు పల్కె ♦ మిగుల భూతేశు
పూనిన కృపఁజేసి ♦ పుత్రకులార
యోగమంతయు మీకు ♦ నొనఁగూడె నిపుడు
వేగంబె చని పృథి ♦ వీ మండలంబు
గలయ గ్రుమ్మరఁ బొందు ♦ ఘనుఁడు గోరక్షుఁ
డెలమి మీఱఁగ మీకు ♦ నెల్ల పూజ్యుండు
పరగ శాశ్వతసిద్ధ ♦ పట్టభద్రుండు
గురుభక్తి పాలించు ♦ కొని యుండుఁ డతని
నరనుతుఁ జౌరంగి ♦ నాథు నే మలిగి

గురుపదముకు దొలం ♦ గుము నీ వటంచు
పలికినారము గాన ♦ భక్తి మమ్మతఁడు
కొలిచి నెమ్మదిఁ ♦ జలిగొండ కేతెంచు
మీరు మీ నేర్పున ♦ మీకథ లెల్ల
ధారుణిపైఁ బ్రసి ♦ ద్ధము గా[1]ఁగఁ జేసి
సన్నుతి యోగశా ♦ స్త్రములు మీ పేరు
విన్నఁ గౌతుకమూర ♦ విరచించి మరియు
గురుభక్తి నిరతుల ♦ గుణరత్న నిధులఁ
బురుషార్థపరులఁ బ్ర ♦ బుద్ధుల బుధులఁ
గులశీలవ్రతులను ♦ గులవర్తనులను
నలఘు తేజులను స ♦ త్యవ్రతాన్వితులఁ
దెలిపి యోగం బుప ♦ దేశించి దెసలఁ
గలయఁ ద్రిమ్మరుచుండఁ ♦ గా నియమించి
యెలమి మీఱఁగ మీర ♦ లిందఱు మగుడఁ
జలిగొండ కేతెండు ♦ చనుఁడింక ననఁగ
ముదమారఁ గరములు ♦ మొగిచి ఫాలమునఁ
గదియించి యా సితి ♦ కంఠనందనున
కనియె గోరక్షుఁడీ ♦ యఖిల భూతములఁ
గనుకలిఁ ద్రిమ్మరఁ ♦ గత మేమి మాకు
మీ పాదములు గొల్చి ♦ మీ వెనువెంట
నేపార తుహినస మ ♦ హీగుహాంబెక్కి
యందు మీ రానంద ♦ మడర వసించు
కందువ నిక్కంబు ♦ గా నాత్మఁ దెలిసి
తడయక మీయాజ్ఞ ♦ తలను వహించి
పుడమిఁ ద్రిమ్మర మరిఁ ♦ బోయెద మిట్టి
చనవిచ్చి కృపచేయఁ ♦ జను నన్న దాని
కనుమతి గావించి ♦ యా దివ్యయోగి
తరమున శిలలెత్తి ♦ తన గుహా వాతఁ
దెఱపి దోపకయుండఁ ♦ దెట్ట వేయించి
చేరి గోరక్షాది ♦ సిద్ధులు గొలువ
భోరన గిరిడిగ్గి ♦ పోవుచుఁ ద్రోవ
నతిసమున్నత ప్రాస ♦ హాటక ద్వార

1. ద్దము గానుపించి.

వితతగోపుర రత్న ♦ వేది వితాన
సలలితధ్వజ హేమ ♦ సౌధ మాణిక్య
కలిత తోరణ తురఁ ♦ గ ద్వారదాభి
రామమై కుసుమితా ♦ రామమై పుణ్య
ధామమై లోకమా ♦ తకు మహాకాళి
కెలమితో వసియింప ♦ నెల్ల కాలమును
నెలవైన యుజ్జయ ♦ నీ పురిఁ గాంచి
సరిఁజొచ్చి యచ్చట ♦ సవిధముననుఖర
కరవాళ దళిత సూ ♦ కర కంఠరక్త
పంక పంకిల సమీ ♦ ప ప్రదేశమును
హుంకారగావ మ ♦ హోగ్ర భేతాళ
శాకినీ భూత పి ♦ శాచ సంకులము
నైకనత్కనక స ♦ మంచిత శిఖర
మంజుకీలిత శోణ ♦ మాణిక్య కిరణ
[1]పుంజ సంరక్త న ♦ భో మండలమున
నతిరౌద్రరూప మ ♦ హాకాళనాథ
వితత జటాజూట ♦ వివర భుజంగ
పటుతర ఫూత్కార ♦ భవ పవమాన
చటుల చిత్రధ్వజ ♦ శత విరాజితము
పణవ భేరీ పటు ♦ పటహా మృదంగ
ధణధణ ధ్వాన వి ♦ దారితాశాంత
కరికర కుహరంబు ♦ కర్పూర తైల
పరిచిత దీపికా ♦ ప్రకరంబు నైన
యా మహాకాళి గృ ♦ హంబున కరిగి
వేమాఱు దన్మూర్తి ♦ వీక్షించి యందు
గజగజమని మేని ♦ కండ లొండొంటిఁ
దఱిగి వ్రేల్చెడివారు ♦ తలల మెదళ్లఁ
దిగిచి గంధంబుగ ♦ దేవిపై నెల్ల
నిగుడించు వారలు ♦ నెరయ సాహసము
తోరంపుఁ బ్రేవులు ♦ దుస్సిరాఁదిగిచి
తోరణంబులు గట్టఁ ♦ దొణఁగెడువారు
గాలాలఁ దలక్రిందు ♦ గా బిట్టు బడియు

---

1. పుంజసంజనన నభో.

ప్రేలెడు వారును ♦ విస్మయం బొదవ
నరములు ద్రెంచి కి ♦ న్నెర తంతులకును
నిరవుగాఁ గూర్చి వా ♦ యించెడివారు
తల లుత్తరించి త ♦ త్పాద పంకజముఁ
జలియింప కర్థిపూ ♦ జలు సల్పువారు
నైన సాధకుల నం ♦ తంతఁ గన్గొనుచుఁ
దాను వసించి మో ♦ దమున నారాత్రి
యా పురంబున నుండి ♦ యమ్మఱు నాఁడు
రేపాడి గదలి థా ♦ త్రీస్థలిం బొదవ
నెసఁగు ద్వారాపురి ♦ కేగినాఁడందు
వసియించి మఱునాఁడు ♦ వనజ బాంధవుఁడు
పొడుపు గుబ్బలిమీఁదఁ ♦ బొడచూపువేళఁ
దడయక శిష్యులుఁ ♦ దానునుం గదలి
చనిపురంబులు నూళ్లు ♦ జగతీ ధరములు
వనములు నదులు దే ♦ వాలయంబులును
మనమారఁజూచుచు ♦ మరి యనుష్ఠాన
ధనుల నానావిధ ♦ దర్శన స్థలులఁ
బరమయోగులను ద ♦ ప్పక తాపసులను
పరధర్మ [1]రతులను ♦ బహుకళావిదుల
యతివరులను సోమ ♦ యాజులఁ బాశు
పతులను బతిభక్తిఁ ♦ బరగు సాధ్వులను
వితత మంత్రాగమ ♦ వేదుల నీతి
చతురుల శంభుపూ ♦ జాపరాయణుల
నరుదారఁ గనుఁగొన్చు ♦ నమ్మానవనాథుఁ
డురువీచిసంఘట్ట ♦ నోద్ధరాజీవ
రాజపరాగాను ♦ రంజిత పక్ష
రాజమరాళ చ ♦ క్రక్రౌంచమిథున
కలకలాలాప సం ♦ గతి విలసిల్లు
సరయువు పొంతను ♦ జాలఁ బరిఘల
నట్టిళ్ల నలవరు ♦ లగుక వాటముల
గట్టివౌ కోటల ♦ ఘన గోపురముల
మలయు పతాకల ♦ మణితోరణముల

1. ధర్మపరుల శాస్త్రియుతుల.

ధళధళ మించు సౌ ♦ ధముల శృంగార
వనములఁ జెలువుల ♦ వనజ దీర్ఘికల
మనసిజ మోహన ♦ మంత్ర దేవతల
మురువునఁ జెన్నారు ♦ ముదితలం గలిగి
పరుల కసాధ్యమై ♦ పరఁగు నయోధ్యఁ
జూచి యన్నగరంబుఁ ♦ జొచ్చి శిష్యులకు
నేచిన వేడ్క మ ♦ త్స్యేంద్రుఁ డిట్లనియె
నెలమి నీ పురము ను ♦ న్నేలెడి రాజు
జలరుహ మిత్రవం ♦ శప్రదీపకుఁడు
దశరథరాముఁడు ♦ దనపిన్ననాఁడు
దిశల సత్కీర్తి చం ♦ ద్రిక లుల్లసిల్ల
తాటకి నొకకోల ♦ ధరఁగూల నేసె
చాటువగాఁగ వి ♦ శ్వామిత్రు మఖము
గాచి సుబాహుని ♦ ఖండించి ఫాల
లోచనువిలు ద్రుంచి ♦ లోలత సీతఁ
బరిణయంబై పటు ♦ బాణ విక్రమునిఁ
బరశురాముని భంగ ♦ పఱచి కబంధు
నదటార్చి ఖరదూష ♦ ణాది రాక్షసుల
కదనరంగంబునఁ ♦ గాలునిఁ గూర్చి
బలియుని సుగ్రీవు ♦ బంటుగా నేలి
బలభేది తనయుని ♦ బాణ మొక్కటను
దునుమాడి యవలీలఁ ♦ దోయజగంధి
జనకజఁ జెఱఁగొన్న ♦ చనటి రాక్షసుని
శిరములు చెండాడి ♦ సీతఁదోడ్కొనుచుఁ
దిరిగి యయోధ్య కే ♦ తెంచి యారాజ్య
మరుదుగా నొనరించు ♦ నంత కాలమున

... ... ... ... ... ... ... ...

నపమృత్యుభయము న ♦ న్యాయ వర్తనము
కపటంబు మరి శత్రు ♦ ఘాతము లేక
తల్లియుఁ దండ్రియుఁ ♦ [1]దానయై యేలె
నెల్లభూప్రజలఁ బెం ♦ పెసగిన కరుణ
నని మహాపాతక ♦ హరమైన రాము

1. దానయైయపుడు.

వినుతచరిత్రంబు ♦ విని శిష్యు లలరఁ
జెప్పి మత్స్యేంద్రుండు ♦ చిరలీలఁ బరఁగు
నప్పట్టణంబున ♦ నారాత్రి నిలిచి
యటఁబాసి యుత్తరం ♦ బరిగిన త్రోవఁ
బటుబుద్ధిఁ [1]జనిపాప ♦ బహుళతాపటల
దాత్రంబు నఖిల [2]భూ ♦ ధవ ఘనస్తోత్ర
పాత్రంబు నర్జున ♦ పతి చండ కంక
పత్రనిర్దళితారి ♦ పత్రంబు జూడఁ
జిత్రంబునగు కురు ♦ క్షేత్రంబు గాంచి
[3]యనువున మత్స్యేంద్రుఁ ♦ డచ్చటి మహిమఁ
దన శిష్యులకుఁ బ్రేమో ♦ దమునఁ జెప్పుచును
నారాత్రి యందుండి ♦ యమ్మఱునాఁడు
భోరున పయనమై ♦ పోవుచు నెదుర
నలినాస్య కంబుకం ♦ ధరి యుత్పలాక్షి
నలినీలకుంతలి ♦ నావర్తనాభిఁ
గమనీయ చక్రవా ♦ కస్తనిం జారు
కుముద గంధిని బిస ♦ కోమలహస్త
నతులశైవాల రో ♦ మావళీ కలిత
నతిసమున్నత సైక ♦ తాంచితజఘనఁ
[4]గలహంసగతిమంద ♦ గతిజలజాస్య
లలిత[5]శీకర హార ♦ లతికా సమేత
నిలజాహ్నవీకన్య ♦ నింపారఁ గాంచి
యెలమి శిష్యులకు మ ♦ త్స్యేంద్రుఁ డిట్లనియెఁ
జలిగొండకూఁతురు ♦ సవతి యీ గంగ
మలహరు జడలలో ♦ మలయు నీగంగ
కపిలుని కోపాగ్నిఁ ♦ గనలిన సగర
నృపతనూజుల నెల్ల ♦ నిర్జరపురికి
ననుకంప చిగురొత్త ♦ ననిపిన గంగ
యొనర రానేరక ♦ యున్నవారైనఁ
దను గంగ గంగని ♦ తగఁ బేరుకొనిన
మును ఘోరమగు తపం ♦ బుల దానములను

1. జనుచుండ. 2. నఖిలలోక ధ్వజఘనస్తోత్ర. 3. యనమున్న. 4. గతహంసగమన సద్గతఖాన్యరహిత 5. శిఖర.

నుపవాసవిధుల దే ♦ వోపచారముల
జపముల సంధ్యాది ♦ సత్కర్మములను
క్రతువులఁ బుణ్యతీ ♦ ర్థ స్నానములను
వ్రతములఁ దక్షిణ ♦ వాన నేమిటను
బఱివ్రోని మేటి పా ♦ పంబుల నెల్లఁ
జెఱచిఁ గైవల్యంబు ♦ చేర్చు నీ గంగ
యనుచు మత్స్యేంద్రుండు ♦ నాదివియందు
జనలోక సేవ్యమై ♦ జంతుసంతాన
జీవనౌషధ పుణ్య ♦ జీవనంబులను
సేవక శ్రీకర ♦ శిఖరంబు లయిన
పరలోక సోపాన ♦ భంగభంగముల
గురుధర్మమార్గాను ♦ కూల కూలముల
నాతతఖ్యాతిఁ ద ♦ టావనీజాత
జాతిలతాజాత ♦ సతతాను విగత
శీతలచ్ఛాయాది ♦ చిత్ర సుజాత
[1]చూతభూజని సత్ప్ర ♦ సూన గంధాది
సమదపుష్పంధయ ♦ ఝంకృతి ధ్వనుల
నమరినముక్తి ప ♦ దాంచిత శ్రవణ
కర్ణికయగు మణి ♦ కర్ణికం జేరి
వర్ణించితత్పుణ్య ♦ వారిలోఁ గ్రుంకి
యీ పెంపు శిష్యుల ♦ కనురాగమాత్మ
నేపారమత్స్యేంద్రుఁ ♦ డిట్లని చెప్పె
వినుఁడు విప్రునిఁ దెగ ♦ వేసినవాఁడు
అనిశంబు లనృతంబు ♦ లాడెడువాఁడు
గురుదేవతాదూష ♦ కుఁడు కృతఘ్నుండు
పరసతీలోలుండు ♦ బాలఘాతకుఁడు
కామించి గురుపత్నిఁ ♦ గవసినవాఁడు
తామసంబునఁ గల్లు ♦ ద్రావినవాఁడు
మొఱఁగి సువర్ణంబు ♦ మ్రుచ్చిలి నతఁడు
తెఱవల గోవులఁ ♦ దెగటార్చు నతఁడు
విరసంబు తలకొని ♦ విషమిడు నతఁడు
కెరలి యింగలమును ♦ గీలించువాఁడు

---

1. చూతజాతని.

ఖలుఁడును నాదిగాఁ ♦ గల పాపరతులు
పొలవక వచ్చి యి ♦ చ్చోట న్మృతిఁబొంది
కన్నవినుకలి కం ♦ కణమును దమ్మి
గన్నపాపనిపుత్త్రి ♦ కంచంబు నలఁతి
వెన్నెలపువ్వును ♦ వెడవింటి జోదుఁ
దన్నట్టి కన్నును ♦ ద్రవిధను బాలు
నేలును మెడకప్పు ♦ నెమ్మిలపూస
పేరుగావించిన ♦ బెబ్బులి తోలు
మూఁపు ముక్కల పోలు ♦ మును వ్రేలు జడలు
గూడఁదీర్చిన కోర ♦ కొప్పుఁ దామరలఁ
గలువల నగఁపించు ♦ కన్నులు నాల
వలపులఁదగిలించు ♦ వాహనోత్తమునుఁ
గలిగి నెమ్మది వెండి ♦ గట్టు నెత్తమున
నలవడ విహరింతు ♦ రని నాథముఖ్యుఁ
డటువాసి శ్రీకాశి ♦ హతఘోరదురిత
పటుగతికాశి నొ ♦ ప్పగఁ బ్రవేశించి
యనవరతంబును ♦ నఖిలాగమముల
విని ముక్తిగలదను ♦ విశ్వాసమునను
దూరభూములనుండి ♦ తుటుములుగట్టి
వారక చనుదెంచు ♦ వారును మరియు
మహనీయమగు ముక్తి ♦ మంటపంబులను
బహుపుణ్యకథలు చె ♦ ప్పఁగ విన్నవారి
వరుసఁ జాంద్రాయణ ♦ వ్రతములు నెలలు
జరుపుచుమృతికి వా ♦ చఱచెడివారు
వరకురంగమ ఘన ♦ వ్యాఘ్ర మృగేంద్ర
శరభచర్మములపై ♦ శంఖమయూర
గోముఖాఘోర కు ♦ క్కుట మత్స్యసింహ
నామవిచిత్రాస ♦ నస్థులై బడలు
నడుముల నొడ్డియా ♦ ణములు బిగించి
పొడవుగాఁ దొడవులఁ ♦ బొంగి నిక్కించి
ముక్కులతుదలఁ జూ ♦ పులనుంచి పెదవు
లొక్కింత గదలంగ ♦ నుజ్వల స్ఫటిక
జపమాలికలు వ్రేళ్ల ♦ జరుపుచు మంత్ర

జపములు నిష్ఠమై ♦ జరిపెడువారు
నలవడ భూతి స ♦ ర్వాంగములందు
నలఁదిచెన్నారు రు ♦ ద్రాక్ష మాలికలు
ధరియించి చంద్రార్ధ ♦ ధరు నుమారమణుఁ
బరమేశు శతమఖ ♦ ప్రముఖ గీర్వాణ
మకుట కీలిత శోణ ♦ మాణిక్య దీప
నికర నీరాజిత ♦ నిజపదాంభోజు
భావజసంహారు ♦ భవరోగవైద్యు
శ్రీ విశ్వనాథు నా ♦ శ్రితపారిజాతు
నురగభూషణు షోడ ♦ శోపచారముల
వరుసతోఁ బూజించు ♦ వారిని బిల్వ
దళముల సర్షప ♦ తండుల వివిధ
ఫలపల్లవాంకుర ♦ ప్రసరమై మెఱయు
ఫలఘృతముల దధి ♦ పాయసాన్నముల
వలనొప్ప వేల్చెడు ♦ వారిని ధర్మ
రతులను యతులను ♦ వ్రతులనుం బాశు
పతులను జూచుచుఁ ♦ బ్రమదంబుమీఱ
నావిశ్వనాథు మ ♦ హామంత్ర నుతులు
గావించి సర్వాంగ ♦ కంబులు మోవ
నవనిఁజాఁగిలి మ్రొక్కి ♦ యచ్చట నేడు
దివసంబు లుండి య ♦ ద్దివ్య యోగీంద్రు
లటఁగాశి విడిచి ప్ర ♦ యాగకు నేఁగి
చటుల సితాసిత ♦ స్ఫారకల్లోల
పటలసంఘట్టనో ♦ ద్భట రవ విజిత
పటునట త్కల్పాంత ♦ పన్నగాకల్ప
చండభుజాదండ ♦ సంరటత్కాలిన
డిండీరదుస్సహా ♦ ఢిమఢిమధ్వాన
మై నక్రచక్ర[1]పా ♦ ఠాధాననికర
మీనకర్కట భేక ♦ మేదురమకర
కులశింశుమార సం ♦ కులమై [2]యఘాద్రి
కులిశమై జగములు ♦ కొనియాడ నొసఁగు
నాకసరిద్యము ♦ నాసంగమమునఁ

1. వాతాయనమకర. 2. హిమాద్రి.

జోక సేయక క్రుంకి ♦ సమ్మదంబెసఁగ
నద్దినంబెల్లఁ దా ♦ రటవసియించి
ప్రొద్దున మఱునాఁడు ♦ పోయి యచ్చోట
భువనేశ్వరునిభక్తిఁ ♦ బొడగాంచినాఁటి
దివస మచ్చట సుఖ ♦ స్థితినుండి కదలి
వరలుభూరుహకోట ♦ వైశ్వానరంబు
[1]నెరయుపాశుపతంబు ♦ నీలకంఠంబు
జాగేశ్వర[2]ంబనఁ ♦ జను సరోవరము
నాఁగొమరారు పు ♦ ణ్య స్థానములను
దినములు మూఁడును ♦ దివసద్వయంబు
దినము దినార్ధంబు ♦ తెఱఁగొప్పనిలిచి
తారటు చని రట ♦ ధరణీధరంబు
చేరువలోనఁ బ్ర ♦ సిద్ధమైనట్టి
నరసురకిన్నర ♦ నాగగంధర్వ
వరసేవితంబై ను ♦ వర్ణకుంభముల
మెఱయు గోపురములు ♦ మేటికోటలును
[3]తురగలించెడిరత్న ♦ తోరణంబులును
అందంద మారుత ♦ హాతినిఁ దోలంకు
నందులపడిగెలు ♦ నభమంద చెలఁగు
పణవభేరీశంఖ ♦ పటహామృదంగ
మణిఘంటికాడిండి ♦ మధ్వానములును
బైపైని దిక్కులఁ ♦ బర్వుదశాంగ
ధూపవాసనలుఁ బొం ♦ దుగఁగపురంపు
బలుకులు నిండారఁ ♦ బసిఁడి పళ్లెరము
నిలిపి ముట్టించిన ♦ నిండువెన్నెలల
తెలుపులు వెదజల్లు ♦ దీపమాలికలు
కలుగు కేదారలిం ♦ గముదిక్కు కేఁగి
యాభువనాధీశు ♦ నంబికారమణు
నాభక్తవత్సలు ♦ నర్థి దర్శించి
పదివేలభంగులఁ ♦ బ్రణుతించి మ్రొక్కి
మదిభక్తిసేకొన్న ♦ మత్స్యనాథుండు
సంశయింపకవచ్చి ♦ జలములు గ్రోలి

1. నేపాళ. 2. రము జెప్పజన. 3. తరగభటరత్న.

వంశపావనులగు ♦ వారు ముక్తికిని
హంసమంపల మెదు ♦ రై చనంజేయు
హంసగుండముచూచి ♦ యాజలం బాని
యచ్చోట ననురక్తి ♦ నాదినంబుండి
చెచ్చెర మఱునాఁడు ♦ సితధామధామ
1తారాద్రితారక ♦ తార మరాళ
2సారసఘనసార ♦ సార సారంగ
ధర దరహాస చం ♦ దన3కుంద బృంద
హార హారిద్విప సుధాం ♦ హీర గోక్షీర
విశదప్రభావళి ♦ విన్ను న సకల
దిశలెసఁగఁగ గప్పి ♦ తెట్టుకొనంగ
వెలుఁగొందు నవరత్న ♦ విమల శృంగముల
మెలఁగాడు కస్తూరి ♦ మృగములగముల
చలివెలుగులు వెద ♦ చల్లు నెత్తములఁ
జెలఁగాడు నప్సర ♦ స్త్రీలమొత్తములఁ
దరుణప్రవాళ4ల ♦ తాంకూరములను
విరిసియేప్రొద్దును ♦ వెలయు కింజములఁ
గొమరారు నెత్తమ్మి ♦ కొలఁకులదరుల
రమణఁజరించు మ ♦ రాళబృందములఁ
గమనీయముగఁ జంద్ర ♦ కాంతపుఁజరులఁ
బ్రమదంబుమిండారఁ ♦ బాడుకిన్నరుల
ఘనరవంబుకు మాఱు ♦ గర్జించుహరుల
ననిశంబుఁ జరులఁ గోరాడెడి కరులఁ
దరముగా నీడలు ♦ తిరుగని తరుల
సరితపంబులు సల్పు ♦ సన్మ్ముని వరులఁ
జెలులను దాఁగూడి ♦ చెలఁగు నిర్జరుల
బలువిడి చరులపైఁ ♦ బారు వానరుల
దివ్యౌషధములను ♦ దివ్య వృక్షముల
దివ్య విహంగముల ♦ దివ్య ధేనువులఁ
బరుసవేదుల బలు ♦ పారు మందార
తరుణ కదంబ చిం ♦ తామణీ తతుల

---

1. తారాతిరాభిసోద్దారమందార. 2. పారసారస ఘనసారసాపూర, ధర. 3. దనకు రంగదబృంద 4. తాతోరాం కుజముల.

రమణీయమగు సిద్ధ ♦ రసకూపములను
సుమహిత [1]బహుపాద ♦ శోభితంబగుచుఁ
బొలుపొందు నీహార ♦ భూధరేంద్రంబు
నెలమి శిష్యులు దాను ♦ నెక్కి యొండొంట
నెసఁగ విచిత్రంబు ♦ లెల్లఁ గన్గొనుచు
మసలక చని మున్ను ♦ మదనాంతకునకుఁ
దెలుఁగొప్పఁ బార్వతీ ♦ దేవి తపంబు
నెరపిన తావును ♦ నీలకంధరుని
తాలిమిఁ జెరుపఁ బం ♦ తముఁబూని యేచుఁ
దూలగింపుచు వచ్చి ♦ తుంట విల్కాఁడు
ఆదిదేవుని నిట ♦ లాగ్నిచే శిఖల
బూదియగాఁ గాలి ♦ పోయిన తావుఁ
బర్వతకన్యకా ♦ పరిణయోత్సవము
గీర్వాణులెల్ల వీ ♦ క్షించుచు వేడ్క
వచ్చినతావు నీ ♦ శ్వరునిచే సురలు
పచ్చనివిల్కాని ♦ ప్రాణముల్ మగుడఁ
బడసిన తావును ♦ వరను సమ్మదము
గడలొత్త శిష్య వ ♦ ర్గముకుఁ జూపుచును
జనియందు లోచనో ♦ త్సవకరంబైన
ఘనగుహాభవనంబుఁ ♦ గని ప్రవేశించి
యాలోన దివ్య యో ♦ గామృతవార్ధి
నోలలాడుచును శి ♦ ష్యులుఁ దానునుండె
నని శతుర్దశ భువ ♦ నాధీశు పేర
వినుత వేదాగమ ♦ వేద్యుని పేర
భావనాతీతప్ర ♦ భావుని పేర
సేవకోత్పల షండ ♦ శీతాంశు పేర
భృంగీశతాండవ ♦ ప్రీతాత్ము పేర
గంగాతరంగ సం ♦ గతమౌళి పేర
ఘనముక్తికాంత భి ♦ తూ వృత్తిహృదయ
వనజ ప్రభాత ది ♦ వాకరు పేర

---

1. బహుపాద్య.

నభిమతార్థ ప్రదా ♦ యకు పేరనిత్య
శుభమూర్తి మల్లికా ♦ ర్జునదేవు పేర
నారవితారశ ♦ శాంకమై వెలయు
గౌరనామాత్య పుం ♦ గవ కృతంబగుచు
సనువొందు నీనవ ♦ నాథ చరిత్ర
మనుకావ్యమునఁ జతు ♦ ర్థాశ్వాసమయ్యె.

# నవనాథచరిత్ర

## పంచమాశ్వాసము.

---

శ్రీ మనోహరమైన ♦ శీతాచలంబు
పై మీననాథుఁ డీ ♦ పగిది నానంద
ములను వర్తించుచు ♦ [1]మునుకొను కరుణ
దళుకొత్తఁ దనశిష్య ♦ తతిఁ జూచి పలికె
సమధికంబగు యోగ ♦ సామ్రాజ్యసుఖము
సమరంగఁ గైకొంచు ♦ నవనీధరంబు
నంద నే నిల్చెద ♦ నఖిలలోకముల

**మీననాథుఁడు శిష్యులను మతవ్యాప్తిఁ జేయఁబంపుట.**

నందమై యందువి ♦ ఖ్యాతి నెసంగు
పుణ్యతీర్థములను ♦ బుణ్యాచలముల
... ... ... ... ... ... ... ... ...
నాతత ధర్మప ♦ రాయణులైన
భూతలాధీశుల ♦ పురముల నూళ్ల
నోరులు మిమ్మెఱుఁగక ♦ యుండ నొక్కొక్క
వెరవునఁ బ్రచ్ఛన్న ♦ వేషంబుఁబూని
సంచరింపుఁడు మీరు ♦ శమమును దమము
నంచితజ్ఞానంబు ♦ నలవును మెఱయ
వ్రతుల విప్రులఁ బుణ్య ♦ వ్రతులను బాశు
పతుల గోవుల భూమి ♦ పతులను యతుల
వృద్ధుల బాలుర ♦ విగతకల్మషుల
సిద్ధుల విద్యాప్ర ♦ సిద్ధుల హితుల
మన్నింపుఁ డకుటిల ♦ మతుల సన్మతుల
సన్నుత గురుభక్తి ♦ సహితుల హితులఁ
బరికించి వారల ♦ భావంబు దెలిసి
కరమర్థి శిష్యులఁ ♦ గాఁ బ్రమోదించి
ఘనసిద్ధదేహులఁ ♦ గావింపుఁ డెపుడు

---

1. నొకనాడు కరుణ.

నొనరఁ గల్పింపుఁడు ♦ యోగశాస్త్రములు
పరమతత్త్వార్థ దీ ♦ ప్తంబులు గాఁగఁ
జరితంబు చెప్పఁ డి ♦ చ్చటికి రావలగు
పాపంబు కఱవును ♦ భయమును లేక
యేపారు నటువంటి ♦ యెడల వసింపుఁ
డతులితంబైన యో ♦ గాభ్యాసశక్తి
నితరదుర్లభమైన ♦ యీదేహశక్తి
సమకూరె మనకు వి ♦ చారించి చూడఁ
దమశరీరములు ని ♦ త్యము లని నమ్మ
రాదు నిజేచ్ఛాప ♦ రాయణుఁడైన
యాదినాథుఁడు దక్క ♦ నన్యు లెవ్వరికిఁ
గావున సంగర ♦ క్షణము సేమరక
మావాక్యపద్ధతి ♦ మఱవకుం డెపుడు
నని యానతిచ్చి పెం ♦ పార గోరక్షుఁ
గనుఁగొని సివాది ♦ గాఁగ నార్వురును
జనుఁడు చౌరంగి మో ♦ సమున నాతనికి
ఘనసిద్ధసంతతి ♦ గలుగక యుండఁ
బలికినారము గానఁ ♦ బని లేదు తిరుగ
నెలమి నేముండిన ♦ యెడనె యుండెదని
నాథుఁడు శ్రీగురు ♦ నాథ నీపాద
సేవ చేసుక నేను ♦ స్థిరగతి నుందు

... ... ... ... ... ... ... ...

... ... ... ... ... ... ... ... ...

రభసంబు నను గో ♦ రక్షుండు గదలి
నభవు శంకరు విశ్వ ♦ నాథు భజించి
యారాత్రి యందుండి ♦ యా మఱునాఁడు
సారనిశ్శ్రేయసా ♦ స్పదము [1]నిఖిల
కామదంబగు మణి ♦ కర్ణికాసరసిఁ
దామజ్జనాది కృ ♦ త్యంబులు దీర్చి
తత్తీరభూమినెం ♦ తయుఁ బరిపాటిఁ
జిత్తంబు లలరించు ♦ సికతాతలమున
విపుల తేజంబులు ♦ వెలయఁ గూర్చుండి

1. మిశ్ర.

యపుడు గోరక్షుండీ ♦ ట్లనియె వారలకు
నింక మీరిట నుండి ♦ యేఁగుఁ డొక్కొక్క
వంకగాఁ జరియింప ♦ వలయు తావులకు
మఱవకుం డాత్మలో ♦ మన గురుస్వామి
యొఱపుగాఁ గఱపిన ♦ యుపదేశ సరణి
నేలీలఁ బనిలేని ♦ యెడలఁ జేయకుఁడు
కాలయాపన మని ♦ క్రమమున నిలిపి
యనుపమలాటగా ♦ ళాభీర భోట
జనపదంబులకుఁ దాఁ ♦ జనియెఁ బెంపొదవ
నరిగెఁ గళింగమం ♦ గాంగభూములకు
నరనుతుండగు మేఘు ♦ నాథుఁ డింపెసఁగ
మఱియు మహారాష్ట్ర ♦ మ[1]హా దేశములకు
భూరి తేజుఁడు సిద్ధ ♦ బుద్ధుఁడు పోయె
నెలమి విరూపాక్షుఁ ♦ డేఁగెఁ గర్ణాట
లలిత కన్నోజిమా ♦ ళవ దేశములకు
నూర్జిత యశుఁడు సోం ♦ పొదవఁ గాశ్మీర
ఘూర్జర టెంకణ మత్స్య ♦ కోంకణంబులకుఁ
గలితప్రభావుండు ♦ ఖణికుండు సరిగె
మళయాళ బర్బర ♦ మగధాంధ్ర పాండ్య
చోళభూములు చనఁ ♦ జొచ్చె విజ్ఞాన
శీలి నాగార్జున ♦ సిద్ధుఁ డింపార
నీరీతి నందఱు ♦ నెల్ల దిక్కులకు
ధీరులై చని మున్ను ♦ తిరిగిన తావు
లనక వెండియు చతు ♦ రబ్ధి [2]మధ్యమున
వినఁజూడ వసియింప ♦ విస్మయకరము
లగు తీర్థములను దే ♦ వాలయంబులను
దగుపురంబులఁ బర్వ ♦ తగహనంబులను
మెలఁగుచు గురుబుద్ధి ♦ మెఱసి సజ్జనులఁ
దెలిసి మానస్థితిఁ ♦ దెలుపుచు దీక్ష
లొసఁగి సిద్ధులఁ జేసి ♦ రుర్విఁ బెక్కండ్ర
నసమానమహిమ వా ♦ రది యెవ్వ రనినఁ
బండిత ప్రవర స ♦ ద్వ్యాది గోరక్షు

---

1. ఇట్టిప్రయోగములు శైవకవిత్వమునఁ బ్రసిద్ధములు. 2. వలయమున.

కుండు రతనఘోర ♦ కుండును లోక
నాథుండు నచ్యుత ♦ నాథుండు గగన
నాథుండు నవధూత ♦ నాథుండు చంద్ర
నాథుండు పశ్చిమ ♦ నాథుండు యోని
నాథుండు నరదేవ ♦ నాథుండు ప్రతిభ
నౌనరగోడాచూడ ♦ యును నాగగోడి
యును జినారయును మ ♦ యూర సిద్ధుఁడును
పాయనిశాంతి సం ♦ పన్నుండు కీర్తి
శ్రీయుఁను సోమవా ♦ సియు బచ్చళియును
బాలగోవిందుఁడు ♦ ప్రకట వివేక
శాలియు హారిమిండి ♦ సంజాయనంగ
భూవిశ్రుతులు మహా ♦ త్ములు చిరకాల
జీవులు గోరక్ష ♦ శిష్యులు సిద్ధ
పుంగవుండును మన ♦ ములను ద్రిప్పుటకు
సంగతిగాఁ జరి ♦ జలు చరియించె
సూర్య నాథుండును ♦ జోకాయ సుజను
కార్యానుకూలి తె ♦ క్కాపి సింధూరి
పాయయు మోహన ♦ పాయ గిన్నారి
పాయయుఁ బరహిత ♦ పరుఁడైన నిత్య
నాథుండు సత్కీర్తి ♦ నాథుఁడు సత్య
నాథుండు నాకూరి ♦ నాథుండు సిద్ధ
రావుళా యును మనో ♦ రథుఁడు విజ్ఞాన
శేవడి పరువడి ♦ సిద్ధనాముండు
సిద్ధబుద్ధుని ప్రియ ♦ శిష్యులు విమల
బుద్ధిమైఁ జర్య లో ♦ ప్పగఁ జెప్పెనతఁడు
మఱి యుపవాయయు ♦ మహితవిఖ్యాతిఁ
బరగిన యట్టై క ♦ పాల దండియును
ఘనరసాయన వేది ♦ కాలవంచకుఁడు
అనపాయకీర్తి క ♦ ల్యాణయోగియును
మిక్కిలి మతముల ♦ మెఱయు పాషాణ
భుక్కును నరభుక్కు ♦ భూతనాథుండు

... ... ... ... ... ... ... ... ...

భుక్కులు ననుపుణ్య ♦ పురుషులు శిష్య

లన మేఘనాథున ♦ కతఁడు జరిజలు
నొనరించె సరదుటి ♦ యును దూరభాతు
ననఘుండు సిద్ధనా ♦ గార్జునాహ్వయుఁడు

... ... ... ... ... ... ... ... ... ...

నాయతబుద్ధిఁ బెం ♦ పారెడి ధూమ
పాయియు భల్లాక ♦ పాయియుఁ దైల
పాయియు వ్యాళియు ♦ భానుమంతుండు
హేయదూరుఁడును ర ♦ సేంద్ర పాయియును
నుతమతి నాగార్జు ♦ నునిశిష్యు లతఁడు
హితకరుండైన ర ♦ సేంద్ర పాయియును
[1]నాగిరత్నపాయియు ♦ నుచ్చ యాఖ్యుఁడును
బాగడఁ జెన్నగు కత్తు ♦ పురి వసియించు
కాలపాయియు వజ్ర ♦ కాకనాథుండు
జాలాంధ్ర శిష్యుండు ♦ శైంద్ర పాలుండు
సుందర యోగీంద్ర ♦ సుమహితానంద
మందిరుండైన కా ♦ మండును బూర్ణ
గిరినాథుఁడును శుభా ♦ కృతి గొందియాంశి
గురుఁడు నాళివ్యాప ♦ కుఁడు భువనేంద్రుఁ
డును త్రైలోచనసిద్ధుఁ ♦ డునునను వార
లనవద్యుఁడగు విరూ ♦ పాక్షుని శిష్యు
లమృతజ్ఞసిద్ధియు ♦ నమృతంబు ననఁగ
నమరెడు గ్రంథంబు ♦ లతఁడు నిర్మించెఁ
గమలనాథుండును ♦ గతరోషుఁడైన
యమృతనాథుండు స ♦ దానందరాఘుఁ
డానుగన్నారా ఘుఁ ♦ డను ఖేచరియు ను
నానత పరవాది ♦ యచలనాథుఁడును
మనుభావనిధి పర ♦ మానందయోగి
యనఁగను సుజ్ఞానుఁ ♦ డౌ యోగి మహిని
జెలఁగు లోహిత సిద్ధ ♦ సింగనాథుండు

... ... ... ... ... ... ... ... ...

శ్రీ గుణహారి వి ♦ రించి నాథుఁడును
రాగవర్జితుఁడు సా ♦ రంభుండు ననఁగఁ

1. నాగిరత్నర సముచ్చయాఖ్యయులీల.

ల ఘనస్వనమార్త్రైలు ♦ ఖగేశుని శిష్యు
లలనాచేఁ బరిజల ♦ సధికుఁ డౌనర్చె
నీరీతి వినియు న ♦ నేకులు వారి

వారికి భువి శిష్యు ♦ లరులైరి భక్తి
నంతగోరక్షకుం ♦ డాత్మ ప్రభావ
మెంతయు విలసిల్ల ♦ హిమనగసేతు
పర్యంతమైన భూ ♦ భాగమంతయును
బర్యటనంబునఁ ♦ బరను పూతముగఁ
గలయంగ మెలఁగి ది ♦ గ్గన సటు మరలి
వలనొప్పఁ దనగురు ♦ స్వామి వీక్షింపఁ
జనుచు దేశాంతర ♦ సంచారులైన
జనములచే నీల ♦ శైలంబుమీఁద
నలఘువిచిత్రమై ది ♦ వ్యౌషధగుణులు
గల వని విని చూడఁ ♦ గా మదిఁగోరి
వీక్షమైఁ గావేరి ♦ వేదికాతటముఁ
గైకొని నిజశిష్య ♦ గణములు గొలువఁ
బురములు వనములుఁ ♦ బుణ్యతీర్థములుఁ
గనమర్థి నడచి శ్రీ ♦ ఘ్రంబున నరిగి
కనియుఁ జిత్తంబునఁ ♦ గౌతుకం బొదవ
ననతిదూరంబున ♦ నాయోగివరుఁడు
కటముల మకము లు ♦ త్కటములై దొరుఁగఁ
దటసంచయములు నా ♦ దట సంచరింపఁ
దమ కలపడిన దు ♦ ర్దమ కలభముల
గముల వీక్షించి సిం ♦ గములు గర్జింప
[1]నల బలాహక శంక ♦ నలబలం బెసఁగఁ
గలసి నటించు శ్రీ ♦ గల శిఖిప్రతతి
రుచిరలీలలు మనో ♦ రుచి రచియింప
[2]ఖచరంబు గనుగమి ♦ ఖచరగాములును

... ... ... ... ... ... ... ... ...

లలనలుఁ గేరి లీ ♦ లల నలరార

... ... ... ... ... ... .. ... ...

గురుపూగముల నవా ♦ గురుపూగములను

---

1. నలబలాయక 2. ఖచరంబుగలిమి నాఖచరకాలములు.

వరకదంబములశా ♦ వర కదంబముల
వారిజంబుల స్థల ♦ వారిజంబులను
వీరభూజముల సా ♦ వీరభూజములఁ
దనరుచు నెందును ♦ దనరుచు నెగసి
ఘనకూటముల రాయ ♦ ఘన కూటములను
విరళత్వగతి విర ♦ ళిరఁ బోవఁజేసి
ధరనొప్పు నమ్మహా ♦ ధరణీధరంబుఁ
గని యానగంబు డ ♦ గ్గఱఁ బ్రవేశించి
మునిజనస్థితి నాద ♦ ముల నుల్లసిల్ల
మొగడలు విరియు త ♦ మ్ముల నగ్గలించు
భుగభుగ[1]మను పల ♦ పులు సూఱలాడి
కొనకొని చనఁజొచ్చి ♦ గురువులు సారి
తనువులు విదలించి ♦ దళములయదుటఁ
దళుకొత్తు పూఁదేనెఁ ♦ ద్రావి మదించి
మలసి జుమ్మని మ్రోయు ♦ మధుకరంబులును
గొమరారు గంధపుఁ ♦ గొండ నెత్తమ్ములఁ
బ్రమదలీలల మించి ♦ పాడుకన్నెలల
నలరించి మెల్లన ♦ నరుదెంచుగాలిఁ
దలలెత్తు నునుఁజిరుఁ ♦ దరఁగ యుయ్యాలలఁ
బిరిగొన్న ప్రేమలఁ ♦ బ్రియులతోఁగలసి
సరిదూఁగియాడెడు ♦ చక్రవాకములు
మిసమిసమను జిగి ♦ మించు వెన్నెలలు
పొసఁగ నెసఁగు బిసం ♦ [2]బులలో సగంబు
మెసఁగి మేనులఁ బెంచి ♦ మేలంబుగొనుచు
రసికులై మెలఁగు మ ♦ రాళదంపతులు
సొలవక జపరలో ♦ చులు నలుగడలఁ
దళుకుతళుక్కునఁ ♦ గలుచుగాఁ బొలయు
నెడనెడ వడిఁబుటం ♦ బెగయుచుం బెల్లు
బెడయుచు నొండొంటిఁ ♦ బెనఁగుచుం బెరసి
తండతండంబులై ♦ [3]తమకంబు గొనుచు
నిండారుజలచర ♦ నికరంబుగలిగి
యనిమిషోత్సవకారి ♦ యగు తనవారి

1. నిగుడుపలు. 2. బులులోసగు. 3. తమరసంబగుచు.

మనమారఁ జేరి స ♦ మ్మతిఁ గ్రుంకువారి
[1]కలుషంబులనుబాపి ♦ గరిమఁ జెన్నారి
పొలుపొందుజంభారి ♦ పురి మనోహారి
సులభసంగతిఁ జేరి ♦ సుఖములఁగోరి
చెలఁగుచుండెడివారిఁ ♦ జేర్చు కావేరి
రయమున దాఁటి తీ ♦ రంబున నుచిత
నియమంబు లన్నియు ♦ నిష్ఠతో జరిపి
నిండువెన్నెలమీఁద ♦ నిగిడిన వెండి
కొండ యొప్పారు లా ♦ గున భూతిపూఁత
నరుదైన గౌరదే ♦ హము ప్రకాశింపఁ
బరగు నాచంద్రిక ♦ పై నెఱసంజ
గిరికొన్నగతిఁ దోడి ♦ గిచ పట్టుగంత
[2]నెరయఁగ నగశృంగ ♦ నిలయమై వెలయు
వాసవు[3]ధనువు కై ♦ వడి మస్తకమున
భాసురంబై పట్టు ♦ పట్టియు మెఱయ
ననువొందఁ [4]దరి గొండ ♦ నడిచుట్టుకొనిన
ఘనభోగి భోగంబు ♦ కరణి నెన్నడుమఁ
బదలమై యొడ్డాణ ♦ బంధంబుదనర
వదనచంద్రునిఁ గొల్వ ♦ వచ్చినరీతి
నక్షత్రచక్రంబు ♦ నాఁగర్ణకోటి
నక్షమాలిక యుజ్జ్వ ♦ లాకృతి మెఱయు
యోగదండము గేల ♦ నొప్ప మేదినికి
నాగతుండైన పు ♦ ష్పాయుధారాతి
చెలువున శోభిల్లి ♦ శిష్యబృందంబు
బలసిరా నాసీల ♦ పర్వతం బెక్కి
క్రందుగా నామీఁదఁ ♦ గలుగు తీర్థముల
కందువ లన్నియుఁ ♦ గనుఁగొని యెలమి
నారాత్రి యందుండి ♦ యమ్మఱునాఁడు
చారుమార్గమున నా ♦ శైలంబు డిగ్గి
చరియింపనున్న దే ♦ శంబులు మీరు
చరియింపుఁ డని శిష్య ♦ చయములఁ బంపి
శ్రీ మల్లికార్జున ♦ శ్రీమహాదేవు

---

1. కలుషపంబులుంజేరి. 2. నెరయ నంగశృంగ. 3. వాసవందనపుకైవడి 4. చలిగొండ.

సోమార్ధశేఖరుఁ ♦ జూచు [1]కౌతుకము
మనమున నిండార ♦ మహిమ మీఱఁగను
నెనయు శ్రీనగమున ♦ కేతెంచి యచట
వినఁజూడ నరుదార ♦ [2]వింతఁ దాఁజూచెఁ
దనరు మంజరుల నె ♦ త్తావులఁ జల్లు
భూరుహంబుల ముని ♦ పుత్రులు ప్రమద
మార భిక్షాందేహి ♦ యనుచు డగ్గఱినఁ
బరిపక్వ ఫలములు ♦ పత్రముల్ నిండఁ
గురియు పాదపముల ♦ గుంపుగాఁ బొదలి
తిరముగా నీడలు ♦ తిరుగని తరుల
సురతకేళీలోల ♦ సురసిద్ధ మిథున
పరిలుళితానల్ప ♦ పల్లవతల్ప
పరిమళ సురభిత ♦ బహులతాభవన
సముదయంబుల శివా ♦ ర్చన లాచరించు
సమయంబు లెఱిఁగి ని ♦ శ్చలభక్తిఁ జేరి
పొగడొందు ఫలదళ ♦ పుష్పమూలంబు
లొగి వృద్ధమునులకు ♦ నొసఁగు క్రోఁతులను
మరిగి పంచల బ్రహ్మ ♦ మంత్రజపంబుఁ
బరువడిఁ బలికెడు ♦ బాలకీరములఁ
బంచాక్షరీమంత్ర ♦ పఠనమ్మెఁ బొందు
పంచమశ్రుతిసేయు ♦ పరభృతంబులను
గ్రందుగాఁ బథపరి ♦ శ్రాంత మానసుల
నిందిందు రండు మీ ♦ రిట మహీజముల
నీడల నొక్కింత ♦ నిలువుఁ డీపండ్లు
వేడుకఁ గొండను ♦ విహగసంతతులఁ
బరమేశ్వర ధ్యాన ♦ పరిణతానంద
పరిపూర్ణచిత్తులై ♦ బాహ్యంబు మఱచి
యున్న యోగీంద్రుల ♦ [3]నొడళులఁ గదిసి
నున్ననిమేనుల ♦ నూల్కొను తీఁట
నపహరింపగ రాయు ♦ హరిణపోతములఁ
దపసులుచూప రం ♦ ధ్రద్వారములను
ముదమునఁ దలలెత్తి ♦ ముని కుమారకులు

1. కరుణయు. 2. విహ్య. 3. నొడవక.

చదువు మనోహర ♦ సామ గానములఁ
గన్నుల విని సొక్కి ♦ గడలుకొనంగఁ
బన్నుగా నటియించు ♦ పన్నగంబులను
నెమ్మిఁ బ్రాణాయామ ♦ నిరతుల మేనఁ
గ్రమ్మెడి ఘర్మాంబు ♦ కణములఁ గర్ణ
తాళవృంతంబుల ♦ తనుగాలిచేతఁ
దూలించు గంధసిం ♦ ధురసమూహముల
[1]నాతపశ్రాంతులై ♦ యరుదెంచు యతుల
కాతతనిజగరు ♦ దాతపత్రములఁ
జాటుసేయుచు నాక ♦ సంబున వచ్చు
మేటినమళ్లను ♦ మృదువాక్యసరణి
శివపరాయణములు ♦ సేయు సద్భక్త
నివహంబులకు నిజ ♦ స్నిగ్ధకాయంబు
లొరగుగద్దియలుగా ♦ నొగి నిశ్చలతల
వరలుబెబ్బులుల దు ♦ ర్వారహేమంత
వేళల నుష్ణమై ♦ వేసవినాఁడు
చాల శీతములైన ♦ సలిలాశయముల
శ్రీశైలనాయకు ♦ సేవానురక్తు
లౌ శివలోకమై ♦ లారసోపాన
భంగంబులై నిజ ♦ ప్రభలెల్లఁ గడలఁ
దొంగలించెడు సము ♦ త్తుంగ శృంగములఁ
గామధేనువులను ♦ గమనీయ కల్ప
భూమీరుహంబులఁ ♦ బుణ్య వాహినుల
దేవఖాతంబుల ♦ దివ్యౌషధముల
దేవాలయంబుల ♦ దివ్య లింగముల
జలతృణగ్రాసకా ♦ ష్ఠ ప్రతానముల
బలసినజ్యోతులఁ ♦ బరుసవేదులను
విమల చింతామణి ♦ వేదికాస్థలుల
రమణీయమగు సిద్ధ ♦ రసకూపములను
విలసిల్లి నిజశృంగ ♦ వీక్షణమాత్ర
నలఘుపాపంబుల ♦ నన్నిటిఁగడచి
క్రమ్మఱ మాతృగ ♦ ర్భములకు రాక

1. నాతపాసీనులై.

నెమ్మదినుండెడు ♦ నెలవుల నిలుపు
నతి మహిమోన్నతి ♦ నమరు శ్రీనగముఁ
గుతుకంబు మదిఁ గీలు ♦ కొన నెక్కి యందుఁ
దపనప్రభాధగ ♦ [1]ద్ధగితవినూత్న
తపనీయకుంభ ప్ర ♦ తాన సంగతము
ధవళగోపుర చతు ♦ ర్ద్వారబంధురము
ప్రవిమలముక్తాత ♦ పత్రరాజితము
నరుణవితానర ♦ మ్యమును సమీర
తరళితవృషభ కే ♦ తనభాసురమును
మణిరంగవల్లికా ♦ మంట పోజ్జ్వలముఁ
బ్రణుతనానాధూప ♦ పటలవాసితముఁ
గాంతాసమర్పిత ♦ కర్పూరశకల
కాంతి నీరాజన ♦ కాంతిశోభితముఁ
బటహాభేరీశంఖ ♦ పణవమృదంగ
పటుఘంటికాముఖ్య ♦ బహువాద్యరవము
నైన [2]శ్రీమహామల్లి ♦ కార్జున నగర
భూనుతప్రాసాద ♦ మునకు సద్భక్తి
దీపింప నరిగి త ♦ ద్దివ్యలింగముల
నేపార దర్శించి ♦ యిలఁ జాఁగి మ్రొక్కి
పదివేలభంగులఁ ♦ బ్రణుతించి యచటు
కదలి ప్రసిద్ధలిం ♦ గ స్థానములకుఁ
జనుచుఁ దన్మహిమ లా ♦ శ్చర్యంబుఁ బెనుప
గనుఁగొంచుఁ బ్రియమొందఁ ♦ గా వచ్చివచ్చి
పాపవినాశన ♦ ప్రఖ్యాతిఁ దనరు
నాపుణ్యతీర్థంబు ♦ లాడుచు నందు
గుహానివాసంబున ♦ గోరక్షకుండు
మహిత యోగానంద ♦ మగ్నుఁడై యుండె

అల్లమప్రభునిరాక.

నావేళఁ బ్రభురాయుఁ ♦ డను మహాత్ముండు
ఈ వసుంధర నెవ్వ ♦ రెవ్వార లెట్టి
యాచార మొనరింతు ♦ రట్టివారలకు
నాచరిత్రకుఁ దగు ♦ నటువంటి సుప్రౌ

1. గంధగితవినూత. 2. కార్జునమహానగరు.

సన్నుతఁ గృపఁ జేసి ♦ చరియింతు ననుచు
సన్నుతస్థావర ♦ జంగమంబులకు
నురుబుద్ధి నుపకార ♦ మొనరించుకొఱకుఁ
గర మొప్ప కల్యాణ ♦ కటకంబు వెడలి
వచ్చె నా గురుగుహే ♦ శ్వర లింగలీల
నచ్చెరువందంగ ♦ నాత్రోవఁ గలుగు
ధరణీధరేంద్రముల్ ♦ తద్వృక్షణములఁ
బరుసంపు గిరులన ♦ భాసిల్లుచుండెఁ
గలతరుల్ దివిజ వృ ♦ క్షములన వెలసెఁ
లలితవల్లులు గల్ప ♦ లత లన వెలసెఁ
గొమరుమించిన కొలం ♦ కుల సలిలంబు
లమృతోపమానంబు ♦ లై విలసిల్లె
నిట్టి చందంబున ♦ నెలమిఁబా నడచి
మెట్టిన మార్గంపు ♦ మేదినియెల్లఁ
జిరపావనంబుగాఁ ♦ జేయుచుఁ జారు
చరితులై యుత్తరా ♦ శాశ్రితులైన
పరమపుణ్యులఁ జూతు ♦ భక్తిమై వార
లిరవొంద వేఁడిన ♦ నేమైన నిత్తు
నని సంతసిల్లుచు ♦ నల్లమ ప్రభువు
ఘనకృపాంభోరాశి ♦ గతిఁ జనుదేర
నామహాత్ముని చర ♦ ణాంబుజ స్పర్శ
సామర్థ్య సంపద ♦ జనఁగ [1]నెట్టెదురఁ
గ్రాలు నదీనద ♦ ప్రతతి పుణ్యాంబు
లై లోక [2]పూజక ♦ ర్హంబులై వెలసెఁ
జెలఁగుచు లీలని ♦ ల్చినతావులెల్లఁ
జెలువొంద నిర్మల ♦ క్షేత్రంబు లయ్యె
నటఁ జని ముందట ♦ నల్లమ ప్రభువు
దటముల దివ్యౌష ♦ ధంబులు గనులు
నిధినిధానంబులు ♦ నిర్మలంబైన
... ... ... ... ... ... ... ...
[3]సురల పాదపములు ♦ జూడఁ జిత్రంబు

---

1. నెన్నెదుర. 2. పూజారుహాంబులై, అర్హాశబ్దమునకు అరుహామని శివకవుల గ్రంథముల గననగును. 3. సురలు పాదుకలును.

లగుబిలప్రతతులు ♦ నంజనంబులును
దగు సిద్ధరసములుఁ ♦ దలఁపు రత్నములు
నలజాతివైరంబు ♦ లన్నియు విడిచి
కలిసి చరించెడి ♦ ఖగమృగంబులును
జన నిక్కఁచూచిన ♦ సత్యలోకమున
కనువ్రేంద నెగయించు ♦ నచలశృంగములుఁ
బరునవేదులనఁగఁ ♦ బ్రఖ్యాతమైన
వరవస్తువుల నందు ♦ వరుసన నెదుట
వెదకుచు లెక్కింప ♦ వెగ్గలంబైన
విదిత సాధకులకు ♦ విస్మయం బొదవ
నడపాడుతీఁగెలు ♦ నవ్వెడు తరులు
నుడివెడి శిలలును ♦ నూతన రుచుల
దీపించు పొదలును ♦ దివ్య తేజముల
నేపారవెలుఁగు మ ♦ హీరుహంబులును
ద్రావినమాత్ర నం ♦ తఃకరణములఁ
బావనంబుగఁ జేయఁ ♦ బరగు మడుఁగులుఁ
దఱిఁయఁజొచ్చిన రసా ♦ తలముల గొందు
లెఱిఁగించు బిరుదున ♦ నెసఁగు బిలములుఁ
దడయక సాధక ♦ తతి దమ్ముఁ జుట్టి
యడిగిన వస్తువు ♦ లవి యెవ్వియయినఁ
ద్రవ్వితండములుగాఁ ♦ దడయక యిచ్చు
నవ్వసుధాధరో ♦ దారకూటములుఁ
గలిగి త్రిలోక వి ♦ ఖ్యాతమై మోక్ష
ఫలదమై మెఱయు శ్రీ ♦ పర్వతాగ్రంబుఁ
గనుఁగొని యామీఁదఁ ♦ గామితార్థములు
తనుఁజెందు ననుచు ను ♦ ద్దాము విముక్తి
గొనసాగ నున్నయా ♦ గోరక్షనాథుఁ
డనియెడి యట్టి స ♦ మర్థసాధకుని
[1]నెలవునుగనిపట్టి ♦ నిర్మలమూర్తి
నలర వినోదార్థ ♦ మై యీశ్వరుండు
[2]రోగార్తులకుఁ గుష్ఠు ♦ రోగంబుమాన్ప
నేఁగుదెంచినలీల ♦ నెసఁగు జీవంబు

---

1. నెలవుఁగొనియట్టి యానిర్మల. 2. రోగార్థులను... దాల్చి.

విరిసిన బొండికి ♦ వెలయుసంజీవ
కరణి యేతెంచిన ♦ కరణి మాకునకు
వరవాగ్విలాసంబు ♦ వచ్చినయట్లు
కరుణ దీపింపఁ జ ♦ క్కన చనుదేర
నా మహాత్ముని చర ♦ ణాంబుజంబులకుఁ
దా మ్రొక్క నొల్లక ♦ తద్దయు బిగిసి
కడు బింకమును నహం ♦ కారంబు నాత్మ
[1]సడలఁగాఁ జరణ హ ♦ స్తంబులు మొగిచి
గురుతరాసనమునఁ ♦ గూర్చుండ నునిచి
పరిపాటి నొయ్యన ♦ భావించి ప్రభున
కిరవొంద మరి యుతం ♦ డిలఁ జాఁగి మ్రొక్కి
పరమసమ్మదమునఁ ♦ బలికె నెందుండి
యిటకు విచ్చేసితి ♦ రేమి కారణము
పటుగతి ననుఁబంపు ♦ పని తెరంగేమి
యల మీర లేతెంచు ♦ టతులితభాగ్య
ఫలసిద్ధిమూలంబు ♦ పరికింప మాకు
నని సముచితభాష ♦ లాడు గోరక్షు
వినతోక్తు లాలించి ♦ విని ప్రభు వనియె
జడియ కిచ్చట మను ♦ జశ్రేణి మనసుఁ
గడఁ జేర్ప వలసియుఁ ♦ గాయంబు వలసి
యడియాస నుడుకుచు ♦ ననిశంబు దుఃఖ
పడువారి కళవళ ♦ పాటు మాన్పఁగను
గ్రచ్చఱ బలువైన ♦ కడనుండి కదలి
వచ్చినారము గదా ♦ వారక మేము
నావుడు గోరక్షు ♦ నాథుఁ డవ్విధము
భావింపఁ గొంత సే ♦ పరుగ లౌకికపుఁ
బలుకులు నుచితంబు ♦ పచరింప నితఁడు
పలికెడు పరమార్థ ♦ భావంబు దోఁప
నిదిగాక మున్నున ♦ న్నెఱుఁగ కుండినను
మొదలఁ జూచిన వాఁడు ♦ పోలెఁ బేర్కొనెడి
నియ్యన మునిచంద్రుఁ ♦ డిచ్చఁ జింతింప
నయ్యాదినాథుఁ డై ♦ క్యంబు గావలయు

1. సడరగా.

నని విచారించి యి ♦ ట్లను మహాపురుష

గోరక్షప్రభువుల సంవాదము.

నిను నిక్కముగ నిదా ♦ నించి యెందైన
నంతస్త మెఱుఁగ ని ♦ న్నరయ నాతరమె
వింత నీజాడ యె ♦ వ్విధమున నింక
నెఱిఁగెద మనఁబోల ♦ దేమి నీచొప్పు
నెఱయ నా యెఱుకకు ♦ నిగుడదు చనవు
నీవె యెఱుంగుదు ♦ నీయున్న నిజము
నావుడు గోరక్షు ♦ నకుఁ బ్రభు వనియె
మదిఁ దమ్మెఱుంగని ♦ మందబుద్ధులకు
నెదిరి యంతస్తంబు ♦ నెఱుఁగుట దలఁపఁ
జేఁకు దర్పణము వీ ♦ క్షించినయట్లు
నాఁకలరూపు మి ♦ న్నక నిదానించి
తేటగా నెవ్వరు ♦ తెలియలే రనిన
మాటనేర్పులకు నీ ♦ మది సాధ్య మగునె
యనిన గోరక్షుఁడా ♦ యల్లమ ప్రభువుఁ
గనుఁగొని మాయయా ♦ కరణిఁ దాఁ దానఁ
దగు దేహ మగు మరిఁ ♦ దనకు నాటిదిన
మగునట్టి యెఱుకచే ♦ మాయ ధర్మమునఁ
బరగు కాపాలిక ♦ పథమునఁ దన్ను
నెఱుఁగు నుపాయ మ ♦ దేమి చిత్రంబు
పనిలేని మాటలఁ ♦ బలిమి నే మధికు
లనిపించుకొనువార ♦ మా ప్రభురాయ
యనిన నల్లమప్రభు ♦ వనియె గోరక్ష
విను నెమ్ములును దోలు ♦ విణ్మూత్రములును
నెత్తురు ముఱికియు ♦ నిండారుకోఁత
తిత్తియై కుళ్లిన ♦ తెక్కలి డొక్క
తానని యెడు మూర్ఖు ♦ తన్నట్టు లెఱుఁగఁ
గా నెట్లు చెల్లునె ♦ కాసాల సంప్ర
దాయంబునను నుండఁ ♦ దగునె యీకోఱఁత
మాయత సంప్రదా ♦ య స్థితి నింక
నెఱుఁగఁగఁ జూఱఁబో ♦ యినది నావుడును
మఱియు గోరక్షుఁ డ ♦ మ్మహితాత్ము కనియెఁ

జేయనేరని జడ ♦ చిత్తుల కరయ
కాయంబు రోఁతౌట ♦ గలదేని నిజము
[1]చాయ నేర్చిన రీతి ♦ సరసమై తనర
నే యుపాయము లేక ♦ యీ శరీరంబు

నిత్యమై మాయ పో ♦ ణిమి నిచ్చపఱచు
మృత్యుదేవత కడి ♦ మిని వెక్కిరించుఁ
దనువు సిద్ధము ప్రసి ♦ ద్ధము సుమ్మ యనిన
విని ప్రభు వతనిఁదా ♦ వీక్షించి పలికె
నో వెఱ్ఱి మృత్యువై ♦ యున్న యామాయ
యావలఁ దగ బలు ♦ వై యుండఁజేసి
చావఁబొమ్మని ప్రయో ♦ జనముకు రాని
యీ పట్టి యాస నీ ♦ వేల పొందెదవు
తెలిసి కన్గొనిన నీ ♦ దేహంబె సుమ్ము
నిలయ మంతకు నాకు ♦ నివ్విధి నమ్మ
పలికినయట్టి యా ♦ ప్రళయంబు నిన్ను
నలఁపకవిడుచునే ♦ యనిన గోరక్షుఁ
డలమహేశ్వరునితో ♦ ననియె నిట్లనుచు

... ... ... ... ... ... ... ... ...

వేవేగఁ దెమ్మింక ♦ వెసఁ బట్టుఁబట్టు

... ... ... ... ... ... ... ... ...

యది తీవ్రఖడ్గమై ♦ నట్టి సత్వమున
వదలక నామేను ♦ వడివేసి చూడు
మఱకనా మైరోమ ♦ మొకటి ద్రెవ్వినను
నెఱిదప్పి విఱిగిన ♦ నేను సిద్ధుఁడనె
యిది చూచుకొను దృష్టి ♦ నింక నీపాద
మదియె ది క్కనుటయు ♦ నల్లమప్రభువు
చనునె ని న్నూరక ♦ చంపిపరీక్ష
గొనుట మే మెఱుఁగని ♦ క్రూరకర్మంబు
మఱి గుహేశ్వర లింగ ♦ మత మిది గాదు
నెఱయఁ దుత్తునుకలై ♦ నీమేను నేఁడు
చెడిపోవఁగా దేహ ♦ సిద్ధి ముందటను
బడయు వారెవ్వ ర ♦ ల్పజ్ఞుల కేము

1. చేయ అను దానికి రూపాంతరముగాఁ గవి వాడినట్లున్నది.

వెఱతుము గోరక్ష ♦ విను మన్న నతఁడు
తెఱఁగొప్పఁ[1]గాఁ బ్రభు ♦ దేవు కిట్లనియె
నతితీవ్రశస్త్రాభి ♦ హతిఁ జావవచ్చు
గతియయ్యెనేని స ♦ ద్గతి యంట దరయ
వండనోర్చునె మున్ను ♦ వాయింపనోర్వ
కుండెడుకడవ [2]యీ ♦ కొంకేల నీవు
నిరుపమశక్తిమై ♦ నిర్భరభావ
భరమున ననుమాన ♦ పడక నాతనువుఁ
[3]గొట్టి చూడు మటన్న ♦ గురుగుహేశ్వరుఁడు
పుట్టింపనోంప నే ♦ ర్పులు గలవాఁడు
కడఁగి చంపిన నేమి ♦ కష్టంబు దీనిఁ
గడవ నేటికి మాకుఁ ♦ గాదన వీని
కుతుకంబు చెల్లించి ♦ కొట్టెద నతఁడు
మృతుఁడైన నింతకు ♦ మిక్కిలి బలిమి
గలుగు గోరక్షుని ♦ క్కడ సృజియింతు
నలవుమై నని మది ♦ నాయత్తమొదవ
నడిదంబు దృఢముష్టి ♦ నమరించి కదిసి
వడిఝళిపించి స ♦ త్వంబునం బూని
పెడచేతి పెట్టుగా ♦ బిట్టు వ్రేయుటయు
ఖణిఖణంగున మ్రోఁత ♦ గడలుకొనంగఁ
దనవ్రేటు చేతికెం ♦ తయు బిరుసైన
ననయంబు వెఱగందె ♦ నల్లమప్రభువు
కొండలు గంపించెఁ ♦ గుంభిని వణఁకె
నొండొంట వెస డొల్లె ♦ నురుగండశిలలు
నొడలగోరక్షున ♦ కొకరోమమైనఁ
జెడఁదెగ దేటివి ♦ చిత్రమోకాని
యప్పుడల్లమప్రభు ♦ వనియె గోరక్ష
కప్పిన మోహంబు ♦ కతమైన మాయఁ
గడుఁజూడవైన నీ ♦ కాయసంసిద్ధి
వడసితి వీవుసి ♦ ప్పటి యనువునను
పృథువజ్రశారీర ♦ పిండంబు బలిసి
ప్రథితమాటకు నిది ♦ పనియయ్యె నేని

1. ప్రభుదేవరకు నిట్లనియె 2. యీ క్రొత్తవిధియాలనీవు. 3. గుంమ్మి.

లేదు సందేహంబు ♦ నిలిపెదో ప్రళయ
మీఁదేహసిద్ధి నా ♦ నేలకాలువనె
యని చేతికైదువ ♦ యవనిపై వైచి
యనినొ వెండియుఁ బ్రభు ♦ వాతని తోడఁ
గడఁగి వేసిన సిద్ధి ♦ గలవాని మేన
నడఁగిన ఖణిలను ♦ నలరెడు ప్రోఁత
యరసిచూచిన సిద్ధి ♦ యైనదిగాదు
తిరముగా నమ్మకీ ♦ తెఱఁగయ్యెనేని
కలుగుఁబో ప్రళయ మ ♦ కృటసిద్ధదేహ
కలవడ సిద్ధత్వ ♦ మల్పమే యనిన
గోరక్షుఁ డిట్లనెఁ ♦ గులిశపాతమున
దారుణతర ఖడ్గ ♦ ధారాభిహతిని
శీతోష్ణములఁ బావఁ ♦ జెడక వజ్రంబు
భాతిఁ [1] గాఠిన్యంబు ♦ బలసినయట్టి
కాయంబుగాదేని ♦ కడపటదీని
కే యుపాయము గుఱు ♦ తెద్ది సిద్ధింప
నట్టిమాటలఁ బని ♦ వలదు దృష్టంబు
నెట్టనఁజూపుమా ♦ నీనిజంబనఁగ
నాయల్లమప్రభు ♦ వనియె నట్లైన
నీయుగ్రకరవాల ♦ మెడపకపూని
నీచేతి లావెల్ల ♦ నెరయ నా తనువుఁ
బూఁచి వ్రేయుము ఖడ్గ ♦ మున నన్నుఁదాఁక
నచ్చెడుమాటలు ♦ వర్ణింపనేల
చెచ్చెర నిజము వీ ♦ క్షింపు గోరక్షు
యనవుఁడు దేహసి ♦ ద్ధైన [2] నీతనువు
ఘనశక్తియును సువి ♦ ఖ్యాత సిద్ధత్వ
మును గనుఁగొందమి ♦ ప్పుడు సాధనముకు
నినతేజ పెనుఁబందు ♦ విదియె కొమ్మనుచు
నడిదంబుఁ బూని స ♦ వ్యాపసవ్యముల
వడి వ్రేయుమూఁడుభా ♦ వంబు లణంగి
ప్రవిహలంబుగ బట్ట ♦ బయలైన తేజ
మవిరళంబుగఁ బర్వ ♦ నా ప్రభుమూర్తి

1. గాఠిన్యంబు. 2 యాతని.

నప్పుడు గోరక్షుఁ ♦ డా పెంపుఁజూచి
యిప్పుడు నా వ్రేట్ల ♦ సితని దేహంబు
చప్పుడుగాదు శ ♦ స్త్రంబును నొప్పఁ
దప్ప సంగములు సి ♦ ద్ధములుగా నెగసి
తూలవు వాడికై ♦ దూఁపదా బయలు
తేలెడు వాలుని ♦ దేమి చోద్యంబు
ఇతఁడు శ్రీగురునాథుఁ ♦ డిది నిత్యమనుచు
మతిఁ దలపోసి య ♦ మ్మహితాత్మకనియె
వీఁకమై నను నీవు ♦ వ్రేయ నా మేను
దాఁకి ఖంగని నినా ♦ దంబు పెల్లెగసె
మిట్టించి యెగసె న ♦ మ్మెయిని [1]ఖడ్గంబు
నెట్టన దెసఁబూన్చి ♦ నే నిన్ను వ్రేయ
బయలు వ్రేసిన లీలఁ ♦ బట్టింత లేక
నయమున మత్కృపా ♦ ణము జాఱిపోయె
నెఱిఁగింపవలయు మా ♦ కిట్టి నీగుణము
తెఱఁగు మహత్వంబు ♦ తెల్లంబుగాను
ననిన నల్లమప్రభు ♦ వాతనితోడ
ననియె గోరక్ష కా ♦ యంబు తా నెంత
బలిసిన నంతియె ♦ బలియు నామాయ
బలియంగ మాయయు ♦ బలియును మూఁడు
బలిసిన సిద్ధిచే ♦ పడదట్లుగానఁ
గలిసి యిన్నియు సిద్ధి ♦ గట్టిన యట్టి
మాయఁదలంగించి ♦ మన నేర్చువాఁడు
నేయెడ సిద్ధుల ♦ కెల్లను రాజు
నావుడు నయ్యాది ♦ నాథుఁడు దాన
యీ వేష మలవడ ♦ నిటు వినోదమునఁ
దను వెదకెడి వారి ♦ తలఁపుల సిద్ధి
యొనరింప నుర్విపై ♦ నుదయించినాఁడు
నేఁడు నా కోర్కులు ♦ నెరయ ఫలించెఁ
బోఁడిమి నని యుల్ల ♦ మున సమ్మదంబు
పొనర నాప్రభులింగ ♦ మునకు గోరక్షుఁ
డనె దుర్మదాంధుండ ♦ నై యింతదాఁక

1. వాఖడ్గ

నూరక బిగిసియు ♦ నుంటి నావలని
నేరమి లోఁగొని ♦ నిండారు కరుణ
నవలోకనము సేయు ♦ మనుచు నందంద
యవుఁ జాఁగిలి మ్రొక్కి ♦ హస్తముల్ మొగిచి
భయభక్తులొదవఁ ద ♦ త్పాదపద్మముల
పయిఁ దనఫాలంబుఁ ♦ బలుమాఱు గదియ
మ్రొక్కుచునుండె న ♦ ప్పుడు గుహేశ్వరుఁడు
గ్రక్కున నెరయఁ గ్రాఁ ♦ గిన యట్టి పదను
గని లోహ మడికిన ♦ కరణి గోరక్షు
ఘనభావపరిపాక ♦ గతియును మంచి
తనమును దెలిసి యీ ♦ తని కుపదేశ
మొసఁగెంతు నింకని ♦ యుల్లంబులోన
నెసఁగిన కృపఁబ్రియం ♦ బెసఁగంగ నతని
నొసలంటి మస్తన ♦ నూల్కొన నెత్తి
నా గుహేశ్వరు కరు ♦ ణావలోకనము
పైఁ గీలుకొన సంతఁ ♦ బాసె గోరక్షు
మదమత్సరములు సం ♦ భాషణం జేసి
మది మఱపెల్ల గ్ర ♦ మ్మఱ మ్రగ్గిపోయెఁ
గరమునఁ బట్టిన ♦ కాయంబునందుఁ
దిరమైన మాయయుఁ ♦ దిగ్గనఁ దొలఁగె
మరి నిర్మలంబైన ♦ మనసునుం దనువు
దొరికె నాతనికి సం ♦ తోషంబు నెరయఁ
దోరంపుఁ బులకలు ♦ తోరణశ్రేణు
లై రమ్యముగఁ దన ♦ యంతరంగమునఁ
గింకరత్వముఁ బూని ♦ గిరికొన్న భక్తి
నంకించి యా కరు ♦ ణామృత జలధి
నోమహామహిమ స ♦ ద్వోన్నతచరిత
యేమార్గమున నిల్తు ♦ నింక నే ననిన
నాలించి వినుమని ♦ యాతనితోడ
లీలనప్పుడు ప్రభు ♦ లింగ మిట్లనియె
నీదేహకాఠిన్య ♦ మీదేహసిద్ధి
భేదమింతియె కాని ♦ పృథునిత్యముక్తి
సిద్ధియోగలిఁ గాదు ♦ చెనటి దురాశ

పద్ధతిఁ బోక న • ద్భక్తి గుహేశ
పాదపద్మములకుఁ • బ్రణతుండ వైన
నాదిశిష్యుండ వ • త్యంతము మాకు
ననిన గోరక్షుఁ డి • ట్లనియె గుహేశుఁ
డనునతం డెందుండు • నా నెల వేది
యాతని సేవించు • టది యెట్లు నమ్మ
యా తెఱం గెఱిఁగింపు • మనుటయుఁ బ్రభువు
పలికె నావస్తువు • పని లేదు నీకు
నలగుహేశ్వరదేవుఁ • డన నేనె సుమ్ము
గుహనాఁగ నాత్మ త • ద్గుహతత్త్వ మెసఁగ
మహిమ నొందుటఁ జేసి • మాకు గుహేశుఁ
డనునామ మయ్యె ని • య్యభిధాన మేను
మునుకొని లోకుల • మొఱఁగెడుకొఱకు
వెలయ నటింపుదు • విహిత మైనట్టి
చెలువున ననిన నా • సిద్ధపుంగవుఁడు
పలికెను నల్లమ • ప్రభుతోడ మఱియుఁ
గలదె గుహేశ యీ • గతి జాణతనము
పలుకులు విడువుమీ • పరికింప నీవు
నలగుహేశ్వరమూర్తి • వైన నీచేత
నిది లక్ష్యమై లింగ • మేటి కున్నదియొ
నెదురు లేరైరె మీ • కిది గారణముగ
గిరికొన్నకర్మ భ • క్తి జ్ఞానమూర్తి
నెఱిఁగింపు మనుటయు • నిట్లనుఁ బ్రభువు
తలకొని నాదువి • ధంబుర్విఁ జెప్పఁ
గలవారి నెల్లఁ జ • క్కన లింగనిష్ఠఁ
దగిలించి ముక్తికాం • తా వివాహంబు
తగ నొనరింతు ని • తాంత సత్కరుణ
నీ వెరవు నటింప • ని ట్లగ్గలింప
భావభేదంబునఁ • బరగు సంగంబు
గల దందు రేపట్టు • గల శివభక్తి
నిలిపెదు భక్తుని [1] • నిజవందనములఁ
బలికిన కీర్తన • పదికోట్ల వచన

1 నిజవందములను పలికికీర్తియుంబది.

ములు నా నిజంబు చె ♦ ప్పెదు భక్తవరులఁ
దలఁప జాడలు నంచి ♦ త జ్ఞాన బీజ
ములు వెదబెట్టని ♦ పోల్కిఁ జరింతు
నదియు నొనర్చితి ♦ నగు నహంకార
మొదవఁ బచారింప ♦ కున్నలోకముల
నెటనుండి చెప్పుదు ♦ నే శివభక్తి
యటుగాన మనుజ హి ♦ తార్థమై యంగ
లింగ భేదంబు గీ ♦ లించితిఁ గాని
సంగంబు నాకు లే ♦ శము లేదు సుమ్మ
ఏవిధంబున నెవ్వ ♦ రెవ్వరిబుద్ధి
భావంబు నిలుచు ♦ నా భంగులనెల్ల
శుద్ధవిజ్ఞాన వి♦స్ఫూర్తిచే భావ
శుద్ధి సంపాదింత్రు ♦ సుఖులుగ నెంచ
నీ వినోదము నాకు ♦ నింతియె కాని
భావింప నిరవధి ♦ భావ రూపుఁడను
నవివేకమతులకు ♦ నంగ లింగములు
వివరంబుతోఁ జూడ ♦ వేఱయై తోఁచు
నిచ్చలో నెంచ మ ♦ హేశ్వరులకును
సచ్చిదానంద భా ♦ స్వరలీల నుందు
నూరకె పచరించు ... ... ... ... ...
... ... ... ... ... ... ... ...లక్ష్యభేద
మేమియు లేదని ♦ యెడు చంద మనుచు
నా మహామహుఁడు హ ♦ స్తాబ్జంబు లెత్తి
వీక్షింపగుఱియైన ♦ వెలుఁగుఁజూపుచును
... ... ... ... ... ... ... .. తేజంబు
తళుకు తళ్కనఁదోఁచె ♦ ధారాధరంబు
వలనగొబ్బునఁ గాన ♦ వచ్చిన మెఱుపు
పొలుపొంద నది మహా ♦ ద్భుతమని గురువు
నిలకడఁ గని యాత్మ ♦ నివ్వెఱఁగంది
యంత గోరక్షుఁ డి ♦ ట్లనెఁ జాలుఁ జాలు
నెంతటిదాఁక నా ♦ యవివేకితనము
అపరిమిత[1] ప్రభ ♦ నందు నీమహిమఁ

1. ప్రభావమందు.

చపలాత్ముఁడగు నాకు ♦ శక్యమె చూడ
నాయెడ్డతనము నిం ♦ తటఁ బోవనిచ్చి
చేయుము నీవిప్డు ♦ శ్రీసంగమొనర
సంగంబు గలిగెడు ♦ నాజోకఁగరుణ
రంగార ననిన నా ♦ ప్రభులింగ మపుడు
నెఱయ శిష్యుఁడును దా ♦ నే గురువనుచు
నెఱిఁగెడు నట్లుగా ♦ నేఁ బరీక్షించి
యచ్చుగా శిష్యత్వ ♦ మంగీకరించి
యిచ్చెద గురుకృప ♦ నితనికి ననుచు
గోరక్షుతో నను ♦ గురు వితం డేను
వీరి శిష్యుండనే ♦ వీని సామాన్య
బుద్ధిఁ జూడకు సత్య ♦ పురుషుండ వైతి
సిద్ధమటంచు ర ♦ క్షించె నీకరుణ
దనర గోరక్షుఁడు ♦ దనసాధకత్వ
మును లక్షభంగులఁ ♦ బొగడు సత్కరుణఁ
జూచి ప్రోచెదనంచు ♦ శూన్యలక్ష్యంబు
మోచి [1]దా శివమార్గ ♦ మోక్షంబు నప్పు
డుపదేశ మొనరింప ♦ నొప్పెడు వలపు
విపులమై పసిఁడికి ♦ వింత పరిమళము
చెలువంబు మించిన ♦ చెఱకుకుఁ బండు
గలిగిన కరణి న ♦ క్షయ గురుకరుణఁ
గలిగె గోరక్షుఁడు ♦ గల్యాణమునకు
నిలయమయ్యె నతండు ♦ నెఱసినమాయ
యోపుదొలఁగె రాజ ♦ యోగంబు గలిగె
దీపించె సాంగమై ♦ దిగ్గన నాత్మ
యడరు మాయాబద్ధ ♦ మగు విచిత్రంబు
జడిసి సమ్యక్జ్ఞాన ♦ సారోదయంబు
గఱిమెక్కె సిద్ధసూ ♦ క్ష్మ స్థూల తనువు
లెఱిఁగించుకొని కార ♦ ణాఖ్యకాయమున
నుండియు నుండని ♦ యొరపున వెలసి
యుండె గోరక్షుఁ డ ♦ త్యున్నత మహిమ
సతతంబు [2]కీటంబు ♦ చంచరికంబు

1. రాసినమార్గ. 2. శిలంబు సంచరికంబు.

మతినిల్పి తత్క్షణ ♦ మాత్రన తాను
దుర్మదమైనపాం ♦ దునను గోరక్షుఁ
డమ్మేనఁ బృథ్వ్యప్పు ♦ లాకార తనువు
నిమిషమాత్రంబున ♦ నిజగురుభక్తిఁ
గొమరుగాఁ గావించు ♦ కొనియె నాప్రభువు
దనలీల వెలయ నా ♦ తనిఁ గూర్చుకొన్న
వెనుకఁదా నటచనె ♦ విషయమన్వ్యాధిఁ
బరితప్త సాధక ♦ ప్రకరంబుమీఁద
గురుకృపామృతదృష్టిఁ ♦ గురియుచునుండె
నటఁ బెంపుమీఱ నా ♦ గార్జున నాథుఁ
డిట నటననక మ ♦ హీమండలంబుఁ
గలయఁ జరించి యో ♦ క్కునిఁ దనపేర
వెలయ సిద్ధునిఁ జేసి ♦ వివిధౌషధముల
మణిమంత్రయోగాది ♦ మర్మకర్మలను
నణిమాది సిద్ధుల ♦ నాత్మప్రణీత
రసవాదసార శా ♦ స్త్రంబులఁ దెలిపి
మసలక దేహ మే ♦ మరక నీ విఁకఁ
దిరుగఁ బొమ్మని యాంధ్ర ♦ దేశంబు కతనిఁ
బరగ వీడ్కొలిపి దాఁ ♦ బ్రాలేయ గిరికిఁ
జని మీననాథుని ♦ చరణాబ్జములకు
వినతుఁడై నియతి సే ♦ వింపుచునుండె

నాగార్జునునిశిష్యుఁడు - రసవాదము.

నాసిద్ధ నాగార్జు ♦ నాఖ్యుండు గణఁక
భాసిల్లు రసవాద ♦ పాటవం బమరఁ
బసిఁడిగావించున ♦ ప్పరమ విఖ్యాతి
నెసఁగె జగంబెల్ల ♦ [2]నిదియరుదనఁగ
నసువు విచారించి ♦ యా కృత్యమునకు
నసువైన కందువ ♦ లరయుచు వచ్చి
శ్రీ మల్లికార్జున ♦ శివలింగ దివ్య
ధామమై పురుషార్థ ♦ దాయకంబైన
శ్రీనగంబున కేఁగి ♦ శిష్యులు గొలువ
నా నగేంద్రముఁ గల ♦ యంగ వీక్షించి

1. నాయధప్రకర. 2. నియ్యరుదనగ.

మును కుశధ్వజ నామ ♦ మునిఁ బోల్చు నతని
తనయ శంభుఁడుమెచ్చఁ ♦ దపమొనరించి
తనపేరు తత్పర్వ ♦ త స్థలిఁగీర్తి
వెనయఁ గల్పించిన ♦ యేలేశ్వరంబుఁ
గనిడాయఁ జని కౌతు ♦ కం బార నచటఁ
బనస చంపక పారి ♦ భద్రరసాల
సాలతిందుక గంధ ♦ సాల హింతాల
తాల ఖర్జూర కే ♦ తక పిచుమంద
మందార సంపీర ♦ మధురమాకంద
కందరాళాగరు ♦ కటకపున్నాగ
నాగకేసరలుంగ ♦ నారంగపూఁగ
పూగశోభితములై ♦ భూరికల్యాణ
మూలంబులై మౌని ♦ ముఖ్యులకెల్ల
కాలంబు వసియింపఁ ♦ గా నిరవైన
కూలంబులను జేరు ♦ కుసుమపరాగ
వాలంబులై మించు ♦ వనజవనాంత
రాళంబులందువా ♦ రక మ్రోయు మధుప
జాలంబులును సుధా ♦ సదృశ తోయముల
నోలంబులందుఁ జెం ♦ పొదవు మృణాళ
నాళంబు లింపార ♦ నమలి లీలాను
లోలంబులై ప్రియు ♦ లును దాముఁ గలసి
మేలంబు లాడుచు ♦ మెఱయు హంసములు
గాలంబులకునైనఁ ♦ గలఁగక క్రొవ్వి
దూలంబులన నతి ♦ స్థూలంబు లగుచు
వేలంబు విడిసిన ♦ విధమున నెరసి
వాలంబు లల్లార్చి ♦ వారివిహార
శీలంబులై విర ♦ సించి యొండొంటి
నాలంబులై డాయు ♦ నప్చరంబులును
గలిగి లోకులపాత ♦ కంబులఁ దన్ను
దలఁచినమాత్రాన ♦ దలఁగింపఁజాలి
వెలసినదా కృష్ణ ♦ వేణి దర్శించి
పొలుపారు తత్తీర ♦ ముల నుతికెక్కు
నవమహాదుర్గాల ♦ నవగుండములను

నవభైరవులనవ ♦ నందులఁజూచి
యవిరళానందుఁడై ♦ యా పుణ్యతటిని
నవగాహమొనరించి ♦ హరుని భజించి
వావిరిఁ దీర్ఘోప ♦ వాసంబుఁ జరిపి
వేవేగనాచార ♦ విధులొప్పఁ దీర్చి
భిక్షాశనంబును ♦ ప్రీతిగాఁ గొనియు
నీక్షించి తనవారి ♦ నెమ్మి నిట్లనియె
నాకు నాగార్జున ♦ నాథగురుండు
తేకువమై నుప ♦ దేశించినట్టి
యసమాన వాదవి ♦ ద్యావిశేషమునఁ
బసిఁడిగావింతు నీ ♦ పర్వతంబెల్ల
సిద్ధులలోన ప్రబ ♦ సిద్ధుఁ డెంతయును
సిద్ధనాగార్జున ♦ శిష్యుఁ డనంగ
నిది నాతలంపు మీ ♦ రెఱిఁగింపు డింకఁ
బదిలంబుగాఁగ మీ ♦ భావంబు లనిన
వారలందఱు గురు ♦ స్వామి తలంపు
భూరికీర్తికిఁ బుణ్య ♦ మునకునుఁ బొత్తు

... ... ... ... ... ... ... ... ...

తగ నయస్తంభవా ♦ దము దుర్లభమను
పలుకు లన్నియుఁ బూర్వ ♦ పక్షంబుగాఁగఁ
దలకొని సేయుఁడు ♦ త్సాహ మొప్పార
నీ కార్య మనుటయు ♦ నెసఁగు మోదమున
నాకందువకుఁ జేరు ♦ నగు పర్వతమున
మునుమైన తలిరాకుఁ ♦ బొదల జొంపముల
ననల[1]మొగ్గలఁ బ్రసూ ♦ నముల మంజరులఁ
బూపలఁ బిందెలఁ ♦ బులుసు దోరలను
దీపారుఫలముల ♦ దీపించు తరులఁ
బరివృతంబై మాటు ♦ వడి సెలయేటి
తరఁగరం బొప్పు నా ♦ తతగుహాంతరముఁ
జొచ్చి వారలు మున్ను ♦ శోధించి చూచి
వచ్చినఁ బ్రియమూర ♦ వసియించి యందు
రసములైదును నుప ♦ రసము లెన్నిదియుఁ

1. పొల్లంగం బ్రినూన.

బసరులు మందులుఁ ♦ బాషాణములును
గలువంబులును జాలఁ ♦ గా సమకూర్చి
వలయు మంత్రౌషధా ♦ వళులకు బలియుఁ
జేసి మనోజయ ♦ సిద్ధిఁ బెంపొంది
యాసీనుఁడై లులా ♦ యాజినరచిత
గురుభస్త్రికల నిన్న ♦ గోత్రపులు సలిపి
సరములు బొందుగా ♦ సంధించి భక్తి
గురునాథుఁ దలఁచి త ♦ ద్గురువు భజించి
వరభైషజాది ద్రై ♦ వసులకు మ్రొక్కి
నేర్చిన మందు ల ♦ న్నియు వైచి యగ్నిఁ
గూర్చిపుటంబు గ్ర ♦ క్కునఁ బెట్ట నపుడు
వెసనూఁదువారును ♦ విసువక రసము
ఘసరులు గలిపి పా ♦ ల్పడ నూరువార
లనువొందఁగా మూస ♦ లమరించువారు
మొనసి క్రమ్మఱఁ బుటం ♦ బులు బెట్టువారు
కలయంగ నూఁదిన ♦ కనకంబుఁ దివిసి
యెలమిమైఁ బెనుఁబ్రోవు ♦ లిడ్చెడువారు
నై సంభ్రమింపుచు ♦ నయ్యాయి పనుల
నాసన్నులై శిష్యు ♦ లందఱు మెలఁగఁ
బొలివొంక తాఁజేయఁ ♦ బూనినకార్య
మలవడ ఫలసిద్ధి ♦ నందిన హృదయ
నలినంబు వికసింప ♦ నాగార్జునుండు
కలయంగ వారలఁ ♦ గనుఁగొని పలికెఁ
దమ ప్రాణములకంటె ♦ ధర నెల్లవారు
నమరఁ బాటింపుదు ♦ రటుగాన దీని
కతమున నెవ్వరే ♦ కతమున దుష్ట
మతిఁ గీడొనర్తురో ♦ ... ... ...
... ... ... ... ... ... మహనీయ మూర్తి
ఘనుఁడైన సిద్ధుఁ డొ ♦ క్కఁడు నానగంబు
నందున్నవాఁ డమ్మ ♦ హామహుకరుణఁ
జెందిన పగఱ ని ♦ ర్జింతుఁ బొమ్మనుచుఁ
గతిపయపరిజన ♦ కలితుఁడై వచ్చి
యతిభక్తిమైఁ దన ♦ కవనతుఁడైన

నాతనితోడ నా ♦ గార్జున శిష్యుఁ
డాతత మధుర వా ♦ క్యముల నిట్లనియెఁ
బటుదంత హయవీర ♦ భటతతి నేలి
నటువంటి మహిమ నీ ♦ యందుఁ దోఁచెడిని
యెటనుండి వచ్చితి ♦ వెందులకేఁగె
దిటు వివర్ణతఁ బొంద ♦ నేల నీ కనిన
నా మహీపాలుఁ డి ♦ ట్లనె సిద్ధవర్య
నామీఁద నహితమా ♦ నవనాథుఁ డొకఁడు
చెలరేఁగి పూని వ ♦ చ్చినవాని తోడఁ
దలపడి యుద్ధతిఁ ♦ దక్కిమై నొక్కి
మదవారణముల సా ♦ మ్రాణి తేజులను
దుదిలేని ధనములఁ ♦ దొడవుల డించి
చెదరిన గతి గిట్టు ♦ చెట్టునుం జేరి
యదవద నొంది యే ♦ యాసయు లేక
మది [1] గొల్ది దిరుగుచు ♦ మహినెల్లవారుఁ
బదివేల ముఖములఁ ♦ బ్రస్తుతి సేయ
నీపెంపు విని వేడ్క ♦ నీపాదసేవ
తేపగా శోకాబ్ధి ♦ తీరంబు చేరఁ
గాంతు నేనని వచ్చి ♦ కనుఁగొంటి నిన్ను
నింతలో నా పాప ♦ మెల్లను బాసె
దయమీఱ ననుఁ జూచి ♦ [2] దండితారాతిఁ
జేయు మద్రాజ్యంబు ♦ సమ్మతి నొసఁగు
మనుచుఁ జేతులు మోడ్చి ♦ యలికంబుఁ జేర్చి
వినతుఁడై యున్న య ♦ వ్విభు నాదరించి
యా సిద్ధ పుంగవుం ♦ డనియె నో రాజ
నీ సంపదలు నీవు ♦ నీ మహీతలము
నీ వారణంబులు ♦ నీ వాహనములు
వేవేగ మరల ర ♦ ప్పించి నీ కొసఁగ
రా కేమి మదిలోన ♦ రాజుల నమ్మి
[3] పోకుంట మహిలోన ♦ బుద్ధి యూహింప
మును జామదగ్ని స ♦ న్మౌని శేఖరుండు
ఘనపదార్థములు ది ♦ గ్గన సమకూర్చి

---

1. దర్పితారాతి. 2. గొంద్ది. 3. పోకుండ్డ మదిలోన బుద్ధినూహించి.

ప్రియము మీఱఁగ విందు ♦ వెట్టినఁ గుడిచి
నయమేది కృతవీర్య ♦ నరనాథతనయుఁ
డాముని యింటఁ బెం ♦ పారుచునున్న
కామధేనువు బల్మిఁ ♦ గైకొని యతని
తలఁ ద్రెంపఁడే మహీ ♦ ధవుల చిత్తంబు
తెలిసి యెవ్వరి నివ ♦ ర్తింపఁగ వచ్చుఁ
బొలుచు చిత్తరువు సొ ♦ మ్ములు నీళ్ల వ్రాలు
కలలోని వార్తలు ♦ గంధర్వ నగర
ములు జలదాకార ♦ ములు మాయలెల్ల
నిల నెండమావు లై ♦ య్యెడ రాచమాట
లలర నన్యాయ ధ ♦ నార్జనంబునకుఁ
దొలఁగరు పాపపుఁ ♦ ద్రోవ కెంతయును
నోడరు తెగి చంపి ♦ నొప్పించు చోట
నాడరు మున్ను దా ♦ మాడిన మాట
మానరు గొండెంపు ♦ మాటలు వినుట
కానరు మత్తులై ♦ కార్యనిర్ణయము
తలఁప రల్పాధిక ♦ తారతమ్యములు
మలఁపలే రింద్రియ ♦ మదసామజము ల
వెఱవరు నిందకు ♦ విడువరు చలము
మఱవ రెన్నఁడుఁ బర ♦ మర్మభేదముల
ననుపమఖడ్గ ధా ♦ రావలేహనము
మొనయు కాళవ్యాళ ♦ ముఖచుంబనంబు
పటుతర పంచాస్య ♦ పరిరంభణంబు
చటుల తారోపరి ♦ స్థలతపశ్చరణ
మేరీతిఁ జూచిన ♦ నెట్టివారలకు
భూరిప్రమాదంబు ♦ భూపాలుసేవ
యని వెండియు నతండు ♦ నను మహీపాల
విను మిట్టివని రాజ్య ♦ విధములు దెలియఁ
బలుకుటగాని నీ ♦ పై నవగుణము
గలదని యాడుట ♦ గాదు మా మాట
నెలమి మైకొనఁ జేసె ♦ దేనియు వినుము

... ... ... ... ... ... ... ... ...

మీననాథునకు సం ♦ ప్రీతిమై శిష్యుఁ

డైన నాగార్జునుఁ ♦ డను సద్గురుండు
నా మీఁదఁ గృపఁజేసి ♦ నాకు నాత్రేయ
నామం బొనర్చి నా ♦ నా యోగ మతము
లెఱిఁగించి మరి సిద్ధ ♦ హేమవాదంబు
[1]నెఱిఁగించి నాకది ♦ యిడెఁ జలం బూని
పసిఁడికై విరసించి ♦ బంధువులైన
నసువులు గొనఁ జూతు ♦ రన్యాయమునను
ధనలోభనిరతులై ♦ తఱినేఁచు దుష్ట
మనుజుల [2] నృపులను ♦ మరి యూడఁగాదు
బలిమియుఁ దేజంబుఁ ♦ బాడియు మిగులఁ
గలనృపుఁ డొక్కఁడు ♦ గాఁవలెఁ గల్మి
ననుచు విచారించి ♦ నట్టి మా కడకుఁ
జన నరోత్తమ నీవె ♦ చనుదెంచి తింక
నెవ్వరి వెతకఁబో ♦ నేటికి నీకుఁ
ద్రవ్వితండంబుగా ♦ ధనము నే నిత్తుఁ
జాలువుగా వాజి ♦ సామజభటుల
నేలి మారక్షణ ♦ మేమరకుండు
మనుటయు వినతుఁడై ♦ యమ్మహీనాథుఁ
డనియె నాతనికి మ ♦ హాత్మ నాపుణ్య
ఫలమున నీపాద ♦ పద్మముల్ గంటిఁ
దలఁప నస్థిరమైన ♦ ధారుణీరాజ్య
మల్పసుఖాపేక్షినై ♦ యుండఁ జేసి
కల్పాంతమున నర ♦ కంబున నెరియఁ
జాల నీచే యోగి ♦ సంగతిఁ గనుట
మేలుకార్యం బిట ♦ మీఁద నా కనిన
నీ నృపాలుఁడు రాజ్య ♦ హీనుఁడై తాప
మూని యిట్లాడుచు ♦ నున్నాఁడు సోలసి
ఘనమైన యితని దుః ♦ ఖము మాన్పవలయు
నని విచారించి నా ♦ గార్జునుఁ డనియె
నీలాగు వెడ బుద్ధు ♦ లేల భూపాల
యేలింతు నీచేత ♦ నెలమిని నేల
నా శిష్యుఁడవు నీవు ♦ నా గార్జునుండు

---

1. నెఱింగింపనది యిడెంజాముబూని. 2. నృపులకు మరియాదగాదు.

వాసిగా నాపేర ♦ వరగిరిదుర్గ
మీా చేరువను రచి ♦ యించి నీవుండు
మాచరింపుము మదీ ♦ యాంగరక్షణము
వేసర కిత్తునే ♦ వేఁడిన ధనము
చే సాచినపుడు రా ♦ సిగ నమ్మి మనుచు
నతని మస్తకముపై ♦ హస్తంబు చాచి
మితిలేని ధనము న ♦ ర్మిలి నపు డిచ్చె
నిచ్చినఁ గైకొని ♦ యిచ్చలో నలరి
నచ్చిన భక్తి న ♦ న్నాథ ముఖ్యునకు
నభివందనముచేసి ♦ యనఘ నీకరుణఁ
బ్రభు వన సకల సం ♦ పదలును గలిగె
నీ వానతిచ్చిన ♦ నేర్పునఁ బనులు
వే వేగఁ బోయి కా ♦ వించెద ననుచు
నా కృష్ణవేణి మ ♦ హానది దాఁటి
వీఁక నేలేశ్వర ♦ విభు నుత్తరమున
నాయతంబై మించు ♦ నశ్వమేధాద్రి
వాయవ్యమున నవ ♦ ద్వార కవాట
పరిఘ సమున్నత ♦ ప్రాకార యంత్ర[1]
... ... ... ... ... ... ... ... ...
... ... ...తోరణ ♦ ధ్వజరాజమార్గ
పటుతరంబైన స ♦ ద్భట ... ... ... ...
... ... ... మద ♦ కుంజరంబులును,
భటకుల సామంత ♦ పరివారములును
... ... ... ... ... ... ... కీర్తిమించి
త్యాగ నాగార్జునుఁ ♦ డను నొప్పు...
జననాథు పైదండు ♦ చన విచారించి
గురుతైన ... ... ... ... ... ... ...
... ... ... ... ... ... బటుభూధరంబు
బగల శేషాయహి ♦ ఫణి ... ... ... ..
బ్రకమ్మఁబదనసీమఁ ♦ గైకొని ప్రజల
... ... ... సద్భక్తి మొక్కి
యతని మన్నన బొంది ♦ యాత్మ ... ...

1. ఇచ్చట 151 తాళపత్రములో సగముభాగము శిథిలము.

బోవుచుం బ్రజలును ♦ బొగడ భూవిభుఁడు
... ... ... ...సిద్ధి ♦ చేకూరె నాకు
దీననీక్రియ యను ♦ దినమును హేమ
... ... ... ...గావింప ♦ హాటకాచలము
తనయట్టి గిరిపెర ♦ ధర ... ... ... ...
మహికెక్కననుచు గ ♦ ర్వంబును ... ...
యాయిష్టజనముల ♦ యనుమతింగూడ
ననుపమ బలు ... ... ... ... ... ...
దగఁ గ్రోవు ♦ లమరించి రసము
... ... ... ... ... ... ... ...
లందు గీలించి ది ♦ వ్యౌషధ సమితి
గుహలోన వైచి గ్ర ♦ క్కున ననలంబు
బహుళంబుగా నిడి ♦ పటు బిలద్వార
మున రసంబులు దిరం ♦ బుగఁ బొందుపఱచి
ఘనరవంబున నూఁదఁ ♦ గాఁ జొచ్చిరపుడు
ఆరవంబులును గ ♦ హ్వరములఁ జెలఁగ
భూరి ప్రతిధ్వనం ♦ బుల నిన్మడించి
పెనుగాలి కడలెత్తి ♦ పెల్లుగా మ్రోయ
వనధిఘోషంబు కై ♦ వడి నెడ వణఁక
నట్టి యుత్పాతంబు ♦ లంబుజోదరుఁడు

**విష్ణువు నాగార్జున శిష్యునిఁ జంపుట**

గట్టిగా నెఱిఁగి యీ ♦ కార్య విఘ్నంబు
ఘటియింపకున్న లో ♦ క వ్యవహార
మెటువలెఁ జెల్లెడు ♦ నిలమీఁద ననుచు
నొక కపటోపాయ ♦ మూహించి నోసలఁ
బ్రకటమై కనుపట్టు ♦ పట్టెవర్ధనము
వేలిమిబొట్టును ♦ వ్రేళ్ల దర్భలును
చాల జన్నిదములుఁ ♦ జంక సంబెలయుఁ
జెవిదోరమును దుల ♦ శియు మంజరియును
బ్రవిమల పోఁగులు ♦ బాగొప్ప గాపుఁ
గరమొప్పఁగను నీరు ♦ కావి ధోవతియుఁ
గరతిత్తియును బుస్త ♦ కముఁ బట్టుగొడుగు
నూఁతకోలయు శిఖ ♦ నున్న దూర్వములు

[1]జాతిగా వృద్ధశి ♦ ష్టద్విజమూర్తి
ధరియించి కృశమైన ♦ తనువును వణఁక
హరహర యనుచు న ♦ ల్లల్లన వచ్చి
గిఱిగొన [2]దెసలెల్ల ♦ గిరిగిరిగుహలఁ
దఱచైన చీకటిఁ ♦ దఱుము చండాంశు
మండల ద్యుతులతో ♦ మార్పడి దెసలు
నిండారఁ బర్వ గ్రొ ♦ న్నిగ్గులు మెఱయు
నవవిధానర్ఘ్యర ♦ త్నము లెడలెడల
దవులఁగఁ గూర్చు చి ♦ త్రపుఁ బట్టుగంత
తళతళమను తప్త ♦ తపనీయ రుచులు
దలతల మన నొప్పు ♦ తపనుని ప్రభల
గనులకుం జైకాపు ♦ గా సిద్ధరూపు
నమరఁ దాల్చిన రోహ ♦ ణాచలం బనఁగ
రసవాద విద్యాధు ♦ రంధరుండైన
యసమాన తేజు నా ♦ గార్జును శిష్యుఁ
గనుఁగొని దక్షిణ ♦ కరపుటం బెత్తి
ఘనవేద మంత్రయు ♦ క్తముగ దీవింప
నతని సద్వర్తన ♦ నతని వేషంబు
నతని తేజముఁ జూచి ♦ యనురాగ మెసఁగ
నిందు రండని పిల్చి ♦ హేమాసనంబు
నందున నర్ఘ్యపా ♦ ద్యాదు లొనర్చి
యెందు నుండుదురు మీ ♦ రిచటికిఁ బ్రమద
మిందు వచ్చుటకును ♦ నేమి యుద్యోగ
మని తన్ను నడిగిన ♦ నాసిద్ధవరుని
కనియెఁ గృత్రిమ వసు ♦ ధామరోత్తముఁడు
మీ మహత్వంబును ♦ మీ చరిత్రంబు
భూమి జనంబు లె ♦ ప్పుడుఁ జెప్ప వినుచు
సన్నుత తాపసో ♦ జ్జ్వల పుణ్యమూర్తిఁ
గన్నులారఁగఁ జూచు ♦ కౌతూహలమున
నిచటి కేతెంచితి ♦ నిట్టి చందమునఁ
బ్రచుర హేమక్రియా ♦ పారీణులైన
వారల నెందు నె ♦ వ్వరిఁగాన నేను

1. ధాతుగా. 2 వెసజల్లు.

వారాశివలయిత ♦ వసుధాతలమునఁ
బరగు రసగ్రంథ ♦ పటలంబు లందు
దొరకొని చెప్పఁగా ♦ తుకముల భ్రమసి
ధాతువాదము మీఁదఁ ♦ దహతహ బుట్టి
చేతివిత్తము మున్ను ♦ చెనఁటిగ్గై పోయె
మంత్రవాదులకును ♦ మందుమాకులకు
యంత్రవాదులకు స ♦ హాయకారులకుఁ
బలుదెఱంగుల వెచ్చ ♦ పడి యౌషధములఁ
గలిపి రసంబులఁ ♦ గల్వంబులందుఁ
గసబిసగా నూఱి ♦ కదడుగాఁ బోసి
వెసపుటంబులు వెట్టి ♦ విసవిసనూఁదఁ
జిటపెట మని పడి ♦ పెటిలి పెల్లగసి
మటుమాయ మై పోవ ♦ మదిఁ దలపోసి

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

యలసి యీశ్వర బీజ ♦ మది గట్టువడునె
యిల రసవాదంబు ♦ లేల సిద్ధించుఁ
బొలుచు మేఘోదకం ♦ బులఁ జూచి నమ్మి
దొననీళ్లు జల్లు వే ♦ దురు వానిరీతి
నని పూర్వ ధనహాని ♦ కలనుటనొంది
వనరుచు నెవ్వ రే ♦ వసుధపై నీదు
ఘనమహత్వంబును ♦ గనకంబుకొండ

... ... ... ... ... ... ... ... ... ... ...

... ... ... ... ... ... ... ... ... ... ...

యిది మహాద్భుతమని ♦ యెఱిఁగి యిచ్చటికి
సదమల బుద్ధి శ్రీ ♦ శైలమంతయును
బదియాఱువన్నెల ♦ బంగారుచేయ
మదిఁబూని నట్టి నీ ♦ మహిమఁ దలంప
హరిహర బ్రహ్మ శ ♦ క్రాదులకైనఁ
దరముగా దితరులఁ ♦ దడవంగనేల
గొనకొని మీ కెట్టి ♦ గురువు సత్కరుణ
ఘనమైన యీ విద్య ♦ గలిగెనో కాని
మునుకొని రస మగ్ని ♦ ముఖమునఁ గట్టఁ
జనదెట్టి రసకళా ♦ సంవేదికైన

[1]నులుకక రససిద్ధ ♦ యోగులయందు
నిలువలేఁ డెటువంటి ♦ నెఱయోగియైన
నే [2]లీల మందుల ♦ మృత్యువుఁ గెలువఁ
జాలఁ డెంతయుఁ జికి ♦ త్సాపరుఁడైన
నలిని నాకర్షంబు ♦ నాది దేవతల
వలన లేదేమంత్ర ♦ వాదికినైన
నని చెప్ప విందు మీ ♦ యనువును నేర్పు
ననఘ మున్నెవ్వరి ♦ యందు నేమెఱుఁగ
మనుటయు నా కప ♦ టాకారవిప్రుఁ
గనుఁగొని సిద్ధపుం ♦ గవుఁడు నిట్లనియె
నాదినాథుని సుతుఁ ♦ డగు మీననాథు
గాదిలి శిష్యుఁడై ♦ ఘనకీర్తి నెసఁగు
నాగార్జునుండు మ ♦ న్నన నాకు నొసఁగె
యోగభేదము రస ♦ యోగవాదమును
నతని సత్కృపఁ జేసి ♦ యమర శ్రీనగము
వితతహేమంబుఁ గా ♦ వింపఁ బూనితిని
గమలజ కమలేశ ♦ కమలహస్తాదు
లమరనాకభిముఖు ♦ లై యుండఁ జేసి
నావుడు నా సిద్ధు ♦ నకు విప్రుఁ డనియె
భావింప యోగికిఁ ♦ బరమయోగంబు
ధనముగాఁ గూర్చుట ♦ తగుఁగాక యిట్టి
ధనములు ధనముగాఁ ♦ దలఁపంగఁ దగునె
పసిఁడికై యోగంబు ♦ పసచెడి యిట్టి
గసనిబొందఁగ నేమి ♦ గలదు నీకనిన
విను విప్రముఖ్య యీ ♦ విశ్వంబులోన
మును రసవిద్యనే ♦ ర్పును పెంపు వడయఁ
బూని యనేకులు ♦ పొందరాకున్న
మానినారనుచుఁ బ ♦ ల్కెదు లోకులెల్ల
నపహాస్యముగ నాడ ♦ నారూఢమైన
యపకీర్తి వాయ నా ♦ యందు నా శక్తి
ప్రాకటంబుగ నిట్టి ♦ పని దొరకొంటిఁ
గాక యోగమునకుఁ ♦ గలదె సమాన

1. దలఁగక 2. నేమందులను గాలమృత్యువు

మనిన భూసురుఁడు నా ♦ గార్జునుశిష్యు
సనఘయోగమున దే ♦ హమునకు నిత్య
తెసఁగునే యనుటయు ♦ నిట్లనె నాతఁ
డసదృశంబైన యో ♦ గాభ్యాసమహిమఁ
గాయంబునకుఁ జేవ ♦ గలిగి యెప్పుడును
బ్రాయంబు దప్పక ♦ బహు[1]కాలముండు
నిట్టియోగమునీయు ♦ నే కాదుతమ్మి
పట్టియాదిగ నెన్నఁ ♦ బహు దేవతలకు
ననఁగ విప్రుఁడు నాడె ♦ నతనితో యోగి
జనులకు నొకవేళఁ ♦ జచ్చుట గలదొ
కలుగదో యనినఁ బం ♦ కజజకపాల
కలితాస్థివనమాలి ♦ కావితాసముల
నొప్పు మృత్యుంజయు ♦ డొకనికిఁ దప్పఁ
దప్పవన్యులకు ను ♦ త్పత్తినాశంబు
లనవుడు సిద్ధున ♦ కనియె బ్రాహ్మణుఁడు
ఘనమైన యోగంబు ♦ కతమునఁ జావు
గలుగకుండినను యో ♦ గము సల్పుఁగాక
తలకొని మరణంబు ♦ తప్పదంతేని
యనవరతంబు [2] బ్రా ♦ ణావరోధమునఁ
బనుపడి తనువు లం ♦ పటఁ బెట్టనేల
కాలమృత్యువుఁ గెల్వఁ ♦ గారానివిద్య
లీలీలఁ బదివేలు ♦ నెఱిఁగిన నేమి
మున్నాత్మహానికి ♦ మూలంబుగాక
సన్నుతంబగు విద్య ♦ చాలు నొక్కటియె
నావుడు నవ్విప్రు ♦ నకు సిద్ధుఁ డనియె
వావిరి మును బ్రహ్మ ♦ వ్రాసినవ్రాఁతఁ
గలుగు నాయువుకంటె ♦ ఘనముగాఁ బ్రతుకు
నలవుఁ గల్పించిన ♦ యది విద్యగాక
ధర నన్యవిద్యలు ♦ [3]తథ్యములగునె
పరికింప ననిన నా ♦ బ్రాహ్మణోత్తముఁడు
యోగమేమరి దేహ ♦ మున్నతినిల్వ

---

1. కాలమందునట్టియేగిన నేననైకాదు. 2. బ్రాహ్మణావిరోధమున. 3. తథ్యమానములె.

[1] నా గిరీశు కోఁకని ♦ కగు నేరికైన
వశముగా దంటి స ♦ త్వము రసవిద్య
... ... ... ... ... ... ... ... ... ...
... ... ... ... ... ... ... ... ... ... ...
యీశుపైఁ జిత్తంబు ♦ నిడక యీవాద
విధికిఁ జొచ్చితి వట్టి ♦ వేళల నేమి
విధమునఁ దనువుకు ♦ విధిదాఁక కుండ
జరుపుదు ననిన నా ♦ షధశక్తికలిమి
వెరవగు నదియోగ ♦ విహిత సత్క్రియల
నని చెప్పుటయు విప్రుఁ ♦ డా మందుమహిమ
జననుతచరిత దృ ♦ ష్టంబుగా నాకుఁ
జేయవే యనుట యా ♦ సిద్ధవరేణ్యుఁ
డాయెడ నున్న ఘో ♦ రాతిశాతాసి
తనచేతి కందించి ♦ తను వ్రేయు మనుచుఁ
దను విచ్చియున్న నా ♦ ధరణీసురుండు
వెసఁబూన్చి వ్రేసిన ♦ వ్రేటు[2] కాంస్యమును
నసమున వేసిన ♦ యట్లు ఖంగనుచుఁ
దాఁకిన నడిదంబు ♦ ధారలు ముడిఁగె
నా కడిఁదికి బ్రాహ్మఁ ♦ డాశ్చర్యమంది
యీమహామహిమ నే ♦ మెన్నఁడుఁగాన
మామహనీయ ది ♦ వ్యౌషధం బిపుడు
గనుఁగొనఁ గౌతుకంబు ♦ ఘనమయ్యె మాకు
ననఘాత్మ చూపవే ♦ యని తన్ను వేఁడ
నతని సాధుత్వ సా ♦ మ్యాకార గతులు
ధృతి నమ్మి నిజయోగ ♦ దృష్టిని విప్రు
తెఱఁగు తెల్లంబుగాఁ ♦ దెలియక మెఱుఁగు
గిఱికొన నిగుడఁ బు ♦ క్కిటనున్న ఘుటికె
నఱచేతసిడి చూప ♦ నంతలోఁ జక్ర
మఱిముఱి నతనిపై ♦ హరి ప్రయోగించెఁ
దటుకున నతని మ ♦ స్తక ముత్తరింప
నటు ప్రయోగించిన ♦ నద్దివ్యహేతి
వసమఱె నాశిష్య ♦ వర్గంబు నపుడు

1. నాగిరీశునికోర్కె నగువానికైన. 2. కాయాపుయసమున.

మసలక యామందు ♦ మాయా ద్విజుండు
కుదియించి వెసఁ బుచ్చు ♦ కొనుటయుఁ దునిమి
నదరి సుదర్శనం ♦ బతని శిరంబు
పటువజ్ర[1] హతిఁగుల ♦ పర్వత శృంగ
మటువలెఁ గూలిన ♦ నట్లు గీలాల
ధార లుత్కటముగా ♦ ధరమీఁద బిట్టు
వార నాగార్జున ♦ వర కళేబరము
వేగంబె చూచి యు ♦ ద్వేగంబు గదుర
... ... ... ... ... ... ... ...
.. ... ... ... ... ... ... ... ...
నతి రయంబునఁ బాఱి ♦ యచలంబు ప్రాకి
రంతశిష్యులు విస్మ ♦ యాక్రాంతు లగుచు
నప్పుడు విప్రమా ♦ యాకారుఁ డైన
యప్పుండరీకాక్షుఁ ♦ డందఱు వినఁగ
నెలుఁగెత్తి యిట్లనె ♦ యితఁ డహంకార
కలితుఁడై యనుచిత ♦ కర్మంబు పూనె
నది యెట్లనిన మాన ♦ వావళి కెందు
వదలక బహువిధ ♦ వ్యవహారములకుఁ
గారణంబై యుండు ♦ కాంచనం బిప్పు
డీరీతి శ్రీగిరి ♦ యెల్లఁ దానైన
వారికి వారికి ♦ వలసినంతైనఁ
గోరి కైకొని తమ ♦ కును దామె రాజు
లై యల్పు లధికులు ♦ నను వాసిలేక
రాయిడింపుడుఁ బ్రతి ♦ గ్రహదాన ముఖ్య
ధర్మంబు లన్నియుఁ ♦ దప్పి మర్యాద
నిర్మూలమై భూమి ♦ నెఱిదప్పఁ గానఁ
దడయక లోకహి ♦ తంబుగా నితని
పాడవణఁగించితి ♦ భువన విద్వేషుఁ
గాసిగా శిక్షింపఁ ♦ గలవా రుపేక్ష
చేసిన దోషంబు ♦ సిద్ధించుఁ గాన
నేనే జగంబు ల ♦ న్నియును రక్షింపఁ
బూనిన లక్ష్మీవి ♦ భుఁడ నని చెప్పి

1. హరిగిరి.

యంతర్హితుండయ్యె ♦ నంత నయ్యద్రి
నంతంత నున్న శి ♦ ష్య ప్రకాండంబు
చేరి మహాదేవ ♦ శివశివా యిట్టి
దారుణం బెటనుండి ♦ తలకూడె ననుచు
వగచి యచ్చటఁ దాము ♦ వసియింప నేమి
నెగులొందునో యని ♦ నిల్వ శంకించి
త్యాగనాగార్జున ♦ ధరణినాయకుని
వేగరప్పించి య ♦ వ్విధ మెఱింగింప
నతఁడు శోకార్తుఁడై ♦ యకట దైవంబు
ప్రతికూలమైన నే ♦ పని సిద్ధిఁ బొందు
నని యట్టిలో శిరం ♦ బమరించి యొక్క
ఘనగుహాంతమున భూ ♦ గతము గావించి
జనుల కెయ్యెడఁ బ్రకా ♦ శము గాకయుండఁ
బెనురాళ్లఁ గలయఁ గ ♦ ప్పించెఁ దద్వార
మంతశిష్యులు వ్రా ♦ యి రయ్యాయి దెసకు
నంతరంగమునఁ జిం ♦ తాక్రాంతుఁ డగుచు
నా మహీపాలుండు ♦ నరిగె మున్నేలు
భూమికి మిత్రాప్త ♦ పుత్త్ర యుక్తముగ

వ్యాళిసిద్ధుఁడు - కాయసిద్ధి.

వ్యాళినామకసిద్ధ ♦ వరుఁడొకఁ డనను
లీల దేశములు నో ♦ లిన సంచరించి
బల్ల[1]వక్షోణీశ ♦ పాలితం బగుచు
నెల్ల వైభవముల ♦ నెల్ల సౌఖ్యములఁ
గర మొప్పు కల్యాణ ♦ కటకంబు చేరి
నిరుపమ దేవతా ♦ నిలయంబులోన
నున్న సత్తతిఁ బౌరు ♦ లొయ్యనడాసి
సన్నుత వివిధ ప్ర ♦ సంగంబు లతఁడు
గావింప విస్మయ ♦ కలితాత్ము లగుచు
వేవేగ దొరలకా ♦ విధ మెఱింగింప
వార లేతెంచి త ♦ ద్వచన వైచిత్రి
గోరి చిత్రములు బై ♦ కొనఁ[2] బ్రమోదమున
దప్పకా తెఱఁగు ప్ర ♦ ధానులతోఁడఁ

1. బల్ల మహాక్షోణిపాలితం. 2. ప్రయోగమున.

జెప్పిన వారు న ♦ చ్చెరువంది యచటి
కరిగి భాషించియు ♦ నవనీశ్వరునకుఁ
దరమిడి యతని చం ♦ దము విన్నవింప
నా మహీనాయకుం ♦ డా సిద్ధవరుని
తో మాటలాడు కౌ ♦ తుకమున నాప్త
జనములతోడ వి ♦ చారించి వారి
యనుమతి నతనిఁ జ ♦ య్యనఁ బిల్వఁబంచి
పేరోలగమున సం ♦ ప్రీతిమై నుండె
వారును జని సిద్ధ ♦ వర్యునిఁ గాంచి
దేవ విచ్చేయు నీ ♦ దెస భక్తి కలిమి
భూవల్లభుఁడు పిల్వఁ ♦ బుత్తెంచె ననఁగ
నతఁడు వారలకు ని ♦ ట్లను మమ్ము మనుజ
పతి పిల్వఁ బంప నె ♦ వ్వరి వార మిచట
దేశాంతరంబులఁ ♦ ద్రిమ్మరు మాకు
దేశాధినాథుల ♦ తెరువు లవేల
యేవేళ నేదినం ♦ బెచట నుండితిమి
ఆవేళ నాదినం ♦ బచట మాతావు
తనర సిద్ధుల కుండ ♦ దారాజసేవ
వినుత యోగాభ్యాస ♦ విఘ్నకారణము
కావున మాకు న ♦ క్కడకు రాఁ దగదు
దీవించితిమి యింక ♦ దివ్య నృపాలుఁ
జనుఁ డన్న వారలు ♦ చనుదెంచి తనకు
వినతులై యామాట ♦ విన్నవించుటయు
మఱియును దగువారి ♦ మానవాధిపుఁడు
తఱిగొని పంపి యా ♦ స్థాన రంగమున
కా సిద్ధపుంగవు ♦ నర్థి రప్పించి
భాసుర నవరత్న ♦ భద్రపీఠమున
నునిచి సత్కారము ♦ లొనరించి యతని
ఘనతేజమును శుభా ♦ కారసంపదయుఁ
దప్పక కనుఁగొని ♦ తలయూఁచి మెచ్చి
యప్పుణ్యుతోడ మ ♦ హాత్మ మీరెవ్వ
రెందుండి వచ్చితి ♦ రిందుల కిపుడు
నెందుఁ బోయెదరు మీ ♦ రెఱిఁగింపుఁ డనిన

రసయోగశాస్త్ర ని ♦ ర్మాతయై మహిమ
నెసఁగు నాగార్జును ♦ కేను శిష్యుఁడను
వ్యాళి నా పేరా మ ♦ హాత్ముని కరుణ
నోలి చతుర్వేద ♦ యోగ భేదములు
వలయు మంత్రౌషధ ♦ మర్మకర్మములు
తెలిసితి దేహసి ♦ ద్ధియును సిద్ధించె
నా గురునాథు నా ♦ నతి నెల్ల కడకు
నీగతి భువిఁ జరి ♦ యింపుచున్నాఁడ
నావుడు నన్నర ♦ నాథుండు దేహి
యేవిధంబున నిల్వ ♦ నెసఁగు యోగంబు
తడయ కవ్వలి ఫలి ♦ తంబు లేరీతి
విడుపింపఁగావచ్చు ♦ వివరింపు మనిన
నతఁడును జిరకాల ♦ మధికయోగంబు
ధృతిఁజలుపుట నివ ♦ ర్తించు నాతండు
యోగంబు నడవ లే ♦ కున్నఁ గాలంబు
బాగు కోర్వకయున్న ♦ సయ్యననొందు
తనువుఁ గైకొని మాన్పఁ ♦ దరమగువాని
వినుమది యెట్లంటి ♦ వేనైదుపుట్ల
కొనరఁ [1]కృష్ణాగరు ♦ క్రొత్త తైలంబు
కొని యంతయును నిన్ప ♦ కొప్పెరఁ బోసి

... ... ... ... ... ... ... ... ...

యేర్పడఁ బొయిమీఁద ♦ నిడి యనలంబుఁ
గైకొల్ప యుడుకు రాఁ ♦ గాఁగెడి వేళ
వీఁకమైనందుఁ బ ♦ ర్విడి పడనుఱికి
ప్రాణంబు విడిచి రూ ♦ పఱవెచ్చి[2] ముద్ద
యైన యత్తఱి నౌష ♦ ధావలివైవ
ఘన వజ్ర దేహుఁడై ♦ కలిత లావణ్య
వినుత[3] యవ్వనలీల ♦ వెడలి యేతెంచి
యిలకెల్ల నొడయఁడై ♦ యెదురెందు లేక
బలపరాక్రమముల ♦ భాసిల్లు ననిన
జగతీశుఁ డిట్లనెఁ ♦ జచ్చినవారు
మగుడివచ్చుట వింటి ♦ మా యెన్నఁడైన

1. కృష్ణాక్రొత్తతైలంబు. 2. రూపున. 3. వినుము.

మందులపస నమ్మి ♦ మరి వచ్చు దాని
మందుఁడై యైనను ♦ మరి యియ్యకొనునె
1 కైతవ క్రియలు ని ♦ క్కంబు గావనిన
నాతనితో సిద్ధుఁ ♦ డధిప నీ వొకని
నుడికెడు నూనెలో ♦ నుఱికింపు మగుడఁ
బడయలేకున్న నా ♦ ప్రాణంబు లిత్తు
ననవుడు మనుజేంద్రుఁ ♦ డతనితో సిద్ధ
జనముఖ్య యొరు లిట్టి ♦ సాహసంబునకు
వెఱతురు నీ వెత ♦ ద్విద్యామహత్త్వ
2 మెఱుఁగఁ జూపుము మాకు ♦ నే గతి నైన
మఱవక నీ వెర్గు ♦ మందు లన్నియును
గుఱుతుగా మాకుఁ గై ♦ కొని చూపి యిచ్చి
యుఱుకుము నూనెలో ♦ నుఱికినపిదపఁ
దెఱఁ గొప్ప నీవు బో ♦ ధించినయట్ల
పరమౌషధము మేము ♦ వైచెద మనిన
ధరణీశుతోడ నా ♦ తాపసి పలికె
విను మానవేంద్ర బల్వి ♦ డి రాజసమునఁ
జనఁజొచ్చి యనృతభా ♦ షలు ప్రకటించి
నమ్మించి యొరుల ప్రా ♦ ణములు హరించి
ముమ్మరంబగు పాప ♦ మునఁ బొంది యిహముఁ
బరమును లేక ని ♦ ర్భర నరకాగ్ని
నెరియుచునుండ నే ♦ నింత మూఢుఁడనె
తరలక యీతప్త ♦ తైలంబులోన
నుఱికెద నేను మీ ♦ కొగి నిప్పు డిచ్చు
నీయౌషధమును వే ♦ యింపుమీ యపుడు
న్యాయంబు దప్పక ♦ నరనాథతిలక
సంతతవ్యసన ప్ర ♦ సక్తులై కుటిల
చింతాపరాయణ ♦ చిత్తులై రాజ్య
మత్తులై వర్తించు ♦ మండలాధీశు
లెత్తెఱంగున రోయ ♦ రే పాపమునకుఁ
గాన నీచేతికిఁ ♦ గాక మధ్యస్థు
లైనవారలచేతి ♦ కౌమందు లిత్తు

1. లవుకిక క్రియలు. 2. నెరయ జూపుము.

ననవుండు నగుఁ గాక ♦ యని రాజు మంత్రి
జనులఁ జూపుటయు నా ♦ సచివులతోడ
వేళమిట్లను[1] మంత్ర ♦ విదులారమీరు
హాలాయముగ నాదు ♦ వచనము ల్వినుఁడు
మానవాధిపుని న ♦ మ్మక మిమ్ము నమ్మి
నే నౌషధమ్ము ల ♦ న్నియును మీచేతి
కిచ్చుచున్నాఁడ ని ♦ ట్లిచ్చి తైలమున
వెచ్చిన తఱి నివి ♦ వేయుఁడు మీరు
వేయక తక్కిన ♦ విప్రుని గోవు
జాయ స్త్రీ బాలునిఁ ♦ జంపిన గతికి
గురుభామఁ దోఁ బుట్టు ♦ గును దమతల్లిఁ
దెరలకపట్టి పొం ♦ దినవాని గతికిఁ
జేవాఁడిఁ బసిఁడి బ్రము ♦ చ్చిలు వానిగతికిఁ
బోవువారగుదురు ♦ పూని మీ కగునె
నావుండు వారు భూ ♦ నాథుని మొగముఁ
గనుఁగొని యాతఁ డౌ ♦ గా కనుం డనిన
ననుమతించిరి సిద్ధుఁ ♦ డప్పుడు వారి

... ... ... ... ... ... ... ... ...

నెనమంత్రుడఁ బిలిచి మీ ♦ రేయుఁడు శల్య
కరణియు సంధాన ♦ కరణియు వజ్ర
కరణియు సంజీవ ♦ కరణియు నిందు
మొదలు నూనెను వెచ్చి ♦ ముద్దయై నపుడు
కదిసిరా సంధాన ♦ కరణి వైచుటయుఁ
బొలుపుగా వెండి పూఁ ♦ దేనెయుఁ బోలి
తెలుపార గట్టియై ♦ దీపింప శల్య
కరణి వైచినను నం ♦ గములు నెమ్ములును
వరుస నేర్పడు నంత ♦ వహ్ని పెంపెల్ల
పలుచఁగా దీపించి ♦ పాయంబు కొలఁది
తలఁప సంజీవనిఁ ♦ దడయక వైచి
సరగున ననలంబు ♦ చల్లార్చి వజ్ర
కరణి వైచిన వజ్ర ♦ కాయమై వెడలు
నని చెప్పి లోహాను ♦ యంబైన యొక్క

1. మంత్రవిత్తఁతులార.

ఘనకటాహంబు చ ♦ క్కనఁ బొయ్యిమీఁద
నినిచి తైలంబందు ♦ నిండఁబోయించి
యనలంబు సమకొల్పి ♦ నటఁ బొంగు వచ్చు
నెడఁ బ్రధానులఁ జూచి ♦ యిట్లనె మీకు
నెడపక యేనిచ్చు ♦ నీ యౌషధముల
నే నిజం బొల్లక ♦ యిలఁజేఁడు మీరుఁ
బూనిపాపముత్రోవఁ ♦ బోవుచున్నారు
తుది నిట్లు నయెనేనిఁ ♦ ద్రుంగు మీ రాజ్య
పదమని ఘోరశా ♦ పము నిచ్చి కడకఁ
జేరి శ్రీగురువును ♦ శివునిఁ దలంచి
ధారుణీపతియును ♦ దన కొల్వు వారు
వెఱఁగందఁ గొప్పెర ♦ వీక్షించి యుతికె
మఱఁగఁ గాఁగిన తైల ♦ మధ్యభాగమునఁ
గడఁగి సేతువుఁ గట్టఁ ♦ గాఁ బూన్చి నలుఁడు
వడినార్చి వేసిన ♦ వారాశి నడుమఁ
బృథుతర ధ్వని లోఁ గు ♦ భిల్లనఁ బ్రథమ
పృథివీధరము నిట్టఁ ♦ బృథివిఁ బడ్డట్లు
ఆగతినుతికి న ♦ య్యాన దేలి మునిఁగి
వేగంబె ప్రాణముల్ ♦ విడిచి వెల్లుతికి
మునిఁగి వెంపఱవిచ్చి ♦ ముద్దయై రూపు
చెడియున్న నత్తఱిఁ ♦ జేరి వీక్షించి
సచివులు వరుస నౌ ♦ షధములు వైవ
పచరించుటయు భూమి ♦ పాలవరుండు
వారలతో మీరు ♦ వైచు నౌషధము
నేరుపు నను నాకు ♦ నెఱిఁగించి కాని
వైవకుండనవుడు ♦ వారు భీతిల్లి
దేవ నీకిట్లు చిం ♦ తింపఁగఁ దగునె
మతి మహీనృపతి న ♦ మ్మగఁ జాల ననుచు
నతఁ డిచ్చె మాచేతి ♦ కౌషధ ప్రతతి
నేమును మీ చిత్త ♦ మెఱుఁగమిఁ జేసి
యీ మహా దురితంబు ♦ కిచ్చగించితిమి
అడరి విశ్వాస మ ♦ హాపాతకంబు
కడక నీ యపకీర్తి ♦ గలిగె లోకముల

నురకయు పలుమాఱు ♦ నొత్తిలి చెప్ప
వెఱతు మాలింపు మా ♦ విన్నపం బనిన
మందుల నిక్కంబు ♦ మది నెర్గ పలసి
యందులో మొదలింటి ♦ యౌషధం బపుడు
వేయించుటయు శుద్ధ ♦ విశదవర్ణమున
నాయితంబై మార్ద ♦ వాపేతమైన
సిద్ధునిమేను వీ ♦ క్షించి (తద్) వచన
పద్ధతి నిజముగఁ ♦ బతి నిశ్చయించి
యితఁ డిందు బ్రతికిన ♦ నిలకెల్లఁ దానె
పతియగు నసమాన ♦ బలరూఢుఁ డనుచు

నున్నమందులు వైవ ♦ కుండ మాన్పుటయు
నన్నరేంద్రునకు వా ♦ రనిరి వెండియును
నింక నన్నియు వేయు ♦ నిమ్ము భూనాథ
శంకింప కిట్టి యు ♦ సత్యంబు కోర్చి
కనియెడు ఫలమేమి ♦ కాఁగలకీడు
నొనరు మేలును మాన్ప ♦ నొక్కని వశమె
సీతకై తపసియై ♦ చెఱఁ గొనిపోయి
దైతేయవిభుఁడు నే ♦ ధర్మముఁ బొందెఁ
దఱివేచి మాయజూ ♦ దమునఁ బాండవులఁ
బఱచి యే ఫలసిద్ధిఁ ♦ బరఁగె రారాజు
బతిమాలి కపట రూ ♦ పమున గౌతముని
సతిఁబొంది యింద్రుఁ డే ♦ సౌఖ్యంబు నొందె
ననిశంబు కపట మే ♦ షాకృతి మునులఁ
దునుము వాతాపికిఁ ♦ దుదనేమి గలిగెఁ

గావున నన్యాయ ♦ కార్యచింతనము
భావింప నఖిల వి ♦ పత్కారణంబు
మఱి యదియునుగాక ♦ మానవాధిపులు
మొఱకులై దుర్మార్గ ♦ మునకుఁ జొచ్చినను
సామజంబులు తెగి ♦ చంపఁ జూచినను
బాములు వెనువెంటఁ ♦ బడి కఱచినను
ఘనవారధులు మేర ♦ కడచి వచ్చినను

జనదని వారింప ♦ శక్యమే ప్రజకుఁ
దప్పులు గలిగిన ♦ దండింపఁ గాక

తప్పనాడుట రాజ ♦ ధర్మమా యనుచు
నలరంగఁ దనునోవ ♦ నాడినవారి
పలుకుల కలిగి యా ♦ పార్థివేశ్వరుఁడు
మన్నింపు మనియెడు ♦ మందె మేలమున
నిన్నిమాటలు కాఱు ♦ లేమి యాడెదరు
మనమునఁ గొంకక ♦ మాటి మాటికిని
నను మీరు శాసింప ♦ నాకు నేలికలె
నాపంపు చేసి మీ ♦ న్నకయుండు మీరు
పాపంబునకు నేమి ♦ పని విచారింప
నీ నిమిత్తంబున ♦ నే దోషమైన
రానుండు మాకు నూ ♦ రకయుండు డింక
ననిన మాఱాడక ♦ భయఁపడి వగల
మునిఁగి కన్నీరొల్క ♦ మొగములు వంచి
తలఁగిరి మంత్రులం ♦ దఱుఁ గొల్వు విచ్చి
యెలమి నంతఃపురి ♦ కేగె వల్లభుఁడు
నంతట రాజ్యంబు ♦ పతఁడుఁ దదీయ
సంతానమును [1]సిద్ధ ♦ శాపానఁ బొలిసె.
వ్యాళియు [2]బల్లిదుం ♦ డనుచు భూజనము
లోలిఁ బూజింపఁ బెం ♦ పొందె వెండియును

గోరక్షుని వృత్తాంతము.

గుణరత్న నిధియును ♦ గోరక్షుఁ డనఁగఁ
బ్రణుతికి నెక్కు గో ♦ రక్షుని శిష్య
వరుఁడొక్క సిద్ధుఁడు ♦ ర్వరలోనఁ గలయఁ
దిరిగి పెంపున గౌళ ♦ దేశంబులోనఁ
బ్రవిమలంబైన సౌ ♦ రాష్ట్ర సోమేశ
భవనాగ్రమంటపా ♦ భ్యంతరసీమఁ
దను నెల్లవారును ♦ దగిలి సేవింప
వినుత ప్రసంగ ప్ర ♦ వీణుఁడై యున్న
నత్తరి నా మండ ♦ లాధీశ్వరుండు
చిత్తంబులోఁ దన ♦ ర్చినభక్తికలిమి
నమ్మహాదేవుని ♦ నర్చింప వచ్చి
క్రమ్మఱి చనుచు నా ♦ ఘనుని వీక్షించి

1. సిద్ధశాపమునం బొలశ 2. బెల్లెగుం డ్డనుచు

యతని నామమును మ ♦ హానుభావమును
చతురతయును సదా ♦ చారంబు నచటి
జనులచే విని సంత ♦ సమును నచ్చెరువు
మనమునఁ బెనఁగొన ♦ మత్పురంబునకు
ననఘాత్మ విచ్చేయు ♦ మనుచుఁ బ్రార్థించి
ఘనశిబికారూఢుఁ ♦ గావించుకొనుచుఁ
జనిచని ముందటఁ ♦ జంపకాశోక
ఘనసార మధుర ష ♦ డ్గ్రంథ మాకంద
వకుళ చందన సింధు ♦ వార మందార
లికుచ దాడిమ కద ♦ ళీ నారికేళ
నారంగ తాళ పు ♦ న్నాగ హింతాళ
భూరుహవ్రాత ప్ర ♦ భూతశాఖాగ్ర
సంచరత్కలకంఠ ♦ శారికా కీర
చంచరీకానీక ♦ సమ్మదా రావ
వాచాలమై యొప్పు ♦ వనమధ్యవీథి
వీచికాందోళన ♦ వికచారవింద
కుముద నీలోత్పల ♦ కుసుమపరాగ
సముదయ వాసిత ♦ సలిలమై విపిన
దేవతాకరతల ♦ స్థిత దర్పణంబు
కై వడిఁ గడునొప్పు ♦ కమలాకరంబు
కెలన వాసంతికా ♦ గేహాంతరమునఁ
జలువమించిన మంచి ♦ సైకతస్థలము
విడిదలపట్టు గా ♦ వించి యొక్కింత
వడి విశ్రమించి య ♦ వ్వన కేళి లీల
నలవోక మెలఁగుచు ♦ నపుడు దాఁగూర్పు
తలిరాకుఁబోఁణిఁ జి ♦ త్తము నందుఁ దలఁచి
పరువంపుఁ బూఁదేనె ♦ బాసటఁ బడిన
మరువాలు దూపుల ♦ మర్మముల్ నాటు
గాటంబునకుఁ జాలఁ ♦ గంపించి రతుల
తేటలై మించు నా ♦ తెఱవ లీలాది
భావంబులును మృదు ♦ భాషలు ననమ
లావణ్య గతులుఁ గ ♦ లా వివేకములు
రూపురేఖలు నవ ♦ రూఢ యౌవనముఁ

జూపులయొరపు న ♦ చ్చునఁ బోసినట్లు
మది నిల్పి మెలుపారు ♦ మలయమారుతము
పొదలెడువిరహాగ్నిఁ ♦ బ్రోదిగావింప
నంతకంతకు దట్ట ♦ మై నెట్టుకొనిన
సంతాపమునఁ బొందిఁ ♦ జరపఁగా లేక
పరిచారవర్గులఁ ♦ బంపి యా సిద్ధ
వరుని రప్పించి సౌ ♦ వర్ణ పీఠమున
నునిచి సమ్మతి పూజ ♦ లొనరించి వినయ
మొనయ నిట్లనె భువి ♦ నెల్ల విద్యలను
ఘనులంచు మి మ్మనే ♦ క ప్రకారములఁ
జనులు నుతింతు రా ♦ శ్చర్యంబుగాఁగ
ననయంబు భవదీయ ♦ మగు మంత్రశక్తిఁ
గనుఁగొనఁ దివిరెడుఁ ♦ గౌతుకం బాత్మ
సొలవఁగ నిజముగాఁ ♦ జూపఁగా వలయు
వెలయ నాకర్షణ ♦ విద్య మా కనిన
నాపురుషశ్రేష్ఠుఁ ♦ డల్లన నవ్వి
రూపింప మద్గురు ♦ రూఢ్యుపదేశ
మేపార నెఱిఁగినే ♦ నెఱిఁగింతు నరయ
భూపాల వేఁడ మ ♦ ద్భుతము వేఱొకటి
నాపుడు నమ్మహీ ♦ నాయకుం డనఘ
యీ విద్యపైఁ బ్రీతి ♦ యెంతయుఁ గలదు
నాకును నిపుడు మ ♦ న్మథ ప్రీతి నొకతె
నీ కందువను జూపు ♦ మింతియ చాలు
ననుటయు నతని ప్రే ♦ మాతిశయంబు
మనమునఁ గాంచి య ♦ మ్మదిరాక్షియున్న
గుఱుతును బ్రాయంబు ♦ కోలఁదియుఁ బేరుఁ
దెఱఁగొప్ప నడిగి య ♦ తి స్థిరధ్యాన
ధీరుఁడై మంత్రాధి ♦ దేవతఁ దలఁచి
సారంబుగాఁ గొంత ♦ జప మాచరించి
మీఁదుఁ జూచుచు మిట్టు ♦ మిడిచి హుంకార
నాదంబు చెలఁగ ము ♦ న్నవలీల మెఱసి
యాకర్షణముచేసి ♦ యానాథుఁ డప్పు
డాకాంత పలుదోము ♦ నవసరం బగుట

పొదిగొను బహువిధ ♦ పుష్ప వాసనల
వెదజల్లుచును వెస ♦ [1]వ్రేల్మిడి వైచి
రచితాంగరాగ సౌ ♦ రభ వాసనలను
బచరించి కట్టిన ♦ పసని దువ్వలువఁ
గనకకుంభముల బిం ♦ కము పిసాళించు
ఘనకుచద్వయకాంతిఁ ♦ గప్పి క్రొన్నిగ్గు
లొలయఁ గక్షముల బా ♦ గొనరించి మించు
గలభూషణంబులు ♦ గదియఁ గీల్కొలిపి
రాజితంబగు పద్మ ♦ [2]రాగ పుంగరము
తేజంబు పిడికిట ♦ దీటుకొనంగ
మెలుపొందఁ బూనిన ♦ మించుటద్దముల
నలరారు నిజవద ♦ నాబ్జమండలము
నొనరిన ప్రేమ నొం ♦ డొంటిఁ బూజింపఁ
గొనకొన్న మత్తచ ♦ కోరంబు లనఁగఁ
తెగగల్గి యింపారు ♦ తెలిగన్నుదోయి
నిగుడించి సమదృష్టి ♦ నిల్పి దక్షిణపుఁ
గరమున నఖకాంతి ♦ కలితమై మించుఁ
బురడించు పలుకఱఁ ♦ బూని తాంబూల
రసనిరంతరరాగ ♦ రంజితం బగుచుఁ
బొసఁగ దాడిమబీజ ♦ ముల గేలిసేయు
దంతపఙ్క్తికిఁ జారు ♦ తర కుందముకుళ
కాంతివిశేషంబుఁ ♦ గల్పించుచున్న
యునికిని వచ్చి యా ♦ యుర్వీశుమ్రోల
నొనరంగ నిలిచి య ♦ ట్లున్న చందంబుఁ
జూచి యచ్చెరువంది ♦ సుందరిఁ గదియఁ
జూచు నాతని తమిఁ ♦ జూచి వారించి
నరనాథ ! యాకర్ష ♦ ణ ప్రభావమున
నరుగుదెంచినయట్టి ♦ యంగనామణికిఁ
దెలివి చాలదు మంత్ర ♦ దేవతమేన
నొలసియుండుటఁ జేసి ♦ యును బొందఁదగదు
క్రమ్మఱఁ బంపు ట ♦ ర్హంబంచు నతని
సమ్మతి సిద్ధుఁడా ♦ చందంబు చేసె

---

1. వెల్మిడి. 2. రవియుంగరము.

నయ్యెడ వెండియు ◆ నమ్మహీ పాలుఁ
డయ్యోగిఁజూచి కా ◆ యజుకేళి గతులఁ
దిలకించు కామినిఁ ◆ దేవచ్చుఁ గాకఁ
కలుగునే బాలికా ◆ కర్షణంబనుచు
నతఁ డడిగినఁ జెప్పి ◆ నట్లయా ననుచు
జతురత మద్గురు ◆ స్వామిఁ దలంచి
రప్పింతు చెప్పుమా ◆ రాజన్య యనిన
నప్పుడా పార్థివుఁ ◆ డతిచిత్ర మనుచుఁ
దనకొల్వు కన్యకా ◆ తతిలో నొకర్తు
మనమునఁ దలఁచి నా ◆ మము నున్నతావు
నెఱిఁగించుటయుఁ ◆ బ్రీతి నెప్పటియట్ల
వఱలు మంత్రాధిదే ◆ వత సంస్మరించి
కరతలం బెత్తి యా ◆ కర్షించి (వేగ)
మరువంపుమొలక మ ◆ న్మథు కరవాలు
రతికేలితమ్మిన ◆ ర్మంపుఁజే చిలుక
లతకూన పసిఁడిస ◆ లాక పూమొగ్గ
తొలకరిమెఱుఁగు ముం ◆ దల చంద్రరేఖ
కలికి పుత్తడిబొమ్మ ◆ కడిగిన కల్వ
యననొప్పు బాలిక ◆ నవనీశు మ్రోల
నునిచె నుంచుటయును ◆ హోయని మెచ్చి
తలయూఁచి పెక్కు వి ◆ ధంబులఁబొగడి
యలఘుభూషణవిశే ◆ షా నర్ఘ్యపాద్య
కనకాంబరంబులఁ ◆ గట్ట నిచ్చుటయుఁ
గనుఁగొని నగి మహీ ◆ కాంత ! మద్గురువు
నుపదేశమునఁ గన్న ◆ యోగ మొక్కటియు
నపరిమితంబైన ◆ యర్థంబు గాక
మన్నించి యిచ్చు నీ ◆ మణిభూషణాదు
లెన్నియైనను మాకు ◆ నేటికిననుచు
నర్థిజాతంబున ◆ కవియెల్ల నొసఁగి
పార్థివుం డనుపఁదా ◆ బదమున కరిగె
నయ్యెడ నినుఁడు దో ◆ షాగము శంకఁ
జయ్యనఁ దొలఁగిన ◆ జాడ నస్తాద్రి
చాటున కరుగ ని ◆ జప్రియుఁ జూచి

సూటి నన్యుని నింకఁ ♦ జూడ నారాజు
నైన నన్నట్లు గా ♦ [1] ఢానురాగమును
బూని పద్మిని రయం ♦ బున మోమువంచె
దెసల సంధ్యా [2]జల ♦ స్తిమితంబు లగుచు
ననులొత్తు తిమిరబీ ♦ జంబులో యనఁగ
వనజాతముల వెలు ♦ వడి వికసింప
మొనయు నీలోత్పల ♦ ముకుళ జాతముల
నలమి పాదుల మూతు ♦ లల్లనఁ జేర్చి
యెలదేఁటి కదుపు లె ♦ ల్లెడ నుల్లసిల్లె
నలి నాకభువనంబు ♦ నకు సుధాశనులు
తళుకుసుపాణి ము ♦ త్యాల మేల్కట్లు
గట్టిన గతి తార ♦ కా వితానంబు
దట్టమై యంబర ♦ స్థలిఁ బొల్పుమీఱెఁ
గినుకఁ గైకొని మీన ♦ కేతుఁడు విరహి
జనముపై వైచిన ♦ చక్ర మనంగఁ
గ్రొత్త మించులు గిఱి ♦ కొనఁ దూర్పుఁ గొండ
నెత్తంబుపైఁ దోఁచె ♦ నీరజారాతి
ఆ సమయంబున ♦ నమ్మహీనాథుఁ
డాసిద్ధవరుని వెం ♦ పాత్మ నూహించి
వితత సమాకర్ష ♦ విద్య యీభంగి
నితనికి సిద్ధించె ♦ నెద్దాని కలిమి
బలిమి నెవ్వని ప్రియ ♦ భామినినైన
నెలమి రప్పించి ని ♦ జేచ్ఛఁ గ్రీడింపఁ
గలవాఁడు వీని నే ♦ గతినైనఁ జంప
వలయు (నంచు) నిజాప్త ♦ వరుల మంత్రులను
రప్పించి తన విచా ♦ రము వారితోడఁ
జెప్పిన మనమునఁ ♦ జింతించి యకట
యీకుచ్ఛితపు బుద్ధి ♦ యీ నృపాలునకు
నేకీడు రా నింత ♦ యొసఁగునో కాక
వలదన్న మానెడు ♦ వాఁడు గాఁ డితఁడు
దెలుపరాదింక నే ♦ తెఱఁగొకో యనుచుఁ
గలఁగి యొండొరులు మొ ♦ గంబులు చూచి

1. గూఢ ననురాగ మొదవ. 2. సమాసిక్తంబు. 3. నెదిరిన.

తలల వంచుటయుఁ ♦ ప్రధానుల లోనఁ
జనవరియగు నొక ♦ సచివుఁడా విభునిఁ
గనుఁగొని దేవ యీ ♦ కపట కర్మమునఁ
దగునె వర్ణాశ్రమ ♦ ధర్మబోధకులఁ
దెగ నాజ్ఞసేయ ధా ♦ త్రీ నాయకులకుఁ
బిలిపించి మది నీవు ♦ ప్రియపడి యడుగఁ
దలకొని తన మహా ♦ త్త్వము చూపెఁగాక
సొలవక సంసార ♦ సుఖములు రోసి
యెలమి యేకాకియై ♦ యీరీతిఁ దిరుగు
నతఁడేల చేయుఁ [1]బ ♦ రాంగనాసక్తి
నితరుల భంగి నూ ♦ హింతురే యిట్లు
తొలితొలిఁ బ్రార్థించి ♦ తోడి తెచ్చుటకు
ఫలమెయిప్పుడు చంపఁ ♦ బంపు మనుటయు
నలఁకువులేక మ ♦ హాత్ములఁ దొడర
వలదు నిష్కారణ ♦ వైరంబు పూని
నావుడు వినియు వి ♦ నని చెవుల్ చేసి
భూవల్లభుఁడు ప్రొద్దు ♦ వోయె మీరింక
పదఁడని యనిపి య ♦ భ్యంతర కేళి
సదనంబునకు నేగి ♦ శయనించె నంత
నల దేవశిల్పి జం ♦ భారి కొల్వునకు
నెలమి నిర్మించిన ♦ నెర [2]హేమమేడ
పొలుపున నరుణ వి ♦ స్ఫురణఁ గెంపారి
విలసిల్లు నుదయాద్రి ♦ విపుల శృంగమున
ఘనమైన మాణిక్య ♦ కలశమో యనఁగ
వనజమిత్రుఁడు తూర్పు ♦ వంక సొత్తెంచెఁ
దదనంతరమున ను ♦ ద్ధతి నిజాస్థాన
సదనంబుకేతెంచి ♦ జననాయకుండు
రత్నగోరక్షుని ♦ రప్పించి కపట
యత్నంబు నిరతి మి ♦ థ్యా వినయంబుఁ
గావించి మ్రొక్కి యె ♦ క్కడ మీకు నుండఁ
గా వేడ్కయయ్యె న ♦ క్కడికి విచ్చేయుఁ

1. జేయన్యయాంగనాశక్తి. 2. వ్రాత ప్రతినిబట్టి యీపాఠము గ్రహింపఁబడినది. పైడి మేడయని సవరించిన సవరింపవచ్చును.

డని వీడుకొని వేల ♦ మటు దాఁటిపోవ
ననిపించుటయుఁ బ్రీతి ♦ నతఁడు సౌరాష్ట్ర
పురికిఁ గ్రమ్మఱ సాగి ♦ పోవుచుండఁగను
ధరణీశుఁ డచట గు ♦ ప్త ప్రకారమునఁ
దెగువమీఱఁగ మృత్యు ♦ దేవతా సదృశు
లగువారిఁ బిలిచి మీ ♦ రతని యత్నమునఁ
బట్టి నట్టడవిలో ♦ పలఁ దలఁగొట్టి
రట్టుగాకుండ భో ♦ రన నొకచోటఁ
బాతి రండని వెంటఁ ♦ బంపిన వారు
నాతని రయమున ♦ నరిగి యా సిద్ధు
పిఱుదుగూడనె యేఁగి ♦ పెడగేలుఁ గట్టి
తఱిమి కాననభూమి ♦ దరికి నీడ్చుటయు
వారిఁ గన్గొని సిద్ధ ♦ వరుఁడు మీకేల
దోరించి చన నరేం ♦ ద్రుఁడు మమ్ము నేమి
చేయఁ బుత్తెంచెఁ ♦ జెచ్చెర నట్లుచేసి
పోయి యాతనికిఁ జె ♦ ప్పఁడు మొదం బెసఁగ
ననుటయు యోగితో ♦ నా భటు లనిరి
పనుపడ మారాజు ♦ బంపె నిర్జంప
నిలఁ బరాధీనుల ♦ కేలిక మనసు
కొలఁది నేపనియైన ♦ కోరి కావింప
వలయును గాని కే ♦ వల పాపములకుఁ
దలఁగెద మనరాదు ♦ దలఁగిన యపుడె
మేకొనవలయు స్వా ♦ మి ద్రోహముకని
భీకరంబుగఁ గిన్క ♦ బిట్టు వ్రేయుటయు
నతని కంఠము దాఁకి ♦ యవ్వాఁడి వాలు
శతఖండమై మహీ ♦ స్థలమునఁ దొరఁగె
నది చూచి విస్మయం ♦ బడరి యందంద
పొదివి కుంతంబులఁ ♦ బొడిచిన నవియు
పొడి పొడియయె నంతఁ ♦ బోవక శిలల
పడినెత్తి నడునెత్తి ♦ వైవఁదోడ్తోన
శకలంబులై యున్నఁ ♦ జలమున మఱియుఁ
బ్రకటంబుగాఁ గాష్ఠ ♦ పటలంబు పేర్చి
యనలంబు దరికొల్పి ♦ యందులో వైవఁ

బొనుపడి భస్మమై ♦ పోయె నయ్యగ్ని
దాని తీరును జూచి ♦ తత్కంధరమున
గూనగిల్లఁగ నెత్తు ♦ కోలుగుం డొకటి
గట్టి యెంతయు లోఁతు ♦ గల యట్టిమడుఁగు
పట్టునఁ బడఁద్రోచి ♦ పై రాళ్లు వైచి
తేలకుండఁగఁ జూచి ♦ దిగ్గున మరలి
యాలస్యముడిగి ని ♦ జాధినాథునకు
నా విధంబెఱిఁగింప ♦ నరిగి రాలోన
వేవేగ బంధన ♦ విరహితుం డగుచుఁ
దా వారికంటెను ♦ దనరి తీవ్రముగ
భూవిభు నెదుట నే ♦ ర్పున వచ్చి నిలిచి
యోరాజ మదిఁగృప ♦ యొక్కింత లేక
దారుణాసురవృత్తిఁ ♦ దవిలి తన్నిట్లు
సమయింపు మని పంపఁ ♦ జనునె నీ కింత
తమకించి నాదెస ♦ తప్పేమియైనఁ
గలిగిన రాజవు ♦ గావె శిక్షింప

... ... ... ... ... ... ... ... ...

యే కారణము లేక ♦ యీరసం బొదవ
మాకు నల్గితివి భూ ♦ మండలాధిపులు
సిద్ధుల నెలమిఁ బూ ♦ జింతురు గాని
బద్ధవైరమున ని ♦ ర్బంధంబు చేయ
రటుగాన నీ దురి ♦ తాతిరేకమునఁ
గుటిలాత్మ భవదీయ ♦ కుల మెల్లఁ బోయి
నీరాజ్య భారంబు ♦ నీకిటమీఁదఁ
బూరగింపక చెడి ♦ పోవుఁ గాకనుచుఁ
బరుషాక్షరములుగాఁ ♦ బలికి యా సిద్ధుఁ
డరిగెను స్వేచ్ఛమై ♦ నంత తదీయ
శాపాగ్నిఁ గులమును ♦ స్వీయము రాజ్యంబు
నే పణంగెను బోవు ♦ నే యిట్టి కీడు

కృష్ణకందారభూపుని కథ.

రమణీయమగు మహా ♦ రాష్ట్రదేశమున
నమిత వైభవముల ♦ కాస్పదంబైన
కందారమను పురి ♦ గలదు తద్విభుఁడు

బంధురకీర్తి సా ♦ భాగ్య సంపన్నుఁ
డతి ధైర్యశాలి మ ♦ హాదాన శీలి
వితత తేజుఁడు వైరి ♦ వీర భీకరుఁడు
సకల కళావేది ♦ సన్మార్గ [1]చారుఁ
డకలంకమతి విన ♦ యాన్వితుం డన్య
భామినీదూరుఁ డ ♦ ప్రతిమప్రతాప
ధాముఁడు గృష్ణ కం ♦ ధార భూపాలుఁ
డతఁ డతినియతిమై ♦ నర్ఘ్యతోయములు
ప్రతిదినంబును హేమ ♦ పాత్రిక నునిచి
తనకు నందించినఁ ♦ దరణి గైకొనుచుఁ
జను నభంబునకుఁ ద్రి ♦ సంధ్యలయందు
సురలు తచ్చరితంబు ♦ చూచి హర్షించి
గురుమతి నభివృద్ధిఁ ♦ గోరుచుండుదురు
ఇట్టి మాహాత్మ్యంబు ♦ నిట్టి వైభవము
నిట్టి భాగ్యము లోక ♦ మెల్ల నుతింప
నుర్వి పాలింపుచు ♦ నుండి యారాజు
సర్వజ్ఞుఁ డొకనాఁడు ♦ సౌధాగ్రసీమ
నిలిచి నాగరలోక ♦ నియత ప్రచార
మెలమిమై వీక్షించు ♦ నెడ [2]మాదిఁ గాని
నెలఁతుక నగ్నయై ♦ నీరాడుదాని
లలిత లావణ్య వి ♦ లాస భావములు
తప్పక కన్గొని ♦ [3]దర్ప కాస్త్రముల
రొప్పిన నిజధైర్య ♦ మూఁతయుఁ దప్పి
తన పెంపుఁ దొల్లిటి ♦ తగవును మఱచి
మనమునఁ దత్సంగ ♦ మంబు వాంఛింప
నమ్మఱునాఁడు సం ♦ ధ్యా సమయమున
నిమ్మల నానృపుఁ ♦ డిచ్చు నర్ఘ్యములు
ముందటి వలెఁ బ్రియం ♦ బున నేగుదెంచి
యందుకొనం డయ్యె ♦ నరవిందమిత్రుఁ
డది గనుఁగొని ఖిన్నుఁ ♦ డై యతఁ డాత్మ
నిది యేమి చిత్రమో ♦ యినుఁడు నావలన
నెఱవైన కృపఁదప్పె ♦ నేఁడింక నేది

1. నరసిండకలంక. 2. నెడమదిదాని. 3. ధర్మశాస్త్రముల.

తెఱఁగొకో యనుచుఁ జిం ♦ తిలి (ధర్మశాస్త్ర)
(విదుల) రప్పించియ ♦ వ్విధ మెఱిఁగింప
మదిఁదలపోసి య ♦ మ్మానవ పతికి
వార లిట్లనిరి భూ ♦ వర నీవు ధర్మ
చారిత్రుఁడవు సర్వ ♦ జనసమ్మతుఁ డవు
సారసదాచార ♦ సరణి సన్మనులు
గారు నీ కెన పాప ♦ కర్మ మెయ్యెడల
నేదెస రూపింప ♦ నెఱుఁగరా దనిన
నేదోష బుద్ధి నేఁ ♦ డొసఁగెనో గాక
కమలబంధుఁడు నేఁడు ♦ గై కొనఁ డయ్యె
నమర నీచేతిచే ♦ మార్ఘ్య పాత్రంబు
నావుడు నమ్మహీ ♦ నాయకుం డాత్మ
భావించి [1] యపుడు వి ♦ ప్రతతి కిట్లనియె
వినుఁడు నా మది నుద్భ ♦ వించిన దురిత
మనఘాత్ములార సౌ ♦ ధాగ్రభాగమునఁ
గరమర్థి నేనుండ ♦ గత వాసరమునఁ
బురజనవ్యాపార ♦ ములు గనుఁగొనుచు
నపగతవసనయై ♦ యజిన [2] కారకుని
చపలాక్షి యొక్కతె ♦ సలిలంబు లాడఁ
జూచిన నా లోన ♦ సుందరిఁ గవయఁ
జూచితి నాలోన ♦ సూనాస్త్రుఁ డేయ
వడిఁ బురాకృత కర్మ ♦ వశమున నిట్టి
చెడుబుద్ధి పొడమెఁ జే ♦ సిన పుణ్యమెల్లఁ
గాసియై పోయె పాం ♦ కము దప్పె నింక
నా పరివారెల్ల ♦ నవ్వఁ బాలైతి
నుల్లంబులోపల ♦ నొరుల భామినులఁ
దల్లుల మాఱుగాఁ ♦ దలఁచెడి మాకు
నీ మహాపాతక ♦ మేల సిద్ధించె
నేమిట నీదోష ♦ మేమి తరించు
ననుచుఁ బశ్చాత్తప్తుఁ ♦ డగు రాజుతోడ
ననిరి భూసురులు ప్రా ♦ యశ్చిత్త విధము
గల దిట్టి పనికి నా ♦ కర్ణింపు మధిప

---

.1 యవ్విప్రపతికి నిట్లనియె. 2. నారకుని.

లలి నీవు చూచిన ♦ లలన చందముగ
నినుమున నొకరూప ♦ మిపుడు చేయించి
ఘనవహ్ని నదియటు ♦ కాఁగ నూఁదించి
కడుముదమున వచ్చి ♦ కౌఁగిటఁ జేర్ప
నడఁగెడు నీపాప ♦ మనుటయు నట్ల
గావించి వారల ♦ కడకుఁ దెప్పించి
భావగతంబైన ♦ పాప మందఱును
వినఁగఁ జెప్పుచు నుగ్ర ♦ విస్ఫులింగములు
గనుకలి చెదర భీ ♦ కరభంగి నున్న
పరితప్తలోహరూ ♦ పముఁ బ్రీతిఁ గదిసి
పరిరంభణము చేయు ♦ పాట నవ్విభుని
నలమి చేపట్టి న ♦ య్యనఁ బాయఁ దిగిచి
రెలమి భూసురవరు ♦ లెల్ల నంతటను
నతని దోషము వాసె ♦ నరవిందహితుఁడుఁ
బ్రతివాసరంబుఁ బూ ♦ ర్వప్రకారమున
నలరి చేకొనుచుండె ♦ నర్ఘ్యపాద్యములు
వెలయ నీగతి నిజ ♦ వృజిన నిర్ముక్తిఁ
గని ధర్మశాస్త్రాధి ♦ కారులకెల్లఁ
గనకాంబరాదుల ♦ గ్గలముగా నొసఁగి
ఘనసమ్మదమ్ము వి ♦ క్రమముఁ బాడియును
జనులెల్లఁ బొగడ రా ♦ జ్యము సేయుచుండె
నటుగొన్ని దివసంబు ♦ లరుగ నాతనికిఁ
బటుతరంబైనట్టి ♦ పాపయోగమునఁ
దొడరెఁ గుష్ఠవ్యాధి ♦ తోడనె తునిసి
పడియెఁ గరాంగుళ ♦ పాదాంగుళములు
ముడిఁగెఁ గర్ణములు మో ♦ మునఁ గంతు లొదవెఁ
గను నుబ్బెఁ బెదవు లం ♦ గంబులు నెల్లఁ
దడిసెఁ బెజ్జెమటలఁ ♦ దలమయ్యె జిహ్వ
మడఁగె నాసాగ్రంబు ♦ నుడమలు ముడిసె
పిక్కలు పద నింకె ♦ బీటలు వాఱెఁ
గక్కసమ్మగఁ బొర ♦ గప్పె నేత్రములు
వేమాఱు పై గోఁక ♦ వెడలె రక్తంబు
చీమును నింతింతఁ ♦ జేరరాకుండ

నడరె దుర్గంధంబు ♦ నందంద ముసిరె
బెడఁగు మక్షిక మీాపి ♦ వెట్టె నయ్యెడలఁ
దొడిఁదొడిఁ బురువులు ♦ దొలువంగఁ జొచ్చె
విడువ కీరీతిఁ బ ♦ ర్వెడు తెవు లణఁపఁ
బూని యనేక ల ♦ ద్భుతమైన మందు
లానృపాలున కిచ్చి ♦ రవి వృథాయయ్యె
మఱియంత నొకనాఁడు ♦ మానవాధిపుఁడు
తెఱఁగొప్పఁ దనకూర్మి ♦ తెఱవ నీక్షించి
మదిరాక్షి యీాగతి ♦ మందిరాంతమున
నొదిఁగి యుండఁగఁ జాల ♦ నోరంతప్రొద్దు
నటుపోయి వచ్చెద ♦ నా వేఁటలీల
నటవీస్థలమునకు ♦ ననిన నయ్యింతి
వదలక నాథుతోఁ ♦ వలదు నీకధిప
పదచార మలవాటు ♦ పడదు నీకధిప
కరిహయా రోహణ ♦ క్రమశక్తి లేదు
తిరముగా మృగముల ♦ దృష్టింపరాదు
గుఱిబాణసంధాన ♦ కుశలత్వమునకుఁ
గరములు సాగవే ♦ గతివేఁట జరుగుఁ
బనిలేని యలజడిఁ ♦ బడి వ్రోవనేల
వనభూములకు నని ♦ వారింపఁ బూర్వ
పరిచిత మృగయాను ♦ బంధుఁడై మనసు
మరలింపలేక యు ♦ మ్మలికంబు తోడ
నందలం బెక్కి యొ ♦ య్యన నేఁగి మృగము
బృందంబు నెనఁబెట్టి ♦ వేఁట లాడించి
క్రమ్మఱఁ దనపురి ♦ కై వచ్చి వచ్చి
యమ్మార్గమున నలి ♦ లాశయం బొకటి
గని దప్పిగొనుటయు ♦ గరగవాఁ డపుడు
వెనుకఁ జిక్కుటయుఁ ద ♦ ద్విమలతోయములు
ద్రావి దేహమున ర ♦ క్తంబునఁ జాల
నేవంబులగు చీర ♦ లెడలించి మేన
నొదవిన చెమటతో ♦ నుదకంబులాడి
యుదికిన శాలువు ♦ నొనర ధరించి
నగరికి వచ్చి న ♦ న్నతి వీరభటుల

తొఁగలను దొరల మం ♦ త్రుల వీడుకొలిపి
యనురాగ మొదవ న ♦ భ్యంతరంబునకుఁ
జని కుబుసంబు ల ♦ చ్చటఁ దివుచుటయు
వెస మేఘపటలంబు ♦ విరిసినఁ బ్రభలు
దెసలఁ బర్వఁగ నొప్పు ♦ దినకరుకరణి
విలసిల్లువిభుఁ జూచి ♦ విస్మయానంద
కలితాత్మ [1]యయి ప్రియ ♦ కాంత యిట్లనియె
దేవ నీమేన నొం ♦ దిన మహారోగ
మేవిధంబునఁ బాసెఁ ♦ నిది కడుఁజిత్ర
మెచ్చోటఁ దిరిగితి ♦ వెచటఁ గూర్చుంటి
వెచ్చటఁ బవళించి ♦ తేయాకుఁ దింటి
వే మహీరుట్ఛాయ ♦ కేగితి ఫలము
లేమి భక్షించితి ♦ వేలతాంతములు
తలఁబూని తెక్కడఁ ♦ ద్రావితి నీరు
తలపోసి చెప్పు మం ♦ తయు నాకు ననిన
వినుదేవి నేఁ బోయి ♦ వేఁటలాడించి
చనుదెంచుచోఁ జిక్కె ♦ సగ్గడవాఁడు
కడుదూరమున దప్పి ♦ ఘనమైన యెండఁ
బడి నీరుకందువఁ ♦ బరికించుకొనుచు
నడవిలోపల సలి ♦ లాశయం బొకటి
పొడగని యుదక మి ♦ మ్ములఁ గ్రోలి మేను
గడిగి [2]నిర్మలినాంశు ♦ కమ్ములఁ గట్టి
తడయక వచ్చితిఁ ♦ దత్ప్రభావంబు
గానోపు నింతకుఁ ♦ గారణం బనుచుఁ
దానది ఘనముగాఁ ♦ ద్రవ్వింపఁ దలఁప
నా రాజుదేవియు ♦ నా సలిలంపు
భూరిశక్తికిఁ జిత్త ♦ మునఁ జాల మెచ్చె
మఱునాఁడు నృపతి స ♦ న్మణి భూషణములు
మెఱయ మెఱుంగులు ♦ మీఱ మైకాంతి
కొమరొప్పగాఁ బెద్ద ♦ కొలువున నుండి
[3]కొమరుల నిజనియో ♦ గులఁ బిల్వఁ బంప
వారునువచ్చి భూ ♦ వరుఁ జూచి యతని

1. యుత. 2. నిర్మలివలింగమున. 3. కొమలనిజయోగుల,

దారుణ రోగంబు ♦ దలఁగి పోవుటయు
ఘన సమ్మదాశ్చర్య ♦ కలితులై రంత
మనుజ నాయకుఁ డాప్త ♦ మంత్రుల తోడఁ
దనపూఁపు చెప్పినం ♦ దలపోసి చూచి

... ... ... ... ... ... ... ... ...

దేవ క్లృప్తములైన ♦ తీర్థంబు లెల్ల
నీవసుంధర నున్న ♦ వెవ రెఱుంగుదురు
భావింప నదియును ♦ బటుపుణ్యసరసి
గావలయుటకు శం ♦ కాలవమైన
వల దట్టిదిక్కఁ ద్రవ్వ ♦ వారిపూరంబు
లలమినఁ గొఱఁతలే ♦ దటు గాక నింక
నడఁగుఁ గీర్తియు నప ♦ ఖ్యాతియు నొదవుఁ
జెడుఁ దీర్ఘపదము ని ♦ శ్చిత మిది యనిన
వారలతోడ భూ ♦ వరుఁడు నేనాత్మఁ
గోరి యొనర్పఁ జే ♦ కొనిన యీ కార్య
మెవ్వరు వలదన్న ♦ నింతఁ జాలింప
నెవ్విధంబునను మీ ♦ రెదురుపల్కకుఁడు
నావుడు వెఱచి మి ♦ న్నకయుండి రంత
వేవేగఁ బనివాండ్ర ♦ వేనవేల్ గూర్చి
యల సరోవరమున ♦ కరిగి యచ్చోట
జలదేవతా సమ ♦ ర్చనము గావించి
నిడుపు యోజనమును ♦ నింత వెడల్పు
కడులోఁతు నగునట్లు ♦ గా నిర్ణయించి
త్రవ్వింప నందు ♦ నూతన సలిలంబు
నివ్వటిల్లుట మాని ♦ నెఱెని దొల్లింటి
యుదకంబులును బోయె ♦ నురగలోకమున
కదిచూచి వెండియు ♦ నచ్చలం బెసఁగఁ
దడయక త్రవ్వింపఁ ♦ ద్రవ్వింప నీరు
పొడవణంగెనె కాని ♦ పొడసూపదయ్యె
నపుడు చింతాక్రాంతుఁ ♦ డై భీతినొంది
విపులాధిపతి మాత ♦ విధిని గర్హించి
మనమున నక్కట ♦ మంత్రుల మాట
విననైతి నాయవి ♦ వేకంబుకతన

సనుచితక్రియలచే ♦ నందునే ఫలము
పనిలేని సడియుఁ బా ♦ పముఁ గట్టుకొంటి
నలసి తెంతయు సిందు ♦ నధికారు లెల్ల
సొలసిరి త్రోవయుఁ ♦ జొప్పడదయ్యె
సని వితర్కించి గు ♦ ప్తాకారలీల
ననుదినంబును బట్ట ♦ ణాభ్యంతరంబు
గలయఁజరించి యొ ♦ క్కడ నెవ్వరైన
బలువిడిఁగూడి సం ♦ భాషించువారు
గలిగిన నటువంటి ♦ కడలకు నరిగి
నెలమి వారలవంక ♦ నేవిశేషములు
వినఁబడునో యని ♦ వేడ్క నాలించు
ఘనులైనవారలఁ ♦ గదిసి భాషించుఁ
బరువడి దేవతా ♦ భవనస్థులైన
పరదేశవాసుల ♦ భావంబు లరయు
నీరీతి మెలఁగెడు ♦ నెటి నొక్కనాఁడు
గోరంటకుం డను ♦ గోరక్షశిష్య
వరుఁ డొక్కరుఁడును భూ ♦ వలయంబు గలయఁ
దిరుగుచు ముదము సం ♦ ధిల్లఁ దత్పురికి
నేతెంచి మున్ను మ ♦ త్స్యేంద్రుఁ డీపాంత
నాతత ప్రియకరం ♦ బగు నొక్కమడువు
కెలన దుగ్ధము లార ♦ గించి యాచమన
మెలమిఁ గావించి తా ♦ నేఁగె నిందుండి
యవి సిద్ధసలిలంబు ♦ లయ్యె నానీరు
చవిగొన్నవారలు ♦ [1]చావుఁగరంబు
నడఁచి యాయుష్మంతు ♦ లగుదు రా మడువు
కడకేగి చూతము ♦ గాని రమ్మనుచు
తన శిష్యుఁ దోఁకొని ♦ తత్పదంబునకుఁ
జని కుంభభవపీత ♦ సలిలమై బయలు
[2]వడియున్న మున్నీటి ♦ బయలు చందమునఁ
గడు శూన్యమగు మహా ♦ గర్తంబు గాంచి
యచ్చెరువునుబొంది ♦ యాతెఱంగెల్ల
నచ్చటి జనముల ♦ నడిగి యెఱిఁగి

1. జాలనికరంబు. 2. బయలున్న.

యిట్టి పాపముసేయు ♦ నే నృపుం డనుచు
నెట్టన వగచి తా ♦ నిజదేశమునను
నాసీనుఁడై యుండె ♦ నట్లున్న యతని
డాసి యంతంతటఁ ♦ దగిలి వెన్వెంటఁ
గనిపెట్టుకొని వచ్చు ♦ కందరపతియు
నెనయువారలఁ జేరి ♦ యరం ... ...
... ... ... ... యుండిన ♦ యున్నట్లు దప్పి
కూరుట గోరంట ♦ కునితోడ శిష్యుఁ
డైన మోహనసిద్ధుఁ ♦ డల్లనఁ దనకుఁ
బానీయ తృష్ణయెం ♦ పగు చుండెననిన
నవలసమీపము ♦ నం దొక వెల్ల
లివిసి యా క్రింద న ♦ తి స్వచ్ఛమైన
జలములు చూపిన ♦ సమ్మదం బొలయ
నలయు ... ... ... ... ... ... ...
వెఱఁగంది దేవయా ♦ వెరవున మహిమ
నెరయ నిందును నీరు ♦ నిండింపరాదె
యనవుడు నతఁడంత ♦ నా శిష్యునితోడ
వినుము ... ... ... ... ... ... ...
వలనొప్ప నొక పతి ♦ వ్రత యావధూటి
పలుకున జలములు ♦ పడయంగవచ్చు
ననుచున్న చెవి యొగ్గి ♦ యాలించి కదిసి
వినుచున్నయట్టి పృ ♦ థ్వీనాయకుండు
ఏమంటి రిపుడు మీ ♦ రేగతి నిండు
నీమాటు మడుఁగాన ♦ తిమ్మని యెత్తి
యడిగిన వారుదా ♦ రా ... ... ... ...
... ... ... ... ... ... ... ... మున
నయ్యింతిఁదోడి తెం ♦ డని యొద్దివారి
నయ్యూన బంపినఁ ♦ జనివారు నిలువ
నప్పుణ్యవతి పతి ♦ కనురాగ ... ...
... ... ... ... ... ... ... ... ... ...
పలుకకుండినఁ గొంత ♦ వడియుండి వచ్చి
యెలమి నిత్తెఱఁగువా ♦ రెఱిఁగించుటయును
నొకసిద్ధపురుషుఁడ ... ... ... ... ... ...

... ... ... ... ... ...నొకమాటకొఱకుఁ
జేరితెమ్మనిరని ♦ చెప్పఁ డింకొక్క-
మాఱు నావుఁడును క్ర ♦ మ్మఱ నేగి యట్ల
చెప్పిన నం... ... ... ... ... ..
(చప్పున) వినియతి ♦ సంభ్రమంబునను
బో పొమ్మనిన వచ్చి ♦ ముందట నున్న
యా పతివ్రతకు ని ♦ ట్లనియె సిద్ధుండు
పోల ... ... ... ... ... ... ...
వెలయింతు ననుచుఁ ద్ర ♦ వ్యింప నీ మడువు
దైవికంబున నది ♦ తప్పె నప్పటికి
నీవాక్యమున నీరు ♦ నిండెడి నింక
కైకొని చెఱు ... ... ... ... ...
... ... ... ...తమి చెప్పి ♦ నట్లు చేసెదను
ధాత్రిపై మత్కల్పి ♦ తంబైన జలము
పాత్రమౌ దేవభూ ♦ ద్విజపాత్రులకును
నావుడు విద్వజ్జ ♦ నంబుల నృ... ...
... ... ... ... ... ... ... ... ...
యమర విప్రులకు యో ♦ గ్యంబుగా వనిన
రమణిఁబోఁ బనచి దు ♦ రంత సంతాప
భరితాత్ముఁడై యేగె ♦ పట్టణంబునకు
నరిగె సిద్ధుఁడు దేవ ♦ తాలయంబునకు
నంత వర్షాకాల ♦ మరుదెంచె భాను
మంతు వేఁడిమి పెంపు ♦ మానెఁ దోఁత్తోన
చఱచి పెల్లడరెఁ గ్ర ♦ చ్చఱఁ దూర్పుగాలి
తఱచుగా మెఱసె ను ♦ త్తరదేశ ముఖము
పొడిచెఁ బశ్చిమమునఁ ♦ బురుహూతుచాప
ముడువీధిఁ బర్వె నొం ♦ డొంట మేఘములు
కొనసాగె నుఱుముల ♦ ఘుమఘుమ ధ్వనులు
ఘనవృష్టి తతులు న ♦ గ్గలముగాఁ గురిసె
నుదిత వేగంబులై ♦ యుప్పొంగె నేళ్లు
నొదిగి చూపఱకును ♦ నొప్పె సస్యంబు
నెసఁగె మేదినియందు ♦ నింద్రగోపములు
ప్రసవించెఁ గేతక ♦ ప్రసవ వాసనలు

మలయుచు నటియించె ♦ మద మయూరములు
చెలఁగెను జనవన ♦ స్థితిఁ జాతకములు
తత్సమయమున కం ♦ దారాధినాథుఁ
డుత్సాహి యై వెర ♦ వొప్పఁగాలువలఁ
గట్టగాఁ జేయించి ♦ కడఁక నమ్మడువు
పట్టుకు నీరు రాఁ ♦ బరుపఁగానవియు
మొదలి శుద్ధోదకం ♦ బులు దిగంబడిన
విదితరసాతల ♦ వివరంబునందు
పడియె నానీరు ని ♦ ల్వకపోయె నంత
పుడిసెఁడు లేక య ♦ ద్భుతముగా నింకె
నప్పుడా జనపాలుఁ ♦ డంతరంగమునఁ
గప్పిన వగల న ♦ క్కటకట నాకుఁ
శాపంబు నిందయుఁ ♦ బ్రాపించె దీనిఁ
బాపుకొనంగ ను ♦ పాయ మేదియును
బొడగాననైతిఁ దెం ♦ పున శరీరంబు
విడిచెద నింకని ♦ వెతవెడఁ గూర్కు
వడి నుదకాధిదే ♦ వత గలలోనఁ
బొడసూపి తాఁ జెప్పె ♦ భూవర నాకు
బలిగాను శూద్రులఁ ♦ బదివేలనొండె
వలనొప్ప వేవురఁ ♦ వైశ్యుల నొండె
నుతికెక్కు రాజుల ♦ నూర్వురనొండె
ధృతిమీఱఁ బదుర భూ ♦ దివిజులనొండె
నొకసిద్ధపుంగవు ♦ నొండె నొప్పింపు
ప్రకటమై నిలుచుఁ బూ ♦ ర్వప్రకారమున
సిద్ధజలం బని ♦ చెప్పి పోవుటయు
నద్ధరావరుఁడు స ♦ య్యన మేలుకాంచి
యరుణోదయంబైన ♦ నాచారవిధులఁ
బరిపాటిఁ దీర్చి గొ ♦ బ్బునఁ గొల్వునకును
జనుదెంచి తనకల ♦ చందంబు సచివ
జనుల కెఱింగించి ♦ చనుచు లోపలికి
వారిఁ జేయుండన ♦ వారు నావార్త
వారక యాబలి ♦ పశమునఁ జెఱువు
నెసఁగు టెంతయు నిజం ♦ బను మాట కల్ల

పొసఁగ దెట్లని చెప్పి ♦ పోదము గాక
యనియుండ నారాత్రి ♦ నప్పురి సకల
జనముల కలలను ♦ సచివుల కలల
వచ్చి జలాధిదే ♦ వత రూపు చూపి
చెచ్చెర నృపునితోఁ ♦ జెప్పిన యట్లు
చెప్పిన మేల్కాని ♦ చిత్ర మీతెఱఁగు
తప్పదు పొమ్మని ♦ తడయ కేతెంచి
యావిధం బంతయు ♦ నప్పుర జనులు
భూవరు సమ్ముఖం ♦ బున విన్నవింప
నంత విభుం డమా ♦ త్యావళి తోడ
మంతనంబునను నే ♦ మాడ్కి సిద్ధించు
నీ కార్యమనుచు నొ ♦ క్కింత చింతింప
నా కార్యగతిఁదె[1]ల్ప ♦ నందొక్క ముఖ్య
సచివుఁడిట్లను మహీ ♦ శ్వర విప్రవధము
ప్రచుర పాపములలో ♦ పల నధికంబు
భూపాలహింసకుఁ ♦ బూనుట తలఁప
నేపారువ్యధలకు ♦ నెల్ల మూలంబు
భయపెట్టి వణిజులఁ ♦ బట్టి చంపింపఁ
గ్రయవిక్రయాదు లొ ♦ క్కటఁ బాడవడఁగుఁ
దొరపడి శూద్రులఁ ♦ దునుమ భూప్రజలు
కరము బెగ్గిలి యొండు ♦ కడకేఁగ వలతు
రూరూరఁ దిరుగుచు ♦ నొక గుడిపంచఁ
జేరెడి జోగులఁ ♦ జేకూరఁ బట్టి
తొడిఁబడి చంపింప ♦ దోషంబు సడియుఁ
దొడరు హానియు వచ్చుఁ ♦ దుది నటుగాన
ననపరాధుల నట్లు ♦ నణఁగింపఁ బూనఁ
జనదు కారాగార ♦ జనముల లోన
వడిఁ జెఱఁ బెట్టిన ♦ వారిఁ దెప్పించి
తడకయ జలదేవ ♦ తకు బలి యొసఁగు
మనవుడు నగుఁ గాక ♦ యని యట్టివారిఁ
బనిగొని తెప్పించి ♦ పదివేలు గూర్చి
మడుఁగు పొంతకుఁ జొచ్చి ♦ మడియింప నున్న

1. ల్పయందొక్కసచివు, డిట్లు మహేశ్వరయాత్ర.

యొడ నవ్వసుంధరా ♦ ధీశుని కొల్వ
వెలఁదుల కొకరి కా ♦ వేశంబు వచ్చి
పలికె నిట్లని మహీ ♦ పాల నే నుదక
దేవత నన్ను నా ♦ తెఱఁగున మొఱఁగి
చావునకై చెఱ ♦ సాల మున్నిడిన
పినుఁగుల [1]నర్పింప ♦ వెడియును వీరిఁ
బనివడి తెచ్చుట ♦ పంతంబు నీకు
నొల్లనే నిట్టి క ♦ ష్టోపచారములఁ
(దెల్లం)బుగాఁగోర్కెఁ ♦ దీర్చెదవేని
యేకళంకులు లేక ♦ యేపారువారి
నాకు నర్పింపు ము ♦ న్నతిని నట్టున
భూగతంబై యుంకి ♦ పోవక నిలుచు
నీగతి చెఱువున ♦ నెల్ల కాలంబు
తోయం బనావృష్టి ♦ దోషంబు లేక
శ్రీయువర్ధిలునని ♦ చెప్పి యాపడఁతి
పై నిజావేశంబుఁ ♦ బాపి తొలంగె
నానరేంద్రుం డమా ♦ త్య శ్రేణితోడఁ
దన నగరికి వచ్చెఁ ♦ దద్విధ మపుడు
ననువు విచారింప ♦ నప్పురిం గలుగు
విప్ర బాహుజ వైశ్య ♦ వృషల నంఘంబు
లప్రమోదంబున ♦ నతిభీతిఁ బొందఁ
దమ చావు లోకజాడఁ ♦ దప్పించుకొనెడి
క్రమము విచారింపఁ ♦ గా విప్రు లప్పు
డొకచోటఁ గూడి యా ♦ యుర్వీశుఁ డకట
ప్రకట మదాంధుఁడై ♦ బ్రహ్మ హత్యలకు
నింతయుఁ గడగునె ♦ యిల "బ్రాహ్మణోన
హంతవ్య" యనువాక్య ♦ మదియుఁ దా వినఁడె
మున్నిట్టి పాపక ♦ ర్మల నిలలోన
నెన్నఁడైనను వింటి ♦ మే రాజులందు
బలిమిమై విప్రులఁ ♦ బట్టి భక్షించు
నల బకాసురుఁడు వీఁ ♦ డై పుట్టెఁబోలు
నీ దురాత్మకు సీమ ♦ నేల వసింప

1. కొల్పింపబడెడుగను.

నే దేశములకైన ♦ నేఁగుద మింక
నిందున్న స్మృతి తప్ప ♦ దితనిచేఁ ద్రోవ
యందుఁ జోరులు ప్రాణ ♦ హానిఁ గావింప
[1]రర్థ నాశమె కాని ♦ యనుచు నందఱును
దీర్ఘయాత్రలు సేయు ♦ తెఱఁగు నటించి
కుఱుపట్టు గొడుగులుఁ ♦ గోలలుఁ గావి
[2]యఱల దోవతులు నో ♦ రచ్చు చెప్పులును
దేవపూజలుఁ గర ♦ దిత్తులుఁ గంచి
కావళ్లు నూత్రలుఁ ♦ గైకొని వెడలి
తత్తరింపుచు వెంటఁ ♦ దలవరు లెఱఁగి
వత్తురో యను భీతి ♦ వారక గనుకు
బరువు వెట్టుచుఁ దొట్రు ♦ బడుచుఁ బల్మాఱు
తిరిగిచూచుచు జారిఁ ♦ [3]ద్రెళ్లుచు శిఖలు
విడఁ గచ్చ లురుల బ ♦ ల్విడిఁ జమరింప
నడుఁకుచుఁ జనిరి నా ♦ నాపదంబులకు
మఱియంత రాజకు ♦ మారు లాచంద
మెఱఁగి యందఱుఁ గూడి ♦ యిది యేమి వీఁడు
కర్దంబు దలఁపక ♦ కడఁగి యసంఖ్య
దుర్జనంబులు చేయుఁ ♦ దొడరె నేఁడిట్లు
తనపాలి దైవంబుఁ ♦ దా నే మెఱుంగు
మనకేమి కొఱఁత నె ♦ మ్మది నిండ్లకడల
నుండఁగాఁ దానూర ♦ కుండిన లెస్స
కండ్రకొవ్వున నటు ♦ గాక రోషించి
పట్టఁ బంపినఁ బట్టు ♦ వడి దీను లగుచు
వట్టిపెల్లలలోన ♦ వనమఱి చచ్చి
యిహపరంబులు రెంటి ♦ కెడయగు టరయ
మహిలోన రాచధ ♦ ర్మము గాదు గాన
బలిమిఁ జూపుద మట్టి ♦ పట్టునఁగూడి
[4]యిలనగును యశంబో ♦ మృత్యువో యనుచు
ఘనయుద్ధమునను బ్రా ♦ కటముగానిల్త
మని దృఢనిశ్చయు ♦ లై యుండి రంత

---

1. నందునాశమె. 2. రొజ్జదోపతులుగోరచ్చు. 3. దాకితెల్లుచు. 4. యులయశోవా మృత్యుదేవత యగుచు, ఘనయజ్ఞులును పాటంబుగా బలుకు.

గుడికూటముల రచ్చ ♦ కొట్టములందుఁ
బడియున్న జోగులు ♦ పద పద మనుచుఁ
గళవసంబులు జాఱ ♦ గంతలు దూలఁ
గళవళింపుచుఁ జంకఁ ♦ గప్పెర లూడి
[1]పడునెడ విడనాడి ♦ పాఱిపోఁ దొడఁగి
రెడపక యీ విధం ♦ బీక్షించి వైశ్యుఁ
డొక్కఁడు తన తండ్రి ♦ కొదిఁగెఱిఁగింపఁ
దక్కటి సెట్లు నా ♦ తనిఁ బిలిపింపఁ
జేరి కోమటి బాస ♦ జెప్పెఁ "బట్టింపు
భూరాము సల్లైడు ♦ భూరాము లొండె
మరికెంబు బోడద ♦ మ్మని నొండె నతని
దరిమి గాలము ద్రాట ♦ దమ్ముల నొండె
మలుచంపు బుడుగుల ♦ మాసల్లై డొండె
మలయక కాలము ♦ మాసల్లైడైన
వెలుకుల నొండేను ♦ వెస జెర్వులోనఁ
దిలకింత మనుచుఁ జిం ♦ తింపు చున్నాఁడు
చిరుపల మెట్టి జె ♦ చ్చెఱ నొండు కడకు
నురిఁగించి మనము పం ♦ జులలోన నొరుల
నునిపి బేరము ప్రొవు ♦ నొరపిన భీతి
గొనుచు గమ్ముక యుండ ♦ గుణము గా''దనిన
కడుపులోపలఁగలఁ ♦ గఁగ గుండెలవిసి
నడుములు విరిగి ప్రా ♦ ణము మీఁదఁబోయి
పిడు గడిచిన రీతిఁ ♦ బెను రిమ్మపట్టి
పడియుండి కొంతసే ♦ పటికొయ్యఁ దెలిసి
నగరంబు వార లీ ♦ నగరంబులోన
నెగు లొంద రెన్నఁడు ♦ నేఁడిదె తుదకు
నితని తరంబున ♦ నీచేటు వచ్చెఁ
బ్రతికూలి యయ్యె మా ♦ పాలిదైవంబు
మొదల నర్థప్రాణ ♦ ములు గోలుపోయి
పిదపఁ జేసెడిదేమి ♦ పెనువగఁ దొలఁగ
వలయు నంచును బెడ ♦ వాకిళ్ల వెడలి
యలుగులమై జన ♦ సడ్డమై యెదిరి

1. పడగొఁడవారాడ.

యదలించి యిదియేమి ♦ యనియెడువారి
కొదవంగ లంచంబు ♦ లొసఁగెదు వారు
గ్రక్కున రాచలెం ♦ కలఁ బొడగాంచి
నక్కల వడువున ♦ నణఁగెదు వారు
వ్రేలెడు బొజ్జల ♦ వ్రేఁగున నెందుఁ
బోలేక పొరిగిండ్ల ♦ పొంతల డాఁగు
వారు నైరంత న ♦ వ్యావృత్త లెఱింగి
బీరంబు చెడి శూద్ర ♦ బృందంబు బెగడి
మనపెద్ద లెల్లను ♦ మనిన తా వనుచు
నొనరనెందును బోక ♦ యుంటి మిన్నాళ్లు
విడువఁ బాలయ్యె నీ ♦ విభుఁడు ద్రవ్వించు
మడువు కతంబున ♦ మన యిండ్ల పట్టు
కడుపు కూడెక్కడ ♦ గట్టడి మఱియుఁ
బడిచావఁగా నీడ ♦ ఫల మేమి గలదు
క్షితిఁ దాత గట్టిన ♦ చెఱువున మునిఁగి
మృతిఁ బొందవచ్చునే ♦ మేమెయి నుండి
బ్రదుకంగ వలసినఁ ♦ బదఁ డొండుకడకు
నదిగాక ప్రాణంబు ♦ నమ్మనివారు
నుండుఁ డీయెడ నంచు ♦ నొండొరుఁ గడవ
నొండుచోటికిఁ జనిఁ ♦ రుర్వీశుఁడంత
సచివానుమతి శూద్ర ♦ సమితిఁదే నంపఁ
బ్రచరించి యమకింక ♦ రాకృతి మెఱయు
తలవరుల్ గరవాల ♦ దండ పాశముల
నలవుమైఁ బూని బి ♦ ట్టదలించి కదిసి
కొట్టి పోనీక చి ♦ ల్కుల మెడఁ బెట్టి
కట్టంగఁ దొడఁగినఁ ♦ గనుకని చెదరి
యూరంపు పొదలలో ♦ నీఁగియుఁ గదలి
పాఱఁజాలక చెట్టుఁ ♦ బ్రాఁకి గోతులను
బడెలలో డాఁగియుఁ ♦ బఱపైన వాఁగు
మడలలో నడఁగియు ♦ మగువల నుతులఁ
గొనుచుఁ జయ్యన జీబు ♦ కొనియున్న కసవుఁ
జనఁజొచ్చి మొదలకే ♦ చాఁగిలిపడియు
గొడికిలబడి భీతిఁ ♦ గొని బిక్కగుండె

లదర వాతెఱలెండ ♦ నంగముల్ వణఁక
ననదలఁ గావరే ♦ యని వేళ్లు గఱచి
కొనియు ననేక భం ♦ గుల నతిదైన్య
మును జూపఁ దటకము ♦ పొంతకుఁ దెచ్చి
యునిచి రవ్విధమంత ♦ నొయ్యనఁ దెలిసి
గోరంటకుఁడు శిష్యుఁ ♦ గూడి యచ్చటికిఁ
జేరి వారలఁ జూచి ♦ చిత్తంబులోన
దయలేక యక్కట ♦ ధరణీశ్వరుండు
నయమేది పాపంబు ♦ నకు రోయఁ డయ్యొ
దీనుల నొఱలఁగాఁ ♦ దెగటార్చి పిదపఁ
బూని తాఁ జేసిన ♦ పుణ్య మేమిటికి
మును "అహింసా పర ♦ మో ధర్మ" యనుచు
వినుతింతు రటుగాన ♦ విడిపింతు వీరి
నే వెరవునైన ♦ నిప్పు డే ననుచు
నా వసుధాధీశు ♦ నల్లన కదిసి
యోరాజ పలువుర ♦ నొఱలఁగాఁ దునిమి
నీ రిందు నిలుపఁగా ♦ నీకేమి ఫలము
గల దిట్టి దారుణ ♦ కర్మంబువలనఁ
దలపోయ భూపాల ♦ ధర్మ మదేమి
ప్రజలను నవ్వారే ♦ పాటింపకుండ
నిజముగా రక్షించు ♦ నీవె యీరీతిఁ
బట్టి యొఱఁగియుఁ జం ♦ పఁగఁ బూని తేని
నెట్టన దిక్కుగా ♦ నిలుచు వా రెవరు
ఏల యీపెక్కండ్ర ♦ హింస గావింప
... ... ... ... ... ... ... ... ...
భావింప నీతని ♦ భావ మీజాడ
... ... ... ... ... ... ... ... ...
... ... ... ...కొంటిరేని
అనవుడు జననాథుఁ ♦ డాతని మున్ను
... ... ... ... ♦ నీచెప్పినట్లు
కావింతు నీ తటా ♦ కంబున జలము
లడఁగకుండినఁ జాలు ♦ ననియె గోరంట
కుఁడుబల్కె నప్పుడు ♦ గోరక్షనాథ

గురుని శిష్యుఁడ నేను ♦ గోరంటకుఁడను
తిరుగుదు నెప్పుడు ♦ దేశంబులోన
నీతటాకంబు నీ ♦ వెలమిఁ గట్టింప
నాతత జలశూన్య ♦ మగుటకు వగచి
జలదేవతా వాక్య ♦ సరణిమై నిపుడు
పలువురఁ ఖోలఁగాఁ ♦ బట్టిన తెఱఁగు
జనపరంపరచే ని ♦ జమ్ముగా నెఱిఁగి
విని మాన్ప వచ్చితి ♦ వినవె యవ్విధము
ఘనతరంబైన యీ ♦ గర్తమధ్యమునఁ
దనరారు నొక రసా ♦ తల వివరంబు
వారక చనుదెంచు ♦ వారిపూరములు
భోరున దిగఁబడి ♦ పోవు నాత్రోవఁ
గట్టింపు మొక శివా ♦ గార మా జలము
పట్టున నందు లో ♦ పల నే వసించి
కడ తలుపులు మూసి ♦ గడియలు పెట్టి
తడవ నిర్మలినమై ♦ తనరెడు నశ్వ
రత్నంబు నెక్కి వా ♦ రక త్రోలు కొనుచు
యత్నంబుతోడ నీ ♦ వరుగఁగాఁ జలము
తఱిమెడి నీ పిఱుం ♦ దనె చనుదెంచు
మరలి నిల్చినచోట ♦ మరిరాక తక్కు
గుడిలోన నట్లుండి ♦ కొంత కాలంబు
గడచిన వెడలి ది ♦ గ్గన వత్తు నేను
అనవుండు ముదమంది ♦ యా సిద్ధవరుని
వినుతించి యట్ల కా ♦ వించిన నతఁడు
తొలుతను జఱిల శూ ♦ ద్రుల విడిపించి
యెలమి నచ్చట జను ♦ లెల్ల వీక్షింప
నలఘు పాతాళ మ ♦ ధ్యమునఁ దటాక
బిలమార్గ కల్పిత ♦ పృథు శివాలయము
లోపలఁ జొచ్చి త ♦ లుపులు మూసి ఘుడియ
లేపార సంధించి ♦ యెఱుఁగఁ జెప్పుటయు
నతికౌతుకాత్ముఁడై ♦ యమ్మహీవరుఁడు
ప్రతిలేని జవమునఁ ♦ బవనుని మీఱు
మదలాశ్వమును నెక్కి ♦ మసలక వాగె

వదలించి యదలించి ♦ వడిఁ గదలించి
రాగల నొత్తి త ♦ ఱటున వేయుటయు
నేగతి నెవ్వరి ♦ కెఱుఁగఁ జొప్పడని
వడిబాఱు వాగె నమ్మహా ♦ శ్వం బావహింప
బడిన తోయంబు ని ♦ బ్బరమున వెడలి
వితత ఫేనారవ ♦ వీచికా వర్త
తతుల మున్నుగ నిరం ♦ తర శీకరములఁ
దను ముంచుకొని సము ♦ ద్రము ... ...

... ... ... ... ... ... ... ... ...

నతుల విస్మయ కలి ♦ తాత్ముఁడై తాల్మి
మతి నిలువకయక్రి ♦ మ్మఱి చూచునంత
బారెడు ... ... ... ... ... ... ...

... ... ... ... ... ... ... ... ... ... ...

... ... ... ... ... ... ... భరిత
చిత్తులై మూఁగి వీ ♦ క్షించు జనంబు
లాసిద్ధ వరుని మ ♦ హానుభావంబు
భాసురంబగు నా నృ ♦ పాలు భాగ్యంబు
ఘనమైన యాతటా ♦ కము విశేషంబు
వినుతి సేసిరి వేన ♦ వేలు చందముల

... ... ... ... ... ... ... ... ...

నడర భూవిభుఁడు ♦ నిష్టాన్న సువర్ణ
దంతి తురంగ గో ♦ ధనధాన్య దాన

... ... ... ... ... ... ... ... ...

వస్త్ర భూషణ భూమి ♦ వర దానములును
శాస్త్రోక్తముగ నగ్ర ♦ జన్ముల కిచ్చి
పురమున కేఁగి సం ♦ పూర్ణ భోగములఁ
జిరలీల రాజ్యంబు ♦ సేయుచు నుండె
నని చతుర్దశ భువ ♦ నాధీశు పేర
వినుత వేదాగమ ♦ వేద్యుని పేర
సేవకోత్పలషండ ♦ శీతాంశు పేర
భావనాతీత ప్ర ♦ భావుని పేర
గంగాతరంగ సం ♦ గత మౌళి పేర
భృంగీశతాండవ ♦ ప్రీతాత్ము పేర

ఘనముక్తి శాంత భి ♦ క్షావృత్తి హృదయ
వనజప్రభాత ది ♦ వాకరు పేర
నభిమతార్థప్రదా ♦ యకు పేర నిత్య
శుభమూర్తి మల్లికా ♦ ర్జునదేవు పేర
నారవి తారళ ♦ శాంకమై వెలయు
గౌరనామాత్య పుం ♦ గవ కృతం బగుచు
నను వొందు నీనవ ♦ నాథ చరిత్ర
మను కావ్యమునఁ బంచ ♦ మాశ్వాస మయ్యె
నయమొప్ప నీనవ ♦ నాథ చరిత్ర
రయమునఁ జదివిన ♦ వ్రాసినవారు
నవిరళ భోగ భా ♦ గ్యంబులు గలిగి
భువిలోన నత్యంత ♦ పుణ్యు లగుదురు

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD ( A. P. )

T

Cl. No. 81 Acc. No. 29067

G23N

DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

Acc. No. 29067

Call No. 81 G23N

Author [illegible]

**UNIVERSITY OF HYDERABAD**

**LIBRARY**

**HYDERABAD (A. P.)**

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

**Help to keep the book fresh and clean**